అధికార నివేదిక

(నాల్గవ సమావేశము: పదవ రోజు)

మంగళవారం, 26 మార్చి, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమ్మైనది)

(ఉప సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

వ్యత్యాసాల కమిటీ

81–

*1707–(టి)–శ్రీ డి· రాజగోపాల్ (ఆచంట):– ముఖ్యమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలలో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించడానికి 1986లో ఒక కమిటీని నియమించడమ్మైనదా;

(ఆ) అయినచో, సదరు కమిటీ తన నివేదికను సమర్పించిందా;

(ఇ) సదరు నివేదికలోని విషయాలను సభా సమక్షంలో ఉంచుతారా?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి):–

(అ) అవునండీ· అనామలీస్/రీగ్రూపింగు కమిటీని 1987, జనవరిలో ఏర్పాటు చేయడం జరిగింది·

(ఆ) అవునండీ·

(ఇ) అనామలీస్/రీగ్రూపింగు కమిటీ నివేదిక పది ప్రతులను సభ్యుల ఉపయోగం, పరిశీలన కోసం శాసనసభ గ్రంథాలయంలో ఉంచడం జరిగింది

శ్రీ డి రాజగోపాల్:– ఈ రాష్ట్ర ఉద్యోగుల సహకారంతో ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది· కాని వాస్తవంగా, యీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనభత్యాలలో చాలా డిఫరెన్సు ఉండడంవల్ల 1986లో ఒక కమిటీని నియమించడం జరిగింది· 1986లో వేసినా అసలు పర్పస్ నెరవేర్చకుండా ఉన్నది· అస్సలు ఆ కమిటీని ఎందుకు నియమించారు? ఆ

---

*An asterisk before the name indicates confirmation by the Member.

కమిటీలో ఏ సజెషన్స్ చేశారు? ఈ అనామలీస్ కమిటీ రిపోర్టు వచ్చింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఫరెన్స్ వేతనాలను సవరించడానికి ఇప్పటికైనా మీరు చర్య తీసుకుంటారా? రెండవది, ఎంతకాలంలో యీ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు అయినటువంటి వారి వ్యత్యాసాలను ఎన్ని రోజులలో మీరు దాన్ని సరిచేసి సహాయం చేస్తారని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎన్. జానర్ధనరెడ్డి:– అనామలీస్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని చెప్పాను. తరువాత, రిపోర్టులో కొన్ని అంశాలను ప్రభుత్వం ఒప్పుకున్నది. ఇంప్లిమెంటు చేస్తున్నాము.

శ్రీ డి. రాజగోపాల్:– కొన్ని అంశాలు అంటే ఏ అంశాలు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా ఉంటాయి..... వాల్యుమినస్‌గా ఉంటాయి.

శ్రీ డి. రాజగోపాల్:– వేతనాలలో వ్యత్యాసం ఉండడంవల్ల దాన్ని సరిచేయడానికి క్వశ్చన్ వేశాము. కొన్ని ఎగ్రీ అయ్యామని ముఖ్యమంత్రిగారు చెప్పుతున్నారు. అవి ఏమిటో చెప్పమనండి? శాటిస్‌ఫై అవుతాము. అవి చెప్పకుండా కప్పదాట్లు వేస్తే ఏమి ఉపయోగం అధ్యక్షా..

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వాల్యుమినస్‌గా ఉంటాయి....

శ్రీ డి. రాజగోపాల్:– కొన్ని అంశాలు ఏమిటో తెలియచేస్తే శాటిస్‌ఫై అవుతాము. వివరిసారిగా అడుగుతున్నటువంటి ఆ కొన్ని అంశాలు – ప్రభుత్వం అంగీకరించినవి బ్రోఫ్‌గా తెలియచేస్తే సాటిస్‌ఫై అవుతాము అని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. వారిని చెప్పమనండి

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వాల్యూమ్‌గా ఉంటుందండి?... క్వశ్చన్‌లో రిప్లయి ఇచ్చారు....

శ్రీ ఎం.బి. నాయక్ (దేవరకొండ):– గౌరవసభ్యులు అడిగిన దానికి ముఖ్యమంత్రిగారు ఆ రిపోర్టు చదవకున్నా రేపు ఉదయంకల్లా టేబుల్ మెన పెడతారా ఆ కమిటీ రిపోర్టును.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆల్ రెడి ఆ రిపోర్టు లైబ్రరీలో ఉన్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– సభా సమక్షంలో ఉంచుతారా? లైబ్రరిలో పెట్టకుండా ఇక్కడే పెట్టవచ్చుకదా... ప్రతి సభ్యునికి అందించవచ్చుకదా...

శ్రీ పి. రామయ్య (సిడుమోలు):– అధ్యక్షా, వాల్యూపినస్‌గా ఉందని తమరు అంటున్నారు కరక్టే. ఇప్పుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు కనీసం ఆ రెకమండేషన్స్‌లో ముఖ్యమైన అంశాలను వెళ్లడించవచ్చు కదా. ఇప్పుడు, వారు కొన్ని ముఖ్యమైన అంశాలు వెళ్లడించవచ్చు. వాల్యూస్ అంతా చెప్పక్కరలేదు. అనామలీస్ తగ్గించడానికి వారు ఇచ్చిన సిఫార్సులు ఏమిటో ముఖ్యమైన అంశాలు చెప్పవచ్చుకదా, సభకు....

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఇది 329 క్యాటగరీస్‌తో, సుమారు 800 పేజీలతో ఉన్నట్లు ఉన్నది. రిపోర్టు కాపీ, దాని మీద తీసుకున్న చర్య హౌసులో పెట్టాలంటే, పెడతాను నాకు ఏమి అభ్యంతరంలేదు. ఇట్ విల్ టేక్ టైమ్. ప్రింటుకావాలి – మేము ఇచ్చిన జీవోలు అన్ని పెడతాము. పోతే, నేను కొన్ని ముఖ్యమైన అంశాలను ఇప్పుడు చెప్పడం కూడా కష్టం, రిపోర్టు వచ్చిన తరువాత చూడండి. ఉదాహరణకు, ఫారెస్టర్స్ అండ్ ఫారెస్టు గార్డ్స్ విషయంలో వీరికి ఇచ్చిన పేస్కేల్స్ తగ్గించమన్నారు. మామూలుగా, పే రివిజన్ అంటే, ఇటువంటివి ఇంప్లిమెంటు చేయకుండా, వారికి నోటీసు ఇచ్చి చేస్తున్నాము. ఆ రిపోర్టు పెట్టినప్పుడు తెలుస్తుంది. చెప్పడానికి నాకు సాధ్యంకాదు. యు కాంట్ ఎక్స్‌పెక్టు మి – 329 క్యాట గిరీస్ ఉన్నాయి – 700 పైగా పేజీలు ఉన్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:–631 పేజీలు ఉన్నాయి. 10 కాపీస్ లైబ్రరీలో పెడతామని నా దగ్గర పర్మిషన్ తీసుకున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– అధ్యక్షా, పే రివిజన్ రిపోర్టు అందిన తరువాత, ఇంప్లిమెంటు చేసిన తరువాత కొన్ని అనామలీస్ ఉన్నాయని ఆనాడు వేరియస్ ఎంప్లాయీస్ అభిప్రాయాలు వ్యక్తం చేయడం, తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు సుందరేశన్‌గారితో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేశాము. ఎవరికి అయినా సరే అనామలీస్ ఉంటే, వారికి రిఫర్ చేయండి. గవర్నమెంటు యాజ్ గోయింగు టు సెట్ రైటు ఆల్ దోజ్ అనామలీస్, దట్ పార్టు వుయ్‌హావ్ టోల్డ్... ఆ విధంగా చెప్పడం జరిగింది. ఆ కమీషన్ పనిచేస్తున్నదా, ఆ కమీషన్ రెకమండేషన్స్ ఇచ్చిందా? ఏ విధంగా గౌరవనీయులు సభా నాయకుడు దాని విషయంలో వ్యవహరిస్తున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. జనర్ధనరెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు మరచిపోయినట్లున్నారు. సుందరేశన్‌గారితో వేసింది రూల్స్ 8.40 ఉ.

కమిటీ. అనామలేస్ కమిటీకి నటరాజన్, సుందరేశన్, కమలనాధన్, కృష్ణంరాజు, వీరితో కమిటీని వేయడం జరిగింది. అనామలేస్ కమిటీ రిపోర్టును యిచ్చిందని జవాబులో చెప్పడం జరిగింది. వారు యిచ్చిన రిపోర్టు మీద కొన్ని చర్యలు తీసుకున్నాము. ఆ రిపోర్టులోని అంశాలు ఉదాహరణకు కొన్ని చెప్పాను. ఫారెస్టు, ఫారెస్టు గార్డ్స్. యదార్థం చెప్పాలంటే ఎంప్లాయిస్‌కు సంతృప్తికరంగా లేదు ఈ రిపోర్టు, వారి దృష్టిలో అందువల్ల employees are also not very much interested – ఇంకా తగ్గించండని సజెస్టుచేస్తే ఎట్లా? అందువల్ల అంగీకరించాను, కానీ ఎఫెక్టుకాలేదు.

తుఫాను పనులకు ప్రపంచబ్యాంకు సహాయం

82–

*2637–సర్వశ్రీ ఎ. మోహన్‌రెడ్డి (మదనపల్లి), సిహెచ్. రామచంద్ర రావు (తాళ్లరేవు), జీ వెంకటరెడ్డి (దుగ్గిరాల), కె. విద్యాధరరావు (చింతలపూడి), పి. అశోకగజపతిరాజు (విజయనగరం), ఎ. మాధవరెడ్డి (భోన్గిర్), కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల), యస్. వేణుగోపాలచారి (నిర్మల్), డి. వెంకటేశ్వరరావు (పరుచూర్), కె. కళావెంకటరావు (మచిలీపట్నం), కె. గంగాధర్ (బాన్స్‌వాడ), బి. వెంకటేశ్వరరావు (మధిర), డి. రాజగోపాల్, పి. రామయ్య, ఎన్. రాఘవరెడ్డి (నక్కేకల్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఇటీవలి తుఫాను మూలంగా విధ్వంసమైన ప్రాంతాలను అభివృద్ధిపరచుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సహాయాన్ని కోరిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఎంత సహాయాన్ని కోరినారు; బ్యాంకు ఏ రకమైన సహాయం, ఎంత సహాయాన్ని చేయుటకు వాగ్దానం చేసినది; ఏ ఏ రంగాలకు ఆ సహాయాన్ని యీయతలపెట్టినారు; సదరు సహాయం చేయుటకు బ్యాంకు విధించిన నిబంధనలు, షరతులు ఏవి;

(ఇ) బ్యాంకు అధికారులతో ఏవైనా చర్చలు జరిగినవా; అయినచో ఆ చర్చల ఫలితమేమి;

(ఈ) సదరు సహాయాన్ని నిర్వహించుటలో భారత ప్రభుత్వంయొక్క పాత్ర ఏమి?

ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ జె. ప్రసాదరావు):–

(అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలో తుఫాను గాలికి దెబ్బతిన్న ప్రాంతాలను పునర్ నిర్మించడానికిగాను, రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,839.60 కోట్ల ఆర్థిక సహాయానికి ఒక ప్రాజెక్టు నివేదికను, కేంద్రప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుకు సమర్పించింది. పై ప్రాజెక్టును, రూ. 713.60 కోట్ల రూపాయలతో అమలుచేయుటకు ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం సహాయం కోరిన రంగం వారి వివరాలను, ప్రపంచ బ్యాంకు అంతిమంగా అంగీకరించిన మొత్తాలను సభా సమక్షములో ఉంచబడినది.

ఏఏ నియమ నిబంధనల మేరకు కేంద్ర ప్రభుత్వం ఇంటర్‌నేషనల్ బ్యాంకు ఫార్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంటు (ఐబీఆర్‌డి) ఇంటర్‌నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ (ఐడిఎ) వంటి సంస్థల నుండి అట్టి రుణాలను, షరతులను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి అందచేస్తుందో, అవే నియమ నిబంధనలు ఈ సహాయానికి కూడా వర్తిస్తాయి.

(ఇ) అవునండీ. ఈ చర్చల ఫలితంగానే, భారతదేశం, ఐ.బి.ఆర్.డిల మధ్య రుణ ఒప్పందంలోను, భారతదేశం, ఐ.డి.ఎల. మధ్య పరపతి ఒప్పందంలోను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐ.డి.ఎ/ఐ.బి.ఆర్.డిల మధ్య ప్రాజెక్టు ఒప్పందంలోను 23.10.1990వ తేదీన సంతకాలు చేయడం జరిగింది.

(ఈ) పై ప్రాజెక్టుకు సహాయాన్ని, ఐ.బి.ఆర్.డి.-ఐ.డి.ఎలు రుణం లేదా పరపతీ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి అందచేస్తుంది. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఆ రుణాన్ని లేదా పరపతిని నియమ నిబంధనలమేరకు రాష్ట్రప్రభుత్వానికి అందచేస్తుంది.

ప్రపంచ బ్యాంకు అంగీకరించిన విధంగా, ప్రాజెక్టు నివేదిక సమర్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రంగం వారి మొత్తాలు:

రూ. కోట్లలో

వరుస సంఖ్య	రంగం	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం	ప్రపంచ బ్యాంకు ఆమోదించిన మొత్తం
(1)	(2)	(3)	(4)
1.	సాగునీరు	545.00	120.25
2.	మురుగు కాల్వలు	458.30	124.75
3.	రోడ్లు భవనాలు	722.47	204.55
4.	విద్యుచ్ఛక్తి	252.02	87.10
5.	గ్రామీణ నీటిసరఫరా	113.36	20.00
6.	తుఫాను షెల్టరు	89.15	9.35
7.	షెల్టరు బెల్టులు	85.00	11.00
8.	గృహనిర్మాణం, ప్రభుత్వ భవనాలు	420.15	35.50
9.	గిరిజన ప్రాంతాల ప్రణాళిక	29.00	–
10.	వ్యవసాయ, సంబంధిత కార్యక్రమాలు	86.25	51.80
11.	పురపాలక సేవలు	38.90	20.20
12.	సాంకేతిక సహాయములు	–	29.00
	మొత్తం:	2,839.60	713.60

శ్రీ సిహెచ్.. రామచంద్రరావు:– అధ్యక్షా, తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో కోస్తా ప్రాంతానికి రూ. 713 కోట్ల ప్రపంచ బ్యాంకు సహాయంతో చేసిన కార్యక్రమం విషయంలో, యింతవరకు మీరు ఏదయినా ఒక్కపని అయినా చేపట్టారా? ముఖ్యంగా మురుగుకాలువలు, పంటకాలువలకు సుమారు రూ. 125 కోట్లు మీరు కేటాయించారు. ఈ సంవత్సరం రెండాంగం అంతా పంటలు వేయడం మానుకుంటే మురుగుకాలువల త్రవ్వకానికి రూ 23 కోట్లతో టెండర్స్ యివ్వడం జరిగింది. ఇంతవరకు

ఇంతవరకు టెండర్స్‌ను 500 శాతం ఎక్సెస్ చేశారు. మాకు తెలిసిన సమాచారం ఏమంటే, ప్రభుత్వం కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి, లాలూచీపడి ఈ విధంగా చేశారనేది. భారతదేశ చరిత్రలో ఏనాడూ లేని విధంగా రైతులను పంటలు మానుకోండి, కాలవలు త్రవ్వుతామని అన్నారు. ఈ జాప్యానికి కారణం ప్రభుత్వం కాంట్రాక్టర్లతో లూలూచీపడడమే. అందుకే రూ. 691 లక్షలతో అయ్యేపనికి రూ. 22 కోట్ల 36 లక్షలతో టెండర్స్ పిలవడం జరిగింది.

శ్రీ జె. ప్రసాదరావు:– ఉపోద్ఘాతం లేకుండా ప్రశ్న ఏమిటో అడగ మనండి.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– అధ్యక్షా, ఈ సందర్భంగా కొంత ఉపోద్ఘాతం యివ్వవలసిన అవసరం ఉన్నది. ఏ రకంగా :అయితేనేమి టెండర్స్ పిలిచి పనిచేస్తామని అన్నారు. మేము మొట్టమొదటే, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే చెప్పాము. ఇది సాధ్యంకాదు. 6 నెలల కాలంలో టెండర్స్ పిలిచి పనిపూర్తి చేయలేరు అని చెప్పాము. మా తూర్పు గోదావరి జిల్లాలో కలెక్టరు ఆఫీసు ముందు 10 వేల మంది రైతాంగం వచ్చి, ఆ కాలంలో మీరు త్రవ్వలేరు, మేము నష్టపోయిన దానికి నష్టపరిహారం యివ్వండి అని అడిగాము.

(బెల్)

ఖరీఫ్ పాంతంలో 3 లక్షల మంది రైతాంగం పంటవేయడం మానుకున్నారు. అందువల్ల రైతాంగానికి సుమారు రూ. 150 కోట్ల నష్టం జరిగింది. అటు రైతు పంటపోయింది, ఇటు ప్రభుత్వం త్రవ్వకాలు కూడా చేయలేదు. ఈ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందా?

(బెల్)

అధ్యక్షా, ఇదేమిటండీ? ఇది రైతాంగానికి సంబంధించిన సమస్య.

(బెల్)

మాట్లాడనీయరేమండీ?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు యిర్రిలవెంట్ లెక్చర్‌యిస్తే ఎలానండీ?

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– ఇది రైతాంగం సమస్య, వారు అల్లాడి పోతున్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్‌లో నేచర్ ఆఫ్ హెల్ప్ గురించి ఉందండీ. వీటి గురించి కాదండీ.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– మీరు రెండవ పంట మానుకోండని చెప్పినందువల్ల రైతాంగం రూ. 150 కోట్ల దాకా నష్టపోయింది. 3 లక్షల ఎకరాలలో రెండవ పంట వేయలేదు. మీరు త్రవ్వేది రూ. 7 కోట్ల పిలువబేసే కాలువలు. పంట మానుకోవడమే కాకుండా త్రవ్వకాలు కూడా జరుగలేదు. ప్రభుత్వం ఏమయినా నష్టపరిహారం చెల్లిస్తుందా?

శ్రీ జె. ప్రసాదరావు:– అధ్యక్షా క్వశ్చన్ స్పెసిఫిక్‌గా ఉంది. వారు చాలా లెంగ్తీగా అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కయ్యే అవకాశం లేదు, అవదు అని ప్రభుత్వం తరఫున హామీ యిస్తున్నాను. వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించారు. రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కయ్యే ప్రశ్నే ఉండదు. ఎక్కువ టెండర్స్ వచ్చాయి కనుక టెండర్స్‌ను రద్దువరచి, మరలా పిలవడం జరిగింది. మొత్తం 92 ప్యాకేజెస్ చేశాము. 46 ప్యాకేజెస్‌లో టెండర్స్ ఎక్కువ వచ్చాయి. షార్ట్‌టెమ్ పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట చేశాము. రూ. 15 కోట్ల వర్క్స్ ఈ సంవత్సరం తీసుకోవడం జరిగింది. 24 వర్క్స్ మొదలయ్యాయి. జూన్‌కి అంతా ఈ వర్క్స్ కంప్లీట్ చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– రైతులకు నష్టపరిహారం యిస్తారా? లేదా? రైతాంగానికి రూ. 150 కోట్ల నష్టం జరిగింది.

శ్రీ జె. ప్రసాదరావు:– అధ్యక్షా, ఆయకట్టుదారులలో డ్రైనేజ్ ప్రాబ్లం ఎక్కువగా ఉందనే విషయం అందరం అనుకున్నాము. డ్రైనేజ్ బాగుపడాలంటే క్రాప్ నష్టపడక తప్పదు. We are assuring it – we will definitely complete the work.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– అధ్యక్షా, నష్టపరిహారం విషయం ఏమి చేశారు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– కోప్పడకండి రామచంద్రరావుగారూ. నామీద, మినిష్టర్‌గారి మీద కూడా కోప్పడుతున్నారు.

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, సోదరుడు రామచంద్రరావుగారు అడుగుతే ఆవేశం అన్నారు· మూడు జిల్లాలో····

(ఇంటరప్షన్స్)

మీ బంగ్లింగ్‌వల్ల, మీరు సరిగా ప్లాన్‌చేయని కారణంగా, మేము చెప్పి నప్పటికీ వినకుండా 3 లక్షల ఎకరాలకు నీరు యివ్వకుండా కాలువలను ఆపుచేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది· మూడు జిల్లాలలో పనులకు, అది కూడా రూ· 120 కోట్లలో 3వ వంతు పనులకు యింత పంట నష్టం కలుగజేసింది ఈ ప్రభుత్వం· మీరు చేసిన కారణం ఏమంటే, కాలువలు తడసి ఉంటే డ్రెనేజ్ రిపెయిర్స్ చేయలేము అని చెప్పారు· మంచినీటి కోసం ఈ కాల్వలలో నీరు వదిలారు· 15 రోజుల క్రితం వరకు ఈ కాల్వలలో నీరు పారింది· ఆ దశలో కాలువలు తడిపారు· పంటలకు నీరు ఆపారు· రైతాంగానికి అపార నష్టం కలిగింది· నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం యోచిస్తుందా? కేవలం తప్పుమీది·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ ప్రశ్న లాస్ ఇనిషియల్ స్టేజికి సంబంధించి ఉంది· 8·50 ఉ·

శ్రీ జె· ప్రసాదరావు:– నేను క్లియర్‌గా సమాధానం చెప్పాను·

Sri K. Vidyadhara Rao:– The question very clearly says: "Under different sectors proposed to be covered under the said assistance." It has a wide spectre of meaning. డ్రయినేజి వర్క్స్ కూడా కవర్ అవుతాయి· డ్రయినేజి వర్క్స్‌లో ఫస్ట్ పేజీలో ఏవయితే ఇంక్లూడ్ చేశారో····

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ రంగాలకు ఇవ్వతలపెట్టారు అంటే ఆ రంగాలలో పని ఎట్లా చేస్తున్నారనా?

శ్రీ కె· విద్యాధరరావు:– ఏమండీ? మీరు రైతుకాదా? రైతుల ఆవేదన మీకు తెలియదా? 3 లక్షల ఎకరాలు వారి బంగ్లింగ్‌వల్ల పోతే మనం దేనికి ఇక్కడకు వచ్చింది? రైతులకు ఆవేదన ఉండదా? 'గోళ్ళు గిల్లుకుంటూ' చెలగాటమాడడానికా ఇక్కడకు వచ్చింది·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎగ్జిక్యూషన్ గురించి వేరే ప్రశ్నలున్నాయి· దీనిలో అది లేదు·

శ్రీ కె. విద్యాధరరావు:– ఫస్ట్ ఫేజ్ వర్క్స్‌లో ఇంక్లూడ్ చేసిన వర్క్స్ – ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు పేర్లల్ కట్స్ ఫస్ట్ ఫేజ్‌లో ఇంక్లూడ్ చేశారు. అయినా టెండర్స్ పిలవలేదు. కారణం ఏమిటి? వెంటనే ఎందుకు పిలవలేదు?

శ్రీ కె. ప్రసాదరావు:– దీని గురించి ప్రశ్నలో ప్రత్యేకంగా అడగలేదు. తప్పకుండా సభ్యులకు....

Sri K. Vidyadhara Rao:– That is what I am asking. ఫస్ట్ ఫేజ్‌లో వరల్డ్ బ్యాంక్ లోన్‌తో చేస్తామని చెప్పిన వర్క్స్ గురించి పుస్తకంలో ప్రచురించి మాకు తెలియచేశారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ పర్‌ఫ్యూ అంతవరకూ ఎక్స్‌టెంట్ కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:– పర్‌ఫ్యూ ఉంది. ఫస్ట్ ఫేజ్‌లో ఇంక్లూడ్ చేసిన వర్క్స్‌కి టెండర్స్ పిలిచాము, వర్క్ ప్రారంభించడానికి అని ఇప్పుడే చెప్పారు. వారు మిస్‌లీడ్ చేస్తున్నారు. రెండు పేర్లల్ కట్స్‌కి సంబంధించిన వర్క్స్ చిన్నగొల్లపాలెంవద్ద టెండర్స్ పిలవలేదు. పిలిచారా లేదా? లేకపోతే కారణం ఏమిటి?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎగ్జిక్యూషన్‌కీ, ఈ ప్రశ్నకూ సంబంధం లేదు.

Sri K. Vidyadhara Rao:– He has gone on record to answer.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– వారు వరల్డ్ బ్యాంక్ సహాయంతోచేసే వర్క్స్ ఎగ్జిక్యూషన్ గురించి అడుగుతున్నారు. ఎగ్జిక్యూషన్‌కి సంబంధించి అయితే వేరే మంత్రి సమాధానం చెప్పేవారు. లోన్ ఎట్లా వచ్చింది అనే పేట్రన్ గురించి అడిగారు కనుక ఈ మంత్రిగారు ఆన్సర్ చేస్తున్నారు. దయచేసి వేరే ప్రశ్న అడగమనండి. ఈ సెషన్‌లో బడ్జెట్‌లో కూడా దీని మీద మాట్లాడారు. అయితే ఒకటి మనవి చేస్తాను. వారు అడిగేది, పర్సనల్‌గా నాకు రిప్రజెంట్ చేశారు. పేర్లల్ కెనాల్ గురించి ఎందుకు చేయలేదని రిప్రజెంట్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి వారు అడిగారు కనుక స్పెసిఫిక్‌గా తరువాత వారికి చెప్పడానికి అవకాశం ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:– రిప్రజెంట్ చేశాము కనుక వారు చెప్పవచ్చు కదా? బాధ్యతగల శాసనసభా నాయకులు వారు. పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్రానికే ఉన్నపూర్ణవంటిది. వారిదృష్టికి వచ్చింది కదా? 22 వర్క్స్ గ్రౌండ్ చేశామన్నారు. జూన్ నాటికి పూర్తిచేస్తామని అన్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆన్సర్ ఇవ్వకపోతే ఇవ్వలేదని తంటా. ఇస్తే ఇచ్చారు కనుక దాని మీద ప్రశ్నలా?

శ్రీ కె. విద్యాధరరావు:– తమరు ఇక్కడ ప్రతిపక్షంలో కూడా ఉన్నారు. ఏవిధంగా సప్లిమెంటరీస్ వేశారు, స్కోప్ ఏమిటి, తమరికి తెలుసు. ఇది అన్యాయంకాదు. మురుగు కాలువలు త్రవ్వడానికి మంజూరు తెచ్చుకున్నారు. అంతేకానీ మురుగు పెంచడానికికాదు. సబ్‌మర్షన్ పెంచ డానికి కాదు. మురుగు కాలువలు క్రింద నుంచి పైకి త్రవ్వుతారు కానీ పైనుంచి క్రిందకు త్రవ్వరు. కాలువకీ, మురుగు కాలువకీతేడా తెలియని దౌర్భాగ్య స్థితి ఉంది. క్రింద నుంచి త్రవ్వితే సంతోషించేవారము. ప్రజా ప్రతినిధులను కూడా సంప్రదించకుండా త్రవ్వుతున్నారు. ఈ జిల్లాలో మురుగును క్రిందకు తెచ్చి, సబ్‌మర్షన్ పెంచుతున్నారు. కనుకనే ప్రత్యే కంగా అడుగుతున్నాము.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, గౌరవ సభానాయకులు రైతులకు హామీ ఇస్తారని అనుకున్నాము. దురదృష్టవశాత్తు వారు అన్నీ పరిశీలిస్తున్నాము, విచారిస్తున్నాము అంటున్నారు. ఇది బాధపడుతున్న రైతాంగానికి సంబంధించినది.

(ఇంటరప్షన్స్)

ప్రభుత్వం కేవలం రైతులను ప్రక్కదోవ పట్టించి, వారిని అయోమయంలో పెట్టి, రెండు విధాలుగా రైతులను నష్టపరిచింది. కేవలం కాలువలు త్రవ్వక పోవడమే కాదు. కొంత భాగానికి నీరు ఇస్తామని అన్నారు. ఎక్కడ ఇస్తారో తెలియలేదు. నారుమళ్లు పోసుకున్నారు. నీరు ఇవ్వకపోవడంవల్ల, నోటి వద్దగల సిద్ధాన్నాన్ని తోసేసినట్లు అయింది. మళ్లు ఎండిపోయాయి. రెండు విధాలుగా రైతులు దెబ్బతిన్నారు. నారుమళ్లకు నీరు ఇవ్వలేదు. డ్రయినేజీ పనులు జరుగలేదు. ఈ విధంగా రైతులను ప్రక్కదోవ పట్టించి, రైతులను మభ్యపెట్టే విధానం. కనుక సభానాయకులు సమాధానం చెప్పాలి నష్ట పరిహారం ఇవ్వమనండి.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– రామారావుగారూ, తమరు చెప్పేదానికీ, ప్రశ్నకూ సంబంధలేదు. వరల్డ్ బ్యాంక్ లోన్ గురించి ప్రశ్న. ఎగ్జిక్యూషన్ గురించి కాదు.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, అప్పు తెచ్చుకుని పప్పుకూడు ఎందుకు? నోటివద్ద సిద్ధాన్నం పాడుచేశారు. దయచేసి అడగండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎగ్జిక్యూషన్ గురించి వేరే ప్రశ్నలు వేయవచ్చు. వేరే ప్రశ్నలున్నాయి. ఇది డిఫరెంట్ ఇష్యూ. ప్రశ్నకు సంబంధం లేనిది.

శ్రీ ఎన్.టి. రామారావు:– రైతులు నష్టపడ్డారు. వారికి నీరు ఇవ్వలేదు. కాలువలు ఎండిపోతున్నాయి అని మేము అడుగుతుంటే సంబంధం కాదు అంటారేమిటి?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– సమస్య లేదని అనడం లేదు. ఈ ప్రశ్నతో సంబంధం లేదంటున్నారు.

(ఇంటరప్షన్స్)

రామయ్యగారూ చెప్పండి. డైరెక్ట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ పి. రామయ్య:– క్వశ్చన్ పరిధికి దాటిపోను. సంబంధించినదే అడుగుతాను. రుణం తెచ్చారు కదా? దానికి నియమనిబంధనలు అడిగాము. ఐ.బి.ఆర్.డి., ఐ.డి.ఎ. వంటివి అన్నారు. సీక్రెట్‌కాదు కదా? దానికి నిబంధనలు చెప్పండి. రుణం తెచ్చి, ఎగ్జిక్యూట్ చేస్తున్నారు కదా? ఆ పనులను అమలు చేయడానికి తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా? ఎంత మంది ఇంజనీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి? వాటిని ఖాళీగా ఉంచి ఎట్లా అమలు చేస్తారు? మెషినరీ లేకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా ఎట్లా అమలు చేస్తారు?

శ్రీ జె. ప్రసాదరావు:– ఇంజనీర్లను పోస్టుచేయడం జరిగింది. ఒక చీఫ్ ఇంజనీరును, ఆరుగురు ఎస్.ఇ.ల పోస్టులను భర్తీచేశాము. లోన్ పోర్షన్ అడిగారు కనుక అంతవరకే చెప్పాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా అంటున్నారు.

శ్రీ జె. ప్రసాదరావు:– ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– వారు మిస్‌లీడ్ చేస్తున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఇంజనీర్లు లేరు. పేపర్‌లో వచ్చింది. స్ట్రయిక్ మీద పోతామని ఇంజనీర్లు పెట్టరిస్తున్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంక వదిలేయండి. ఈ రోజు టెండర్స్ విషయంలో 304 ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎందుకు ఈ సమావేశాలు?....

Mr. Deputy Speaker:- All this talk does not go into record.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– ఎందుకండీ ఈ సమావేశాలు, ప్రభుత్వ బిల్లులు పాస్ చేసుకోడానికా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు సీనియర్ సభ్యులు. ప్రతి ప్రశ్నకూ 5 నిమిషాలు మాత్రమే ఇవ్వాలని బి.ఎ.సి.లో తీర్మానించారు. దీనికే 20 నిమిషాలు ఇచ్చాము. అయినా సంతృప్తిపడకపోతే, అడగడానికి వేరే పద్ధతులున్నాయి. అంతే తప్ప అనవసరంగా కోప్పడితే సభా సాంప్రదాయం కాదు. ఈ ప్రశ్నను ఇంక వదిలేయండి.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- I cannot spend more time on this question. I have already spent 20 minutes. The question is with regard to the terms of loan and you are asking about the execution. Your supplementaries are irrelevant. We have spent ample time on this question.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– దానికి కావలసిన పూర్తి సమాచారం సేకరించాలి.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ విధంగా ప్రశ్న ఎందుకు ఇవ్వలేదు? ఎగ్జిక్యూషన్‌కి సంబంధించినది మరొక ప్రశ్న. *** All that talk 9.0 ఉ.

*** Expunged as ordered by the Chair.

does not go into record because I have not permitted them. I have gone to Question No. 83.

రోడ్ల అభివృద్ధికి చక్కెర సెస్సు

83–

*2881–సర్వశ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు, జె. రత్నాకర్‌రావు (బుగ్గారం):– చక్కెర పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆయా ఫ్యాక్టరీ జోన్‌లోని రోడ్లను అభివృద్ధి చేయుటకు చక్కెర పరిశ్రమల యాజమాన్యం వద్ద చక్కెర సెస్సును ఉంచుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

చక్కెర పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):–

(అ) అవునండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– భాష మంత్రిగారు ఏం అర్థం చేసుకున్నారో, మేము ఏం అర్థం చేసుకున్నామో, ఫ్యాక్టరీలో టన్నుకు రూ. 5 వసూలు చేస్తున్నారు. ఆ జోన్‌లోగల రోడ్లను బాగు చేయడానికి 'సెస్' అంటారో, ఏమని అంటారో కానీ, వసూలు చేస్తున్నారు. సంబంధిత జోన్‌లోనే ఖర్చుచేయాలని జి.వో. కూడా ఉంది. ఒకేవేళ పర్చేస్ టాక్స్ అంటారేమో? 'సెస్' అని నేను అన్నా తప్పు కాదనుకుంటాను. జి.వో.కు భిన్నంగా మొత్తం డబ్బు జనరల్ బడ్జెట్ పూల్‌లో కలిపి, సంబంధంలేని ఏరియాలలో కూడా ఖర్చుచేస్తున్నారు. అట్లా కాకుండా ఆయా ఫ్యాక్టరీల జోన్‌లలోనే ఖర్చుచేయాలని, విడదీసి దానిని కలెక్టరు వద్ద పెట్టాలని డిమాండ్ చేశాము. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న రామారావుగారికి కూడా చెప్పాము. ఆ రకంగా ఏమయినా ప్రతిపాదన ఉందా? నా నియోజకవర్గం మెట్‌పల్లిలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీలో రూ. 50 లక్షలు వసూలుచేసి అక్రమంగా ఖర్చుచేశారు. తిరిగి ఆ డబ్బును ఆ ఫ్యాక్టరీ జోన్‌కి ఇస్తారా?

శ్రీ మహమ్మద్ జానీ:– రూ. 5 టన్నుకు వసూలుచేసే డబ్బు ఆ ప్రాంతంలోని రోడ్ల నిర్మాణం కోసం ఖర్చుచేయాలి. విద్యాసాగరరావుగారు

చెప్పినట్లుగా కలెక్టరు అధ్యక్షతనంలో ఒక జిల్లా కమిటీ – పంచాయతీరాజ్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, మునిసిపల్ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లను పెట్టి, ఈ డబ్బు జిల్లాలవారీగా ఎలాట్‌చేశారు. రోడ్స్ నిర్మాణంకోసం ఆ విధానమే ఇప్పుడు అమలులో ఉంది. అమేరకు 1990-91కి కరీంనగర్‌లోని ముత్యంపేట ఫ్యాక్టరీ జోన్‌కి రూ. 4,85,000 కేటాయించడం జరిగిందని తెలియచేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ డబ్బు వేరే ఏరియాలకు డైవర్ట్ చేశారని అంటున్నారు.

శ్రీ మహమ్మద్ జానీ:– డైవర్ట్ చేయడానికి వీలులేదు.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు క్షమించాలి. వారికి ఈ విషయం తెలియకపోవచ్చు. పంచాయతీరాజ్, మునిసిపాలిటీలకు సంబంధించినంతవరకూ వారు చెప్పింది వాస్తవమే. కమిటీ ఉంది. ఆర్.అండ్ బి.కి సంబంధించి అడుగుతున్నాము. గత 7 సంవత్సరాల నుంచీ దీని గురించి మేము అడుగుతున్నాము. ఈ శాఖ డబ్బు జనరల్ పూల్‌లో కలుపుతున్నారు. దీనికి గాను చట్టం తేస్తారో, జీ.వో. తెస్తారో, ఏం చేస్తారో చెయ్యమనండి. ఒకవేళ ఇదివరకే ఉంటే, ఆ ప్రొసీడింగ్స్ ఇవ్వమనండి. ఇదివరకు లేదు. కేవలం పంచాయతీరాజ్, మునిసిపాలిటీలలోనే ఇస్తున్నారు. ఆర్, అండ్. బికి. జనరల్ పూల్‌లో అవుతోంది. జీ.వోకు విరుద్ధంగా జరుగుతోంది. అధికారుల బ్రహ్మాండమ్మైన ఆలోచన చెప్పమనండి. ఏదయినా నిర్ణయం తీసుకుంటే ఆ ప్రొసీడింగ్స్ నెంబరు ఇవ్వమనండి.

శ్రీ మహమ్మద్ జానీ:– అంత బ్రహ్మాండంగా ఆలోచించే వాడిని కాను కానే ఖచ్చితంగా రోడ్స్ కోసం బడ్జెట్‌లో ప్రొవిజన్ పొందుపరిచారు. దామాషా ప్రకారం 50 శాతం పంచాయతీరాజ్‌కి, 35 శాతం రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌కు, 10 శాతం మునిసిపాలీలకు ఇచ్చే విధానం ఇప్పుడు అమలులో ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– 50 శాతం పంచాయతీరాజ్‌కి అన్నారు. అయితే ఆ జి వోకు భిన్నంగా జరుగుతోంది. జనరల్ బడ్జెట్‌లో కలపడం వల్ల ఆ ఫ్యాక్టరీ జోన్‌లో ఇవ్వడంలేదు. ఫ్యాక్టరీకి 100 కి మి. అవతల

ఉన్న రోడ్స్‌కు తీసుకుంటున్నారు. In the name of sugar tax because it is in the general budget.

శ్రీ మహమ్మద్ జానీ:– చెకప్ చేస్తాము.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– ఎన్ని రోజులు చెకప్ చేస్తారు? దయ చేసి శ్రీనివాసులు రెడ్డిగారు నా రెస్యూకి రావాలి. వారు మంత్రిగా ఉండగా మీటింగ్ పెట్టారు. ఎన్ని చెప్పినా అర్థం కాకపోతే....

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (కొవ్వూరు):– ఎందుకు నేనంటే 'వంటి కాలి మీద' వస్తున్నారు.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– రాము. ఈ రోజు చెప్పండి. రైతు షుగర్‌కేన్ తీసుకువెళ్లినప్పుడు, రోడ్స్ డిటీరియరేట్ కండిషన్ కావడంవల్ల అక్కడే ఖర్చుచేయాలని జి.వో. ఉంది. 7 సంవత్సరాల నుంచి అడుగుతున్నాము. ఇంకా చెకప్ అంటే ఎట్లా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– సీరియస్‌గా కన్సిడర్ చెయ్యండి.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– రేపు మీటింగ్ పెట్టమనండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– సెషన్ టైంలో ఎట్లా వీలవుతుంది?

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– శ్రీనివాసులు రెడ్డిగారు వారి ఛేంబర్‌లో ఇప్పుడు మీటింగ్ పెట్టి ప్రొసిడింగ్స్ సబ్మిట్ చేశారు. సెక్రెటరీ పంచాయతీ రాజ్ అంతా కూడా ఉన్నారు. వారు ఒప్పుకున్నారు. అంతా అయిపోయింది. వారు మీటింగ్ పెడితే అయిపోతుంది.

శ్రీ మహమ్మద్ జానీ:– వారు చెప్పిన విధంగా మీటింగ్ పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు. ఆర్. అండ్ బి. అధికారులను, విద్యాసాగరరావుగారినీ కూడా పిలిచి మీటింగ్ పెడతాను. మాట్లాడుకుందాము.

శ్రీ వి. నరసింహారెడ్డి (జహీరాబాద్):– అధ్యక్షా, షుగర్ సెస్ 7 సంవత్సరాల నుంచీ బాకీపడింది. గవర్నమెంటు నుంచి ఎలాట్ కావాలి. మా జిల్లాలో రూ. 35 లక్షలు ఎలాట్‌మెంట్ కావలసి ఉంది. గత సంవత్సరం బడ్జెటులోనే అడిగాము. మంత్రిగారు కూడా హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ ఆ షుగర్ సెస్ బకాయి ఎలాట్ కాలేదు. ఈ సంవత్సరం అయినా ఎలాట్ చేస్తారా? విద్యాసాగరరావుగారు చాలా ముఖ్యమైన విషయాలు చెప్పారు.

ఏ జోన్‌లో వసూలు చేసింది అక్కడే ఖర్చుచేయాలి. కానీ 7,8 సంవత్సరాల నుంచీ అట్లా కావడంలేదు. జనరల్ ఫూల్‌లోవేసి, వేరే ప్రాంతాలకు ఖర్చు చేస్తున్నారు. మా జిల్లా రైతులకు నష్టం జరుగుతోంది. రోడ్స్ సరిగ్గా లేవు. మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, మెదక్ జిల్లాకు కూడా అలాట్ 9.10
మెంట్స్ ఉన్నాయి. మరి స్పెసిఫిక్‌గా ఆ ఫ్యాక్టర్ జోన్‌లో చేయలేదంటే అక్కడ ఉ.
కూడా విద్యాసాగరరావుగారు చెప్పినట్లు మీటింగ్ పెట్టవలసిన అవసరం వస్తుంది.

శ్రీ జె. రత్నాకరరావు:– అధ్యక్షా, 12,500 టన్నుల వరకే గానుగ ఆడుతున్నది. దీనిని ఇంకా 2,500 టన్నుల వరకు పెంచుతామన్నారు. మరి దీని మీద ఎంత డబ్బు ఖర్చుచేసి ఎప్పటి వరకు పూర్తిచేస్తారు?

శ్రీ మహమ్మద్ జానీ:– ఇప్పుడు వారు అడిగినది మెట్‌పల్లి చెక్కర యూనిట్ గురించి అనుకుంటాను. 12,500 టన్నుల కెపాసిటీ కలిగిన దానిని ఇంకా 2,500 టన్నుల కెపాసిటీకి పెంచడానికి ప్రభుత్వ పరిధిలో పరిశీలన జరుగుతున్నది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మంత్రిగారు ఇంతవరకు సభ్యులకు చెప్పినది కరెక్ట్. ఈ షుగర్ సెస్ రైతులు పే చేస్తారు. ఇది గవర్నమెంట్ డబ్బులుకావు. గవర్నమెంట్‌కు అడ్జస్ట్ అవుతుంది. తిరిగి గవర్నమెంట్ రోడ్స్ డెవలప్ చేయడం కోసం ముఖ్యంగా వారు ఉద్దేశించిన ఆ షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లో షుగర్ తేవడానికి రోడ్లు వేస్తున్నారు. అయితే ఆర్. అండ్ బి.కి ఇక్కడి నుంచే ఒక అమెండ్‌మెంట్ ఇస్తున్నారు. ఇంత పోర్షన్ మునిసిపాలిటీకి, ఇంత పంచాయతీరాజ్‌కు అని ఇచ్చిన తరువాత చాలా షుగర్ ఫ్యాక్టరీలలో ఇది సక్రమంగా ఇంప్లిమెంట్ కావడం లేదు. కొంత మంది శాసనసభ్యులు కానీ, రాజకీయ నాయకులుకానీ, ఇంటర్ ఫియర్ అయి నాన్ షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లో కూడ రోడ్లు కేటాయించుకున్నారు. నేను మంత్రిగారిని అడిగేది ఈ రోజు కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అదేవిధంగా గవర్నమెంట్ షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఆ షుగర్ ఫ్యాక్టరీ ఆ జోన్‌లలో పెట్టి గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్‌నే ఎగ్జిక్యూట్ చేయమనండి. మాకు అబ్జక్షన్ లేదు. ఆ విధంగా చేస్తేనే న్యాయం జరుగుతుంది కాబట్టి దానిని ఆలోచిస్తారా? ఆ విధంగా చేస్తారా?

శ్రీ మహమ్మద్ జానీ:– ఆలోచన చేస్తాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ ఫండ్స్ ఫ్యాక్టరీకి ఇచ్చి డిపార్ట్‌మెంట్‌కు అలాట్ చేస్తారు గదా.

శ్రీ మహమ్మద్ జానీ:– నేను కూడా వ్యక్తిగతంగానే ఆలోచిస్తున్నాను. కానీ డిపార్ట్‌మెంట్‌పరంగా ఆలోచన చేయవలసి ఉన్నది. డిపార్ట్‌మెంట్ యాక్స్‌ప్ట్ చేయవలసి ఉన్నది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, ఈ షుగర్‌కేన్ సెస్‌లో నిధులను పంపిణీ చేయడానికి కలెక్టర్‌గారి అధ్యక్షతన జిల్లా స్థాయిలో కమిటీలు వేశారు. కానీ శాసనసభ్యులకు స్థానంలేదు. ప్రాముఖ్యత యివ్వడంలేదు. వారికి ప్రాముఖ్యత ఇచ్చినట్లయితే ఈ అవకతవకలు జరగడానికి అస్కారం ఉండదు. కాబట్టి వారు శాసనసభ్యులకు ఆ కమిటీలో స్థానం యివ్వడానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి.

శ్రీ మహమ్మద్ జానీ:– విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు ప్రస్తుతం జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్‌గారి అధ్వర్యంలో ఉన్నది. మరి లోకల్ ఎం.ఎల్.ఎ. లను ఇన్‌వాల్వ్‌చేసే మాట సబబుగానే కనపడుతున్నది. నేను కన్సిడర్ చేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– షుగర్ ఫ్యాక్టరీకి ఆ రోజున డబ్బులు ఖర్చుపెట్టాలి. మళ్ళీ ఎం.ఎల్.ఎ.లు ఉంటే వేరే పెట్టిస్తారా? అందుకని వారు చెప్పలేక పోతున్నారు. ఇది షుగర్ ఫ్యాక్టరీ డబ్బులు. వారికి యివ్వండి. వారే చేసుకుంటారు. మనకెందుకు వచ్చింది. కావాలంటే మనం కూడా రికమెండ్ చేద్దాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లో ఉన్న ఎం.ఎల్.ఎ. లను ఇన్‌వాల్వ్‌చేస్తే ఉపయోగం జరగవచ్చు.

శ్రీ మహమ్మద్ జానీ:– ఇప్పుడు రెండు విధాల అభిప్రాయాలు వస్తూ ఉన్నాయి. అటు విఠల్‌రెడ్డిగారు చెప్పినది ఎం.ఎల్.ఎ.లను ఇన్‌వాల్వ్‌చేస్తే మేలు జరుగుతుందని.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎం.ఎల్.ఎ.లు అంటే జోన్‌కు సంబంధించిన ఎం.ఎల్.ఎ.లు.

మహమ్మద్ జానీ:– ఫ్యాక్టరీ ఏ ఎం·ఎల్·ఎ·ల జోన్‌లో ఉంటే ఆ ఎం·ఎల్·ఎ·లే కమిటీలో మెంబర్లుగా ఉంటారు·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి (కమలాపురం):– సెంట్రల్ గవర్న మెంట్, వాటర్‌మీద, షుగర్ ఫ్యాక్టరీ మీద, మైనింగ్ విషయంలో కూడా సెస్సు వసూలుచేస్తున్నది· ఆ సెస్‌ను లోకల్ బాడీకి యివ్వాలి· అలాగే షుగర్ ఫ్యాక్టరీకి యివ్వవలసి ఉన్నది· కానీ షుగర్ ఫ్యాక్టరీల ద్వారా వసూలు చేస్తున్న సెస్ ఎప్పటి నుంచి జనరల్ బడ్జెట్‌లో కలుపుకుంటున్నారు? అంతకు మునుపు కూడా ఉండెనా లేక కేవలం 7 సంవత్సరాల నుంచి మాత్రమే ఇది జనరల్ బడ్జెట్‌లో కలుపుకుంటున్నారా? ఇది ప్రభుత్వ విధానానికి తప్పుగాదా? సెస్ పెట్టిన పాలసీకి తప్పుకాదా?

శ్రీ ఎం· రఘుమారెడ్డి (నల్గొండ):– 35 సంవత్సరాల నుంచీ ఉన్నది

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– 35 సంవత్సరాల నుంచి కాదు సార్· గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఈ సెస్‌ను జనరల్ బడ్జెట్‌లో కలిపినారు· మంత్రిగారికంటే ముందే నేను చెబుతున్నాను· డబ్బులు లేక దివాళాతీసి తెలుగుదేశం ప్రభుత్వం మైనింగ్ సెస్సులు, అన్ని సెస్సులు రాయలసీమలో కలుపుకున్నారు· వారు చేసిన తప్పులు మరచిపోయి ఎవరో చేసినట్లుగా నిలబెట్టడం ఏమిటి?

(అధికారపక్షం నుండి గౌరవ సభ్యులు బల్లలు పరిచారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎప్పటి నుంచి కలిపినా ఇక నుంచి సపరేట్ చేస్తాము అంటున్నారు·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– మైనింగ్ సెస్ కాదు సార్· షుగర్ సెస్ ఎప్పటి నుంచి కలుపుకుంటున్నారు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒకప్పుడు ఇది సపరేట్‌గా ఉండేది· 7,8 సంవత్సరాల నుంచే జనరల్ బడ్జెట్‌లో కలుపుతున్నారు·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– కలుపుకునే దానికి వీలులేదు ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్డర్· సెస్సు అనేది లోకల్‌గా యుటిలైజ్ చేయాలి· అది కలుపుకునే దానికి వీలులేదు· జనరల్ బడ్జెట్‌లో కలుపు కుంటున్నారు ఎప్పటి నుంచి జరుగుతూ ఉన్నది? ప్రభుత్వ విధానానికి తప్పు అవునా, కాదా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎప్పటి నుంచి కలిపినా, ఇది కలపకుండా ఉండడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ మహమ్మద్ జానీ:– గవర్నమెంట్ ఆఫ్ ఇండియా షుగర్ సెస్ వసూలుచేసే దానికి, నాకు సంబంధంలేదు. రాష్ట్ర ప్రభుత్వం పర్‌ఛేజింగ్ టాక్స్ వసూలు చేస్తుంది. ఆ పర్‌ఛేజింగ్ టాక్స్ వసూలుచేసిన దగ్గర నుంచీ ఇప్పుడున్న విధానమే అమలులో ఉన్నది. కావాలంటే నా దగ్గర ఫిగర్స్ కూడా ఉన్నాయి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు ఆ ఫిగర్స్ అవసరంలేదు.

జంటనగరాల చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు

84–

*1233–శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాల చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో, అందు నిమిత్తం చేసిన బడ్జెటు కేటాయింపు ఎంత;

(ఇ) దానిని ఎప్పటికి పూర్తిచేస్తారు?

ముఖ్యమంత్రి తరఫున పౌరసరఫరాలశాఖ మంత్రి (శ్రీ పి. వెంకట్రావ్):–

(అ) అవునండీ. 1980 లోని ప్రకటిత మాస్టర్ ప్లానులో అవుటర్ రింగు రోడ్డును వేయాలన్న ప్రతిపాదన ఉంది. కానీ, హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ దానిని వెంటనే చేపట్టడానికి పథకాలేవీ రూపొందించ లేదు.

(ఆ) (ఇ) ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు హైదరాబాద్ చుట్టూ పట్ల జనసమ్మర్ధం ఎక్కువగా ఉన్నది. ప్రతి వెహికల్ హైదరాబాద్‌కు రావాలంటే ఇబ్బంది కలుగుతూ ఉన్నదనే ఉద్దేశ్యంతో ఇంటరనల్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్ వేయాలనేది ప్రభుత్వ ప్రతిపాదనలో ఉందా అని నేను రెండు క్వశ్చన్‌లు వేశాను. కానీ ఎందుకో ఇంటర్‌నల్ రింగ్ రోడ్ విషయం

లేకుండా అవుటర్ రింగ్ రోడ్ విషయమే వచ్చింది. దీనికి హుడా ఏదో చేస్తుందని ఆలోచించారు. తరువాత ఏమీ లేదు. అసలు ఇది అవసరమని భావించి ప్రభుత్వం దీని గురించి ఆలోచన చేస్తుందా? ఇది అవసరమని భావిస్తే నాకు తెలిసినంత వరకు ఈ రింగ్ రోడ్ ఆర్. అండ్ బి. డిపార్ట్ మెంట్ మెయిన్‌టెయిన్ చేయాలి. హుడా వాళ్ల దగ్గర డబ్బులు ఉండవనే ఉద్దేశ్యంగా ఇది ప్లానింగ్ వర్క్ హుడాకు ఉంటుంది. తరువాత ఎగ్జిక్యుషన్ అప్ వర్క్ అలాట్‌మెంట్ ఈ బడ్జెట్ కేటాయింపులన్నీ ఆర్. అండ్ బి. ద్వారా జరగాలనే ప్రతిపాన ఉన్నది. ఇంటర్‌నల్ రింగ్‌రోడ్ కూడా ఆర్. అండ్ బి. చేపడుతున్నదని నాకు సమాచారం అభ్యర్థన. సబ్‌మిట్ టు కరెక్షన్. కానీ దానిని కూడా ఆర్. అండ్ బి. డిపార్ట్‌మెంట్‌తో అతి త్వరలో చేయిస్తారా? చేయించకపోతే ఈ రోజున జనసమ్మర్ధత తగ్గించడానికి ప్రభుత్వం వద్ద రింగ్‌రోడ్ గాకుండా ఇంకా ఏదయినా మార్గాలు ఉన్నాయా?

శ్రీ పి. వెంకట్రావ్:– పెద్దలు రఘుమారెడ్డిగారు అన్నట్లు అవుటర్ రింగ్‌రోడ్, ఇంటర్‌నల్ రింగ్‌రోడ్స్ ఉన్నాయి. అవుటర్‌నల్ రింగ్‌రోడ్ ఏమో కావాలని వాల్లు మాస్టర్ ప్లాన్‌లో ప్రపోజ్ చేయడం జరిగింది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుండి దానికి కావలసిన ఇన్‌ఫాస్ట్రక్చర్ రాలేదు. ఇంకా పెద్ద, పెద్ద లేఅవుట్స్‌కు డబ్బురాలేదు. కాబట్టి కొంత కాలం పట్టవచ్చు. అలాగే ఇన్ సర్కిల్ వర్క్‌వారు చెప్పినట్లు ట్రాఫిక్ లోడ్ తగ్గడానికి ఈ సర్కిల్ అవసరం అనేది ఆలోచించడానికి ఒక ప్రతిపాదన తీసుకోవడం జరిగింది. మొత్తం రోడ్డు ఆర్. అండ్ బి. డిపార్ట్‌మెంట్‌కు చెంది ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. కాకపోతే ఇన్నర్ రింగ్‌రోడ్ టోటల్ 52 కిలో మీటర్స్‌లో 5.5 కిలో మీటర్ బ్యాలెన్స్ ఉన్నది. దానిని ప్రయత్నం చేయడానిక ఇప్పుడు ఆర్. అండ్ బి. వాళ్లు టేకప్ చేస్తున్నారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఇంటర్‌నల్ రింగ్‌రోడ్డులో వారు చెప్పినట్లు ఇంకా 5.5 కిలో మీటర్స్ ఫామ్‌చేయాలి. ఇంటర్‌నల్ రింగ్‌రోడ్ మెయిన్ టెనెన్స్ అసలు బాగాలేదు.

శ్రీ పి. జానర్ధనరెడ్డి:– ఇప్పుడు రోడ్ల పరిస్థితి....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ముఖ్యంగా జనార్ధనరెడ్డిగారు సిటీ ఎం.ఎల్.ఎ. కాబట్టి వారు నా రెస్పూన్సకు రావాలి. ఎందుకంటే సిటీ పరిస్థితి వారికి తెలుసు. ఎంత ట్రాఫిక్ రద్దీ ఉన్నది వారికి తెలుసు ఇప్పుడు ఓల్డ్ సిటీకి పోవాలంటే ముందు చాలా ఇరుకు అయిన రోడ్డు. అదే

విధంగా సంతోష్‌నగర్ నుంచి చంద్రాయణగుట్టకు, చంద్రాయగుట్ట మీదుగా రాజేంద్రనగర్‌కు వేసిన రోడ్ మెయిన్‌టినెన్స్ చాలా అధ్వాన్నంగా ఉన్నది. వెహికల్ నడచని పరిస్థితి ఉన్నది. చార్మినార్ ద్వారా వెళ్లలేము. కల్వకుర్తిపోయే రోడ్డు చాలా ఇబ్బందిగా ఉన్నది. అసలు వేటి మెయిన్ టినెన్స్‌కు డబ్బులు లేవు. సరిగా చేయడం లేదు. అవుటర్ రింగ్‌రోడ్ ముందు ఫామ్‌చేయాలి. ఫామ్‌చేసిన ఇంటర్‌నల్ రింగ్‌రోడ్ మొత్తం పూర్తిచేయాలి. రోడ్డు వర్క్ చేయడానికి వారికి ఎంత డబ్బు అవసరం ఉన్నది? అసలు డబ్బును కేటాయించారా? కేటాయించకపోతే ఎప్పుడు కేటాయిస్తారు? ఎంత లోపల ఈ రోడ్డు బాగుచేస్తారు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంటర్‌నల్ రింగ్‌రోడ్ ఇక్కడ రిలవెంట్‌కాదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– నేను రెండు క్వశ్చన్‌లు వేశాను. అది మిస్ అయింది.

9.20 ఉ. మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇక్కడకు వచ్చి క్వశ్చన్ వేయడం మంచిది కాదు. క్వశ్చన్ ఎలా వేయాలో నేర్చుకోండి. అలవాటు చేసుకోండి. ఇర్రెలవెంట్‌గా క్వశ్చన్‌చేస్తూ, మీ యిష్టం వచ్చిన పద్ధతిగా మాట్లాడకండి. మర్యాదగా మాట్లాడడం నేర్చుకోండి.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మొత్తం ప్లాన్‌లో పెట్టిన ఇతర రోడ్ యన్స్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ టేకప్ చేయాలి. ఇన్నర్ సర్కిల్ 5.5 కిలోమీటర్లు కంప్లీట్ చేయడానికి ప్రొవిజన్ ఉంది. ఆర్. అండ్ బి. మెయింటినెన్స్ బాగుందని నేను అనడంలేదు. బాగాలేదు కనుకనే మరల పని టేకప్ చేస్తున్నాము. ఫస్ట్ ప్లాన్‌లోనే చేస్తాము. ఇది కంటిన్యూయస్ ప్రాసెస్.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఆర్. అండ్ బి. మినిష్టర్‌గారు యిక్కడ ఉన్నారు. జంటనగరాల ప్రజలకు సంబంధించిన యిస్యూ. వారు మెయిన్ టెయిన్ చేయడానికి ఎలోకేషన్ ఉంది. ఇది జంటనగరాలలో నివసించే సుమారు 50 లక్షల ప్రజలకు సంబంధించిన సమస్య అని మంత్రిగారు అర్థంచేసుకోవాలని కోరుతున్నాను. ఆర్. అండ్ బి. మినిష్టర్‌గారు ఏమి చేస్తున్నారో మాకు ఇన్ఫర్మేషన్ పాస్ అన్ చేయమనండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది ఇన్నర్ రింగ్‌రోడ్ విషయంలో చాలా అవసరం కాబట్టి చెప్పండి.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మొత్తం అయిపోయింది. ఆర్. ఇండ్ పే. టేకప్‌చేస్తుంది. 5.5. కిలోమీటర్లు మిగిలిపోయింది. దానికి 5 కోట్ల రూపాయలు కావాలి. ఈ వర్క్ పూర్తచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):– అధ్యక్షా, 1980లో అవుటర్ రింగ్‌రోడ్ లోన్ ఎమౌంట్ శాంక్షన్ చేశారు. ఆ ఎమౌంట్ ఎంత? మినిష్టర్‌గారు తెలియచేయాలి. ఇప్పుడు లోన్ ఎమౌంట్ శాంక్షన్ చేసిన తరువాత కూడా ఎందుకు వర్క్ టేకప్ చేయలేదు? ఇంటర్నల్ రింగ్‌రోడ్ కూడా టేకప్‌చేసిన తరువాత ఇంకా కంప్లీట్ ఎందుకు చేయలేదు. ఆ రోడ్డు చాలా హీన పరిస్థితిలో ఉంది. ఎప్పుడు కంప్లీట్ చేస్తారో మినిస్టరుగారు తెలియచేయాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంటర్నల్ రోడ్డు సందర్భంలో చెప్పండి.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఇంటర్నల్ సర్కిల్ విషయం చెబుతాను. ఇంతకు ముందు 6.10 లక్షలు ఖర్చుపెట్టారు. 5.5 కు ప్లాన్ ఉంది. దానికి 5 కోట్ల రూపాయలు రావాలి. రాగానే చేస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మేము ప్రశ్నవేసేది ఎందుకంటే దానికి సర్వేన సమాధానం చెప్పించడానికి. అవుటర్ రింగ్‌రోడ్ గురించి రఘుమారెడ్డిగారు అడిగారు. అల్‌రెడి ఇన్నర్ రింగ్‌రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా ప్రారంభించి, ఇప్పటివరకు పూర్తిచేయలేదంటే ట్రాఫిక్ చాలా యిబ్బందికి గురౌతుంది. హైదరాబాద్ పట్టణ ట్రాఫిక్ అందరికీ తెలిసినదే. మంత్రిగారిని అడిగితే రింగ్‌రోడ్డు మొదలు పెడతామంటున్నారు. ఇంకా అందులో 5.5 కిలో మీటర్లు పూర్తికాలేదు అంటున్నారు. 5 కోట్ల రూపాయలు కావాలి. 5.5. కిలో మీటర్లు పూర్తిచేయడానికి ఈ సంవత్సరంలో ఎంత డబ్బు కేటాయించారు? కనీసం సంవత్సరంలో పూర్తిచేస్తారా? సర్వేన సమాధానం కావాలి.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– దానికి ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాబ్లమ్ ఉంది. 5 కోట్ల రూపాయలు డబ్బు కావాలి. ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించిన సమస్యలకు కలెక్టర్‌గారు కూడా తోడ్పడవలసిన అవసరం ఉంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రశ్నలో ఈ విషయంలేదు కాబట్టి ఆన్సర్ చేయవలసిన అవసరంలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– హైదరాబాద్ నగరం గురించి మీకు ఏమి తెలుసు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు తెలిసినంత తెలియకపోవచ్చు కానీ ప్రశ్నగురించి చాలా తెలుసు. ఇన్నర్ రోడ్ గురించి ప్రశ్నవేశారు. దానికి సమాధానం చెప్పారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఇన్నర్ రోడ్ విషయంలో, నా నియోజకవర్గంలో ఉన్న అత్తాపూర్ బ్రిడ్జి నుంచి మెహిదీపట్నం వరకు ఉన్న రోడ్డు, తుఫాను రాక మునుపు కొట్టుకు పోయింది. ఎందుకు కొట్టుకు పోయిందంటే దానికి స్మెడ్ బ్రేస్‌లేవు. రోడ్లు వేస్తున్నచోట్ల వర్షం నీరుకానీ, మురుగు కాలువల నీరుకానీ పోవడానికి వేరే అవకాశం లేక ఈ విధంగా జరుగుతుంది. ఎందుచేత ఈ రకంగా జరుగుతుంది? మంత్రిగారు ఆర్. అండ్ బి. వారు చేపట్టారని చెబుతున్నారు. మూడు వాళ్లు చేపడుతున్నారని అంటున్నారు. ఈ 5.5 కిలోమీటర్ల విషయంలో ఆర్. అండ్ బి. వారికి యిస్తున్నారా? లేదా? మూడవాళ్లు చేస్తారా? లేదా? మూడవాళ్లను ఇందులోనుండి తొలగించాలని నా విజ్ఞప్తి.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఆర్. అండ్ బి. మెయిన్‌టెయిన్ చేస్తుంది. ఆ డిపార్ట్‌మెంట్ నుండి టేకప్‌చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– బడ్జెట్‌లో మూడాకు కేటాయించారు. ఆర్. అండ్ బి. చేయాలి. 1980 నుండి అవుటర్ రింగ్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ విషయం కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలయింది. 5 సంవత్సరాల నుండి పనులు జరగడంలేదు. అత్తాపూర్ నుండి మెహదీపట్నం వరకు పూర్తికాలేదు. దానికి సమాధానం ఏమిటి?

జూరాల ప్రాజెక్టు

85–

*2591–సర్వశ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్), కె. రామచందర్‌రావు (కొల్లాపూర్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1991 చివరకు జూరాల ప్రాజెక్టును పూర్తిచేయుటకు ప్రభుత్వం తన నిబద్ధతను తెలిపిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు రిజర్వాయరుయొక్క ప్రతిపాదిత సామర్థ్యము ఎంత, అందుకై 1990లో కేటాయించిన సొమ్మెంత?

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ పి. వెంకటరావు):–

(అ) జూన్ 92 నాటికి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రింద పాక్షికంగా ప్రయోజనం కల్గించడం ద్వారా 44,800 ఎకరాలకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ప్రారంభంలో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. అయినప్పటికి, 1995–96 నాటికి ప్రాజెక్టును పూర్తిచేయాలని ఉద్దేశించడమయింది.

(ఆ) ప్రతిపాదించిన రిజర్వాయరు సామర్థ్యం 11.94 టి.ఎం.సి.లు 1990–91 సంవత్సరానికి కేటాయించిన మొత్తం. రూ. 24.00 కోట్లు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఈ బ్రిడ్జి రిజర్వాయరు కెపాసిటీ ఎంత అంటే ఇందులో నీరు 10.5 టి.ఎం.సి. అని ఇదివరకు సమాచారం మన కున్నది. కానీ, ఇప్పుడు వారు పెంచి 11.94 టి.ఎం.సి. అన్నారు. ఈ రిజర్వాయరులో ఏమన్నా మార్పులు, చేర్పులు చేసినారా? ఈ టి.ఎం.సి. పెంచడానికి కారణాలు వివరంగా చెప్పాలి.

ఈ ప్రాజెక్టు క్రింద ఎంత మొత్తం ఆయకట్టు ఉంది? ఆయకట్టు భూమి సాగులోకి తేసుకువచ్చే ప్రయత్నం ఎప్పుడు చేస్తారు? మీరు ఈ ప్రాజెక్టుకు గత సంవత్సరం 24 కోట్ల రూపాయలు కేటాయించారు. మాకు అందిన సమాచారంబట్టి, 13 కోట్ల రూపాయల కంటె ఎక్కువ ఖర్చు కాలేదు. ఇది వాస్తవమేనా? వాస్తమయితే, ఎందుకు ఈ వెనుకబడిన ప్రాంతాలు, డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలలో ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేస్తున్నారు? మొత్తం కేటాయించిన డబ్బు ఎందుకు ఖర్చుపెట్టలేదు?

శ్రీ పి. వెంకటరావు:– అధ్యక్షా, అబౌ సోర్టరేజ్ అంటే గ్యాస్ సోర్టరేజ్ 11.94 టి.ఎం.సి. మొదటి స్టేజ్‌లో ఆయకట్టు భూమి 1 లక్ష 2 వేల ఎకరాలు. ఇంతవరకు ఖర్చుపెట్టింది 13 కోట్ల రూపాయలు. ఇది వాస్తవము. మిగిలిన 11 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలి. ఇందులో ఆరున్నర కోట్ల రూపాయలు తుంగభద్ర కేసులో యిస్తే, మిగిలినది ఈ ప్రాజెక్టుకు ఈ మార్చి 31 తేదీలోపల ఖర్చుపెడతాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నీరు 17.84 టి.ఎం.సి. ఆ మేరకు రిజర్వాయరు కట్టకుండా దానిని తగ్గించడానికి గల

కారణం ఏమిటి? సి.డబ్ల్యు.సి. యీ ప్రాంతానికి ప్రాముఖ్యం యివ్వాలని, యీ ప్రాంతానికి అన్యాయం జరిగిందని 17.84 టి.యం.సి. వాటరు కేటాయించింది. దానిని తగ్గించడానికి కారణం ఏమిటి? మంత్రిగారు ఒప్పుకున్నారు 24 కోట్లలో 13 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. మాకు 12 అని చెప్పారు. ఈ అన్యాయం ఎంత కాలం భరించాలి.

(బెల్)

అధ్యక్షా, మాట్లాడకూడదు, కూర్చోమ్మంటే కూర్చుంటాను. మా సమస్య పరిష్కారం కావడంలేదు. మేము బలహీనులము, బలవంతులముకాదు. వత్తిడి తెచ్చి పనిచేయించుకునే శక్తిలేదు. మీరు అయినా మా రెస్క్యూకు వచ్చి మాకు న్యాయం కల్పించాలని అడుగుతున్నాను. తమరిని అడుగుతున్నాను, మంత్రిగారిని అడుగుతున్నాను.

Dr. D.L. Ravindra Reddy:- It has been examined throughly and it is found not feasible to have full reservoir level. అంతకన్నా పెంచడానికి వీలులేదని ఎక్స్‌పెర్ట్స ఒపీనియన్ యిచ్చారు. They said that it is not possible to raise to full reservoir level.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అంతకన్నా వీలువుండదనుకుంటే సి.డబ్ల్యు.సి. వారు నీళ్లు ఎలాట్ చేసేటప్పుడు అది దృష్టిలో పెట్టుకోకుండా చేశారా? దాని గురించి ప్రత్యేకంగా వ్రాశారు. సంబంధిత పోర్షన్ చదువుమంటే చదువుతాను. ఆ ప్రాంతానికి లాభము చేకూర్చాలనే ఉద్దేశము ఏ ప్రభుత్వానికి లేదనే బాధకలుగుతున్నది. ఏద్నెనా there are so many ways and means. యింతకు ముందు చెన్నారెడ్డిగారి ప్రభుత్వములో ఒక కమిటీని వేశారు. ముగ్గురు చీఫ్ ఇంజనీర్లతో కమిటీని వేశారు. అందులో నేను ఉన్నాను. ఏ విధంగా నీరు ఉపయోగించాలో ప్రపోజల్సు పెట్టాము ప్రభుత్వానికి. ఆ ప్రతిపాదనను ఏమ్నెనా అమలుచేసి సి.డబ్ల్యు.సి. ఎలాట్ చేసిన నీటిని ఉపయోగిస్తారా అని అడుగుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఈ ప్రభుత్వానికి దురుద్దేశము ఏమీ లేదు ఎక్కువ సబ్మెర్షన్ ఉంటుందనే దృష్టితో ఎక్స్‌పర్ట్స అంతవరకే యిచ్చారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ముఖ్యమంత్రిగారికి ప్రపోజల్సు యిచ్చాము యీ నీరు ఎట్లా వాడాలని – భీమా ప్రాజక్టు క్రింద తీసుకువస్తారా – ఏమి చేయాలనే దాని గురించి రకరకాల ప్రతిపాదనలు యిచ్చాము. వాటి విషయం ఏమిటీ?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– పరిశీలిస్తాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల్):– అధ్యక్షా, 24 కోట్లలో 12 కోట్ల ఖర్చుపెట్టారా, 13 కోట్ల ఖర్చుపెట్టారా అనే క్వశ్చన్‌లోకి పోవడం లేదు. తుంగభద్ర స్పిల్స్‌కు దాదాపు ఏడు కోట్ల రూపాయలు తక్షణమే ప్రభుత్వం చెల్లించవలసిన అవసరం ఉంది. ఈ మార్చిలోపల ఆ ఏడు కోట్ల తుంగభద్ర స్పిల్స్‌కు చెల్లించడానికి మంత్రిగారు హామీ యిస్తారా? రెండవది 17.84 టి.యం.సి. వాటరు అంటే 18 టి.యం.సి. జూరాల ప్రాజక్టుకు ఎష్యూర్ చేయబడింది బచావతు ఎవార్డులో, "each T.M.C. must give 10,000 acres..." అనేది స్టాండర్డు స్పెసిఫికేషను. అన్నప్పుడు లక్షా 80 వేల ఎకరాలకు తక్కువ కాకుండా నీరు అందించాలి. దాని క్రింద ఆయకట్టు లక్షా అయిదు వేలు అన్నారు మంత్రిగారు. మిగతా 75 వేల ఎకరాలకు నెట్టంపాడు స్కీము క్రింద యివ్వడానికి అవకాశం ఉంది – ప్రిలిమినరీ రిపోర్టు ఉంది. దాని గురించి ప్రభుత్వం పరిశీలన చేస్తుందా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– తుంగభద్ర స్పిల్స్‌కు పే చేయవలసింది మార్చి 31లోగా పే చేస్తాము. మిగతా విషయాలు పరిశీలిస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ప్రశ్న అడిగినటువంటి పెద్దలు చాలా వివరాలు చెప్పారు. మంత్రిగారు యిచ్చినటువంటి సమాధానములో ప్రతిపాదించిన రిజర్వాయరు సామర్థ్యం 11.94 టి.యం.సి. అన్నారు. 1990–91 సంవత్సరానికి కేటాయించిన మొత్తం 24 కోట్ల అన్నారు. ప్రశ్నలో, 1991వ సంవత్సరాంతానికి యీ ప్రాజెక్టును పూర్తిచేయడానికి ప్రభుత్వం అంగీకరించిన మాట వాస్తవమా అని ఉంది. దానికి సమాధానం రాలేదు. అసలు 1995–96 నాటికి అయినా అది పూర్తి అవుతుందా? ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజక్టు చాలా కీలకమైనటువంటి ప్రాజక్టు. తరుముగా కరువు కాటకాలకు గురిఅవుతున్న ప్రాంతము. దాని మీద ప్రభుత్వం సీతకన్ను ఎందుకు వేస్తున్నది. అదనపు మొత్తాలు కేటాయించి దానిని త్వరగా పూర్తిచేయడానికి ప్రయత్నిస్తారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– 1995-96 నాటికి ఖచ్చితముగా యీ ప్రాజెక్టును పూర్తిచేస్తాము. 1991–92లో 25 కోట్లు కేటాయించడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– 91 నాటికి పూర్తిచేస్తామని చెప్పిన మాట వాస్తవమా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– 1995–96 నాటికి పూర్తిచేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మేము అడిగిన దానికి, అవును, కాదు అని చెప్పండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– జూన్ 92 నాటికి 44,800 ఎకరాలకు పోగ్రాం చేశాము. 1995–96 నాటికి ప్రాజక్టును పూర్తిచేస్తాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– అదనపు డబ్బును కేటాయించుమని అడుగుతున్నారు.

శ్రీ కె. రామచంద్రారావు:– మొత్తం ప్రాజక్టులో ఎంత పోర్షన్ ట్యాకిల్ చేశారు, ట్యాకిల్‌చేయని పోర్షన్ ఎంత ఉందనేది మంత్రిగారు వివరించాలి.

Dr. D.L. Ravindra Reddy:- Stage of works - Left and Right Canal works completed - 50% of Dam apartments works completed. Left Canal length 89.73 Kms. and Right Canal works completed - 50% of Dam apartments works completed. Left Canal length 89.73 Kms. అందులో 35 కిలోమీటరు వరకు పనులు జరిగాయి. రెట్ మేయిన్ కెనాల్ లెంథ్ 50 కిలోమీటర్లు, అందులో కూడ పని జరుగుతోంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎక్కాక్ట్‌లీ ఎంత పర్సంటేజ్ పూర్తిఅయినది అనేది చెప్పడం కష్టం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– డామ్ పోర్షన్ ఎంత? ట్యాకిల్‌చేసిన పోర్షన్ ఎంత? 92కి వాటరు యిస్తామన్నారు. డామ్‌కు సంబంధించినదే యింతవరకు ఎక్స్‌కేవేషన్ చేయని పోర్షన్ కూడ ఉంది. మంత్రిగారు కెనాల్స్ ఎంతవరకు చేశారనేది చెప్పారు. మేయిన్ డామ్ విషయం చెప్పాలి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– పూర్తి సమాచారములేదు.

డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానంగా జూన్, 92 నాటికి జూరాల ప్రాజక్టు క్రింద పాక్షికంగా ప్రయోజనం కలిగించడం ద్వారా 44,800 ఎకరాలకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ప్రారంభములో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు ఈ రూపొందించిన కార్యక్రమములో యీనాడు మార్పువుంది. 44,800 ఎకరాలకు ఏ సంవత్సరానికి నీరు యిస్తారు? ఈ డామ్ సైట్‌లో యిద్దరే కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారు. దానివల్ల వర్కు స్లోగా జరుగుతున్నదని మా అనుమానము. ఎక్కువ మందికి యివ్వడానికి అవకాశం కలగజేస్తారా? ఈ ప్రాజక్టును మల్టీ పర్పస్ పవర్ ప్రాజక్టుగా చేయాలనే ప్రతిపాదన ఉంది. దాని గురించి ప్రభుత్వం ఎంతవరకు చర్యతీసుకున్నది?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-అప్పటి ముఖ్యమంత్రిగారు 17.1.90 నాడు మహబూబ్‌నగర్‌లో ఒక డిస్కషన్‌లో చెప్పారు, దానిని జూన్ 92 నాటికి చేయాలని హోగ్గాం చేశామని – సబ్‌స్టెన్స్‌లో, it is likely to be delayed upto 6/93. The reasons are - perennial flow started in February, 1991, shortage of diesel oil and machinery; labour ran away due to no work. It is programmed to be completed and water to be given only by 6/93, on account of the reasons stated above. అధ్యక్షా, ఈ మధ్యకాలంలో ఎస్.ఇ.లను, ఇ.ఇ.లను అందరినీ పోస్టు చేయడం జరిగింది.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- మహబూబ్‌నగర్ జిల్లా కరువు పీడిత ప్రాంతం. ఆ ప్రాంతానికి నీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ ప్రాజక్టు పూర్తి అయితే కాని ఆ ప్రాంతానికి నీరు ఇచ్చే అవకాశం లేదు. 1991 నాటికి పూర్తిచేయాలని ఎస్యూరెన్సు ఇచ్చిన వారు ఎవరు? ఏ తేదీన ఇచ్చారు? అప్పటి నుంచి ఈ ప్రాజక్టు పూర్తిచేసి నీరు ఇవ్వడానికి సంవత్సరంవారీగా బడ్జెట్‌లో ఎంతెంత ఎలాట్‌చేసారు, ఎంతెంత ఖర్చు చేసారు. దానికి వర్కు షెడ్యూలు ఏ సంవత్సరం ఎంత పూర్తి చేసారు అనే వివరాలు చెబుతారా?

Dr. D.L. Ravindra Reddy:- Though a target of 6/91 was fixed in an earlier meeting, subsequently during a review meeting with the Chief Minister on 17.1.90, the reasons for delay in progress of the

work of the spill way block on river bed were taken into consideration and it was felt to create the benefits by 6/91.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఇయర్‌వైజు బడ్జెటు ఎలొకేషను ఎంత అనేది చెప్పాలి. ఏఏ వర్క్సు చేబట్టారు అనే వివరాలు కూడా చెప్పాలి.

(జవాబు లేదు)

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఆ ప్రాజక్టుకు ఎస్యూరుడ్ వాటరు ఎలాట్ చేసింది 17.84 టిఎమ్‌సి. అయితే దానికిగాను వారి లెక్కలప్రకారం 10, 11 టిఎమ్‌సి అని అన్నారు. తక్కిన ఎస్యూరుడ్ వాటరు ఎక్కడికి పోతుంది, ఎవరికి ఇస్తారు? మా జిల్లాకు ఇస్తారా లేకపోతే ఇంకెక్కడికైనా ఇస్తారా? అది చెప్పాలి. మాకు ఎలాట్ చేసిన వాటరు మాకు ఇస్తారా లేకపోతే ఇంకొకరికి ఇస్తారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– గౌరవనీయులైన శాసనసభ్యులకు నేను ఇంతకుముందు మనవిచేసాను. ఎస్యూరుడ్ వాటరు 17.84 టిఎమ్‌సి. కాని సబ్‌మెర్షను మొదలైన ఫ్యాక్టర్సువల్ల 11.94 టిఎమ్‌సికే ఆ ప్రాజక్టు కట్టడం జరిగింది.

శ్రీ సి.నర్సిరెడ్డి:– మిగిలిన వాటరు ఎక్కడికి తీసుకొని పోతారు. దానిని ఏదోవిధంగా ఎపోర్షనుచేసి మాకు ఇస్తారా? లేకపోతే వేరే ప్రాంతానికి తీసుకొనిపోతారా. ఆ మాట మాకు చెప్పాలి. మా నీరు ఇంకొక ప్రాంతానికి తీసుకొనిపోతే ఎలాగ? ఇక్కడ నీరు లేదని ఆ వాటరు ఎలాట్ చేసారు. అది కూడా వెనుకబడింది. అది డ్రాట్‌పోన్ ఏరియాకు ఇవ్వకుండా ఆ ప్రాజక్టు స్కీము అంతే ఉంది అంటే ఎలాగ? దానిని ఉపయోగించాలంటే ఎన్నో మార్గాలు ఉన్నాయి. దానిని ఉపయోగించాలంటే భీమా ప్రాజక్టు ఉంది, లిప్ట్ ఇరిగేషను ఉంది. ఏమైనా చేసి ఆ నీరు – మాది మాకు ఉంచుతారా, ఉంచరా? అది బచావత్ ట్రిబ్యునల్ ఎలాట్ చేసిన వాటరు. అది వేరే ప్రాంతానికి తీసుకొని పోవడానికి వీలులేదు. అది ఏమి చేస్తారో చెప్పాలి.

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– బచావత్ ట్రిబ్యునల్ ఎవారుడ్ చేసిన ప్రకారం వాటరు యుటిలైజేషను జరుగుతుంది, అందులో మార్పు ఏమీ ఉండదు.

శ్రీ ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి:– 1981లో ఫ్రెంకి ఫౌండేషను సోల్టన్ చేయడం, జరిగింది. 5 సంవత్సరాలలో దీనిని పూర్తి చేస్తామని ఎస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. అయితే మళ్ళీ 1990 నాటికి పూర్తిచేస్తామని ఆ ఎస్యూరెన్సును పొడిగించడం జరిగింది. అవిధంగా ఎస్యూరెన్సు ఇస్తూ ఇప్పుడు 1995–96కు చేరింది. 64 కోట్ల నుంచి 400 కోట్లకు పెరిగింది ఇరిగేషనుకు సంబంధించి. పవర్ తీసుకుంటే వెయ్యి కోట్ల అయ్యే పరిస్థితి ఉంది. దీనికి బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డు ప్రకారం 17.84 టిఎమ్‌సి ఉంది. దానిని 11.84 టిఎమ్‌సికి కుదించారు. 6 టిఎమ్‌సి మిగిలిపోయింది. ఈ 6 టిఎమ్‌సి వాడుకొనడానికి నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషను స్కీము ఏర్పాటు చేయాలని ఒక నిర్ణయం తీసుకొనడం జరిగింది. దాని సర్వేకూడా జరిగింది. ఆ నెట్టంపాడు ప్రాజక్టు లిఫ్ట్ ఇరిగేషను స్కీము తీసుకొనడం జరుగుతుందా లేదా? ఇప్పుడు రైట్ కెనాల్ ఏదైతే ఉందో అది ఎక్స్‌టెండుచేసి ఆర్‌డిఎస్‌లో కలపాలని ఉంది. అది 1992 లోపల కలుపుతామని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఎప్పటికి ఆర్‌డిఎస్‌లో కలుపుతారో చెబుతారా?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– నెట్టంపాడు స్కీము డిటెయిల్డ్ ఇన్వెస్టిగేషను జరుగుతున్నది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వాటరు వరకు గౌరవనీయులైన సభ్యులు చెప్పారు, మంత్రిగారు వివరాలు చెప్పారు. శ్రీ రవీంద్రారెడ్డిగారే పవర్ కూడా డీల్ చేస్తున్నారు. కనుక జూరాల ప్రాజక్టులో పవర్ కూడా జనరేట్ చేయాలని నిర్దేశించడం జరిగింది. ఇప్పుడు మనరాష్ట్రంలో పవర్ షార్టేజి ఇస్యూతో మనం చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తున్నాము. దాదాపు 250 మెగావాట్ల పవర్ జనరేట్ చేయడానికి ఆ ప్రాజక్టు క్రింద నిర్దేశించిన మాట వాస్తవమేనా? ఆ పవర్ ప్రాజక్టు విషయంలో, according to the Bachawat Tribunal Award, half of the cost of the project has to be shared by the Karnataka Government. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? హాఫ్ ఆఫ్ ది షేరు వారు డబ్బులు ఇవ్వాలి. హాఫ్ ఆఫ్ ది పవర్‌ను కూడా వారు షేరు చేయాలని ఏదైతో ఉందో ఆ క్లాజు ప్రకారం ఏమి చర్యలు తీసుకొంటున్నారు. ఆ పవర్ ప్రాజక్టు విషయంలో అక్కడ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ వర్కు జరగడం లేదు. దాని విషయంలో ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన వారు కూడా తీసుకోవలసిన చర్యలు కొన్ని ఉన్నాయి. వాటి

విషయంలో ఏమి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారో మంత్రిగారు చెబితే బాగుంటుంది.

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– 220 మెగావాట్ల పవర్ జనరేట్ చేయాలని అనుకున్నాము. ఆ ప్రతిపాదన ఉంది. వర్క్స్ కూడా ప్రోసెస్‌లో ఉన్నాయి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– కర్నాటకనుంచి డబ్బు ఏమైనా ఇచ్చారా? డిమాండు చేస్తున్నారా?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– ఆ ఇన్ఫర్మేషను లేదు.

శ్రీ ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి:–అధ్యక్షా, సమాధానం రాలేదు. ఇది ఆర్‌డిఎస్‌తో లింకు ఉంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– నెట్టంపాడు ప్రాజక్టు కట్టడంకోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అది ఇన్వెస్టిగేషనులో ఉందని చెప్పారు.

శ్రీ ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి:– రైట్ కెనాల్ ఏదైతే ఉందో అది ఆర్‌డిఎస్‌తో లింకు చేయడానికి ప్రపోజలు ఉంది. అది ఎప్పటికి చేస్తారు?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– ఆ ప్రపోజలు కూడా ఇన్వెస్టిగేషను జరుగుతున్నది.

MISAPPROPRIATION IN GUNTUR CHILLY MARKET

86–

*2870–Q.–Sri K. Lakshminarayana (Pedakurapadu)–Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that an amount of one crore rupees was mis-appropriated in the Guntur Chilly Marketing Yard; if so, the action taken thereon; and

(b) whether it is also a fact that Yard Cess is not being collected properly in Guntur Chillies Yard; if so, the action taken by the Government?

Minister for Tribal Welfare (Sri K. Bheem Rao):-

(a) No, Sir.

(b) No, Sir. Market fees is being collected on the basis of monthly purchase returns and on the basis of regular annual assessment.

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఇది రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్ యార్డు. మంత్రిగారు చెప్పిన సమాధానాన్నిబట్టి చూస్తే ప్రభుత్వానికి ఈ మార్కెట్ యార్డుమీద పూర్తిగా అవగాహన లేనట్లు కనిపిస్తున్నది. ఈ మార్కెట్ యార్డుకు రోజుకు ఎన్ని క్వింటాళ్ల మిర్చి వస్తుంది. దానిలో బ్రోడర్లు, అధికారులు కలిసి పూర్తిగా రిసీవ్ చేసుకున్న మిర్చిని రికార్డులలో చూపిస్తున్నారా? 50% ఆఫ్ ది స్టాక్ మాత్రం రికార్డులలో అధికారులు, బ్రోడర్లు కలిసి చూపించి నెలకు 15 కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వానికి నష్టం చూపిస్తున్నారు. మంత్రిగారు ఒక ఐ.ఎ.ఎస్.అధికారును వేసి ఎంక్వయిరీ చేయిస్తే నేను రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రోజుకు 10 లక్షల క్వింటాళ్ల మిర్చి గుంటూరు యార్డుకు వస్తుంది. కాని 50% ఆఫ్ ది స్టాకు మాత్రమే రికార్డులలో చూపిస్తారు దీనిమీద సెస్, సేల్స్ టాక్సు క్రింద రోజుకు 50 లక్షల రూపాయలు నష్టం వస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి. రైతుల దగ్గరనుంచి 2 శాతం కమిషను వసూలు చేయాలి కాని ఇప్పుడు ఎంత వసూలు చేస్తున్నారు. కమిషను అని కాని హ్యాండ్లింగు ఛార్జెస్ అనే పేరుతో కాని రైతుల దగ్గర నుంచి బ్రోడర్లు ఎంత వసూలు చేస్తున్నారు? 2 శాతం వసూలు చేయవలసి ఉంటే 31 1/2 శాతం కమిషను వసూలు చేస్తున్నారు? 21 శాతం హ్యాండ్లింగు ఛార్జెస్ క్రింద వసూలు చేస్తున్నారు. అధికారులు, బ్రోడర్లు రైతులను దోచుకుంటున్నారు. ఈ విషయంలో మంత్రిగారు చెప్పాలి. ఇన్ని రకాలుగా యార్డులో దోచుకుంటూ ఉంటే యార్డుబైట లారీలు ఆపి అందులోని కొంత మిర్చిని దొంగతనం చేస్తూ ఉంటారు. కాని అక్కడ మాట్లాడడానికి వీలులేదు. మాట్లాడితే కొడతారు. ఎక్కడినుంచో వచ్చిన రైతులకు భద్రత లేదు. అక్కడ బైట దొంగతనం జరగకుండా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా? అక్కడ పోలీసు అవుట్ పోస్టును అయినా ఏర్పాటు చేస్తారా? ఇప్పుడు అక్కడ రైతుకు కావలసిన మినిమం ఫెసిలిటీస్ ఏమీలేవు. రెస్టు రూం కాని, క్యాంటీన్ కాని, డ్రింకింగు వాటరు ఫెసిలిటీస్ కాని ప్రొవైడ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? అక్కడ జరిగే అవకతవకలమీద ఒక సీనియర్ అధికారిని నియమించి విచారణ చేయించాలి. ఆ

విధంగా చేయిస్తే నెలకు 15 కోట్ల రూపాయలు సేవ్ అవుతాయని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని పస్తున్నాను. దీంట్లో మంత్రిగారు ఎంత వరకు స్పందిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

9.50 ఉ. మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– సెస్సు ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఫ్రాడ్ బాగా జరుగుతున్నదని సభ్యులు చెబుతున్నారు. ఎంక్వైరీ చేయించుతారా?

శ్రీ కె.భీమ్‌రావు:–అవకతవకలు ఉంటే తప్పకుండా చూస్తాను. ఫెసిలిటీస్ ప్రొవైడు చేస్తారు. తప్పకుండా ఎంక్వైరీ చేయిస్తాను.

శ్రీ యస్. శివరామకృష్ణప్రసాద్(మాచెర్ల):– పల్నాడు యార్డులో కూడా జరుగుతున్నాయి. అక్కడ సక్రమంగా జరిగేటట్లు చూస్తారా? దాని మీద చర్యలు తీసుకుంటారా? మా జిల్లాకు సంబంధించినటువంటిది....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– జిల్లాకు 18మంది సభ్యులు ఉంటారు. పల్నాడు విషయంలో కూడా ఎంక్వైరీ చేయించండి.

Sri K. Bhim Rao:– I have already submitted.

బోధనా ఆసుపత్రులలో ఎక్స్–రే యంత్రములు మరియు ఇతర పరికరములు

87–

*3150–శ్రీ వి. శంకరరావు (షాద్‌నగర్):– ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని బోధనా ఆసుపత్రులలోని ఎక్స్–రే యంత్రములు మరియు శస్త్ర చికిత్స థియేటర్లలోని, ప్రయోగశాలలలోని పరికరములు చాలవరకు 20 సంవత్సరముల క్రితం కొనుగోలు చేయబడినవను విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు ఆసుపత్రులలోని ఎక్స్–రే యంత్రాలు మరియు పరికరములు పురాతనమైనవైనందున, నిరుపయోగంగా పడియున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, పురాతన యంత్రపరికరముల స్థానే పూర్తిగా నవీన యంత్ర పరికరములను ఏర్పాటు చేయుటకు ఏడైనా ప్రతిపాదన గలదా?

ఆరోగ్య, వైద్యశాఖా మాత్యులు డా. జి. కుతూహలమ్మ:–

(అ) అవునండీ.

(ఆ) కాదండీ. వాటిని ఉపయోగించటం జరుగుతున్నది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. శంకరరావు:– రాష్ట్రములోని టీచింగు హాస్పిటల్స్‌లోను జనరల్ హాస్పిటల్స్‌లోను, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్స్‌లోను ఓల్డ్‌ఎజ్ ఎక్విప్‌మెంటు ఉండడమువలన చాలా చోట్ల పని చేయడం లేదు. అవి పనిచేయని కారణంగా ప్రయివేటుగా పోయి ఇన్వెస్టిగేషన్సు చేసుకుని రిపోర్టులు తీసుకుని రావలసిందిగా చాలా హాస్పిటల్స్‌లో డాక్టర్సు రోగులకు చెబుతున్నారు. డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్స్‌లోను అదే పరిస్థితి ఉంది. 20 సంవత్సరముల క్రితము కొనుగోలు చేయబడిన ఎక్విప్‌మెంటు విషయంలో లేటెస్ట్ ఎక్విప్‌మెంట్ విషయంలో డయాగ్నోజ్ చేయడంలోను, ఇన్వెస్టిగేట్ చేయడంలో చాలా తేడా ఉంటుంది. సరిగా డయాగ్నోజ్ చేయలేక పోవడం వలన చాలా ప్రాణ నష్టాలు జరుగుతున్న మాట వాస్తవమా? కాదా? దీనిని నిరోధించడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది? మన రాష్ట్రములోయొక్క మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంటుకు యింకా ఎక్కువ మొత్తము కేటాయించడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది? 20వ శతాబ్దిలో హెల్త్ ఫర్ ఆల్ అనే స్లోగన్ సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటు చేపట్టింది కాబట్టి దాని విషయంలో ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది?

డా. జి. కుతూహలమ్మ:– గౌరవనీయులైన సభ్యులు అడిగిన రెండవ మూడవ సప్లిమెంటరీలు – ఈ ప్రశ్నకు సంబంధము లేని సప్లిమెంటరీలు. వాటి గురించి సపరేట్‌గా క్వశ్చను వేస్తే దానికి నేను సమాధానం తప్పకుండా యిస్తాను. 20 సంవత్సరాలుగా ఉన్నటువంటి పరికరాలవలన హాస్పిటల్స్‌కు వచ్చే రోగులకు వాటివలన యిబ్బందికరంగాను, ప్రాణాపాయంగాను ఉన్నట్లుగా చెప్పిన విషయాలు వాస్తవం కాదు. 20 సంవత్సరాలు నుంచి అవి పనిచేస్తూనే ఉన్నాయి. అప్పుడప్పుడు అవి రిపేరువస్తే సమయానికి అవి పని చేయకపోయినప్పుడు వాటిని రిపేరుకు పంపినప్పుడు అటువంటిది జరుగుతున్నది. మిగతా సమయాలలో హాస్పిటల్స్‌లోని ఎక్విప్‌మెంటు అన్నీ సక్రమంగా ఫంక్షనింగులో ఉన్నాయని గౌరవనీయులైన సభ్యులకు తెలీయ చేయుచున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారూ మీరు అన్ని పరికరాలు కండిషన్సులో ఉన్నాయని, అన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయని చెబుతున్నారు. మీరు అనవసరంగా భారము వేసుకుంటున్నారేమో. చాలా హాస్పిటల్స్‌లో పని చేయడం లేదని అంటున్నారు....

డా. జి. కుతూహలమ్మ:– తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

ఉన్నత పాఠశాలలలో నీతిశాస్త్ర బోధన

88–

*2669–శ్రీ కర్రి సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) స్వాతంత్ర్యమునకు పూర్వము వాడుకలోనున్నట్లుగ, ప్రాథమిక, సెకండరీ విద్యల (తరగతుల) పాఠ్య ప్రణాళికలో "నీతిశాస్త్రం" అంశాన్ని ప్రవేశ పెట్టుటకు ఏదైనా ప్రతిపాదన గలదా;

(ఆ) అయినచో, అది ఎప్పుడు ప్రవేశ పెట్టబడును;

(ఇ) యువకుల నైతిక ప్రవర్తనను మెరుగుపరచుటకై దానిని ప్రవేశ పెట్టుట తగినదేనా?

డా. జి. కుతూహలమ్మ:–

(అ) 1వ తరగతి నుండి xవ తరగతి వరకు రాష్ట్రంలోని అన్ని పాఠ శాలలో "నీతిశాస్త్రం" బోధించడం జరుగుతున్నది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) నీతిశాస్త్రం సబ్జెక్టును ఇదివరకే ప్రవేశపెట్టడం జరిగింది.

Sri K. Subba Reddy:– Sir, without observing ethical and moral values no nation can proper. This is known to each and everybody. ఈ దేశములో గాని, ఈ రాష్ట్రములో కాని నీతి నిజాయితీలు నిరాదరణ అయినవి. సౌజన్యము, సౌశీల్యము సంతనపడుతున్నాయి. అక్రమాలు సక్రమంగా చూపబడుతున్నాయి

Disorder has become the order of the day. ఈ పరిస్థితులు తొలగించి నీతినిజాయితీలకు పట్టముకట్టి పిలువ యిచ్చేందుకు ఆ విధానము కొనసాగేందుకు ఏవిధముగాను కృషి చేయలేదు. మంత్రిగారు ప్రవేశ పెట్టామన్నారు. అట్లాగు ఏమీ కన్పించడం లేదు. దీనిని ఇంప్రూవ్ చేయడానికి విద్యాశాఖకు బడ్జెట్ ప్రొవిజన్ ఉందా? ఏ విధముగా ఈ రాష్ట్రములో నీతినిజాయితీలు నిలబెట్టేందుకు మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ:-:- సభ్యులు వెలిబుచ్చిన విషయంలో ఆల్‌రెడీ అమలులో ఉన్నాయని చెప్పడం జరిగింది. యిందుకు బడ్జెటులో ప్రొవిజను ఉందా అని సభ్యులు ప్రశ్నించారు. ఆల్‌రెడీ ఈ సబ్జక్టు ఉంది కాబట్టి దీనికి నిధులు ఉన్నాయని అర్థము.

శ్రీ కె. సుబ్బారెడ్డి:- ఎఫెక్టివ్‌గా జరగడం లేదు.

డా. జి. కుతూహలమ్మ:- ఆల్‌రెడీ ఈ సబ్జెక్టు అమలులో ప్రవేశపెట్టబడింది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- జనరల్ బడ్జెట్ దీనికి లేకుండా దీని గురించి ఏమి చేస్తున్నారని సభ్యులు అడుగుతున్నారు .....

DISTRESS SALE OF PADDY BY RYOTS OF KRISHNA AND GODAVARI DELTAS

89-

*4087-Q.-Sri G. Venkata Reddy (Duggirala):- Will the Minister for Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that the paddy producing ryots are forced to sell their paddy at distress prices in the Delta Areas of Krishna and Godavari; and

(b) if so, steps taken to maintain the price line of paddy atleast on par with the Government support price?

Sri P. Venkata Rao:-

(a) There are oral complaints of distress sale of paddy by farmers here and there.

(b) Already, at the instance of State Government Food Corporation of India opened number of paddy purchase centres.

శ్రీ జి. వెంకటరెడ్డి:– పోయిన సంవత్సరము నవంబరు, డిశంబరు మాసాలలో రైతులు 10, 15 రూపాయలు తక్కువగా వారి పేడీని అమ్ము కోవలసిన పరిస్థితి వచ్చింది. యఫ్.సి.ఐ. వారు ఓపెన్‌చేసిన కేంద్రాలు సపోర్టు రేటున కొనుగోలు చేయాలి. రైతులు నష్టపడినారు. ఆ విధముగా రైతులు నష్టపడకుండా ఆదుకోవడానికి ప్రభుత్వము ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ పి. వెంకటరావు:– యఫ్.సి.ఐ. పర్చేజ్ చేసిన సెంటర్సు, రైస్‌మిల్స్ కొన్న రేటు లెక్కచూసుకుంటే – రైతులకు న్యాయం జరిగిందని నేను అనదలచుకోలేదు. రైతులకు అన్యాయం జరిగింది. డిస్పోస్ సేల్ విషయంలో ఒక డిస్ట్రిక్ట్‌కు మరొక డిస్ట్రిక్ట్‌కు వేరే ఉంటుంది. మొత్తం మీద రాష్ట్రములోని రైతులకు పేడీ రేటు విషయంలో న్యాయం జరగలేదనే విషయంలో నేను ఏకీభవిస్తున్నాను. ఈ విషయం గురించే నేను సెంట్రల్ మినిష్టరు రావు బీరేంద్రసింగ్‌తో మాట్లాడడం జరిగింది. వారు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. కాని వారు తగిన చర్యలు తీసుకోలేదు. యఫ్.సి.ఐ. వారితో మాట్లాడినప్పుడు నేను నా భావనను వారికి తెలియ చేసినాను. వారికి సపోర్టు రేటు రావడంలేదు. రైతులు మార్కెట్‌లోకి పోయినప్పుడు రైతులకు సపోర్టు ధర వచ్చేటట్లు చూడవలసిందిగా దాని గురించి ఆలోచించవలసిందిగాను వారితో చెప్పడం జరిగింది. సరేవారు బ్రోడింగ్ ఆలోచన చేయడం మొదలు పెట్టారు. బ్రోడ్స్ ఆలోచన కూడా అవసరం రావడం లేదు. ఖచ్చితంగా మీరు పెర్ఫార్మబుల్‌గావుండి, సుమారు 60 లక్షల టన్నులను సీజన్‌లో కొంటూవుంటే, తప్పకుండా, రైతుకు మిగతా ధాన్యానికి సపోర్ట్ ప్రాయిస్‌మీద కాంపిటీషన్ వుండేదని మేము చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు ఏమీ జరగలేదు. మరల మిల్లర్సు మీద ఆధారపడి, ఎఫ్.సి.ఐ. వారు కొంటున్నారు. ఇది కాదని నేను చెబుతున్నాను. ఈ విషయాన్ని ఇపుడు, ఎలెక్షన్ దృష్టిలో, ఇదియని చెప్పడానికి తయారుగా లేను. ఈ రైతాంగాన్ని రక్షించుకోవాలంటే, నూటికినూరు పాళ్లు, మనందరం ఒకమాట మీద వుండి, ఎఫ్.సి.ఐ.తో, కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడితే, మార్కెటులో రైతుకు ఎక్కువ ధర రావడానికి అవకాశముంటుంది. కేంద్ర ప్రభుత్వముతో నేను మాట్లాడటానికి సిద్ధంగావున్నాను.

FACILITIES IN JUNIOR COLLEGE, NARSAPUR MEDAK DISTRICT

90-

*2476-Q.-Sarvasri V. Narayana Rao (Mungodu), C. Vittal Reddy, A. Madhava Reddy, D. Chinamallaiah and N. Raghava Reddy:- Will the Chief Minister be pleased to state:

whether it is a fact that there is no drinking water facility, furniture, compound wall and meeting hall in the Junior College at Narsapur of Medak District; and if so, whether there is any proposal to release necessary funds to take up the said works?

Sri P. Venkata Rao:- Sir, the drinking water facility is available in the College. The Principal was permitted by the Director of Intermediate Education to purchase the required furniture at a cost of Rs. 13,000/- from out of the Special Fee Funds of the College. Regarding construction of compound wall, the Executive Engineer (Roads and Buildings), Sangareddy, has been addressed by the Principal. The College is having its own Meeting Hall which requires repairs, at a cost of Rs. 2.50 lakhs. This item is not provided in the budget.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- జూనియర్ కాలేజి, నరసాపూర్‌లోని గ్రంథాలయంలో తీవ్రమైన ఆక్రమణ జరుగుచున్నది. ప్రహరీగోడ నిర్మాణము కనీసమునకు కనీసము 3 లక్షల నిధులు కేటాయించడానికి ఆదేశాలిస్తారా? అదేవిధంగా మందిరం శిథిలావస్థలో ఉండడంవల్ల రెడు లక్షల రూపాయలను కేటాయించి మందిరాన్ని కాపాడటానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? నిధులు కేటాయించడానికి ఏమ చర్యలు తీసుకొంటారు?

శ్రీ పి. వెంకటరావు:- ఆ కాలేజి ఇపుడు ఆక్రమణలో ఉందని అన్నారు. కానీ, ఏ పరిస్థితిలోనూ ఆ భూమిని ఎవరు ఆక్రమణచేసినా వెంటనే చర్యలు తీసుకొంటాము. అక్కడ లోకల్ వారికి కూడా చెప్పాము. రెండవది, మీటింగు హాలు విషయంలో వారు మనవి చేశారు. రిపేర్స్‌కు 2.5 లక్షలు కావలెనని ఆదేశాలు ఇమ్మ్యా చేయడం జరుగుచున్నది. దీన్ని ఈ బడ్జెట్‌లో

పెట్టడానికి ప్రయత్నము చేస్తున్నాము. లేదా స్పిల్‌ఓవర్ వర్క్సుకు సంబంధించిన సేవింగ్స్ నుండి తీసుకొనడానికి ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఆ గ్రామంలో గుడిసెలు వేస్తున్నారు. దానికి డబ్బును కేటాయిస్తే, ప్రజల తరఫున డబ్బును నేను ఇప్పిస్తాను. దానికి డబ్బులు కేటాయించడానికి ప్రభుత్వం పూనుకొంటుందా? కాంపౌండు వాల్ గురించి....

శ్రీ పి. వెంకటరావు:– కాంపౌండు వాల్ గురించి డబ్బులు అడుగుతున్నారు. పీపుల్స్ కంట్రిబ్యూషన ఉంటే తప్పకుండా, అలాగే కలెక్టరుతో మాట్లాడి – We will arrange for that if you come forward with the people's contribution.

స్వల్ప వ్యవధి ప్రశ్న

నకిలీ మరియు నాసిరకపు మందులు

90ఎ

*4655–టి.–సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు, శ్రీ టి. బాల్‌రెడ్డి:– వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పెక్కు ప్రాణరక్షణ మందులు, ఇతర మందులు నకిలీ లేదా నాసిరకానికి చెందినట్లు అవి ప్రజల ప్రాణాలకు అపాయకరమైనవిగా కనుగొనడమయిందని డ్రగ్‌కంట్రోలరు నివేదికలు వెల్లడించిన మాట నిజమేనా?

(ఆ) అయితే, ఆవిధంగా గుర్తించి శిక్ష విధించిన తయారీదార్ల సంఖ్య ఎంత?

డా. జి. కుతూహలమ్మ:–

(అ) 1990–91 సంవత్సరంలో 2439 సాంపిళ్లను విశ్లేషించడం జరిగింది. వీటిలో 340 సాంపిళ్లు ప్రామాణిక నాణ్యతలేనివిగా కనుగొనడమయింది. ప్రామాణిక నాణ్యతలేనివిగా ప్రకటించిన 340 సాంపిళ్లలో 67 సాంపిళ్లు నిత్యావసర, ప్రాణరక్షణ మందుల కేటగిరీ క్రిందికి వస్తాయి.

మిగిలిన 273 సాంపిళ్లు కాస్మెటిక్స్, సర్జికల్ వస్తువులు, రీప్యాకింగు వస్తువులు, వివిధ ఇతర వస్తువులు చేరి ఉండే మందుల కేటగిరీ క్రిందికి వస్తాయి. 223 సాంపిళ్లు రాష్ట్రంలోపల ఉన్న యూనిట్లు తయారుచేసిన మందులకు చెందినవి. 117 సాంపిళ్లు రాష్ట్రం వెలుపల ఉన్న యూనిట్లు తయరాచేసిన మందులకు చెందినవి. అయిదు సాంపిళ్లు నకిలీవిగా కనుగొనడమయింది. వీటిలో ఒక నకిలీ కాస్మెటిక్ కూడా చేరి ఉంది.

(ఆ) ప్రామాణిక నాణ్యతలేనివిగా ప్రకటించిన ఉత్పత్తులకు సంబంధించి 84 తయారీదార్ల ల్సెసెన్సులను సస్పెండుచేయడం జరిగింది. ఒక కేసు విషయంలో, ప్రాసిక్యూషను దాఖలుచేయడం జరుగుతున్నది. 139 కేసుల విషయంలో, సాంపిళ్లు నాణ్యత నిర్ణీత ప్రమాణాలమేరకు లేకపోవడం అంత తీవ్రమైనది కానందున, మన రాష్ట్రంలో ఉన్న తయారీదార్లను భవిష్యత్తులో మరింత జాగ్రత్తవహించవలసిందిగా హెచ్చరించడమయింది.

ఇతర రాష్ట్రాలలో తయార్నైన నాసిరకం మందులకు సంబంధించిన 117 కేసులను ఆయా తయారీదార్లపై అవసరమయిన చర్యతీసుకోవలసిందిగా సంబంధిత డ్రగ్స్ కంట్రోలర్లకు పంపడం జరిగింది. 3 కేసుల విషయంలో రాష్ట్రంలో ప్రాసిక్యూషనులను దాఖలుచేయడం జరుగుతున్నది. నాలుగు నకిలీ మందులు, ఒక నకిలీ కాస్మెటిక్స్‌కు సంబంధించి, ఒక నకిలీ మందు కేసు విషయంలో ఛార్జిషీటు దాఖలుచేయడం జరిగింది. మిగిలిన సుల విషయంలో ప్రాసిక్యూషనులను దాఖలుచేయడం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారి సమాధానము చూచిన తరువాత ఇపుడు మనందరమూ నకిలీ మందులు ఖచ్చితంగా తినే ఉంటామనే భయం కలుగుతున్నది. ఒక సంవత్సరం నకిలీ మందుల గురించి వాటి శాంపిల్స్ గురించిన విశ్లేషణ మంత్రిగారు ఇచ్చారు. మంత్రిగారు, గత రెండు సంవత్సరాల నుండి వరుసగా ఎన్ని శాంపిల్స్‌నుతీసి, స్పూరియస్ డ్రగ్స్‌గా కనుగొన్నారు? వరుసగా 3 సంవత్సరాలు శాంపిల్స్ – నకిలీ మందుల లిస్టును మంత్రిగారు ప్రకటించినట్లయితే, డాక్టర్లు వాటిని ప్రిస్క్రయిబ్ చేయకుండా ఇపుడయినా జాగ్రత్తపడతారు. వెంటనే ఆ జాబితాను ప్రకటిస్తారా? ఇందులో రెండు ఎనాలిసిస్ సెంటర్స్ ఒకటి విజయవాడలోనూ, మరొకటి హైదరాబాదులోనూ ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఈ ఎనాలిసిస్ చేయడానికి ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వివిధ

స్పూరియస్ డ్రగ్స్‌గా ఏవయితే కనుగొన్నారో, అవి 340 సబ్‌స్టాండర్డ్, స్పూరియస్, అడల్టరేటెడ్ అయితే, కేవలం మూడు కేసుల విషయంలో మాత్రమే చార్జిషీట్స్ దాఖలుచేయడం జరుగుచున్నదని అన్నారు. గత సంవత్సరం ఎన్ని ఉన్నాయో తెలియదు. దీనికి కారణం, ఎవరయితే ఈ డ్రగ్స్‌ను తయారుచేస్తున్నారో వాళ్లను అంటే ఆ కెంపెనీలను లొకేట్ చేయకపోవడమే. వాళ్లపై కేసులు పెట్టడంలేదా? దీనికి కారణం ఏమి? ఒకరికియినా శిక్షలుపడ్డాయా? తమరికి నా వద్దవున్న నకిలీ మందులను పంపిస్తున్నాను.

(ఉపసభాపతికి అందజేశారు)

ఇందులో 'నెమిక్సిన్ బిఎస్' అనే మందు ఒకటి ఉంది. ఇది గవర్నరుగారు కూడా తింటున్నారు. గవర్నరుగారి సెక్రటేరియట్‌లో చెలామణి అవుతున్నది దీన్ని స్పూరియస్ డ్రగ్‌గా కనుగొన్నారు. నేను ఇచ్చిన శాంపిల్స్‌లో – అధ్యక్షా. తమరు నాకొక హామీ ఇవ్వాలి. ఏమిటంటే, మీరుగాని ఎవరయినాగానీ వీటిని తినవద్దని హామీ ఇవ్వాలి.

(నవ్వులు)

Otherwise I will be held responsible

(Laughter)

ఇవన్నీ తేలేపికావు. మంత్రిగారి డిపార్ట్‌మెంటును పటిష్టపరచడం కోసము మేము డిమాండు చేయకపోయినా వారే హౌస్ కమిటీకి అడిగితే మంచిదే. ఈ విషయంలో క్షుణ్ణంగా పరిశీలన జరుపుటకు మంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకుంటున్నారా?

10.10 ఉ. డా. జి. కుతూహలమ్మ:– అధ్యక్షా, ఈ మందుల జాబితా చెప్పమని అడిగారు. అది కావలసి ఉంటే తప్పకుండా తీసి సభ్యులకుగాని లేదా టేబులు మీద పెట్టమంటే పెడతాను అని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇకపోతే శాంపిల్సు కొన్ని పంపించారు. మేము కూడ కొన్ని ఐడెంటిఫై చేసినాము. ఇప్పుడే అన్నీ చెప్పాలి అంటే చాల మందులు ఉన్నాయి కాబట్టి మేము డిపార్ట్‌మెంటు ద్వారా నకిలీ మందులుగా గుర్తించబడినవాటి పేర్లు కూడ ఇవ్వమంటే ఇస్తాము. బడ్జెట్ విషయం అడిగారు. 8 లక్షలు ప్లానులోను

97·6 లక్షల నాన్ ప్లాను ఉంది· ఇక సభ్యులు అడిగినట్లు హౌసు కమిటీ హౌస్ కమిటి అవసరం లేదాని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– కోట్ల ఖర్చుపెట్టినా కనీసం ఒక కేసులో కూడ శిక్షపడలేదు· ఇంతవరకు ఇన్ని సంవత్సరాల నుంచి శిక్ష పడలేదు· ఈ రోజుకి మొత్తం రాష్ట్రంలో నకిలీ మందులు చలామణి అవుతున్నాయి· అందరము వింటున్నాము· పాలలో నీళ్లు కలపినా పసుపు ఎడల్ట్రేట్ చేసినా మనం శిక్షలు వేస్తున్నాము· వారు జైలుకి పోతున్నారు· కాని మెడిసెన్స్ ఎడల్ట్రేటు చేసిన వారు ఒక్కరికి కూడ శిక్షపడలేదు· ప్రాసిక్యూట్ చేయలేదు· దానికి కారణం ఏమిటి? మంత్రిగారు చెప్పడంలేదు·

డా· జి· కుతూహలమ్మ:– అసలు మొదటి ప్రశ్నకు జవాబులోనే చెప్పినాను· 84 మంది తయారీదార్లు లైసెన్సులు గుర్తించి సస్పెండు చేయడం జరిగింది· కొన్ని కేసుల విషయంలో ప్రాసిక్యూషన్‌కి దాఖలు చేయడం జరిగింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– 340 కేసులలో ఒకరికి శిక్షపడలేదు· వేరే రాష్ట్రాలలో ఉన్న కంపెనీలను ఎందుకు లొకేట్ చేయడం జరగడంలేదు? ఎందుకు లొకేట్ చేయలేకపోతున్నారు, కారణం ఏమిటో చెప్పండి· మీ డిపార్ట్‌మెంటు లొకేట్ చేయడానికి ఎందుకు ఫెయిల్ అవుతున్నారు?

డా· జి· కుతూహలమ్మ:– చేయగలుగుతున్నాము· మందులు కూడ గుర్తించడం జరిగింది· ఇతర స్టేటులో ఉన్న కంపెనీలు కూడ గుర్తించ బడ్డాయి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఇతర స్టేటులో ఉన్న కంపెనీల వారిని ఒకరిని కూడ పట్టుకోలేదు· బొంబాయిలో మాన్యుఫేక్చర్ అని చెప్పి హైదరాబాద్‌లోనే చేస్తాడు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు కేవలం తమకు సంబంధించినదిగానే తీసుకుంటున్నారు· వారు ఇటీవలి కాలంలోనే మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు· కొద్ది రోజులే అయింది· ఆ డిపార్ట్‌మెంటు తరఫున చెప్పడానికి ఆమె అర్హురాలే· కాదని మేము అనము· కాని అధ్యక్షా,

ఇక్కడ సమాధానంలో చూడండి· 340 శాంపిల్స్‌లో నాణ్యతలేనివి కనుక్కోవడమైనది· అందులో 67 శాంపిల్స్ నిత్యావసర ప్రాణరక్షణ మందుల కేటగిరీ క్రిందకు వస్తాయి· మనుషుల ప్రాణాలతో చెలగాటం· మీకు తెలుసు గతములో కూడ వర్చుజరిగింది· ఈ విషయంలో· ఒక సంవత్సరంలో ఒకటంటే ఒకటి కూడ శిక్షపడలేదు· ఇదివరకు వెంటనే ప్రాసిక్యూట్ చేస్తాము అన్నారు· కాని వందల కేసులు వచ్చినా ఒకరిని కూడ ప్రాసిక్యూట్ చేయలేదు· ఒకరికి శిక్షపడిందిలేదు· 117 కేసులలో కేవలం 3 కేసుల విషయంలో డ్రగ్ కంట్రోలర్ ప్రాసిక్యూషన్ దాఖలుచేశారు· 117లో 114 చేయలేదు· అవి రుజువు అయినవి అని చెప్పారు· ఇందాక తమరు అనుమతి ఇవ్వలేదు· తమరే డైరెక్షన్ ఇచ్చారు మంత్రిగారికి· దీనికి ప్రధాన కారణం ఈ వైద్యశాఖలో ఉన్నత అధికారులు రోంనగరం తగలబడుతూ ఉంటే నీరో చక్రవర్తిలా ఉన్నారు· ఎందుకు ప్రభుత్వం వెనకాడుతూ ఉంది కమిటీ వేయడానికి? ఇలాంటి పరిస్థితి ఉన్న తరువాత హౌసు కమిటీని వేయడానికి ఎందుకు వెనకాడుతున్నారు? మొత్తం రాష్ట్రంలో నకిలీ మందులవల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు· ఎవరూ గుర్తించినవాడు లేడు, దిక్కు లేదు· పెద్దవాడు అయితే గుర్తించబడుతుంది· ప్రభుత్వం అనవసరమైన ప్రతిష్ఠకు పోకులాడక ఇది మనుషుల ప్రాణాలకు సంబంధించినది కాబట్టి దయచేసి హౌసు కమిటీని వేయాలని చెప్పి కోరుతున్నాను·

డా· జి· కుతూహలమ్మ:– అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదనను మేము కూడ గుర్తించినాము· ప్రాణాపాయమైన మందులను తయారుచేసే వారిని ఏ రూపములో ఏ స్థాయిలో ఉన్నా కూడ వారిని క్షమించేదిలేదు· తప్పకుండా చర్యతీసుకుంటున్నాము· ఇంకా త్వరగా చర్యలు తీసుకునే దానికి కూడ ప్రయత్నిస్తామని మీరు ఇచ్చిన సలహాలనుబట్టి త్వరగా చర్యతీసుకుంటామని డిపార్ట్‌మెంటు చర్యతీసుకుంటూ ఉందని తెలియజేస్తున్నాను· దీనికి హౌసు కమిటీ అవసరంలేదని మనవిచేస్తున్నాను·

ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– గత ఐదు సంవత్సరాల నుంచి చర్యలు తీసుకుంటున్నాము అని చెబుతూనే ఉన్నారు· ఈ స్పూరియస్ డ్రగ్స్ సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది· చర్యలు తీసుకుంటూ మనం లైసెన్సు కాన్సిల్ చేస్తున్నాము· కాని మళ్లా వాళ్లే ఇంటి నంబరు మార్చి పేరు మార్చి కొత్త లైసెన్సులు అబ్‌టెయిన్ చేస్తున్నారు· 67 శాంపిల్స్ ఎషన్‌షియల్ లైఫ్‌సేవింగ్ డ్రగ్స్ అని చెప్పడం జరిగింది· మిగతావి సబ్‌స్టాండర్డ్ డ్రగ్స్

అన్నారు. సబ్‌స్టాండర్డు డ్రగ్సు కూడ స్పూరియస్ డ్రగ్సు క్రిందికే వస్తాయి. కాబట్టి అన్నిటిని స్పూరియస్ డ్రగ్సు క్రిందనేచేసి వారి మీద ప్రాసిక్యూషన్ లాంచిచేస్తారా? మొదట ఏ ఫరమ్సు అయితే ఉన్నాయో అవే మరల క్రొత్తగా లైసెన్సు తీసుకుని మాన్యుఫ్యాక్చరుచేసి మరల వాటినే మార్కెట్‌కు విడుదల చేస్తున్నారు. ప్రాణాలతో చెలగాటం అయిపోయింది. ఇవి అన్ని అడ్డుకోడానికి హవుసు కమిటీనివేసి ఎంక్వయిరీ చేయిస్తారా?

డా. జి. కుతూహలమ్మ:– అటువంటి ఫరమ్సు ఏవీ మా దృష్టిలోలేవు. గౌరవ సభ్యులు సమాచారం ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. అటువంటిది మళ్ళీ రిపీట్ కాకుండా చూస్తాము. గౌరవ సభ్యులు హవుసు కమిటీ అన్నారు. అది అవసరంలేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను, అధ్యక్షా..

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– లైఫ్ సెవింగు డ్రగ్సు సబ్ స్టాండర్డు అని లేదని అన్నిటిని ఒకేవిధంగా ట్రీట్‌చేయాలని అన్నారు. దానికి చెప్పండి.

డా. జి. కుతూహలమ్మ:– తప్పకుండా పరిశీలించి చర్యతీసుకుంటాము.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి:– ముగ్గురుమీదనే ప్రాసిక్యూషన్ లాంచి చేశారు. మిగతా 67లోను ప్రాసిక్యూషన్ లాంచిచేయలేదు.

డా. జి. కుతూహలమ్మ:– వాటిని కూడ పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి:– రిప్రిమాండుచేసి వదిలివేశారు. ప్యూచరులో జాగ్రత్తగా ఉండమన్నారు. డ్రగ్ కంట్రోలర్ సరిగా ఏక్షన్‌లేదు. డ్రగ్ ఇన్స్‌పెక్టరున్సు ఎవరూ పనిచేయడంలేదు. కాబట్టి హవుసు కమిటీవేస్తేనే వీటి అన్నిటి మీద చర్యతీసుకోడానికి అవకాశం ఉంటుంది. హవుసు కమిటీ వేయండి. హవుసు కమిటీ వేయడానికి వెనుకాడవద్దండి. ఎవరెవరు మళ్ళీ కొత్త లైసెన్సులు అబ్‌టయిన్ చేస్తున్నారో తెలుస్తుంది.

డా. జి. కుతూహలమ్మ:– డిపార్టుమెంటువారు పనిచేస్తూనే ఉన్నారు. తప్పకుండా ఎంతవరకు శిక్షవేయాలి అనేదానికి చర్యలు జరుగుతున్నాయి. ఇంకా వర్కుచేస్తారని తెలియజేస్తున్నాను. హవుసు కమిటీ అవసరంలేదు, ఈ గైడులైన్సు ప్రకారం ఈ డిపార్టుమెంటు చర్యతీసుకుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, 340 కంపెనీలను సబ్ స్టాండర్డుగా డిక్లేరుచేశారు గాని ఏక్షన్ తీసుకోవడం మాత్రం 84 మీద అని మంత్రిగారు ఒప్పుకున్నారు. మంత్రిగారు చెప్పిన ఆన్సర్‌లోనే చాల లాప్సెస్ ఉన్నాయి డిపార్టుమెంటు ఏక్షను తీసుకోలేదని అర్థమవుతుంది చిన్నచిన్న విషయాలు అయితే మనం పట్టించుకోకపోతాము గాని ఇది మనుషుల ప్రాణాలతో చెలగాటం. ఈ లిస్టులో మనుషుల ప్రాణాలతో చెల గాటం ఆడే మందులు చాలా ఉన్నాయి. ఇపుడు హెల్త్ అండ్ మెడికల్
10.20 డిపార్టుమెంటు సరిగా ఫంక్షన్ కావడంలేదు. ఈ కల్తీమందుల తయారీ
ఉ: విషయంలో ఏ కంపెనీలవారు వీటిని తయారుచేస్తున్నారనే నిజాలు చాలా వెలికి తీయవలసి ఉంది. ఇందులో సబ్‌స్టాండర్డ్ మందులు ఉన్నాయని మంత్రిగారు తమ సమాధానంలోనే ఒప్పుకున్నారు. ఇపుడు యీ డిపార్టు మెంటుమీద అపవాదులు పోవడానికిగాను దీనిమీద ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను

డా. జి. కుతూహలమ్మ:– అధ్యక్షా, గౌరవనీయుల్నెన సభ్యులు నా జవాబును అర్థంచేసుకోలేదు. కొందరి మీద యాక్షన్ తీసుకున్నామని జవాబుచెబితే మిగతావారి మీద యాక్షన్ తీసుకోవడంలేదని అర్థముకాదు. వారిని శిక్షించకుండా వదలివేస్తున్నామని కాదు. మిగతా కేసుల విషయంలో కూడా ప్రాసిక్యూషన్ చేయడానికి పరిశీలన చేస్తున్నాము. ఎవర్నెనాకాని శిక్షార్హుల్నెనవారిని తప్పకుండా శిక్షించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇపుడు ప్రోసెసింగ్ యీ కేసుల విషయంలో యింకా జరుగుతున్నదని మంత్రిగారు చెబుతున్నారు. ఇపుడు 340 శాంపిళ్లు ప్రామాణిక నాణ్యతలేనివిగా కనుగొనబడిందని మంత్రిగారు చెబుతున్నారు. ఇందులో మీ తప్పు అని నేను చెప్పడంలేదు. ఈ మెడికల్ డిపార్టుమెంటు చాలాబేడ్‌గా ఉంది. కాబట్టి యీ డిపార్టుమెంటును ప్రక్షాళనం చేయడానికి వెంటనే దీనిమీద ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

డా జి. కుతూహలమ్మ.– మొత్తం ప్రశ్నకు జవాబు విపులంగా యివ్వడం జరిగింది. దాని ప్రకారం ప్రామాణిక నాణ్యత ప్రకటించిన ఉత్పత్తులకు సంబంధించి 84 తయారీదార్ల లైసెన్సులను సస్పెండు చేయడం జరిగిందని అందులో ఒక కేసు విషయంలో ప్రాసిక్యూషను

దాఖలుచేయడం జరుగుతున్నదని, ఇంకా 139 కేసుల విషయంలో నాంపిళ్ల నాణ్యత నిర్ణీత ప్రమాణాల మేరకు లేకపోవడం అంత తీవ్రమైనది కానందున మన రాష్ట్రంలో ఉన్న తయారీదార్లను భవిష్యత్తులో మరింత జాగ్రత్త వహించవలసిందిగా హెచ్చరించడమైనదని చెప్పడం జరిగింది. కాబట్టి యీ 84 కేసులకు సంబంధించి ఏవిధమైన చర్యలు తీసుకోవాలో వాటిని తీసుకున్నాము. కాబట్టి దీనిమీద ఇంకా హౌస్ కమిటీని వేయవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– ఒకసారి కల్తీమందులు తన్న తరువాత మనం తీసుకునే చర్య ఏమీ ఉండదు. ఇది ప్రాణాలతో చెలగాట మాడడమే అవుతుంది. ఈ మందులలో శుద్ధపొడి కలుపుతున్నారు. వీటి మీద చెక్‌చేయడానికి 9 జిల్లాలకు కలిపి ఒకే డ్రగ్ ఇన్‌స్పెక్టరు ఉంటే ఆయన యీ కల్తీమందులు ఏ షాపులలో అమ్ముతున్నారో ఏమి చెక్‌చేయ గలుగుతాడు? ఇపుడు ఎక్కడెక్కడో ఉండే లోపాయకారిగా ఆయన వ్యవహారాలుచేస్తూ ఉంటాడు. ఇటువంటి పరిస్థితులలో వైద్యశాఖా మంత్రిగారు దీనిమీద ఒక హౌస్ కమిటీని వేయడానికి ఎందుకు వెనుకాడు తున్నారో తెలియడంలేదు. వెంటనే యిందులోని అవకతవకలు వెలికితీయ డానికి ఒక హౌస్ కమిటీని వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అట్లా కాకుండా మంత్రిగారు తమ రిప్లయిలో యీ కల్తీమందుల తయారీ విషయంలో తయారుచేసేవారిని పట్టుకోడానికి ఏదో ఆలోచన చేస్తున్నామని చెబుతున్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు ఉన్న స్ట్రాఫ్‌తో యీ అవక తవకలు వెలికితీయలేరు కాబట్టి దీనిమీద హౌస్ కమిటీ వేయాలని సభ్యులు అభిప్రాయం. ఈ విషయంలో మంత్రిగారి అభిప్రాయం ఏమిటి?

డా. జి. కుతూహలమ్మ:– ఇపుడు హౌస్ కమిటీని దీనిమీద వేయడానికి ఆలోచనలేదని మనవిచేస్తున్నాను. దీనిలో అవకతవకలు జరుగుతున్నాయనేది నేను కూడా ఒప్పుకుంటాను. ఇపుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించి వారి యాక్టులో రూల్సును ఎమెండుచేయాలి. మన రాష్ట్ర పరిధిలో ఉన్న రూల్సుప్రకారం ఎవరు అయితే దోషులో వారిని శిక్షించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ):– ఇప్పుడు ఎన్ని కల్తీ మందుల తయారీ కేసులు బయటపడ్డాయి? వాటిని తయారుచేసిన వారి పేర్లు మంత్రిగారు చెబుతారా?

డా. జి. కుతూహలమ్మ:– గౌరవనీయులైన సభ్యురాలు అడిగినది సమంజసంగానే ఉంది. ఎన్ని కేసులు పట్టుబడ్డాయి అందులో ఉన్నవారి పేర్ల లిస్టు నావద్ద లేదు. ఆ లిస్టు ఆమెకు పంపిస్తాను. లేక యిక్కడ టేబుల్‌పైన పెడతాము.

శ్రీమతి వి. రత్నకుమారి:– ఈ సంవత్సరంలో పట్టుబడిన వారి పేర్లు కొన్నీ అయినా మంత్రిగారు చెబితే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, యీ ప్రశ్నకు సంబంధించి ఏమి చేసారు. దీనిమీద హౌస్ కమిటీ విషయంలో నాకు సమాధానం చెప్పకుండా జీరో అవర్‌కు వెళ్లడానికి లేదు. ఈ ప్రశ్న పూర్తికాలేదు.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– అధ్యక్షా, నేను యీ మందుల విషయంలో చాలా ముఖ్యమైన విషయాలు చెప్పవలసి ఉంది. నాకు పర్మిషన్ యివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ ప్రశ్నకు సంబంధించి యింకా పూర్తికాలేదు.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, సభ్యులు ఆవేదనను మంత్రిగారు అర్థంచేసుకోవాలి. ఆమె హౌస్ కమిటీని వేయమంటే ఎందుకు వెనుకాడుతున్నారు. మన రాష్ట్రంలో కాకుండా యీ మందులు యితర రాష్ట్రాలలో కూడా తయారు అయి సప్లయి జరుగుతున్నప్పుడు అవన్నీ బయటకు తీయడానికి ఎంక్వయిరీ చేయడానికి ఒక హౌస్ కమిటీనివేయడానికి మంత్రిగారు ఎందుకు వెనుకాడుతున్నారు? కాబట్టి డెప్యూటీ స్పీకరుగారు అయినా మంత్రిగారిని ఒప్పించి దీనిమీద ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

10.30 ఉ. శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, తమరు మా రెస్క్యూకి రావాలి. తమరయినా విచారించండి. నేను మంత్రిగారిమీద వ్యక్తిగతంగా ఆరోపణ

చేయడంలేదు. మనుష్యుల ప్రాణాలతోను మందుల విషయములో ఈ రకమైన ఘోరం జరుగుతోంది. మంత్రిగారు హవుస్ కమిటీకి ఒప్పుకోవాలి. తమరయినా విచక్షణా అధికారాన్ని ఉపయోగించి హవుస్ కమిటీ వేయమని ఆదేశించవచ్చు అని నాకు తెలిసినంతవరకు అనుకుంటున్నాను. అందుకని మంత్రిగారిని ఆదేశించాలి. లేదా కనీసం ప్రభుత్వం అయినా అందుకు ఒప్పుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతనగర్):–వాస్తవముగా ఈ సమస్యలు అన్నీ చూశాక ఈ చర్చలలో ప్రతివారు తమ వంతు కర్తవ్యాన్ని విస్మరించడానికి వీలులేని పరిస్థితి ఉంది. ప్రజలకు కావలసినది ఔషధం. జబ్బుల నుంచి నివారణ కావాలి. జీవితము సరిదిద్దుకోవాలి. తమకు తెలుసు. ఇంత పెద్ద చెలగాటంఆడే వారిపైన సరయిన చర్యతీసుకోకుండా సరయిన విచారణ జరపకుండా బాధ్యులైనవారికి కఠిన శిక్షవిధించకుండా మనము ఉపేక్షా భావముతో చూడడం మంచిదికాదు. తమ ద్వారా కోరుతున్నాను. హవుస్ కమిటీ వేయడానికి తప్పేమిటండి. వేస్తే చాలా మంచిది. సమగ్ర విచారణ జరిపించాలి. ఇందుకు బాధ్యులైన వారిని కఠినముగా శిక్షించాలని కోరుతున్నాను. హవుస్ కమిటీని తప్పకుండా వేయాలి. కమిటీని వేయడం ఎసెన్షియల్‌గా ఉందన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ:– పెద్దలు క్షమించాలి. గౌరవ సభ్యులు రజబ్ అలిగారు విశ్లేషించడం భావ్యంకాదు. అది పొరపాటు. నేను అటు కూర్చున్నప్పుడు వారితో అటువంటి ఆవేదనను వ్యక్తపరిచాను. ఆ బాధ ఇక్కడ కూర్చున్నాక లేదని చెప్పడం భావ్యంకాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి గైడ్‌లైన్స్ ప్రకారం వీటిమీద చర్యతీసుకుంటామని చెప్పాను. కమిటీ మెంబర్స్, ఇంటలెక్చువల్స్ సూచనలతో గైడ్‌లైన్స్ తయారుచేశారు. ఈ విషయములో హవుస్ కమిటీ అవసరంలేదని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:– 85 నుంచి కేసులు పెండింగులో ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. 5 సంవత్సరాలుగా ఉన్నాయి హవుస్ కమిటీ వద్దు అంటే ఇంకో 10 సంవత్సరాలయినా మరి ఎట్లా ఇది?

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– మీ ద్వారా మనవిచేస్తున్నాను. సహృదయముతో మంత్రిగారు ఆలోచించాలి. మంత్రిగారు వీటిలోని ప్రయత్నం

చేయడంలేదని నేను అనడంలేదు. ఒక సంవత్సరములో 340 సాంపిల్స్ స్ఫూరియస్, సబ్‌స్టాండర్డ్ అని కనుగొన్నారు. అయిదు సంవత్సరాలలో కొన్ని వేల నకిలీ మందులువస్తే మీరు అరికట్టే ప్రయత్నం చేశారా? మీ డిపార్టుమెంటు వారు మందుల కంపెనీలతో లాలూచీపడే ప్రమాదం ఉంది మేము దానిలోకి పోవడంలేదు. లక్షల, కోట్ల రూపాయల మిస్సప్రొపియేషన్ ఉండవచ్చు. మేము దానిలోకి కూడా పోవడంలేదు. నకిలీ మందులను అరికట్టడానికి మీరు ఎంత ప్రయత్నంచేసినా 340 కేసులలో ముగ్గురినే ప్రాసిక్యూట్ చేయగలిగారు. వచ్చే సంవత్సరం, రెండు సంవత్సరాలలో మీ సిబ్బందితో ఇంతకన్నా ఎక్కువ రిజల్ట్‌ను ఉండవనేది స్పష్టం. మీరు ఎంత ప్రయత్నంచేసినా, సహృదయంతో చేసినా కూడా మీ డిపార్ట్‌మెంట్ ఇంతకన్నా ఎక్కువ ఏమీ చేయలేరు. మీ డిపార్ట్‌మెంట్ బాగు కోసం – మా రక్షణకూడా ఆలోచించండి. మీ హాండ్స్ స్ట్రెంగ్థెన్ కావడానికి పేషంట్స్ ఎక్కువ అవుతున్నారు, డాక్టర్స్ ఎక్కువ అవుతున్నారు, మరి రిప్రజెంటేటివ్స్ ఎక్కువ అవుతున్నారు కానీ సిబ్బంది ఎక్కువలేదు. డ్రగ్స్ కంట్రోలర్ సిబ్బంది ఎక్కువ కావడంలేదు. ఇతర రాష్ట్రాలలో తయారైన నాసిరం మందులకు సంబంధించిన 117 కేసులపై పర్యవేక్షించుకోవలసిందిగా డ్రగ్స్ కంట్రోలర్స్‌కు పంపడం జరిగిందన్నారు. వారు ఇతర రాష్ట్రాలలో ఉన్నట్లుగా పేరు ఉంటుంది. కాని రాష్ట్రములోనే తయారు అవుతున్నాయి. ఒకటి కూడా లాకౌట్ చేయలేకపోయారు. హౌస్ కమిటీవేసి అరికట్టడానికి, అయిదు సంవత్సరాల నుంచి ఏవిధంగా చెలామణి అవుతున్నాయి, అలాగే ఇప్పుడు చెలామని అయ్యే మందులను హౌస్ కమిటీవేసి అరికడతారా? బజారులో మందులు కొనుక్కోవాలంటేనే భయంగా ఉంది, అసలు హౌస్ కమిటీవేస్తే తప్పేమిటి? మీ అధికారులకు, మీకు ఏదో మిస్సప్రొపియేషన్ అపాదించడంలేదు. అది సస్పెక్ట్‌చేసినా అపాదించడంలేదు. కాబట్టి హౌస్ కమిటీవేసి ప్రజల ప్రాణాలు రక్షించాలి. ఇది ఔదార్యంగా మంత్రిగారు ఒప్పుకోవాలి.

డాక్టర్. పి. శంకరరావు:– బీద ప్రజల ప్రాణాలకు సంబంధించిన విషయం. మిగతా సభ్యులతో నేను ఏకీభవిస్తున్నాను. హౌస్ కమిటీ వేయడములో తప్పేమీలేదు. ఎందుకంటే కరప్ట్ అఫీషియల్స్ నిర్లక్ష్యంవల్ల తప్పుడు మందులు, నకిలీ మందులు చెలామణి అవుతున్నాయి. దానివల్ల ప్రజల ప్రాణాలకే నష్టం జరుగుతోంది. కాబట్టి హౌస్ కమిటీని వేయడం ఎంతయినా అవసరం. హౌస్ కమిటీని వేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– సమస్య చాలా తీవ్రమైంది. ప్రభుత్వం అంగీకరించకపోతే స్పీకర్ గారికి అధికారం ఉంది. స్పీకర్‌గారు డైరక్ట్ చేయవచ్చు. మీరు సభా సంఘాన్ని వేయడానికి పరిశీలించాలని డైరక్ట్ చేయడానికి మీకు అధికారం ఉంది. ఇది వరకు కొన్ని కన్వెన్షన్స్ ఉన్నాయి. అసెంబ్లీలో మనము పెట్టుకొన్నాము. మరొకసారి మీ ద్వారా మనవి చేస్తున్నాను. హౌస్ కమిటీకి వారు అంగీకరిస్తే మంచిది. లేకపోయినా కనీసం మీరు వారికి ఒక ఆదేశం ఇచ్చి లేకపోతే సూచన కానీ చేస్తే ప్రభుత్వం అంగీకరిస్తుందని అనుకుంటాన్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారూ, అన్ని పార్టీల వారు హౌస్ కమిటీ అడుగుతున్నారు. హౌస్ కమిటీ అవసరమని చెప్పే విషయములో మరి మీ డిపార్ట్‌మెంట్‌ను ఎలర్ట్ చేయడానికి, మేనుఫాక్చర్ ఫ్రాడ్ చెక్ చేయడానికి పెల్ప్‌ఫుల్‌గా వారికి, ఫ్యూచర్ గ్రెడెన్స్ కోసం హౌస్ కమిటీ వారు రికమండేషన్స్‌వస్తే అవి ఉపయోగకరంగా ఉంటాయి.... Why don't you consider appointing a House Committee?

డా. జి. కుతూహలమ్మ:– మీరు ఆదేశిస్తే పరిశీలిస్తాను, అధ్యక్షా ఆదేశిస్తే – క్షమించాలి – మీరు ఆదేశాలుయిస్తే హౌస్ కమిటీ వేయడానికి నాకు ఏమీ అభ్యంతరంలేదు.

Mr. Deputy Speaker:– It is only a slip of tongue – she corrected it.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు ఈ ప్రాబ్లమ్ అంతా – స్పీకర్‌గారిని ఇబ్బందిపెట్టడం సబబుకాదు. స్పీకర్‌గారిని యిరకాటంలో పెట్టి నట్లుగా ఉంటుందని నా భావన. ప్రభుత్వంయొక్క ఎఫిషియన్సీ పెరగాలనే ఉద్దేశముతో హౌస్ కమిటీని కోరుతున్నాను. వారి పైన ఆరోపణ కాని ఏదో దురుద్దేశముతో కాని హౌస్ కమిటీ కోరడంలేదు. ప్రభుత్వం చాలా ఎఫిషియంట్‌గా పనిచేయాలి. తప్పుడు [illegible], నకిలీ మందులు అరికట్ట బడాలి, ప్రజలకు మంచి మందులు దొరకాలనే ఉద్దేశముతో హౌస్ కమిటీని వేస్తే ప్రభుత్వానికి సహాయముగా ఉంటుంది దీనిని మేమెవరో పెట్టినట్లు అనుకోవడం సమంజసమైనది కాదు. మా అందరి కోర్కె మన్నించాలి. ఎంతైనా [illegible]

స్పీకర్‌గారు ఆదేశించాలని వారిని ఒక పక్షం వహించే విధంగా కోరడం మంచిది కాదు. మంత్రిగారు ఆలోచించి – మరొకసారి ఆలోచించి హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిపాచ్. విఠల్‌రెడ్డి:– అభ్యంతరం లేదని ఒప్పుకున్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– హెల్త్ మినిస్టర్ గారు ...

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారి ఎస్యూరెన్స్ స్పూరియస్‌గా, ఎడల్బరేట్‌గా ఉండడానికి వీలులేదు. స్పష్టముగా, స్వచ్ఛందముగా నేను హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకుంటాను అంటే వారికి గౌరవంగా ఉంటుంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– స్పీకర్ డైరెక్ట్ చేయడం అనేది అంత మంచిది కాదు.

డాక్టర్ జి. కుతూహలమ్మ:– గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి గైడ్ లైన్స్ ప్రకారం ఏక్షన్ తీసుకుంటాము. ఈ హౌస్ కమిటీ అంత అవసరం లేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. శివరామరాజు:– అవిడే కదా ఇప్పుడు అన్నారు.

10.40 ఉ. శ్రీ పి.నాగేశ్వరరావు:– 'మీరు ఆదేశిస్తే, ఒప్పుకుంటాను, అభ్యంతరం లేదు' అన్నారు. ఇప్పుడే మంత్రిగారు ఛైర్ డైరెక్షన్ ఉంటే అభ్యంతరం లేదన్నారు.

(ఇంటరప్షన్స్)

(గౌ. సభ్యులు శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు, శ్రీ సి. నర్సిరెడ్డి, శ్రీ బి. బాల్‌రెడ్డి, డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి, శ్రీ జె.కె. రెడ్డి, శ్రీ ఎం. రఘుమారెడ్డి, శ్రీ డి. శివరామరాజు తదితర సభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడి మాట్లాడడం ప్రారంభించారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ రెస్యూం యువర్ సీట్స్.

శ్రీ డి. శివరామరాజు:– ఇది ప్రివిలేజ్ క్రిందకు వస్తుంది అధ్యక్షా

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి. హెల్త్ మినిస్టర్ గారూ, చెప్పండి.

(ఇంటరప్షన్స్)

ఫాలో కానివ్వరు, వివరించనివ్వరు, ఎట్లాగండీ? నేను మీ రెస్క్యూకి రావడానికే ప్రయత్నిస్తున్నాను.

శ్రీ కె.వి.సిహెచ్. మోహనరావు:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి.

శ్రీ కె.వి.సిహెచ్. మోహనరావు:– నా అభిప్రాయం చెప్పనివ్వండి మంత్రిగారు సమాధానంలో 1986–87లో రిజిస్టర్ అయినాయని చెప్పారు. మూడు, నాలుగు సంవత్సరాలుగా లేని ఖంగారు, ప్రతిపక్షాలకు ఇప్పుడు ఎందుకో నాకు అర్థం కావడం లేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– అది కాదు ఇప్పుడు పాయింట్.

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:– Sir, let the Hon'ble Minister reconsider the view of the Hon'ble Speaker

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎక్స్ట్రార్డినరీ సర్కమ్స్టాన్సెస్‌లో స్పీకరు ఆదేశాలుంటాయి కానీ....

డా. జి. కుతూహలమ్మ:– మిమ్మల్ని నేను క్షమించాలని అడిగాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను ఆదేశించడం లేదు కానీ సూచిస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ:– తమరి సూచన ప్రకారం, మరియు ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వ సభ్యులూ – అందరూ కూడా, లైఫ్ సేవింగ్ డ్రగ్స్ కనుక ప్రాణాలతో చెలగాటం అని అంటూ తీవ్ర ఆందోళన చెందారు

కనుక ఆ తీవ్రతను గుర్తించి, నేను కూడా డాక్టరునే కనుక, సమస్య తీవ్రంగా ఉంది కాబట్టి, తప్పకుండా హౌస్ కమిటీ వేయడానికి ప్రకటిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రశ్నలు – సమాధానములు ముగిసినవి. తరువాతి ఐటెంకు వెడదాము.

సభా కార్యక్రమము

డా.వి. శివరామకృష్ణారావు (బద్వేల్):– అధ్యక్షా, కడప జిల్లాలో పోరుమామిళ్లవద్ద ఆకిరెడ్డిపాలెం గ్రామంలో గత ఆదివారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో 165 ఇళ్లు మిద్దెలతో సహా మొత్తం కాలి పోయాయి. ఘోరమైన అగ్ని ప్రమాదం జరిగి మొత్తం గ్రామం స్మశానంగా తయారయింది. ఇప్పుడే వచ్చిన వార్త ప్రకారం ఈ విషయం తెలిసింది. దాని మీద వెంటనే నేను ముఖ్యమంత్రిగారిని కలసి, వివరించాను. ఇళ్లు కాలి పోవడమే కాకుండా చుట్టుప్రక్కల పొలాలలో పసుపు పంట కూడా బూడిదగా మారింది. రైతులు కనీసం తలదాచుకోడానికి కూడా నీడలేని పరిస్థితి అక్కడ ఉంది. పంటలు ఇళ్లకు తీసుకురావడం జరిగింది కనుక ఇళ్లు కాలిపోయి, పంటలు కాలిపోయాయి. రూ. 30, 40 లక్షల ప్రాపర్టీ నాశనమయింది; అనే వార్తలున్నాయి. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారిని కలసి, వెంటనే రూరల్ హౌసింగ్ స్కీం ద్వారా పర్మనెంట్ హౌసింగ్ స్కీం తీసుకోవాలని కోరడం, దానికి వారు అంగీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కోరేదేమంటే ఆ ప్రాంతంలో సరైన ఫైర్ స్టేషన్ లేదనీ, అది అవసరమనీ గత సంవత్సరంగా కోరుతున్నాను. ఇన్‌చార్జి హోం మినిస్టర్‌గారు ఉన్నారు కనుక, ఈ ఎండాకాలంలో ఎక్కువగా ఇళ్లు కాలిపోయే ప్రమాదం ఉంది కనుక, మొత్తం కూడా బ్యాక్‌వర్డ్ ఏరియా, పూరిళ్లు ఎక్కువగా గల ప్రాంతం కనుక వెంటనే ఫైర్ సర్వీస్ స్టేషన్ మంజూరు చేయాలని కోరుతూ నాకే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి గవర్నమెంట్ నోట్ చేసుకోవాలి.

శ్రీ ఎం.బి. చౌహాన్:– అధ్యక్షా, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వైస్‌ఛాన్సలర్‌గా ఉన్న వెంకటరెడ్డి దాదాపు 3 సంవత్సరాల నుంచీ

రూ. 30 లక్షలకు పైగా అవినీతికి పాల్పడి, లంచగొండితనంతో, బంధుప్రీతితో, అధికారాన్ని దుర్వినియోగంచేసి, యూనివర్సిటీ రూల్స్, రెగ్యులేషన్స్‌ను కాలరాచి, ఆ జిల్లా మొత్తం విద్యాభివృద్ధిని కాలరాస్తున్న ఘనుడు. యూనివర్సిటీ ప్రాంతంలో ఉన్న అన్ని కళాశాలలలో విద్యార్థులు క్లాసులను బాయ్‌కాట్‌చేసి, ధర్నాలు చేసి, ఆయన దిష్టి బొమ్మ కాలబెట్టి, దీనిమీద విచారణ జరపాలని పెద్ద ఎత్తున ఆందోళన జరిపినా ఏ పర్యా తీసుకోలేదు. స్టాఫ్ సమావేశము కొద్ది రోజుల క్రితం జరిగితే ఆయన దానిలో ఛాలెంజి చేశాడు. 'ఈ రాష్ట్రంలో 30 మంది శాసన సభ్యులు నా జేబులో ఉన్నారు, అవసరమనుకుంటే ముఖ్యమంత్రిని కూడా కొనేస్తాను' అని ఛాలెంజి చేశాడు. అటువంటి అవినీతిపరుడు అధ్యాపక, అధ్యాపకేతర నియామకాలలో అవినీతి కార్యక్రమాలు చేస్తున్నాడు. ఆయన కుమారుని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా అప్పాయింట్ చేసుకున్నారు. ఇంకా అనేకమైన అక్రమాలకు సంబంధించిన వివరాలు ఈ లెటర్‌లో ఉన్నాయి. ఆ యూనివర్సిటీ విద్యార్థుల యొక్క యూనియన్ అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడూ, నేనూ కూడా సంతకాలు చేసిన లెటర్ ఉంది. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి వారే విద్యాశాఖ మంత్రిగారు కనుక పంపుతున్నాను.

(ఉపసభాపతికి అందజేశారు)

సమయం ఇస్తే వివరాలు చెబుతాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వివరాలు వద్దు.

శ్రీ ఎం.బి. చౌహాన్:– ఏది ఏమయినా యూనివర్సిటీని తన జేబు సంస్థగా చేసుకుని, ఈ రకంగా వ్యవహరిస్తున్న ఆయనపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ చేయించాలి. ముందు ఆయనను సస్పెండ్ చేయాలి. ఇందుకు ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రభుత్వం దీనిని నోట్ చేసుకోవాలి.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):– అధ్యక్షా, ఈ సభ ప్రారంభమయిన నాటి నుంచే సభ దృష్టికి తెస్తున్నాను. అంబేద్కర్ సెంటినరీ సెలెబ్రేషన్స్ ఒకవైపు జరుగుతుండగా, ఈ సంవత్సరం సాంఘిక న్యాయ సంవత్సరంగా కూడా ప్రకటించబడింది. అయినా, కులాల పేరుతో బలయ్యే హరిజనులు దిక్కులేని పరిస్థితులలో ఉండడం ఎంతో దురదృష్టమని గమనించాలి. ఈ విషయం మీద న్యాయ విచారణ జరిపించాలని నేను మొదటి

నుంచే కోరుతున్నాను. 1500 మంది మీద కేసులు పెట్టారు. ఎందుకు ఎస్.ఐ. చనిపోయాడని అడిగినందుకు, పిల్లకల్లులో నానా బీభత్సం చేసి, 1500 మంది మీద కేసులు పెట్టి, పత్రికల ద్వారా విపరీతంగా ప్రకటనలు వచ్చిన సందర్భంగా, ఆ సర్కిల్ ఇన్స్‌పెక్టరుని వెంటనే సస్పెండ్ చేయాలనీ, న్యాయ విచారణ చేయాలని కోరుతున్నాను. చనిపోయిన ఆ హరిజన ఎస్.ఐ. చదువుకున్నవాడు. అతని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఆ హరిజనుల మీద పెట్టిన కేసులను ఉపసంహరించాలి. ఏదో ఒకటి సభ ముగిసేలోగా తెలియాలి. ఇది నాకు సంబంధించిన విషయం కాదు. ఈ వ్యవస్థకు సంబంధించిన విషయం. ఈ రోజున మంత్రిగారు న్యాయ విచారణకు ప్రకటించాలి. ఇప్పటికి నాలుగు మాసాలయింది. పట్టించుకున్న నాధుడే లేడు. ఎస్.పి. గారు స్వయంగా నిలబడి, హరిజనుల ఇళ్లమీదకు పోలీసులను తోలి, కొట్టించారు. ఒక హరిజన గర్భిణీ స్త్రీ దెబ్బలకు తాళలేక, చేలలోకి పోయి ప్రసవించిన సంఘటన ఉంది. కొన్ని విషయాలు చెప్పుకుంటే సిగ్గుపోతుంది. సభలో చెప్పలేము. మంత్రీ కోర్స్ అయిన ఒక ఆడామె స్నానం చేస్తున్న ప్పుడు, 'నాకు బట్టలు లేవు' అని చెప్పినా, ఆ ఆడపడుచుని ఎత్తుకుపోయి *** వున్న ఆమెను జైలులో పెట్టారు. ఇది భరించరానిది. నా మీద ఏమయినా యాక్షన్ తీసుకున్నా ఫరవాలేదు కానీ దీని మీద ఒక ప్రకటన చేయకుండా ముందుకు సాగరాదు. రెండు చేతులూ ఎత్తి నమస్కరిస్తున్నాను. ఈ సమస్య సమాజానికి సంబంధించిన సమస్య. దయచేసి పరిష్కారం జరగా లనే విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను.

10.50 ఉ. మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- *** అనే పదాన్ని రికార్డుల నుంచి తొల గిస్తున్నాను. ఈ విషయాన్ని శ్రీ నరసింహులుగారు రెండు మూడుసార్లు రెయిజ్ చేశారు. It appears to be a very serious one affecting the Harijans. I request the Government kindly to make a note of it and give a serious thought to it.

శ్రీ కె.కె. రెడ్డి:- ప్రభుత్వం ద్వారా సమాధానం చెప్పించండి...

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా...

శ్రీ ఎం. నరసింహులు:- దయచేసి మీరు ఏమీ అనుకోవద్దు. మీరు దయచూపండి? మీ ప్రేమ అవసరం అండి... హరిజనుల యెడల

*** Expunged as ordered by the Chair.

అనవసరంగా··· వారి మీద జరిగే సంఘటనలపై వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను· దయచేసి నన్ను అర్థం చేసుకోవాలి···

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ బాధను అర్థం చేసుకుని టైమ్ అండ్ ఎగెయిన్ అపార్చునిటీ ఇచ్చాను··· I also intervened and suggested to the Government.

శ్రీ ఎం· నరసింహులు:– చెప్పమనండి అధ్యక్షా···

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో ఆన్‌దీ స్పాట్ చెప్పడం కష్టం

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నర్సిములు యీ విషయాన్ని చాలా సార్లు లేవదీశారు· మీరు కూడా స్పందించారు· ఇది ఒక హరిజన ఎస్·ఐ· అతన్ని కులం పేరిట హింసించటంవల్ల ఆత్మహత్యకు పాల్పడ్డారు· సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంకా అక్కడే ఉన్నారు· ఎప్పుడో సస్పెండు చేయవలసి ఉంది· కులం పేరిట మానసిక క్షోభకు గురిచేశారు· వెంటనే చర్య తీసుకోవాలి· వారు ఆ విధంగానే దాట వేస్తున్నారు· ఇది మంచి పద్ధతి కాదు; నర్సిములు గారు అన్నారు – ప్రభుత్వాన్ని ఆదేశించాలి· సర్కిల్ ఇన్‌స్పెక్టరును వెంటనే సస్పెండుచేసి జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి? ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటుంది· అంబేద్కర్ సెంటినరి సెలెబ్రేషన్స్ సందర్భంగా ఇలా జరగడం కాస్తు పేరిట ఈ విషయం అన్ని పేపర్లలో వచ్చాయి· తిట్టడం వల్ల చనిపోయాడని వచ్చింది· దాన్ని డెన్మై చేయమనండి కాబట్టి, వెంటనే జుడీషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ చేయాలి· సి·ఐ·ని సస్పెండు చేయాలి· మంత్రిగారు··· చెప్పాలని కోరుతున్నాను·

(ఇంటరప్షన్స్)

(కొందరు ప్రతిపక్ష సభ్యులు, అధికార సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– హోం మినిష్టరుగారు ఏమైనా ఉంటే చెప్పుతారా? దయచేసి అందరూ కూర్చోండి···

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, దీనిలో, సర్కిల్ ఇన్‌స్పెక్టరు మీద ఏక్షన్ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా, దీనిపై సి.ఐ.డి. ఎంక్వయిరీ కూడా జరుగుతోంది. దీనికి బాధ్యత వహించినటువంటి సర్కిల్ ఇన్‌స్పెక్టరు మీద తప్పనిసరిగా ఇంకా నిర్ధారణ అయిన తరువాత ఏ చర్య తీసుకోవాలో తప్పనిసరిగా తీసుకుంటాము.

శ్రీ ఎం. నరసింహులు:- 5 నెలలు అయింది...

(ఇంటరప్షన్స్)

(తిరిగి ప్రతిపక్ష సభ్యులు నిలిచి వున్నారు)

(ఈ సందర్భంలో శ్రీ ఎం. నరసింహులు వెల్‌లోకి వచ్చి కూర్చున్నారు. నేను మాత్రం న్యాయం జరిగేవరకు ఇక్కడి నుంచి కదలడానికి వీలులేదు అన్నారు)

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- గౌరవనీయుల్నెన మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు. తగినట్లుగా కూడా లేదు. డ్నెయింగ్ డిక్లరేషన్‌కు సమానమ్నెన స్టేటుమెంటు అతనిది ఉన్నది. స్పష్టంగా, సర్కిల్ ఇన్‌స్పెక్టరు, కులం పేరుతో అవమానపరచడంవల్ల తాను యీ పనికి ఒడిగట్టాడు. ప్నెగా ఎం.ఏ., ఫస్ట్ క్లాసులో పాసు అయిన వ్యక్తి; సమాజం కోసం ఎంతో చదువుకున్నటువంటి వ్యక్తి, పరాభవాన్ని సహించలేక చనిపోయాడు; డయింగ్ డిక్లరేషన్ ఉన్న తరువాత; 302 కేసు కింద బుక్ చేయండి? హత్యా నేరం క్రింద బుక్ చేసుకోండి. సస్పెండు చేశాము; సి.ఐ.డి. విచారణ అంటే అర్థంలేని విషయం. ప్నెగా, దానికి, ఆ సంఘటనకు సంబంధించి వారిజనులు ఆ సి.ఐ. ప్నెన చర్య తీసుకోవాలని అంటే, లాఠీ ఛార్జ్, కాల్పులు జరపడం, 150 మంది మీద కేసులు పెట్టడం, దీనికి ఆలస్యం లేదు. సామాన్య ప్రజలను హింసించడం అప్పటికప్పుడు అధికారులు పూనుకున్నారు. దీనికి ఒడిగట్టిన సి.ఐ.ని హత్యానేరం కేసులో అరెస్టు చేయకుండా ఉంటారు. ఇది ఎక్కడి న్యాయం? ప్నెగా, వారు ఇచ్చిన సమాధానం అంతా 'కంటి తుడుపు' తప్ప ఏమీ కాదు. దీని గురించి పార్టీలతో నిమిత్తం లేకుండా అందరికి సంబంధించిన విషయం...

10 ఉ.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నరసింహులుగారు వారి సీట్లో కూర్చుంటే- We shall think over the matter. I request Sri Narasimhulu to resume his seat. నరసింహులు గారు సీట్లో కూర్చుంటే...

(ఇంటరప్షన్స్)

(ఈ సమయంలో – పెల్‌లో కూర్చున్న శ్రీ ఎం. నరసింహులుగారిని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ.జె.సి. దివాకరరెడ్డిగారు, కార్మికశాఖ మంత్రి శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారు రిక్వెస్టు చేయగా, శ్రీ నరసింహులుగారు లేచి తమ స్థానంలో కూర్చున్నారు.)

శ్రీ కె. విద్యాధరరావు:– విజయవాడ కేసులో ఎన్నో కేసులు పెట్టారు, 2,400 కేసులు పిత్‌డ్రా చేశారు... పిసిడెంటు ఉన్నది – ఈ కేసులను కూడా పిత్‌డ్రా చేయమనండి?...

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు జవాబు చెప్పుతారు.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– స.ఐ.ని సస్పెండు చేయడం జరిగింది. క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది. కేసు రిజిస్టరు చేయడం జరిగింది. సి.ఐ.డి. రిపోర్టు రాగానే...

శ్రీ ఎం. ఓంకార్:– ఇదెక్కడిదండి?...ఏమి క్రిమినల్ కేసు పెట్టారు? ఏ సెక్షన్ క్రింద పెట్టారు? డిస్‌మిస్ చేయకుండా క్రిమినల్ కేసు పెట్టడానికి లేదు. రూల్సు ప్రకారం మీరు అతన్ని డిస్‌మిస్ చేయాలి...

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– అది కరెక్టు కాదు...

శ్రీ ఎం. ఓంకార్:– మామూలు కేసు కాదు; హత్యా నేరం కేసు పెట్టగలమా?...

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ కేసు అయినా సస్పెండు చేసి పెట్టవచ్చు.

శ్రీ ఎం. ఓంకార్:– సర్మెంది కాదు... ఇందులో ఇమిడి ఉన్న సమస్యలు...

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– హరిజనుల మీద కేసులు పెట్టారంట, పిత్‌డ్రా చేసుకుంటారా?...

శ్రీ కె. విద్యాధరరావు:– వారిమీద లాఠీ ఛార్జి చేశారు – కేసులను పిత్‌డ్రా చేయమనండి?...

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఒక విషయం మనవి చేసేది ఏమిటంటే, ఇప్పుడు మంత్రిగారు కేసు పెట్టామని చెప్పారు. ఆయనను సస్పెండు చేశామని

చెప్పారు. ఏమని కేసు పెట్టారు? హత్యకు కారకుడని పెట్టారా? మామూలుగా కేసు బుక్ చేశారా?

Mr. Deputy Speaker:- Abetment to suicide.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ సబ్ ఇన్‌స్పెక్టరు మరణానికి సి.ఐ. కారకులని నిర్ధారణ చేసి, ఈయనపై కేసు పెడితే సమంజసమైంది. అదికాకుండా, ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి, వాటిని ఆధారం చేసుకుని ఏమైనా కేసు పెట్టారా? ఏవిధంగా కేసు పెట్టారు? వారు వివరంగా చెప్పితే అర్థం అవుతుంది. కోర్టు ముందువోయింది, నేరస్థుడుగా పెట్టారంటే సరే; రేపు కోర్టు నిర్ణయం చేస్తుంది. కేసు ఏమి పెట్టారు అది చెప్పండి?...

(ఇంటరప్షన్స్)

11.00 ఉ. శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ జె.కె. రెడ్డి:- ఒక క్లారిఫికేషన్ కావాలి. నాకు అవకాశం ఇవ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు రెడ్డిగారిని మాట్లాడనివ్వండి. తరవాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, ఈ సీరియస్ కేస్‌లో ప్రభుత్వం నుండి మూడు క్లారిఫికేషన్స్ కావాలి. మంత్రిగారి నుండి సరైన సమాధానాలు ఇప్పించాలి. ఇన్‌స్పెక్టరు చావుకి బాధ్యుడైన సి.ఐ.పైన చర్యలు తీసుకుంటున్నారా? 1500 మంది హరిజనుల మీద కేసులు పెట్టారు. పెట్టారా లేదా? పెడితే వాటిని ఉపసంహరించుకుంటారా? చనిపోయిన ఎస్.ఐ. చాలా పేదవాడు. ఆర్థిక సహాయం ఏం చేస్తారు:

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్నిటికీ ఒకేసారి సమాధానాలిస్తారు. పార్టీకి ఒకరికి చొప్పున అవకాశం ఇస్తాను.

డా. టి. వెంకయ్య (తాడికొండ):- అధ్యక్షా, అక్కడ జరిగిన సంఘటనలలో వాస్తవ విషయాలు బయటకు తేవడానికి ప్రభుత్వం ఎంక్వయిరీ వేయవలసిన అవసరం ఉంది. హరిజనులను పొంసించడం వల్ల, సి.ఐ. అందుకు కారణం అయినందువల్ల, ఆ ఎస్.ఐ. ఆత్మహత్య చేసుకున్నారు కనుక జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయడానికి అభ్యంతరం ఏమిటి? హరిజనుల మీద అన్యాయంగా పెట్టిన కేసులను రద్దుచేసి, వారికి రిలీఫ్ ఇవ్వాలి.

కాంపెన్‌సేషన్ ఇస్తారా? ఏదో డెబ్బలు తగిలిన వారికి ఇస్తారని అనకుండా, వారికి సాంఘిక న్యాయం జరుపవలసిన అవసరం ఉంది కనుక జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి బాధ్యులను శిక్షించాలి. 302 సెక్షన్ క్రింద అతడిని అరెస్టు చేయాలి. సస్పెన్షన్ పనిష్‌మెంట్ కాదు. పూర్తిగా సాంఘిక న్యాయం జరగాలి అంటే సి.ఐ.మీద కేసు పెట్టి, అన్యాయంగా హరిజనుల మీద పెట్టిన కేసులు రద్దు చెయ్యాలి. ఇది ఏ ఒక్కరికో సంబంధించినది కాదు. జాతి మొత్తానికి సంబంధించింది కనుక జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి కూలంకషంగా ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం ఉంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, సభ్యులందరూ కూడా ఆ ఎస్.ఐ. మీద జరిగిన అన్యాయంపట్ల, ఆయన ప్రాణం పోగొట్టుకున్న దాని విషయంలో చాలా తీవ్రమైన ఆవేదన చూపారు. సభ్యుల ఆవేదనతో తమరు పాలుపంచుకున్నారు. ప్రభుత్వం కూడా పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 43 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం కూడా ఈనాటికీ బలహీన వర్గాల వారి మీద, ముఖ్యంగా హరిజనుల మీద దాడులు జరుగుతున్నాయి. ఉన్నత విద్యావంతుడైన ఒక అధికారి మీద, సి.ఐ. కులం పేరుతో, అవమానం చేసి, హింసించే దౌర్భాగ్య స్థితి ఏర్పడిన తరువాత, హరిజనులలో ఏర్పడిన భయాందోళనలను నివారించాలంటే, ముఖ్యంగా హత్యకు బాధ్యుడయిన సి.ఐ.పై చర్య తీసుకోవాలి. మరణ వాజ్మూలంలాగా ఆ ఎస్.ఐ. ఇచ్చిన లెటర్ ప్రాతిపదికమీద, ఆ సి.ఐ.పై 302 సెక్షన్ క్రింద కేసుపెట్టి, అరెస్టు చెయ్యాలి. సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటామనే పరిస్థితి ఉండరాదు. దీనివల్ల ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే అవుతుంది. దానిమీద ఒక పోలీస్ ఆఫీసర్ మరణిస్తే ఆ ప్రాంతంలో 10, 15 ఊర్ల జనం కదలి, వచ్చి ఆందోళన చేసిన చరిత్ర మనం ఎరగము. అంటే ప్రజల యొక్క అభిమానాన్ని ఎంతగా ఆ ఎస్.ఐ. చూరగొన్నాడో? కులాల విచక్షణ లేకుండా పాల్గొన్నారు. ఆ సి.ఐ.పై 302 సెక్షన్ క్రింద కేసు పెట్టి, అరెస్టు చెయ్యాలి. అక్కడ హరిజనుల మీద, అనేక వర్గాల ప్రజల మీదా కేసులు పెట్టారు. వాటిని ఎత్తివేయాలి. మొత్తం ఈ పరిస్థితికి దారితీసిన సంఘటనలపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా, మేము కోరేది న్యాయం అయిందీ, సబబయిందీ కనుక అంగీకరించాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. రఘురాం (జగ్గయ్యపేట):– అధ్యక్షా, ఈ సంఘటన జరిగినప్పటి నుంచీ ఇప్పటి వరకూ కూడా ప్రతి దశలోనూ, ప్రతి సందర్భంలోనూ

నేను పోలీసులతో మాట్లాడడం, అన్యాయానికి గురిఅయి ఎస్.ఐ. చనిపోయిన తరువాత పోలీసు హెరాస్‌మెంట్ వల్ల, ఇతర కారణాల వల్ల ఇబ్బందులు పడిన వారి తరఫున పోలీస్‌తో మాట్లాడడం జరిగింది. నాకు ప్రత్యక్ష సంబంధం ఉంది. మొదటి నుంచీ ఆ సంఘటన గురించి నాకు తెలుసు. ఈ రోజున సి.ఐ.ని సస్పెండ్ చేశామని అంటున్నారు. సంఘటన జరిగి నాలుగు నెలలు గడిచింది. అయినా కూడా సస్పెండ్ చేసిన పరిస్థితే ఉంది. చనిపోయిన ఎస్.ఐ – ప్రత్యక్షంగా ఆయనే, రిటెన్‌గా ఎస్.పి.కి లెటర్ వ్రాస్తూ, ఫలానా ఫలానా వారు తన చావుకి బాధ్యులని, తనను బలి తీసుకున్నారని, సి.ఐ., ఎ.ఎస్.ఐ., ఇంకా ఇతర కానిస్టేబుల్స్ నెంబర్లతో సహా లెటర్‌లో వ్రాసి, చనిపోయారు. ఫ్యాక్ట్స్ ఇట్లా ఉంటే, అతడిని ఆ రోజున ఎస్.పి. ఇతర పెద్ద అధికారులతో చెప్పి, వెంటనే సస్పెండ్‌చేస్తే, అక్కడ గల ప్రజలు, ముట్టుపక్కల గల హరిజనులు పోలీసుల మీద తిరగబడే పరిస్థితి వచ్చేది కాదు. కానీ పోలీసు వారు 'మా డిపార్ట్‌మెంటులో జరిగింది, ప్రజలకేమిటి సంబంధం?' అనే రీతిలో, ప్లాహ్యాండెడ్‌గా ప్రవర్తించడం వల్ల ప్రజలు రెచ్చిపోయి, నిరసన తెలియచేశారు. ఆ నిరసనని ప్రజాస్వామ్య వ్యవస్థలో సక్రమంగా రిసీవ్ చేసుకోడానికి బదులు, ఈ సంఘటన నవంబరు 28న జరిగితే, నవంబరు 29న రాత్రి చిల్లకల్లు హరిజనవాడలో ప్రతి ఇంటికీ వెళ్లి, లోపల నించి మగవారినీ, ఆడవారినీ బయటకు లాగి, ఎస్.పి. ప్రత్యక్షంగా ఉండి కానిస్టేబుల్స్‌తో కొట్టించిన సందర్భం నాకు తెలుసు. 30వ తేదీ మధ్యాహ్నం నాటికి వారంతా నా వద్దకు వచ్చారు. ఏ విధంగా ఆపాలి అనే ఉద్దేశంతో డి.జి.పి. ప్రభాకరరావుగారితో నేను స్వయంగా టెలిఫోనులో మాట్లాడిన తరువాత దాని మీద ఆయన ఆదేశాలివ్వగా ఆ ప్రకారం ఆ సాయంత్రానికి హెరాస్‌మెంట్ ఆగింది. డి ఎస్.పి. పేరు మీద ఒక కేసు, ఎస్.పి. పేరు మీద ఒక కేసు – రెండు కేసులు బుక్ అయినాయి. 500 మంది అన్‌ఐడింటిఫైడ్ పర్సన్స్ పోలీసు స్టేషనుకు రావడం జరిగిందనీ, 1000 మంది అన్‌ఐడింటిఫైడ్ పర్సన్స్ పోలీసు మీదకు వచ్చారనే ఎస్.పి. పేరు మీద పోలీసు స్టేషనులో రెండు కేసులు పెట్టారు. ఆ విధంగా కేసులు రిజిస్టర్ అయిన తరువాత, 15 రోజుల పాటు అన్ని జిల్లాలలో, గ్రామాలలో ఈ సంఘటన మీద హరిజనులు, ఇతర వర్గాల వారు, ఇతర పార్టీల వారు డెబ్బలాడి, తమ నిరసన తెలపడం జరిగింది. ఇంత జరుగుతున్నా కూడా మేము డిమాండ్ చేసిన ప్రకారం డిపార్ట్‌మెంట్ జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి సి.ఐ. మీద కరెక్టుగా యాక్షన్ తీసుకోవాలనే దానిపైన ఈ ప్రభుత్వం ఎక్కడా కూడా స్పందించిన పరిస్థితి లేదు. ఆ తరువాత ఎప్పుడో సుమారు 15 రోజులకు అప్పుడు మంత్రిగా ఉన్న రోశయ్యగారు మా జిల్లాకు వస్తే,

మా జిల్లా లీడర్స్ రిప్రజెంట్ చేసిన సందర్భంగా మాత్రమే, ఆ సి.ఐ.ని సస్పెండ్ చేశారు. అది కూడా 11, 12 రోజుల తరువాత, అక్కడున్న పార్టీలు, వివిధ సంఘాల వారు బంద్‌లకు పిలుపు ఇచ్చి, నిరసన చెబుతూ, ప్రజా ప్రదర్శన చేస్తామనీ, బహిరంగసభ నిర్వహిస్తామంటే దానికి భయపడి ఆ సి.ఐ.ని సస్పెన్షన్‌లో ఉంచారు. అంతే తప్ప ఈ రోజు వరకూ అతనిపై చర్య తీసుకోలేదని సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇప్పటికీ సస్పెన్షన్ స్టేజిలోనే ఉంది. సి.ఐ.డి. ఎంక్వయిరీ జరుగుతుందంటున్నారు.

నాలుగు నెలల అనంతరం సి.ఐ.డి. ఎంక్వయిరీ ఎందుకు వేశారంటే, కేవలం కన్నీటి తుడుపుగా వేశారని నేను చెప్పదలచుకున్నాను. వాస్తవం ఆ విధంగా వుంది. వారిమీద పెట్టిన కేసులను గురించి, పోలీస్ డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడాను. అరెస్టులు జరిగాయి. 1500 మందిలో సుమారు 100 మంది లోపు అరెస్టు చేశారు. ఇప్పుడిప్పుడే వారు బెయిలు మీద బయటకు వస్తున్నారు. అన్యాయంగా కేసులను పెట్టడం జరిగింది కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో వారు నిరసన తెలియజేయడం జరిగింది. డిపార్ట్‌మెంట్‌లోని సి.ఐ. యొక్క హెరాస్‌మెంట్ వల్లనే సబ్ ఇన్స్‌పెక్టర్ మరణిస్తే ప్రజలు ఏమీ పట్టనట్లు వుండరు. వ్యవస్థలో అది సహజ పరిణామం. తప్ప కుండా నిరసన తెలుపుతారు. నిరసనను సరి అయిన పద్ధతిలో రిసీవ్ చెసుకొని కెసులను ఎత్తివెయవలసిందిగా, 1500 మంది మిద వున్న కెసులను ఎత్తివేయవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను. మొత్తం సంఘటన మీద, ఎస్.ఐ. చనిపోయిన సంఘటన, తదనంతరం జరిగిన పోలీస్ హెరాస్‌మెంట్, వీటికి సంబంధించి జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా కోరుతున్నాను.

11.10 ఉ.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది నాలుగైదు నెలల క్రితం జరిగినటువంటి దుర్ఘటన. సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను యిమీడియేట్‌గా సస్పెండ్ చేసి అరెస్టు చేసినట్లయితే యింత తీవ్ర ఆందోళన జరిగి వుండేది కాదు. ఇందులో దూషణం జరిగింది. ఇప్పటికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేసినట్లు చెబుతున్నారు. కానీ యింతవరకు అరెస్టు చేయలేదు. ఆయనను వెంటనే అరెస్టు చేయవలసిన అవసరం వున్నది. ప్రజలు తీవ్ర ఆందోళన చేస్తూ వుంటే, వారి పైన 307 సెక్షన్ పెట్టారు. 1500 మంది పైన కేసులు పెట్టారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎక్కడా యింతవరకు 1500 మందిని 307 సెక్షన్ క్రింద అరెస్టు చేసి జైల్లో పెట్టిన చరిత్ర లేదు.

కాబట్టి వెంటనే 307 సెక్షన్ క్రింద పెట్టిన కేసులను ఉపసంహరించుకో వలసిన అవసరం వున్నది. జాప్యం ఎక్కడ జరిగింది? పోలీసు వ్యవస్థలో ఎస్.పి., డి.ఎస్.పి. వీరు జాప్యం చేశారు. కాబట్టి ఈ ఆందోళనకు మార్గం సృష్టించిన వారు వారే. అధ్యక్షా, మినిస్టర్‌గారు వినడం లేదు. మినిస్టర్‌గారూ, మీరు దయచేసి వినండి. సెక్షన్ 307ను మీరు వెంటనే ఉప సంహరించుకోవలసిన అవసరం వున్నది. 1500 మంది పైన సెక్షన్ 307 రుద్ది మీరు చరిత్రను సృష్టించారు. కాబట్టి వెంటనే ఉపసంహరించుకో వలసిన అవసరం వున్నది. న్యాయ విచారణ చేయవలసిన అవసరం వున్నది. కులం పేరుతో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారంగా ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం వున్నది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్థికసహాయం ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- ప్రభుత్వం జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలనుకుంటే జడ్జిస్‌కు కొదవ లేదు. డబ్బుకు కొదవ వుంది అనుకోను. ఇందువల్ల ప్రభుత్వానికి ఎటువంటి నామోషీ కలుగదు. జ్యుడీషియల్ ఎంక్వ యిరీ వేయడం వల్ల ప్రభుత్వం క్రెడిట్ పెరుగుతుంది. ఈ కేసులో స్పష్టంగా కనిపించేది ప్రొవొకేషన్ ఆఫ్ సివిల్ రెబెట్ యాక్ట్ క్రింద అతన్ని ప్రాసిక్యూట్ చేయాలి. Because he has taken the name of the caste.సెంట్రల్ యాక్ట్ వుంది. ఇంతకుముందు 302 క్రింద కేసు బుక్ చేసి ప్రాసిక్యూట్ చేయాలని సభ్యులు అన్నారు. Directly he is not responsible. అతను చనిపోతూ వ్రాసిన లెటర్‌లోని 16వ పేజీలో 302 క్రింద ప్రాసిక్యూట్ చేయాలని అన్నారు. Abeting him to commit suicide క్రింద వస్తుంది. అది చేశారా? లేకపోతే చేయాలి. వెంటనే అతన్ని అరెస్టు చేసి జైలులో పెట్టాలి. ఇవన్నీ వున్నా జ్యుడీషియల్ ఎంక్వ యిరీ వేయవచ్చు. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే ఈ కేసులోనే కాకుండా, భవిష్యత్తులో సూచనలను కూడా జడ్జి యిచ్చే అవకాశం వుంటుంది. జ్యుడీ షియల్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ సైడ్ నుండి జ్యుడీషియల్ ఎంక్వయిరీ కావాలని అడుగుతున్నారు. Most of the Members are feeling it.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పేముందు ఒక విషయం అడగదలచుకున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ సభ్యుడు డిటెయిల్డ్‌గానే చెప్పాడు కదా.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఆ ఎ.యస్.ఐ. మీద, మిగతా కానిస్టేబుల్స్ మీద ఏమి చర్య తీసుకున్నారు? ఆ కుటుంబాసకి కాంపెన్‌జేషన్ యిచ్చారా? అంతే కాకుండా నగరిలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు హరిజనులు చనిపోయారు. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరిగి రిపోర్టు కూడా వచ్చింది. పోలీసు కాల్పుల్లో ముగ్గురు హరిజనులు చని పోవడం, 16 మంది గాయపడడం జరిగింది. ఈ విషయంలో కూడా సమా ధానం చెప్పమనండి. గత సంవత్సరం మార్చిలో అక్కడ పోలీస్ ఫైరింగ్

ముఖ్య మంత్రి తరఫున రోడ్లు, భవనముల శాఖా మంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి):- ఈ నీచమైన నేరానికి పాల్పడిన ఏ వ్యక్తినీ ఉపే క్షించే ప్రసక్తిలేదు. దీని విషయంలో తప్పకుండా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది. సి.ఐ. మీద కేసు రిజిస్టర్ చేయడమే కాకుండా క్రైమ్ నం. 102/90 అండర్ సెక్షన్ 306 ఐ.పి.సి. క్రింద కేసు పెట్టడం జరిగింది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారు చెప్పింది కూడా అదే. Abetment to suicide.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- గౌరవసభ్యులు చెప్పిన దాని మేరకు మేము సి.ఐ.డి. ఎంక్వయిరీ రిపోర్టు రాగానే దాని మీద ఏ సెక్షన్ వర్తిస్తే, ఆ ప్రకారం చట్టబద్ధంగా నిబంధనల మేరకు, కేసు పెట్టడం, కఠినంగా శిక్షిం చడం జరుగుతుంది. అదే విధంగా సబ్ ఇన్స్‌పెక్టరుకు సంబంధించినంత వరకు మాకు సానుభూతి వుంది. తప్పకుండా ఆయన కుటుంబ సభ్యులకు ఎవరికైనా అవకాశం వుంటే ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా విషయం కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. దానికి తగినటువంటి ఎక్స్‌గ్రేషియా కూడా యిస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- 4 నెలల తరువాత ఎక్స్‌గ్రేషియా విషయం ఆలోచించడం ఏమిటండీ? ఇందులో సి.ఐ. ఒకరే యిన్‌వాల్వ్ అయినారా? ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత దీనికి బాధ్యులయిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించడం జరుగుతుంది. అదే విధంగా...

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆన్సర్ రానివ్వండి. ఇంకో పాయింట్‌కు ఆన్సర్ రావలసి వుంది.

11.20 శ్రీ యస్. చంద్రబాబునాయుడు:– 4 నెలలు గడిచినా ఎక్స్‌గ్రేషియా ఉ. లేదు. ఏమి యాక్షన్ లేదు. ఎందుకు యింత జాప్యం?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కామ్‌గా వుంటే అన్ని పాయింట్స్ చెబుతారు.

శ్రీ ఎం. నరసింహులు:– జ్యుడీషియల్ ఎంక్వయిరీ కావాలి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, జాప్యానికి కారణం అంటూ ఏమీ లేదు. ఈ కేసును పకడ్బందీగా జరిపించడానికి, కొద్దిగా జాప్యం జరిగింది. అతి త్వరగా, సి.ఐ.డి. ఎంక్వయిరీ రిపోర్టును తెప్పించాక, ఈ కేసును పకడ్బందీగా జరిపిస్తాము. న్యాయం జరిపిస్తాము అనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– 1500 మంది మీద కేసు పెడితే, జ్యుడీషియల్ ఎంక్వయిరీ గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు.

(అన్ని ప్రతిపక్షాల గౌ. సభ్యులు లేచి నిలబడ్డారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంతమంది ఒకేసారి లేస్తే ఎట్లా జవాబు చెబుతారు? Please. I am trying to elicite the answer for the other point raised. కొన్ని వందల మంది మీద పోలీసు కేసు పెట్టిన విషయం ఏమిటి? మినిస్టర్‌గారూ, చెప్పండి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, అక్కడ మాబ్ ఎటాక్ విషయంలో కేసులు నమోదు చేశారు అంటున్నారు. దాన్ని కూడా విచారించి ఒకవేళ పెద్ద సీరియస్‌నెస్ ఏమీ లేకపోతే దాన్ని గురించి కూడా ఆలోచిస్తాము అధ్యక్షా.

శ్రీ ఎం. నరసింహులు:- 1500 మంది మీద కేసులు పెట్టారు. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి.

(సీటు నుండి ముందుకు వచ్చి వెల్ దగ్గర నిలబడ్డారు)

మీ యిష్టం వచ్చినట్లు చేయండి. ఏ డెసిషన్ తీసుకున్నాసరే.

(వెల్ ముందు కూర్చున్నారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు సీట్లో కూర్చోండి. చెబుతాను.

(ప్రతిపక్ష పార్టీల నుండి షేమ్ షేమ్ అంటూ కేకలు)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ఎక్స్‌గ్రేషియా విషయంలో ఏమి యాక్షన్ తీసుకుంటారు? ఏమి పకడ్బందీ అండీ? మేము లెటర్ కూడా వ్రాశాము.

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి:- ఎక్స్‌గ్రేషియా యిస్తామండీ.

(ఈ దశలో శ్రీ యస్. రఘురాం ముందుకువచ్చి వెల్‌లో కూర్చున్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అది కాదు అధ్యక్షా, 5 నెలల క్రితం సభ్యులు లెటర్ కూడా వ్రాశారట. దానికి యింత వరకు సమాధానమే లేదు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మీ వుద్దేశం ఏమిటి? పకడ్బందీ ఏమిటండీ?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎక్స్‌గ్రేషియా యిస్తారట కదా. Let the House come to the order please.

శ్రీ డి. రాజగోపాల్:- జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. కేసులు ఎత్తివేయాలి.

(జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి, కేసులు ఎత్తివేయాలి అంటూ వివిధ ప్రతిపక్షాల గౌ. సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు)

శ్రీ యన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- ప్రభుత్వం యొక్క అక్రమ విధానం నశించాలి. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి, కేసులను ఎత్తివేయాలి.

(ఈ దశలో సర్వశ్రీ యస్· వెంకటేశ్వరరావు, జి· యాదగిరిరెడ్డి, కె· భిక్షం, పి· రామయ్య, పి·వి· కృష్ణారావు, డాక్టర్· పి·సుబ్బయ్య, శ్రీమతి కె· ప్రతిభా భారతి, శ్రీ వి· జయపాల్, శ్రీ యల్·బి· దుక్కు, శ్రీ జి· నర్సయ్య తదితరులు వెల్‌లో కూర్చున్నారు)

Mr. Deputy Speaker:- The House is adjourned for 15 minutes for Tea break.

(The House then adjourned at 11.21 A.M.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-12 గం·లకు సమావేశమైనది·

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

Mr. Deputy Speaker:- I request the Members who are sitting at the Podium to kindly accept the solution. The Home Minister has come to an understanding. Kindly go and resume your seats.

(పోడియంలో కూర్చున్న గౌరవసభ్యులు శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు, శ్రీ జి· యాదగిరిరెడ్డి, శ్రీ కె· శాయిరెడ్డి, శ్రీ జె·కె· రెడ్డి, శ్రీ కె· భిక్షం, శ్రీ పి· రామయ్య, శ్రీమతి కె· ప్రతిభా భారతి, శ్రీ కె· రాములు, శ్రీ ఎం·వి· కృష్ణారావు, శ్రీ ఎన్·వి· కృష్ణయ్య, శ్రీ గుమ్మడి నర్సయ్య, శ్రీ యం· నరసింహులు, శ్రీ వి· జైపాల్, శ్రీ ఎల్·బి· దుక్కు, డాక్టర్ పి· సుబ్బయ్య, శ్రీ ఎన్· రఘురాం, శ్రీ డి· రాజగోపాల్ తమతమ స్థానాలలోకి వెళ్ళి కూర్చున్నారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్‌గారూ, స్టేట్‌మెంట్ ఇస్తారా?

శ్రీ ఎస్· సంతోష్‌రెడ్డి:- అధ్యక్ష, చిల్లకల్లు పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆత్మహత్య దుస్సంఘటన గురించి గౌరవసభ్యులు నరసింహులుగారు ఇది వరకు కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దీనిమీద విచారించి తగిన చర్య తీసుకొంటామని చెప్పడమే కాకుండా అవసరమైతే జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపిస్తామని చెప్పడం జరిగింది· అంతేకాక అక్కడ అమాయకులైన పేదవారిమీద,

హరిజనుల మీద అత్యాచారాలు జరుగుతున్నాయనీ, పోలీసువారు హరాస్ చేస్తున్నారని చెప్పినప్పుడు కూడా పోలీసు అధికారులతో మాట్లాడి వారిని కూడా మందలించడమే కాకుండా సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయడం మొదల్నైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇదివరకే నేను మనవి చేసినట్టు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌మీద కేసు రిజిష్టర్ చేయడమే కాకుండా దానికి సంబంధించిన చర్యలన్నీ తీసుకోవడం, 306 ఐ.పి.సి., అదేవిధంగా పి.సి.ఆర్. ఆక్టు క్రింద కూడా కేసు పెట్టడం జరిగింది. గౌరవసభ్యులు ఏవిధంగా ఆవేదన పడుతున్నారు, మేము కూడా అలాగే ఆవేదన పడుతున్నాం హరిజనులపట్ల అవమానకరంగా, అమానుషంగా ఎవరు ప్రవర్తించినా సహించే దేది లేదు. ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి ఉంది. అందుకే ఈ కేసును పకడ్బందీగా నడిపించాలనే ఉద్దేశంతో, అందరియొక్క ఆందోళనను దృష్టిలో పెట్టుకొని, జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపిస్తే ఇంకా బాగుంటుందన్న ఉద్దేశంతో మేము ఆలోచించాము. కాని గౌరవ సభ్యులందరికి జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించి తీరాలన్న అభిప్రాయం ఉంటే మాకు అభ్యంతరం లేదు, జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపిస్తామని మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్షాల గౌ. సభ్యుల నుంచి చప్పట్లు)

అదే విధంగా ఈ దుస్సంఘటన జరిగాక ప్రజలలో స్పందన కలిగి ఆవేశంతో పోలీసు స్టేషన్ మీదికి పోవడం, కొన్నిచోట్ల సంఘటనలు జరిగాయి. 1500 మంది అమాయకులు కేసులలో ఇరుక్కున్నారని చెప్పారు. వారిపై కేసులు ఎత్తివేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్షాల గౌ. సభ్యుల నుంచి చప్పట్లు)

చనిపోయిన ఎస్.ఐ.గారి కుటుంబం రీహాబిలిటేషన్ విషయమై కలక్టరు గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడ వ్యవసాయం చేసుకొనేందుకు పొలం ఇవ్వడంకాని, రీహాబిలిటేషన్‌కు ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పోలీస్ వెల్ఫేర్ ఫండ్‌నుంచి వారికి డబ్బులు ఇవ్వాలని కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దానిని ప్రభుత్వం డిస్నెడ్ చేస్తుందన్న మాట కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. నరసింహులు:- అధ్యక్షా, చనిపోయిన చిట్టిబాబు ఆత్మకు ఈనాటికైనా శాంతి ఎచిస్తుందని అనుకొంటున్నాను. అతను యువకుడు.

పెళ్లి కూడా కాలేదు. సమాజంలో మార్పుకోసం, న్యాయం కోసం నిలబడిన యువకుడు చనిపోవడంపట్ల అందరూ స్పందించి న్యాయం జరిగేందుకు అందరూ సహకరించారు. ప్రభుత్వం కూడా స్పందించి జ్యుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకొన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇక వారి కుటుంబానికి కొంత ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. ఎక్స్‌గ్రేషియా ఇవ్వడమేకాకుండా వారి కుటుంబంలో ఇంకెవరూ ఉద్యోగం చేసేవారు లేరు, అతను ఒక్కడే ఉద్యోగి, అతను చనిపోయాడు కాబట్టి అతని కుటుంబ సభ్యుడికి ఎవరికైనా ఉద్యోగం కల్పించాలని మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక పోలీసువారు హరిజనుల ఇళ్లను ధ్వంసం చేశారు. కాబట్టి హరిజనులకు కంపెన్సేషన్ ఇస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- వారు అడిగినదాని గురించి చెపుతున్నాను. Circumstances leading to the suicidal of the gentleman. Situation created to attack the harijan houses. ఈ రెండూ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో ఉన్నాయి కనుక, ఇఫ్ సో, కంపెన్సేషన్ రీజనబుల్ – అన్నది కూడా అందులోనే పెడితే బాగుంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- పోలీస్ స్టేషన్‌పై ఎటాక్ విషయం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో పెడితే మళ్లీ హరిజనులమీద హరాస్‌మెంట్ ఉంటుంది కాబట్టి అది వద్దు. కేసెస్ విత్‌డ్రా చేస్తామని మీరు చెప్పారు. అలాంటప్పుడు మళ్లీ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో సబ్‌సీక్వెంట్ టు దిస్ ఇన్సిడెంట్ అంటే బాగుండదు...

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- వారు కోరినవి రెండు కూడా ఒప్పుకొన్నాం.

Mr. Deputy Speaker:- It is for the benefit of the Harijan Families there.

శ్రీ కె. విద్యాధరరావు:- కేసెస్ విత్‌డ్రా చేసుకొంటామన్నారు. అలాంటప్పుడు సబ్‌సీక్వెంట్ ఇన్సిడెంట్స్‌ను ఇందులో చేరిస్తే, ఎస్.పి. గారిని, డి.ఎస్.పి. గారిని ఇందులో చేరిస్తే మళ్లీ డ్రాగాన్ అవుతుంది. మళ్లీ హరాస్‌మెంట్‌కు అవకాశం కలుగుతుంది.

Mr. Deputy Speaker:- Cases are being dropped once and for all. They are not subject matters before enquiry. దానిని వదలివేయండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మళ్ళీ డిబేట్ చేసి కాంప్లికేట్ చేయకండి. ఒప్పుకొన్న తరువాత ఇంకా దానిమీద చర్చ ఎందుకు?

శ్రీ ఎం. నరసింహులు:– చిట్టిబాబు చనిపోవడానికి కారణం ఏమిటి? అందుకు బాధ్యులెవరు అన్న దానిమీద జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. ఇక కేసులను విత్‌డ్రా చేసుకొన్నందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– దీనికి ఫుల్‌స్టాప్ పెట్టండి. వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా అర్హత కలిగినవారు ఉంటే వారికి ఉద్యోగం కూడా కల్పిస్తాము.

శ్రీ ఎన్. రఘురాం:– అధ్యక్షా, సంఘటన జరిగాక నాలుగు నెలల తరువాత, ఇంతమంది ఆందోళన వ్యక్తం చేసిన తరువాత, సభ యొక్క కోరిక మేరకు ప్రభుత్వం యొక్క నిర్ణయం వల్ల – నా నియోజకవర్గంలో హారాస్‌మెంట్‌కు గురైన ప్రజలకు న్యాయం జరిగిందని తెలియజేస్తూ, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొంటే ఇకముందు ఇలాంటి సంఘటనలు జరిగేందుకు అవకాశం వుండదని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్ రేపటికి పోస్ట్‌పోన్ చేసుకొని, 12.20 బడ్జెట్ మీద స్పీచ్ యిస్తే సాయంత్రం ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు. ఉ.

శ్రీ కె. విద్యాధరరావు:– ముఖ్యమంత్రిగారు సమాధానం సాయంత్రం యిస్తామని చెప్పారు. దయచేసి యిప్పుడు టైమ్ డ్యూరేషన్ లేదు కనుక 304 పోస్ట్‌పోన్ చేయవద్దు. ఇంపార్టెంట్ సబ్జెక్ట్ పోస్ట్ చేస్తామని అంగీకరించారు. సాయంత్రం కూర్చుందాము. పోస్ట్‌పోన్ చేయవద్దు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్ మెన్షన్ చేద్దాము. మిగిలినది రేపటికి పోస్ట్‌పోన్ చేద్దాము. 304 టేకప్ చేద్దాము.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

"ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుపాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి"

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం కుడిబ్రాంచి కాలువ ఈ రెంటికి సంబంధించి, ఈ రెండు ప్రాజెక్టులకు చాలా దుర్మార్గం అయినటువంటి విధంగా జరుగుతున్న ఈ సందర్భాలను సభాదృష్టికి తీసుకువస్తున్నాను. 1986 సంవత్సరంలో, ప్రపంచ బ్యాంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 271 మిలియన్ డాలర్లు రెండు ప్రాజెక్టులకు యిచ్చే విధంగా ఎగ్రిమెంట్ కుదుర్చుకోవడం జరిగింది.

1988-89లో మొదటి దశగా 100 కోట్ల రూపాయల విలువైన పనులు 11 వర్క్స్ చేపట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం, ఈ సంవత్సరం మరో 115 కోట్ల రూపాయల విలువైన 8 వర్క్స్ పూర్తిచేయడానికి టెండర్స్ పిలిచిన విషయం మీకు తెలుసు. గతంలో జరిగిన టెండర్స్ ఆమోదంపొందిన విధానానికి ఈనాడు ఈ 8 వర్క్స్‌కు 2 దశలలో జరిగిన ఈ విధానానికి ఎస్.ఆర్.బి.సి.లో 5, ఎస్.ఆర్.ఎస్.పి.లో 3, వీటికి సంబంధించి ఈ కాంట్రాక్టులలో ప్రభుత్వ చేపట్టిన విధానాలు, విషయాలు, వాస్తవాలు కొన్ని మనవిచేస్తున్నాను. ఈ విధంగా ఉంటే గతంలో 11 వర్క్స్ 100 కోట్ల రూపాయల విలువైన పనులు 65 మందికి యివ్వగా, ఈ రోజున 115 కోట్ల విలువయిన పనికి కేవలం 5 మందిని మాత్రమే మొదటి 7 మందికి చేయడం, తరువాత 7లో కూడా 2 డిస్‌క్వాలిఫై చేయబడిన విషయం గమనించదగినది. 115 కోట్ల రూపాయలకు వారియొక్క బిట్ కెపాసిటీ ముందుగా ప్రభుత్వానికి తెలియజేయవలసి ఉంది. 5గురి కెపాసిటీ 110 కోట్లు మాత్రమే వారు యిచ్చిన విలువనుబట్టి తెలియజేయడం జరిగింది. అయితే, వారు సవరించిన విధానంలో ఎస్కలేట్స్ ఉన్నాకూడా ఇప్పుడు టెండర్స్ పిలిచే సమయానికి మొత్తం 148 కోట్ల రూపాయల వర్క్ అంచనా వేశారు. 110 కోట్ల రూపాయల విలువైన బిట్టర్స్ ఉన్న సందర్భంలో మళ్లీ ఈ రెండు జి.వోలు యిస్యూచేస్తూ యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ 16.4.1990లో వారి విలువను యిస్తూ 1 జి.వో., తరువాత సవరించి 4.2.1991న మళ్లీ సవరించిన విలువను ఈ కంట్రాక్టర్స్‌కు బిట్‌చేసిన

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకునచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి.

తరువాత, టెండర్స్ యిస్యూచేసి, అనుకూలంగా ఉండే విధంగా చేయడం. 2వ జి.వోకు సంబంధించి 5 చిన్న కాంట్రాక్ట్స్‌కు 34 కోట్ల రూపాయల 24 లక్షలు అయితే, 25 కోట్ల కంట్రాక్ట్‌ను 40 కోట్లకు దాదాపు 80 శాతంపైన పెట్టించి, పెంచివేసిన విలువకూడా 34 కోట్లు సవరించిన ప్రకారం ఉన్నవారికి 40 కోట్ల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. హిందూస్తాన్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ 19 విలువైన బిట్లర్స్ కెపాసిటీ ఉంటే 25 కోట్లు అంటే 50 కోట్లకు అంగీకరించారు. అదేవిధంగా శ్రీనివాసా కనస్ట్రక్షన్స్ 22 కెపాసిటీ ఉంటే 35 కోట్ల విలువచేసి అంగీకరించారు. శ్రీరాం ఇంజనీరింగ్ కంపెనీ 17 కోట్లు విలువ అయితే, దానిని 23 కోట్ల రూపాయలకు యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. దీనిలో ఈ ప్రీక్వాలిఫైచేసిన సందర్భంలో దాదాపు 300 కోట్ల రూపాయల కెపాసిటీ ఉన్న లార్సన్ అండ్ టర్బో, ఎన్.పి.సి, గాడ్సన్ యిచ్చి పెద్ద పెద్ద కంపెనీస్ ఎలిమినేట్ చేయడానికి నిబంధనలు రూపొందించుకొని గతంలో 65 కోట్లు యిస్తే, దానికి కెపాసిటీ ఎంతుంది అని నిర్ణయించడానికి కేవలం 5 కోట్ల రూపాయలను ఎలిమినేట్‌చేసి ప్రీక్వాలిఫై టెండర్స్ పిలిచారు. దీనిలో గోల్‌మాల్ వ్యవహారం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ఈ విధంగా దాదాపు 90 కోట్ల ఎక్సస్ – యీ రోజు యిచ్చినటువంటి దానికి 90 కోట్లు – యిది మొత్తం ప్రాజక్టులో 20 పర్సంటు ఎస్కలేట్ చేసేటటువంటి విధంగా 90 కోట్లు అధికంగా యీ కాంట్రాక్టర్సుకు యిచ్చేటటువంటి దానికి సమాయత్తం అయినటువంటి పద్ధతి – దీనిలో పెద్దపెద్ద వారి చేతులు ఉన్న సందర్భం ఉన్నది. పోగ్రెస్సివ్ కనస్ట్రక్షను యింజనీరింగ్‌కు శ్రీనివాస్ అనేటటువంటి వారు సబ్ కాంట్రాక్టర్సు. ఏవిధంగా వీరు ఎలిమినేట్‌చేయడం జరిగిందంటే – ఆ పోగ్రెస్సివ్ వారినేమో ఎలిమినేట్ చేయడం జరిగింది, శ్రీనివాస్ అనేటటువంటి దానిని వీరు దానిలో పాల్గొనే విధంగా అనుమతి తీసుకోవడం జరిగింది. పోగ్రెస్సివ్ అనే దానికి సబ్ కాంట్రాక్టరుగాచేసే వారిని తీసుకుని అసలు వారిని ఎలిమినేట్‌చేసే విధంగా

588 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ వ్యాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునేటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి".

వీరు ఏ విధంగా చేశారు – మొదట బిడ్డింగ్‌కు యిచ్చినటువంటి కండిషన్సును తరువాత రిలాక్స్‌చేసిన కండిషను వలన వీరందరికి – యీనాడు అనుమతిపొందే విధంగా – బిడ్డింగ్ సిస్టం ఏర్పాటుచేయడం జరిగింది దీనిలో యీ రకంగా చేసిన సందర్భములో – మొదట 110 కోట్ల రూపాయలు, అదేవిధంగా తరువాత 148 కోట్ల రూపాయలకు యిచ్చిన సందర్భములో, ఎస్టిమేట్సు పెరిగిన సందర్భములో, అందరికి అవకాశం కల్పించే విధంగా మళ్లీ పిలువవలసిన అవసరం ఉంది. అదేవిధంగా నర్మదా నదిమీద సరోవర్ ప్రాజక్టు తేసిన సదర్భములో దాదాపు 48 కోట్లు మళ్లీ వరల్డ్ బ్యాంకువారు, ఆ ప్రభుత్వానికి వచ్చే విధంగా వారు రూపొందించుకున్న విధానంవల్ల అంటే మళ్లీ ఎలౌషేసినందువల్ల ఆ ప్రభుత్వానికి వరల్డ్ బ్యాంకు నిధులు రావడం జరిగింది మనవారు చెబుతూ ఉంటారు. ఏదో త్వరపడిచేయాలి, అందువల్ల చేస్తున్నాము, లేదా యిది చేస్తున్నాం, అది చేస్తున్నాం అని. కాని ఆ విధంగా వెంటనే మన దగ్గర నుండి పంపినట్ల యితే వారు అధికంగా నిధులు యిచ్చే అవకాశం ఉంటుంది. ఈ రోజు యింకొక విషయం చూస్తే – క్యూబిక్ మీటరుకు 75 నుండి 100 రూపాయల వరకు రాష్ట్రములో ఎక్కడైనా పనులు జరుగుతున్నాయి ఎక్స్‌కావేషను సందర్భములో – రాయి తదితరమైనటువంటి సందర్భంలో 75 నుండి 100 రూపాయల వరకు జరుగుతూ వుంటే – దీనిలో పెట్టినటువంటిది 175 రూపాల నుండి 250 రూపాయలు – ఎంత వ్యత్యాసమో – నూటికి నూరు పాళ్లు వ్యత్యాసం చేసే విధంగా యిక్కడి యింజనీర్లు కావాలని చేసినటువంటి వ్యవహారం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– బ్రీఫ్‌గా చెప్పండి, చాలా మంది వున్నారు.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు:– 90 కోట్లు భోంచేశారు....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మధ్యలో మీరెందుకు?

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు.– అధ్యక్షా, 90 కోట్ల వ్యవహారం యిది. ఈ విధంగా అందరికి అవకాశం కల్పించకుండా కేవలం కొంత మంది

వరకే జి.ఓ.లు మార్చుకుంటూ అవసరాన్ని బట్టి, వారు విధానాలు మార్చుకుంటూ, బిడ్డింగ్ సిస్టాన్ని మార్చుకుంటూ యీ విధంగా చేసినటువంటి సందర్భములో రాష్ట్రానికి సంబంధించిన 90 కోట్ల రూపాయలు అధికంగా పోతున్నవి. ఇదంతా వరల్డ్ బ్యాంకు యిచ్చేటటువంటిది కాదు. మన బడ్జెటులో నుండి మళ్లీ కేటాయింపులు చేసుకోవాలి. ఈ విధంగా 90 కోట్ల రూపాయలు ఒకే ఒక ప్రాజెక్టులో యిచ్చినటువంటి సందర్భములో యింకా వివరాలు – తెలిసినటువంటి విషయాలు – దీనిలో దాదాపు 15 పర్సంటు అంటే 14 కోట్ల రూపాయలు చేతులు మార్చడానికి యిక్కడ ప్రభుత్వములో వున్నటువంటి ముఖ్య మనుష్యులు, దీనికి సంధానకర్తలుగా వుండి – యీ రోజు దీని వెనుకాల వుండి – నడిపిస్తున్నారు. శరవేగంతో యీ రోజు నడుస్తున్నటువంటి ఫైల్సు – దీనిలో ముఖ్య మనిషి యొక్క సెక్రటేరియట్‌లో వున్నటువంటి సెక్రటరీ సంధానకర్తగా వున్నాడు – ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరు యీ విధంగా రాష్ట్రములో ప్రపథమంగా కలక్ట్ చేసేటటువంటి కార్యక్రమములో – యిప్పటికే 15 పర్సంటు అంటే దాదాపు కోటి 40 లక్షల రూపాయలు చేతులు మారినవి. అవి అన్ని కూడ యిక్కడ కలక్ట్ చేసుకుంటూ వున్నటువంటి సందర్భం. ఈ రోజు యింకొక – 14 కోట్ల మొత్తం యిది కాంట్రాక్ట్ – దీనిని ఎలక్షను సందర్భములో ఎలక్షను ఫండు అనే సందర్భములో లేదా ఢిల్లీలో వీరికి యింటర్వ్యూస్ యివ్వడం లేదు అనే సందర్భములో అక్కడికి తీసుకువెడుతున్న విషయం – వాస్తవాలు. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన డబ్బును యీ విధంగా దుర్వినియోగపరిచే కార్యక్రమానికి యీ ప్రభుత్వం పూనుకున్న సందర్భములో దీనిలో ముఖ్య మనిషి – ముఖ్య మనిషి అంటే ఎవరో కాదు – యిక్కడ యీ సభకు నాయకత్వం వహిస్తున్నటువంటి వ్యక్తులే – వారు ప్రత్యక్షంగా యిన్‌వాల్వ్ అయినటువంటి సందర్భం యిది. దీనిని రక్షించడానికి యీ టెండర్సు మళ్లీ పిలువ వలసిన అవసరం వుంది. ఈ విధంగా యిది ఒక అంధ్రా టోపర్స్ అయ్యేటటువంటి పరిస్థితి యీ రోజు రాష్ట్రములో మాశాము – ఈ విధంగా ప్రజల యొక్క డబ్బును కొల్లగొడుతున్న సంబర్భములో, రాష్ట్ర ఖజానాకు

590 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి".

యీ విధంగా బొక్క కొడుతున్న సందర్భములో - రెండు రూపాయలకు కిలో బియ్యం లేకపోతే యింకొక కార్యక్రమం అని చెప్పి శుష్క వాగ్దానాలు చేసినటువంటి యీ ప్రభుత్వం, వాటిని అమలు జరిపే పరిస్థితిలో వుండదు. ఖజానాను యీ విధంగా ఖాళీ చేసేటటువంటి పరిస్థితి రాబోయే రోజులలో మనకు కనబడుతుంది. మేము డిమాండు చేసేది - వెంటనే యీ చర్య ఆపాలని, మళ్లీ కాంట్రాక్టర్లును పిలవాలని చెప్పి - ఒకవ్వేపు గతములో 11 వర్కు జరుగుతున్నాయి. ఆ 11 వర్కు కూడ 18 నుండి 20 శాతం వర్కు - దాని ప్రక్కన ఒక కోటి రూపాయల వర్కు అయితే, అది 80 లక్షల రూపాయలకు జరుగుతుంది, కాని యిదే వర్కును రెండు కోట్ల రూపాయలకు అంటే కోటి 20 లక్షలు అతనికంటే యితను అదనంగా తీసుకునే పరిస్థితి యీ రోజు చూస్తున్నాము. ఇది ఎట్లా సాధ్యం? దీని వెనుకాల వున్నటువంటి వారందరు కూడ, పెద్దలందరు కూడ వుండి, రాష్ట్ర ఖజానాకు యీ విధమ్మైనటువంటి లోటు తేసుకొని వచ్చేటటువంటి సందర్భములో యీ రోజు ప్రభుత్వం తప్పకుండా దీనిని రీ-టెండరు చేయాలని లేదా ఫ్లైట్లు అన్నింటిని కూడ అసెంబ్లీ స్పీకరు గారి ముందు వుంచి, వాటిని పరిశీలించే అవకాశం - ఒక కమిటీని నిర్ణయం చేసి, వారికి యిచ్చేటటువంటి అవకాశం - వుండాలని, ఎట్టి పరిస్థితులలోను వీటిని ఆమోదం చేయకూడదని మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇక్కడ ముఖ్యమ్మైనటువంటి విషయాలు రెండే రెండు. ఈనాడు ప్రపంచ బ్యాంకు సహకారము వల్ల మన రాష్ట్రం లబ్ధి పొందుతున్నదంటే, దానిని సద్వినియోగము చేసుకొని రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకొని, దానికి న్యాయం చేకూర్చవలసిన బాధ్యత పరిపాలకుల మీద వుంది. ఉదాహరణకు యిక్కడ చూస్తే - స్పష్టంగా యీనాడు ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ అని చెప్పి రెండు ఫేజుల క్రింద మీరు వర్కు టెకప్ చేశారు. శ్రీరాంసాగర్ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్‌కు గాని శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కు గాని ఫస్ట్ ఫేజ్‌లో 11 ప్యాకేజెస్ దించారు, సెకండ్ ఫేజ్‌లో 8 ప్యాకెజేస్ దించారు. ఈ రెండింటికి సంబంధించి - మరి

మీరు ప్రపంచ బ్యాంకు నిబంధనల ప్రకారము - మీరే ఆ రోజున క్వశ్చన్‌కు జవాబు చెబుతూ 34 నిబంధనలు ఉన్నవి అన్నారు - ఆ నిబంధనలలో ఏమంటే- First condition is the bid capacity of the contractor should be more than the, works - అని స్పష్టంగా కండిషను ఉంది. మరి ఆ విధంగా ఉంటే, మీరు ఫస్ట్ ప్యాకేజెస్‌లో మూశారు - మెకాన్నైజ్డ్‌గా చేయాలంటే - మ్యాన్యువల్‌గా చేస్తుండవచ్చు - మా విద్యానాగర్ ఆనాడు శాసనసభలో లేవదీస్తే దాని మీద చర్చ జరిగింది - వర్క్సు ఆపుచేయడం జరిగింది - మళ్లీ మీ ప్రభుత్వం దానిని ఏదో వయలెట్‌చేసి మ్యాన్యువల్‌గా చేయడానికి అవకాశం కలగజేసి ఫస్ట్ ప్యాకేజెస్‌లో గందరగోళం జరుగుతుంది. అదే సందర్భములో సెకండ్ ప్యాకేజెస్‌కి ప్రీక్వాలిఫై చేయడానికి మీరు కాంట్రాక్టర్సును పిలిచారు. అసలు ఫస్ట్ ప్యాకేజెస్‌కి ఏదైతే ప్రీ క్వాలిఫికేషను కండిషన్సు ఉన్నాయో, దానిని సవరణ చేవలసిన అవసరం ఎందుకు వచ్చింది యీ ప్రభుత్వానికి? సవరణ చేయడం మూలంగా - ప్రీక్వాలిఫికేషను కండిషన్సు ట్విటన్ చేయడం అనే పేరుతో సాకుతో మీరు కాంట్రాక్టర్సుతో కొల్లాయిడ్ అయి మేజర్ కాంట్రాక్టర్సును ఎలిమినేట్ చేసిన మాట వాస్తవం కాదా? ఉదాహరణకు, మిత్రులు వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా నేషనల్ ప్రాజక్ట్సు కనస్ట్రక్షను కంపెనీ, యీనాడు పబ్లిక్ అండర్‌టేకింగ్, దానికి యీనాడు భారతదేశములో పెద్దపెద్ద వర్క్సునే గాకుంకా యింటర్నేషనల్ ఏజెన్సీలో కూడా కాంట్రాక్టు యిస్తున్నాము. అదేవిధంగా డాక్సెల్, ఎల్. అండ్ టి. వేయి కోట్లతో టోర్నోవర్‌చేసే కెపాసిటీగల కనస్ట్రక్షను కంపెనీలు యివి. అన్నిటికన్నా సిగుచేటు ఏమిటంటే - ఒక మేజర్ కాంట్రాక్టరును - హోగ్గెసీవ్ కనస్ట్రక్షను కంపెనీని మీరు ఎలిమినేట్ చేసారు. దాని సబ్ కాంట్రాక్టరును, వాడి దగ్గర బిచ్చమెత్తుకొనే వాడిలాగ పిల్లపిల్ల కాలువలు చేసే శ్రీనివాస కనస్ట్రక్షను కంపెనీని మీరు క్వాలిఫైచేసారు. అంటే మీకు

592 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి".

చిత్తశుద్ధి లేదనే విషయం అర్థం అయింది. దీనినిబట్టి కొల్యూడ్ అయినా రని స్పష్టంగా తెలుస్తున్నది. ఈనాడు 8 ప్యాకేజెస్‌కు 35 మంది కాంట్రాక్టర్లు వస్తే మీరు ఏడుగురిని ప్రి-క్వాలిఫై చేసారు. ఈ ఏడుగురి బిడ్ కెపాసిటీ మీరు చూస్తే ఆశ్చర్యపోతారు. మొట్టమొదట మీరు ఇచ్చిన లెటరు ప్రకారం It is a letter evaluated by the engineers of this Government and decided the bid capacity as Rs. 110 crores. వీరి బిడ్ కెపాసిటీ 110 కోట్లు అని మీరే నిర్ణయించారు. అది మేము చేసింది కాదు - ఎట్ ది టైం ఆఫ్ ప్రి-క్వాలిఫికేషన్ మీరే నిర్ణయించారు. ప్రి-క్వాలిఫికేషను అయిన తరువాత మీరు కేవలం ఏడుగురినే ప్రి-క్వాలిఫై చేసారు. ఏడుగురిని ప్రి-క్వాలిఫై చేసిన తరువాత నేను గవర్నమెంటుకు డి.ఓ. లెటరు వ్రాసాను, ఈ శాసనసభలో గందర గోళం చేసాను, పత్రికాముఖంగా ప్రకటనలు చేసాను, శ్రీ మోహనరెడ్డి అనే వ్యక్తి, శ్రీ గుణపాటి రామచంద్రారెడ్డి అనే వ్యక్తి అర్హులు కాదని చెప్పాను. చెబితే ఎవాల్యుయేషను తప్పు అని మీరు అంగీకరించి ఎలిమినేట్ చేసారు. So primafacie is there. ఎవాల్యుయేషన్ ఆఫ్ ప్రి-క్వాలిఫికేషనులో లోపం జరిగిందని మీరే అంగీకరించారు. ఇద్దరు కాంట్రాక్టర్లను మీరు ఎలిమినేట్ చేసారు. అంటే ప్రియిమాఫెసీ ఈజ్ దేర్. ఎవాల్యుయేషను తప్పు చేసినందుకు ఈ ప్రభుత్వం వారిని ఏమైనా చేసిందా? కళ్లు మూసుకొని ఊరుకున్నది. వారిమీద ఏమైనా చర్యలు తీసుకున్నారా? రాంగ్ సర్టిఫికేట్స్ సబ్‌మిట్ చేసినందుకు ఆ ఇద్దరి కాంట్రాక్టర్లు మీద ఏమైనా చర్యలు తీసుకున్నారా? మాట్లాడలేదు, మళ్లీ ఒక అవకాశం ఇచ్చారు.- మళ్లీ చెవులు మూయడానికి, కళ్లు కప్పడానికి. అవిధంగా చేసి మీరు కేవలం ఐదుగురిని ప్రి-క్వాలిఫై చేసారు. ప్రి-క్వాలిఫికేషను అయిన తరువాత టెండర్లు పిలిచే స్టేజ్ అప్పుడు ఈ వర్కును రిఎస్టిమేట్ చేసారు. అంటే ప్రి-క్వాలిఫికేషనప్పుడు బిడ్ కెపాసిటీలో వారు కొల్యూడ్ కావడం వల్ల ఒకటి చూపించారు, టెండర్లు పిలిచేప్పుడు 115 కోట్ల వర్కును 148 కోట్లకు చూపించారు. How can you change the estimates?

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి".

ప్రి-క్వాలిఫికేషను అప్పుడు ఒక రేటు, టెండర్లు అప్పుడు ఒక రేటా? అంటే ఏమిటి? కొంతమందిని మీరు సెటిల్‌చేసి దొడ్డిదారిన వారిని ఎలా చేయడం కోసం బిడ్ కెపాసిటీ విత్ ఇన్ ది వాల్యూ తీసుకొని రావడంకోసం చేసారు అంతటితో మీరు ఆగలేదు అప్పటికి మేము వ్రాసిన ఉత్తరం వారికి ఇరకాటం అయింది ఈ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంవల్ల మళ్లీ ఏ ఇంజనీర్ను అయితే ఈ బిడ్ కెపాసిటీ ఎవాల్యుయేట్ చేసారో అదే ఇంజనీర్ను 4-2-1991న వీరి బిడ్ కెపాసిటీ అప్‌గ్రేడ్ చేసారు ఈ ఐదుగురి కాంట్రాక్టర్ను యొక్క బిడ్ కెపాసిటీ పెంచి 124 కోట్లకు తీసుకొని వచ్చారు ఎస్టిమేటెడ్ వర్క్ను 148 కోట్లకు పెంచారు. ప్రపంచ బ్యాంకు కండిషన్ను ప్రకారం వారు ఏవిధంగా అర్హులు అని అడుగుతున్నాను. ప్రియిమాఫెసీ ఉందని మీకు స్పష్టంగా అవగాహన అయింది - ఎవాల్యుయేషను తప్పు జరిగిందని ఎలిమినేట్ చేయడంలో ఈనాడు ఈవిధంగా మార్చారు. ఎప్పుడైతే ప్రి-క్వాలిఫికేషను స్టాండర్డ్స్ మార్చారో, ఎస్టిమేట్ను మారాయో అప్పుడు యు హ్యావ్ టు రికాల్ అనే ప్రిసిడెంట్ను స్పష్టంగా ఉన్నాయి ఈ ఐదుగురు వచ్చి 8 వర్క్ను పూర్తి చేసే అర్హత ఉందా అంటే They don't have the right. They are not authorised. They don't have the bid capacity to complete for all the eight works. పోటీ లేదు. వాళ్లు ఈ ఇంజనీర్ను తో, ఈ ప్రభుత్వంతో, ఈ ముఖ్యమంత్రితో కొల్యూడ్ అయి కేవలం ఆరు వర్క్ను కే బిడ్ చేసారు, రెండింటికి బిడ్ చేయలేదు అంటే You have to again retender for two of the works. ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పారు 8 కోట్ల వర్క్ను కు 24 కోట్లు వచ్చింది, స్కెచ్లోన్ రికన్‌స్ట్రక్షను పోగ్రాములో, 3 లక్షల ఎకరాల పంటపోయింది, ఆ విషయంలో కూడా జాప్యం జరిగిందని మీరే అంగీకరించి చెప్పారు 8 కోట్ల వర్క్ను కు 24 కోట్లు వచ్చింది, క్యాన్సిల్ చేసాము, స్క్రూట్ అప్ చేసాము, రాయబారం చేసాము చేయడంవల్ల

డూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి''.

12 కోట్లకు దింపాము, 12 కోట్లు ఈ రాష్ట్రానికి ఆదా చేసాను అని చెప్పారు. ఆ దశలో ఈనాడు 6 వర్క్సుకు 90 కోట్లు ఎక్సెస్ వచ్చింది. మీరు ఎందుకు కళ్లు మూసుకొని ఊరుకున్నారని అడుగుతున్నాను. ఈవేళ మేము చెప్ప లేదు. నేను సంవత్సరంనుంచి ఈ సభలో గొడవ చేస్తున్నాను, మిత్రులు శ్రీ సిహెచ్. విద్యాసాగరరావుగారు గొడవ చేసారు, డి.ఓ. లెటర్సు వ్రాసాము. Why have you not cancelled the tenders if you have got a clean image.

మీకు చిత్తశుద్ధి ఉంటే, మీ ప్రభుత్వానికి నీతినియమం ఉంటే, చేతల ప్రభుత్వం అయి ఉంటే, మీకు ముందాతనం ఉంటే క్యాన్సిలు చేసి రీకాల్ చేయండి. కారణం ఏమిటంటే – 145 కోట్ల వర్క్సుకు, 8 ప్యాకేజెస్‌కు ఐదుగురితో టెండరు ఏమిటి? ఇది కేవలం మోసం కాదా అని అడుగుతున్నాను. మీకు చిత్తశుద్ధి ఉందా అని అడుగుతున్నాను. ఈ ఎక్సెస్ ఎక్కడ?

Who has to foot the bill for the excess tender. It is the comman man... సామాన్య ప్రజానీకం ఈ భారం భరించవలసిన పరిస్థితి ఉంది. ప్రపంచ బ్యాంకు టెండర్లమీద ఏదైతే ఎక్సెస్ వచ్చిందో అది రాష్ట్ర ప్రభుత్వం భరించాలని స్పష్టంగా ఉంది. ఈనాడు మీరు బడ్జెటు లోటు 233 కోట్లు చూపించారు. ఆ లోటుకు తగ్గట్లు ఈ 90 కోట్లు యాడ్ అయితే 323 కోట్లు అవుతుంది. ఇది ఎక్కడినుంచి భర్తీ చేస్తారండి. మీ బడ్జెటు ప్రజా బడ్జెటు అన్నారే, ఎన్నికల బడ్జెటు కాదని అన్నారే, అపోజిషను విమర్శించిందని అన్నారే ఒకే వర్క్సుకు 90 కోట్లు అదనంగా వస్తే మీరు ఎక్కడినుంచి భర్తీ చేస్తారని అడుగుతున్నాను. ఇప్పుడు ఈ మంత్రిగారివల్ల అయ్యేది ఏమీ లేదు, మంత్రిగారు నిర్ణయం తీసుకోలేరు. ముఖ్యమంత్రిగారు తమ ఛాంబరులో ఉన్నారు కనుక దయ చేసి పిలిపించండి. ఇది ఈ రాష్ట్ర సామాన్య ప్రజానీకానికి సంబంధించిన విషయం. ఇంతకన్నా ఘోరం లేదు. వెంటనే ఈ టెండర్లు క్యాన్సిలు చేసి

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుపాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి".

రీకాల్ చేయాలి. లేకపోతే ఈ ప్రభుత్వం ఊబిలో మునిగిపోయి ఉంది. లంచ గొండితనంతో సంబంధం ఉంది. ఎలక్షనుకోసం స్వాహా చేయడానికి మీరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కయినారని ఆరోపణ చేయడంలో ఎటువంటి అనుమానం లేదని చెబుతున్నాను. మా కుంభకోణాలవల్ల, మీ లంచగొండి విధానాలవల్ల భారం ఎవరిమీద పడుతున్నది? ఇందులో కూర్చున్న వారికి కాదు, పేద ప్రజానీకం మీద పడుతున్నది. ఈ 7 కోట్ల ఆంధ్ర ప్రజానీకం మీద పడుతున్నది. మీరు సంక్షేమ కార్యక్రమాలు చేబట్టాలంటే డబ్బులు లేవని అంటున్నారు, హాస్టల్స్ కట్టాలంటే డబ్బులు లేవని అంటున్నారు, ఆకుపచ్చ కార్డ్స్ ఇవ్వాలంటే డబ్బులు లేవని అంటున్నారు, ఇళ్ల పట్టాలు అంటే డబ్బులు లేవని అంటున్నారు. అయ్యా, ఈ 90 కోట్లు 6 వర్కర్స్ మీద ఐదుగురు కాంట్రాక్టర్లుకు ఎక్సెస్ ఇవ్వడానికి ఎక్కడినుంచి మీకు డబ్బు వచ్చిందని అడుగుతున్నాను. ఆ 90 కోట్లలో మీ వాటా క్రింద 15 కోట్లు ఇవ్వబట్టా? లేకపోతే మీరు ఎందుకు ఊరుకున్నారు? నేను ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీయ దలచుకున్నాను. అయ్యా, దయచేసి ముఖ్యమంత్రి గారిని వెంటనే పిలిపించండి, న్యాయం జరగాలి. ఈ రాష్ట్రంలో ఇటువంటి అవకతవకలు జరుగకుండా ఉండాలంటే – ఈనాడు ఇంత చర్చ జరుగుతూ ఉంటే ముఖ్యమంత్రిగారు పట్టించుకోకపోతే ఎలాగ? మన రాష్ట్రానికి అనేక రంగాలలో విదేశీ సహకారం వస్తుంది. మన రాష్ట్రానికి వేలాది కోట్లు వస్తున్నది. ఈనాడు ఈ విదేశీ సంస్థలకు మన రాష్ట్ర ప్రభుత్వం పట్ల విశ్వాసం పోతుంది.

The respectability of the State is at stake. దినిలో ఈనాడు ఈ రాష్ట్రం యొక్క గౌరవం ఇమిడి ఉంది. కేవలం ఏదో కొంతమంది వ్యక్తులకోసం కాదు. ఈ రాష్ట్ర ప్రగతి ఇందులో ఇమిడి ఉంది. ముఖ్యమంత్రిగారిని పిలిపించండి. ఈ రాష్ట్రానికి ఏదైతే విదేశీ సహకారం అందుతున్నదో అది దుర్వినియోగం కాకుండా చూడండి. భవిష్యత్తులో మనకు విదేశీ సంస్థలనుంచి వచ్చే ఆర్థిక సహాయం ఆగిపోతే పరిస్థితి

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునేటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి బెండర్లను గూర్చి''.

లేకుండా చేయాలంటే వెంటనే ఈ బెండర్లు క్యాన్సిలు చేసి రీకాల్ చేయాలని, న్యాయం చేకూర్చాలని మనవి చేస్తున్నాను. అయ్యా, నేను వ్రాసిన ఉత్తరం తరువాత ప్రి-క్వాలిఫికేషను కండిషన్లు ఏవైతే మీరు సవరణ చేసి సెకండు ప్యాకేజెస్‌కు పెట్టారో-అది తిరిగి మీరు రిలాక్స్ చేయలేదా అని అడుగుతున్నాను. ఇదే మీరు ముందు రిలాక్సు చేసి ఉంటే ప్రి-క్వాలిఫికేషను కండిషన్సును ఇంకా ఎక్కువ మంది కాంట్రాక్టర్సుకు అవకాశం వచ్చేది. దాదాపు 200 మంది కాంట్రాక్టర్సు ఉన్నారు. వీరు పోటీ చేస్తే మీకు తక్కువకు వర్కు జరిగేది. ఒక ప్రక్క ఫస్టు ప్యాకేజిలో 20 పర్సంటు లెస్సా, సెకండు ప్యాకేజికి వచ్చేప్పటికి 150 పర్సంటు ఎక్సెస్సా? ఇది ఆమోదించాలని చూస్తున్నారు, ఇది ఎక్కడి న్యాయం అని అడుగుతున్నాను. అందువల్ల దయచేసి ముఖ్యమంత్రిగారిని పిలిపించి సమాధానం చెప్పించండి. లేకపోతే ఈ రాష్ట్రానికి న్యాయం జరుగదు; సామాన్య ప్రజానీకం హర్షించదు అని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చీఫ్ మినిస్టరుగారిని పిలవండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది ఎసెంబ్లీ. ఈ జబర్దస్తీ ఏమిటి? I request all the members to resume their seats.

(Interruption)

మీరు బిగ్గరగా అరచినంత మాత్రాన ఛార్జెస్ ప్రూవ్ కావు.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది 90 కోట్లకు సంబంధించిన వ్యవహారం.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ డిమాండు ఏమిటండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని వీరు లూటీ చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

90 కోట్ల రూపాయల వరకు ఎక్స్‌ట్రాక్ట్ చేశారు - ముఖ్యమంత్రి గారిని రమ్మనమనండి.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Please resume your seat. When there is a determination, there is a way.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈలోగా ముఖ్యమంత్రిగారికి కబురు చేయండి. సభ్యులు అభిప్రాయాలు చెబుతూ ఉంటారు.

Sri N. Chandrababu Naidu:- Sir, రజబ్ అలీ గారు మాట్లాడుతారు. ముఖ్యమంత్రిగారికి కబురు చేయండి.

Mr. Deputy Speaker:- Try to behave better.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మా ఆవేదన అర్థము చేసుకోండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- జబర్దస్తీగా చెప్పదలచుకున్నది చెబితే - ఆవేదన ఎక్కువ అవుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- పాత్రధారి ముఖ్యమంత్రిగారు లేకపోతే ఎట్లాగు?

598 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి బెందర్లను గూర్చి"!

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారూ – మీ యిష్టము వచ్చినట్లు మాట్లాడుతూ విమర్శించకూడదు ... రజబ్ అలీగారూ మాట్లాడండి.

శ్రీ మహ్మద్ రజబ్ అలి:- ఆంధ్రప్రదేశ్‌లో అతిప్రధానమైన శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. తెలంగాణా ప్రాంతములో పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదన్న సత్యము మన అందరికి తెలిసినదే. అనేక ఉద్యమాలు చేసి అనేక ఉద్యమాలు చేసిన వారి త్యాగాలు ఫలితంగా ఈ రెండు ప్రాజెక్టులు రావడం జరిగింది. తమరికి తెలియనిది కాదు. నిర్మాణానికి వచ్చినవి. నిర్మాణము మొదలుపెట్టి చాలా కాలము అయినది. అవి యిప్పటికే అసంపూర్తిగా మిగిలి ఉన్నాయి. పరిపాలకులు తాత్సారము చేస్తున్నారు. యిందులో ఉన్న చిదంబర రహస్యం తెలిసినదే. ఈ చిదంబర రహస్యం వల్లనే ఆసక్తి కలిగిన ఈ ప్రాజెక్టులకు కాలదోషము పట్టింది. పరిపాలకుల తాత్సారము వలన జరుగుతున్నది. ఆంధ్రదేశములోని ప్రజానీకము అంతా గమనిస్తూనే ఉంది. పోచంపాడు రెండవ దశ పూర్తి అయితే తెలంగాణా అంతటా సస్యశ్యామలం అవుతుంది. కాని ఈనాటికి పూర్తికాక ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. తమరికి తెలియనిది కాదు, తమరికి తెలుసు. శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు గురించి – ప్రపంచ బ్యాంకు నిధులు యిస్తున్నది. దానికి నియమితమైన నిబంధనలు ఉన్నాయి. పదే పదే చెబుతున్నప్పటికీ — ఈ రోజున ఉన్న పరిస్థితి ఏమిటంటే ఆ నియమనిబంధనలను ఉల్లంఘిస్తున్నాము. నేను మరీ వేలు పెట్టి చూపించను కాని చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా దిగిపోయిన తరువాత జనార్ధనరెడ్డిగారు మా జిల్లాకు పర్యటనకు వచ్చారు. అనేక జిల్లాలు పర్యటించారు. అట్లాగు జిల్లాలు పర్యటిస్తూ మా జిల్లాకు వచ్చారు. వారు మా జిల్లాకు వచ్చినప్పుడు చూపించిన ఆసక్తి ఎంత ఉందో — వారు ఆసక్తి అంతా ఈ జిల్లాల మీద చూపించారు. మొసలి కన్నీళ్లు కార్చారు. వారు అనతి కాలములో చాలా జిల్లాలు పర్యటన చేసిన సందర్భములో రెండవసారి పర్యటనలో వారు చెప్పారు. వారు చెప్పిన

మాటలు వింటే -- యిప్పుడే నీళ్లు వచ్చేసినట్లుగా అక్కడ జనము భావించారు. ముఖ్యంగా గమనించవలసినది ఏమిటంటే తెలంగాణాలో పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు గురించి ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలు యిప్పటికీ చెవులలో గింగురుమంటున్నాయి. కాని ఉన్నతాధికారులు ఆ ఊపును అందుకోలేదు. యిక్కడనే ఉంది అసలు చిదంబర రహస్యం. వారు జిల్లాలలో గావు కేకలు వేశారు. కాని యిందులో ఉన్నతాధికారుల కుంభకోణము ఉంది. యిప్పుడు ఆ కుంభకోణము రెడ్‌హాండెడ్‌గా కనిపించుతున్నది. 65 మంది టెండర్లు వేస్తే క్వాలిఫైడ్ చేస్తూ 7 గురునే తీసుకున్నారు. తతిమా వారిని ఎందుకు ఎలిమినేట్ చేశారు. ఫైనల్ అథారిటీ ఎవరు. తమరు చెప్పిన వారు -- పరిపాలకులు అయి కూర్చున్నారు. వయోలేట్ చేయడం జరిగింది. ప్రపంచ బ్యాంకు డబ్బులు పెట్టుకుని కూర్చున్నారు. పదే పదే లేటు చేశారు? ఎవరి డబ్బు? సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది. వారి సొత్తు అధికారము చేతుల్లో పట్టుకొని కంట్రాక్టర్లు మీద ఆధారపడి కంట్రాక్టర్లుతో దోబూచిలాడి, కంట్రాక్టర్లు వద్ద లాభసాటి వ్యాపారం జరుపుతూ రాష్ట్రాన్ని, దేశాన్ని గబ్బు పట్టిస్తే ప్రజలు క్షమించరు.

పోచంపాడు ప్రాజెక్టు రెండవ దశ పూర్తి కాక ప్రజలు గొంతుకలు ఎండి పోతున్నాయి. పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు గురించి రెండింటి గురించి ప్రజలందరికి తెలుసు. విలంబన జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దీనిని అలసత్వము చేసిందని ప్రజలు ఆగ్రహము చెందుతారు. ప్రభుత్వము పట్ల ద్వేషము పెంచుకుంటారు. పాలకవర్గాని శిక్షించడానికి ప్రజలు తయారుగా ఉన్నారు. ఎన్నికలు వస్తున్నాయి. ప్రజల ముందుకు మరల ఓట్ల కోసము పోవాలి. నీళ్లు లేక పొలాలు బీడు అయిపోయి ఎండి పోయినా -- మీరు ఓట్ల కోసము వెళ్లి అడుగుతారు. ప్రపంచ బ్యాంకు నిబంధనలు ఫాలో కాకుండా దౌర్జన్యముగా, పోయి ఓట్లు అడుగుతారు మీరు. కాని మీరు క్షమించరాని అపరాధము చేశారు. ఎలిమినేట్ పవరు. మీరు దీనిని పరిష్కారము చేసుకోవాలి. మడికట్టుకుని ఉండాలి. మీరు

600 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి".

భ్రష్టుపడడానికి వీలులేదు. తిరిగి మీరు రీకాల్‌చేసి టెండర్లును పిలవాలి. నీవే దిక్కు అనే మాట ఎందుకు? వారిని ఎందుకు తీసివేయరు? మీరు ఆ భ్రష్టులోంచి ఎందుకు బయటపడరు? మీకు చిత్తశుద్ధి ఉందని నిరూపించుకోండి. రీకాల్‌చేయండి. తిరిగి టెండర్లు పిలవండి. మీరు ఒక్కరినే పట్టుకుని వేలాడుతున్నారు అనే మోటివ్స్ మీకు ఎందుకు ఎట్రిబ్యూట్ చేయించుకుంటారు? మీ చిత్తశుద్ధిని శంకించే ప్రజానీకానికి ఓదార్పు కల్పించి ఈ కార్యక్రమము సక్రమముగా జరిగేటట్లు చూసి యిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందని మనవి
1.00 చేస్తున్నాను. అది జరక్కపోతే, మనకొక పెద్ద నష్టము వాటిల్లుతుంది.
మ. దేశమంతా మనవైన అనేవాళ్లు అంటూ ఉంటారు. నా పాయింట్ మీరు అర్థము చేసుకోలేదు. జనార్ధనరెడ్డిగారు అర్థము చేసుకోవాలని మరల రిపీట్ చేస్తున్నాను. జనార్ధనరెడ్డిగారు దేశమంతటా రైతాంగానికి వూరట గలిగించారు. రైతాంగానికి సకాలంలో పనిచేసి, ఈ ప్రకారంగా మేము చేస్తాము, ఆ ప్రకారంగా మేము చేస్తాము అని అన్నప్పుడు, చివరకు ప్రభుత్వము కదలకుండా, మెదలకుండా, అలక్కుండా ఉండడంవల్ల దీని అంతరార్థం ఏమిటో అగమ్యగోచరంగా ఉంది. అనేక ప్రశ్నలు ఉన్నాయి నాదగ్గర. ఎందుకంటే, ఈ రెండు ఇంత పెద్ద ప్రాజెక్టుల గురించి, అధ్వాన్నమైన బుడుగుతీగలో నుంచి బయటపడాలంటే, నేను చెప్పిన ప్రకారం మరల టెండర్లు పిలవాలి. క్వాలిఫయిడు వారికి ఇవ్వాలి. ఏ ఒక్కరినో పెట్టుకొని ఉండడంవల్ల, అనర్థాలకు దారితీస్తాయి. అలాంటి పద్ధతులను మీరు విడనాడాలని సలహా ఇస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ముఖ్యమంత్రిగారు లేరు. వారిని పిలిపించండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వస్తారు కూర్చోండి. నోట్ చేసుకొంటున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవనీయ ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా కొంచెమె ఆలోచనచేయండి. ముఖ్యమంత్రిగారు రాజాలంటే. దాని అర్థం వారు మేజరు ఇరిగేషన్ డిపార్టుమెంటను తీసుకొన్నారు. అంతే కాకుండా వారు ప్రభుత్వాధినేత. కాబట్టి, ఆ మేరకు అర్థము చేసుకొంటే సరిపోతుంది. ముఖ్యంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ, అదేవిధంగా శ్రీశైలం రైట్‌బ్యాంక్ కెనాల్ వర్క్సు విషయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలలో మొదటి ప్యాకేజీకి, రెండవసారి పిలిచిన దానికి తేడా ఉంది. ప్రీక్వాలిఫికేషన్స్ కండిషన్స్‌లో రిలాక్స్ చేశారు. నేను చెప్పేది ఏమంటే, ఇందులో లీడ్ ఎక్కువ ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది? తుఫాను ప్రాంతాలలో డ్రెయినేజీకి, ఇరిగేషన్‌కు దీనికి సంబంధించి ఇచ్చిన దానిలో ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులను పిలిచారు.

(ఇంటరప్షన్స్)

పిలిచిన సందర్భంలో వర్క్సు 7 కోట్లు అయితే, 300 రెట్లు ఎక్కువ చేశారు. దీన్ని ఏమిచేయలేదని అంటే ప్రతిపక్ష సభ్యులందరూ ఒక సూచన చేశారు. ఆ సూచనను వారు తీసుకొన్నారు. కానీ ఆమోదించి, పిలిచారు. దానిలో కూడా కొంచెము ఎక్కువ కనిపించడం జరిగింది. కానీ దీనికి సంబంధించినంతవరకు మొదటి దానికి, రెండవ దానికి చూస్తే, రెండవసారి టెండర్ చేశారు. మూడవసారి రిలాక్స్‌చేశారు. వీటిని గమనిస్తే, అనుమానాలకు ఆస్కారముందా లేదా ఖచ్చితంగా ఆలోచన చేయాలి. దీన్ని రద్దు చేయవలసిన అవసరం కూడా ఉంది. కొత్తగా కూర్చొని పిలిస్తే అనుమానాలు వస్తాయి. ఆలోచనచేయండి. ఒకసారి టెండర్‌చేసి, మూడవసారి రిలాక్స్ చేసేటప్పటికి, ఖచ్చితంగా దానిలో ఫ్రాడ్ జరిగిందని అనుమానము వస్తున్నది. దీనికి సమాధానము చెప్పవలసిన అవసరముంది. కనుక దీన్ని రద్దుచేసి, తిరిగి పిలవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:- 304 క్రింద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి అడిగాము. ఎస్.ఆర్.బి.సి., స్కెల్టన్ ఈ రెండు కలపడంవల్ల అన్నిటిమీద

602 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

మాట్లాడేదానికి వీలులేకుండా పోతున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు ఇచ్చిన నిధులను కూడా యూజ్‌చేసే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిని గమనించాలని మేము 304 ఇచ్చాము. ఇపుడు దానికి దీనికి మర్జ్ చేశారు. ఎస్.ఆర్.బి.సి. ప్రీక్వాలిఫికేషన్స్ విషయంలో అవకతవకలు జరిగాయని దానిని గురించి విచారణ చేయాలనేమో – అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో మేము మొత్తుకొని, మొత్తుకొని మా గొంతులు పోతున్నాయి. సమస్య పరిష్కారమయేట్లు లేదు. తెలంగాణా ఉద్యమంలో 360 మంది చనిపోయారు. వారి ఆత్మలు ఘోషిస్తున్నాయి. ఈ ప్రాజెక్టును పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు 1963లో శంకుస్థాపన చేశారు. వారి ఆత్మకూడా ఘోషిస్తున్నది. ఇప్పటివరకు అనుకొన్న లక్ష్యము నెరవేరలేదు. ఈ ప్రాజక్టుపైన ఇది పూర్తి నిర్లక్ష్యము కాదా? అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వము, తరువాత తెలుగుదేశం ప్రభుత్వము, ఇపుడు కాంగ్రెసు ప్రభుత్వము, వచ్చింది. అయినా పూర్తి నిర్లక్ష్యముచేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 16 లక్షల ఎకరాలు సాగులోకి రావాలని ఉంటే, 6 1/2 లక్షల ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వము నిధులను సరిగ్గా ఇవ్వడంలేదని, ప్రాజెక్టు వయబుల్‌గా ఉందని, కనీసము 16 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని ఎస్యూర్డ్ వాటర్ ఉందని, ప్రపంచ బ్యాంకు ఒప్పుకొని, ఢిల్లీ ప్రపంచ బ్యాంకు నిధులు ఇవ్వడానికి 1986లో ముందుకు వచ్చింది. ఇప్పటికి 5 సంవత్సరాలయింది. ఒక ప్యాకేజీలో పనికాలేదు. ప్రపంచబ్యాంకు ఇచ్చిన అసిస్టెన్సులో ఒక పైసాకూడా ఖర్చుచేయలేదు. మనము ఎవరిని అనాలి? తెలుగుదేశం ప్రభుత్వము, గతములో కాంగ్రెసు ప్రభుత్వముగాని, ఒకపైసా యూజ్ చేయలేదు. 1992లో అయినా వినియోగించుకొనే అవకాశాలున్నాయా లేవా? 1992లో ఈ ఎగ్రిమెంటు అయిపోతుంది. ఎగ్రిమెంటు అయిపోయేనాటికి యూజ్‌చేయకపోతే, ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టుకు యూజ్‌చేసే దూరాలోచన ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి."

ఒకవేళ ఈ దురాలోచన ఉన్నట్లయితే స్పష్టంగా చెప్పమనండి. శ్రీరామ 1.10
సాగర్ ప్రాజెక్టు మేము చేయము, చేయాలనే ఉద్దేశం మాకు లేదు, మ. ఇప్పటివరకు మొదటి దశమీద 6 లక్షలు, 6 1/2 లక్షలు అయింది, దానితోనే తృప్తిపడండి, తెలంగాణా ప్రజలకు ఇంతకన్న మేము చేయలేము అనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నది అని స్పష్టంచేయండి అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే శ్రీరామసాగర్ ప్రాజెక్టుకి చీఫ్ ఇంజనీరు పోస్టు ఉంది. రెండు సంవత్సరాల కాలంలో 9 మంది చీఫ్ ఇంజనీర్లు మారినారు. అయితే పేరుకి మాత్రమే చీఫ్ ఇంజనీరుఆయన సర్. ఎడిషనల్ చార్జి. ఆయనకి నాలుగు ఎడిషనల్ చార్జీలు ఉంటాయి. అంటే అసలు ఈ ప్రాజెక్టు విషయంలో డ్రాయివు చేయాలనే ఆలోచనగాని లేకపోతే ప్రాజక్టు విషయంలో ఉన్న అవకతవకలు సరిచేయాలనిగాని లేకపోతే స్పీడప్ చేయాలనిగాని ఆలోచన గాని వారికి లేదు. చీఫ్ ఇంజనీరు లేకపోతే ఈ పనులు ఎట్లా దానిని స్పీడప్ చేయాలి అనే ఆలోచన వచ్చేది. అదేవిధంగా ఎస్.ఇ.లు లేరు. డివిజను సరిగా పనిచేయదు. 590 కోట్ల ఖర్చుపెట్టినారు దీనిమీద, ఇంకొక 200, 300 కోట్ల ఖర్చుపెడితే ఈ ప్రాజెక్టు పూర్తి అవడానికి అవకాశం ఉంది. అదీ గాక 206 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు ఇవ్వడానికి ఒప్పుకున్నది. మన గవర్నమెంటు ఏద్నెనా మొదలుగా పెట్టుబడిపెట్టాలి. ఆ తరువాత మొత్తం ఎమవుంటు ఇంచుమించుగా రీఇంబర్సు అవుతుంది. అధ్యక్షా, 6 పేకేజీలు పిలిచినారు. ఈ ఆరు పేకేజీలు ఎగ్రిమెంటు సరిగాలేదని, లేకపోతే పెట్టబడిన ప్రికండిషన్సు సరిగాలేవు ఎవర్నెతే కంట్రాక్టర్లు ఉన్నారో వారు 15 పర్సంటు ఎడ్వాన్సు తీసుకున్నారు. లక్షలకొద్ది రూపాయలు ఎడ్వాన్సు తీసుకుని వాళ్లు మళ్లీ కోర్టుకిపోయి స్టేతెచ్చుకున్నారు. వారు కోర్టుకి పోయి ఎందుకు స్టేతీసుకువచ్చినారు, వారికి ఉన్న ఇబ్బందులు ఏమిటి, సాధకబాధకాలు ఏమిటి? వాటి మీద సరిఅయిన సమగ్ర పరిశీలన జరిపి ఈ సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలని నేను జీరో అవరులో మెన్షన్‌చేస్తే గౌరవనీయులు మంత్రిగారు కొద్ది రోజులలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఇప్పటివరకు దానికి అతీగతీ లేదు. అదే

విధంగా ఆ ఏడవపేకేజీలో కేవలం ఒక 20, 30 లక్షల రూపాయలు తేడా ఉంది అని చెప్పి....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంత డిటేల్సులోనికి వెళ్లక్కరలేదు 304 మీద.

శ్రీ టి. రాజేశ్వరరావు:– మూడు సమస్యలు కలిపినారు. మా సమస్య జీరో అవరులో మెన్షన్‌చేస్తే దాని మీద జవాబులేదు, 304 మెన్షన్‌చేస్తే జవాబులేదు, బడ్జెట్ వర్పులో మెన్షన్‌చేస్తే జవాబులేదు. దీనిమీద సమగ్ర మైన విచారణ జరిపి ఈ ప్రాజెక్టు పూర్తిచేయడానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు, ఉన్నట్లు ఎట్లా తెలపాలి? ఇన్నిసార్లు మొత్తుకున్నగాని గతములో అనేకమంది దీనిమీద ఆందోళన జరిపినారు. కరీమ్‌నగర్‌కాని ఆదిలాబాదుగాని నల్గొండగాని, ఖమ్మంగాని ఈ జిల్లాలు అన్నిటికి నీళ్లకు అవకాశం ఉన్నది. నీళ్లు ఉన్నాయి. వినియోగించుకునే అవకాశం ఉన్నది. ప్రధానమైన కాలువ త్రవ్వడం జరిగింది. 284 కిలోమీటరు వరకు ప్రధాన కాలువ త్రవ్వినాము. ఒక పిల్ల కాలువ నిర్మాణం జరిగితే సుమారుగా 7 లక్షల ఎకరాలు సాగుబడి అయ్యే అవకాశం ఉంది. వరంగల్లులో 5 లక్షలు ఎకరాలు సాగుబడి అయ్యే అవకాశం ఉంది. ఒక వరంగల్లు జిల్లాకు 5 లక్షల ఎకరాలు సాగుబడి అయితే ఇప్పటివరకు 40 వేల ఎకరాలు మాత్రమే సాగుబడికివచ్చింది. ఏమి చేయమంటారు. దీనిమీద ఏమైన ప్రతిపక్ష నాయకుల సమావేశము ఏర్పాటుచేసి ఆ సమావేశములో శ్రీశైలము రెట్టు బ్యాంకు కెనాలు విషయంలో జరిగిన అవకతవకలు....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు నోట్ చేసుకుంటుందిలెండి.

శ్రీ టి. రాజేశ్వరరావు:– శ్రీరామసాగరు ప్రాజెక్టు మీద జరిగే జాప్యమునకు కారణాలు నివారించడానికి ఏర్పాటు అదే విధంగా ప్రపంచ బ్యాంకు నిధులు మీద ఏమైతే తుఫానుపీడిత ప్రాంతానికి ఇచ్చిన వాటిమీద పనులు, టెండర్లు విషయంలో దానిని గురించి ప్రభుత్వం అన్ని పార్టీల సమావేశం ఏర్పాటుచేయాలి. ఫ్లోరు లీడర్సుతో మీటింగు ఏర్పాటుచేయాలి.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి
తేసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు
సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను,
శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని
గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం
క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు
సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి."

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సు అనేది మనకు ఈ రెండు ప్రోజెక్టులకు శ్రీరామసాగరు ప్రోజెక్టు మరి శ్రీశైలము రైట్ బాంకు కెనాల్‌కి ఈ రెండిటికి కలిపి 271 మిలియన్ డాలర్సు అసిస్టెన్సు మనము పొందడానికి మే 1986 ఎగ్రిమెంటు ఎంటర్ అయినాము. దాదాపు 5 సంవత్సరాలు గడచిపోతూ ఉంది. ఈ డబ్బు వచ్చింది అంటే ఆంధ్రరాష్ట్రంలో ప్రజలు చాల సంతోషపడి ఉంటారు. ముఖ్యంగా శ్రీరామసాగరు అటు రైటు బ్యాంకు కెనాల్ అంటే ఈ రెండూ కూడ మెట్ట ప్రాంతాలు, ఎప్పటికీ కరువు కాటాకాలతో బాధపడుతున్నటు వంటి ప్రాంతాలు, ఈ డబ్బు వచ్చింది ఎంతో లాభం కలుగుతుంది పొందరగా అక్కడ ఉండే ప్రాంతాలు బాగుపడతాయి అని ఎంతో సంతోష పడుతూ ఉంటారు. కాని వాస్తవానికి చూస్తే ఈ సంతోషం ప్రజలకుకాదు. కంట్రాక్టర్సుకి ఈ సంతోషం ఉన్నట్టుగా నాకు కనపడుతూ ఉంది. ఈ డబ్బుని ఏవిధంగా కాజేయాలి, మేము ఏ విధంగా డబ్బులు సంపాదించాలి కోట్లకు కోట్లు అనేటటువంటి భావనతో కంట్రాక్టర్సు ఈ డబ్బుపైన ఆశ ఉంచి అన్ని దండుకుందామని ఉన్నట్టు కనపడుతూ ఉంది. ఈ డబ్బు వ్యయంలో ఎప్పుడు వారికి ఎలా ఎక్కువగా లాభం కలుగుతుంది అని వారి లాభమే ఎక్కువగా చూడడం కనబడుతూ ఉందిగాని ఈ ప్రోజెక్టు పూర్తి కావడంగాని ప్రాజానేకానికి రైతులకు ఉపయోగపడాలనేది గాని ఎక్కడ కనపడడంలేదు. 5,6 సంవత్సరాలు గడచినా కూడ మరి మొదలు ప్రాసీజరు కంప్లీటు చేయకుండా ఈ డబ్బును ఖర్చుపెట్టకుండా డెవలప్ కావలసినటు వంటి ప్రాంతాలను డెవలప్‌చేయాలని కాకుండా వాస్తవానికి ఈ ప్రభుత్వానికి ఆసక్తి కంట్రాక్టర్సుపైననే ఉంది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజీనికంపైన ఎలాంటి ఆసక్తి లేదనేటటువంటి అభిప్రాయం కలుగుతూ ఉంది. దీనిని ప్రభుత్వం గమనించాలి. సభలో చూస్తే ప్రభుత్వానికి ఎంత ఆసక్తి ఉందో తెలుస్తుంది. ఈ రోజు ఈ సభలో ఇది చర్చకు వస్తూ ఉంటే చాల ముఖ్యమైన సమస్య, శాసనసభ ద్వారా ప్రజానేకానికి తెలియపరచాల్సినటు వంటి విషయం దీనిని ఎంత నిర్లక్ష్యంచేసి ఏదో సభ్యులు మాట్లాడుతారులే,

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీశైలం కుడిశాఖ పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుపాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి చెండర్లను గూర్చి."

ఏమి ఉంది దీంట్లో అనే వ్యాఖ్యలు చాల విచారకరంగా ఉంది, బాధాకరంగా ఉంది. దీనికి ప్రజలు క్షమించరు. అలాంటి ధోరణి కనుక ప్రభుత్వం అవలంభించినట్లయితే అని తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. కనీసం తమర్నైనా గాని మరి అలాంటి ధోరణి కనుక ప్రభుత్వం అవలంభినట్లయితే మా రెస్పాన్సిబిలిటీకి రావాలి. ప్రజలయొక్క ఇబ్బందులను గమనించి ఈ డబ్బు కేటాయించిన సమయంలో ఖర్చుపెట్టి వారికి లాభం చేకూర్చేలా చూడాల్సిన బాధ్యత తమపైన ఉన్నది. తమరు కూడ మాపట్ల సానుభూతితోనో లేకపోతే ప్రజలకు సౌకర్యం చేకూర్చడానికి అనండి కొంచెం బాధ్యతవహించి ప్రభుత్వాన్ని మందలించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉన్నది. అది కనుక లేకపోతే ఇది అరణ్యరోదనం లాగానే అవుతుందని విచారిస్తున్నాను. ఇది చాల కుంపటిగానే చెబుతున్నాను. అసలు మాకు మాట్లాడడానికి అవకాశం లేకుండానే ప్రభుత్వం సమాధానాలు చెప్పాలి. అంతా చెప్పారు ఇక మనం మాట్లాడేది లేదు అనేటట్టు ఉండాలి. అటువంటి పరిస్థితి ఏర్పడాలి. అది మంచి సాంప్రదాయం. కాని మేము మాట్లాడడానికి వారు ఏమి చెప్పకుండా ఉండడానికి అలవాటు పడిపోతున్నాము. తమర్నైనా గాని సక్రమమ్నైనటువంటి సమాధానాలు వచ్చేలాగ చూడాలని తమతో కోరుతూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, ఈ వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సు మనం తెచ్చుకున్నాము గాని మన అధికారులు మాత్రము గత 7,8 సంవత్సరాలుగా ఇరిగేషను దానిమీద డెవలప్‌మెంటు వర్క్సు మరచిపోయారు పూర్తిగా. పేద్దలు అంతా చెప్పినట్టుగా ఎలా చెండరు ఇవాల్యుయేట్ చేయాలి మరచిపోయారు. దానికి కొన్ని నారమ్సు ఉన్నాయి. వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సుకి. వాటిని అబజర్వుచేసి సరిఅయిన పద్ధతిలో ఇవాల్యుయేట్ చేయాలి. మనం అనేకము పింటున్నాము. లోయస్టుని ప్రక్కన బెట్టి సెకండు లోయస్టుకి ఇచ్చినటువంటి సందర్భాలు కూడ చాల ఉన్నాయి.

ఇటువంటిది ఈనాడు గుజరాత్‌లో ఒక పెద్ద ప్రాజెక్టు జరుగుతున్నది. అధికారులు ప్రభుత్వము ఏమి అనుకోకపోతే అది సుమారుగా 10 వేల కోట్లతో సర్దార్ సరోవర్ డామ్ వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సుతో జరుగుతున్నది, దానిని ఒకసారి చూడండి. సంబంధిత మంత్రిగారు అధికారులు టూరువేసుకుని అక్కడ పనులు ఎట్లా జరుగుతున్నవో వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సుతో పనులు ఎలా జరుగుతాయి మన స్టేటులో మనం ఎట్లా ఉన్నాము చూడండి. శ్రీరామసాగరు ప్రాజక్టు 86లో టేకప్‌చేసి ఈనాటికి ప్రాగ్రెస్‌లేదు అంటే బాధ్యులు ఎవరు ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ముఖ్యంగా పెద్దలు నర్సిరెడ్డిగారు చెప్పాగు. వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సు వచ్చింది కంట్రాక్టర్లకోసము అని. కంట్రాక్టర్లు ఒక్కరికే కాదు. అందులో భాగస్వాములు చాల మంది ఉన్నారని గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఇవి అన్ని ఉన్నాయి. ఒకరిని ఒకరు నిందించడం కాదు. ఈనాడు ఏ ఒకరిమీదనో బ్లేమ్‌చేయడం కాదు ఇది. మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ప్రక్క రాష్ట్రాలలో జరుగుతున్న పనులను చూడాలి. ఒకసారి టూరువేసుకుని చూసి రావాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, యిపుడు యీ శ్రీరామసాగర్, 1.20
శ్రీశైలము ప్రాజెక్టులకు సంబంధించి మొత్తం మూడు రకాల వర్క్స్ మ. వచ్చాయి. ఇంకా 4 రాబోతున్నాయి. ఇపుడు ప్రపంచ బ్యాంకు సహాయం దేనికోసమంటే తినేవారి బొర్రలు నింపడానికి. శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీరామసాగర్ ప్రాజెక్టుల క్రింద 15 వర్క్సుకు ఆర్డర్సు యిచ్చారు. ల్యానింగు, మాన్యువల్ లేబర్ ద్వారానా లేక మెషినరీ ద్వారానా యీ పనులు జరిపించాలా అనేదాని మీద చర్చలు జరుగుతున్నాయి. ఇపుడు మాన్యువల్ లేబర్‌తో చేయించినా, మేషినరీతో చేయించినా పనులు మాత్రం సర్వేన విధంగా చేయాలి గాని అట్లాగు కాకుండా కాలయాపన చేయడం మంచిదికాదు.

608 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద నాగునేటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

ఇపుడు శ్రీరామసాగర్ క్రింద మూడు పనులు, శ్రీశైలం ప్రోజెక్టు క్రింద 5 పనులు చేయించడానికి ప్రభుత్వం టెండర్లు పిలిచారు. ఇంతకుముందు టెండర్లుపిలిస్తే 100 రూపాయలు పనికి 80 శాతం లేక 70 శాతం పనులు అయినా చేస్తూ ఉండడానికి టెండర్లు కంట్రాక్టర్లు కోట్ చేస్తూ ఉండే వారు. కాని యిపుడు 200 పర్సంటు కంటే కూడా ఎక్కువ మొత్తం వేసుకొని కొటేషన్స్ కోట్‌చేస్తున్నారు. ఇకపోతే డ్రయినేజ్ స్కీముల విషయంలో మేము అడిగేద్ది ఏమిటంటే యీ విధంగా జరగడానికి గల కారణాలు ఏమిటి? మినిమమ్ రెమ్యూనరేటివ్ రేట్లు సవరించడం జరిగింది. కాంట్రాక్టర్లకు యిచ్చే రేట్లు పెంచడం జరిగింది. దానికి కారణాలు ఏమిటంటే శ్రీరామసాగర్ క్రింద మూడు పనులు, శ్రీశైలం ప్రోజెక్టు క్రింద 5 పనులు మీద ప్రీక్వాలిఫైడ్ టెండర్సుకు యిచ్చిన విషయం డాక్టర్ వెంకటేశ్వరరావుగారు యిక్కడ చెప్పడం జరిగింది. నేను దీనిమీద సుప్రీమ్‌కోర్టులో రిట్‌వేశాను. అది వీగిపోయింది కాని యిక్కడ ప్రధాన మైనది ఏమిటంటే వరల్డ్ బ్యాంకువారు ఎక్కువ కోట్ చేయమన్నారు కాబట్టి ఎక్కువ రేటుతో టెండర్లు పిలిచారు. అది ఎందకు, తరువాత స్కెక్లోన్‌లో వరల్డ్ బ్యాంకువారు యీ యాటిట్యూడ్ ఉపయోగించారు. దీనిని తుక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. ఈ రెండవ దశ 5 గురు ప్రీక్వాలిఫైడ్ టెండరర్స్ ఎవరికి అయితే యిచ్చారో దానిని రద్దుచేయండి. అవసరమైతే చిన్నచిన్న కంట్రాక్టర్సుకు యివ్వండి. ఎందుకంటే యీ కాంట్రాక్టర్సు ఎక్కువ వసూలు చేస్తున్నారు. డ్రయినేజి వర్క్సు విషయంలో 250 నుంచి 450 శాతం వరకూ దీనిని ఎక్కువ చేయించడం జరిగింది. కాబట్టి దీనిని రద్దు చేయిస్తామన్నారు. అది ఏ స్టేజీలో ఉందో తెలియడంలేదు. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే రాజకీయ నాయకులు పరిపాలనలో ఉన్నవారు యీ కాంట్రాక్టర్సుతో మీలాకతు అయ్యే దుర్గతిపడుతున్నది. అందువల్ల అసలు పనులలో 25 శాతం పనులు కూడా జరగడంలేదు. ఇపుడు 616 కోట్ల రూపాయలలో 100 శాతం నుంచి 450 శాతం వరకూ కాంట్రాక్టర్సుకు రేట్లుపెంచి యిస్తే అసలు యీ కేటాయించిన డబ్బులో అసలు ప్రోజెక్టు కట్టడానికి ఏమి సరిపోతుంది.

పార్టీపరంగా చూడకుండా ప్రభుత్వం యీ విధంగా చేస్తున్నవారి అందరిపైన చర్యలుతీసుకోవాలి. కాబట్టి యీ ప్రభుత్వమును నేను ఇన్‌సిస్ట్ చేస్తున్నది ఏమిటంటే 11 పనులు ల్యానింగు పనులు మైషినరీ మాన్యువల్ వర్క్సును 5 గురు కాంట్రాక్టర్సుకు యిచ్చి రద్దుపరచండి. ఈ ప్రీక్వాలిఫైడ్ టెండర్సు విషయంలో రూల్సును రద్దుపరచి అందరు కాంట్రాక్టర్లు పాల్గొనేటట్లుచేసి యీ పనులు కిట్టుబాటు అయ్యేవిధంగా ఉండాలి. భవిష్యత్తులో కూడా యిది జరగాలంటే ఏ.పి. కనస్ట్రక్షన్ కార్పొరేషన్‌ను మరల పునరుద్ధరించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, శ్రీరామసాగర్ ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టులకు వరల్డ్ బ్యాంకువారు అసిస్టెన్సు చేయడం విషయంలో యిపుడు చర్చించవలసి వచ్చినపుడు మేము అనుకొన్నట్లు మార్నెట్ బ్యాంకు కెనాల్ క్రింద కూడా కె.సి.కెనాల్ విషయంలో కూడా ఒక 304 నోటీసుయిచ్చాము. 1986వ సంవత్సరంలో వరల్డ్ బ్యాంకువారు 300 కోట్ల రూపాయలు అసిస్టెన్సు యిస్తే యీ రోజుకు కూడా పనులు మొదలు కాలేదు. ఆ పనులు కావాలని మేము కోరుకుంటున్నాము. పనులు ఏమీ జరగడంలేదని యిక్కడ మిత్రులు అందరూ అంటున్నది వాస్తవమే. ఎందుకంటే మొదటి దశలో జరిగే పనులే మొదలుపెట్టలేదు టెండర్లు లేకుండా గోల్‌మాల్‌చేసి వర్క్సు చేస్తున్నారని అంటున్నారు. ఇందులో మాకేమీ అర్థంకావడంలేదు. ఇపుడు వరల్డ్ బ్యాంకునుంచి లోన్సు తీసుకు వచ్చి బహుపార్టీ వారిని పిలిచి టెండర్లు పిలిపించి యీ పనులు జరిపించాలని ప్రభుత్వం వారిని కోరడం జరిగింది. ఈ విషయంలో చర్చలు జరపాలని ప్రభుత్వం ప్రతిపక్షంవైపు అన్ని పార్టీలవారిని ఆహ్వానించడం కూడా జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు:–ప్రభుత్వంవారు యీ శ్రీరామసాగర్, శ్రీశైలం ప్రాజక్టులకు అసిస్టెన్సు విషయంలో పిలవలేదు. స్కెల్స్‌లో వేకర్ సెక్షన్సుకు అసిస్టెన్సు యివ్వడం విషయంలో మమ్మల్ను పిలిచారు. అలా మమ్మల్ను పిలిచామని మంత్రిగారిని చెప్పమనండి.

610 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఈ శ్రీరామసాగర్, శ్రీశైలం ప్రోజెక్టుల విషయంలోనే మమ్మలను చర్చలకు పిలిచారు. ఇపుడేమో యిక్కడకే, అక్కడకేపోయి యీ టెండర్ల విషయంలో మాల్‌ప్రాక్టీసెస్ జరుగుతున్నాయని అంటున్నారు. పచ్చకామెర్లవారికి లోకమంతా పచ్చగా కనపడుతున్నట్లు వారికి యీ ప్రభుత్వంచేసే ప్రతిపనిలోనూ తప్పు ఉన్నట్లు కనపడుతున్నది. ఇపుడు అగ్రిమెంటు అయిన తరువాత ఎక్కువ రేట్లు కాంట్రాక్టర్లకు పెంచి 100 శాతం నుంచి పెంచి ఆ విధంగా 40 లక్షల రూపాయలు ఖర్చుచేసినట్లు చెబుతున్నారు. ఇపుడు ఒక ప్రక్క ఏమో పాకేజెస్ అంటున్నారు. ఒక ప్రక్క పనులు చేయడంలేదు. ఇపుడు వరల్డ్ బ్యాంకువారు ఏవో తప్పుగా కండిషన్స్‌పెట్టి అసిస్టెన్సు యిస్తున్నారని అంటున్నారు. కాని యిదివరకు ప్రభుత్వంలో వరల్డ్ బ్యాంకువారు ఎస్.ఆర్.ఎస్.పి.కు 300 కోట్ల రూపాయలు యిస్తే పుడికెడు మట్టికూడా అందులో వేయనేలేదు. తరువాత వారు ఎన్నికలలో గాలికి కొట్టుకు పోవడం జరిగింది. అటువంటివారు మరల వస్తారని కలలు కంటున్నారు. ఏమంటే
1.30 ప్రతి విషయంలోను ఏదో ఒక కుంభకోణము ఉందని చెప్పి బురద చల్లాలని
మ. ఎన్నికలకోసం, ఓట్లకోసం తన్నుకులాడుతున్నారు కాని చాలా మంది కంట్రాక్టర్స్‌తో ఇందులో చాలా మంది సభ్యులకు సంబంధము ఉంది. ఏమంటే ఇక్కడ ఏమో ప్రతిపక్షములో కూర్చుంటారు. అక్కడికి వచ్చి టెండర్స్‌కాడ రింగ్స్ అయి టెండర్స్ సంపాదించుకుంటారు. మరి పత్రికలకు ఎక్కి వానికి సంబంధము ఉంది వీనికి సంబంధము ఉందని చెబుతూ ఉంటారు. మీకు ఒక్క ఉదాహరణగా చెపుతున్నాను. తెలుగుగంగలో టెండర్స్ వేసిన తెలుగుదేశం వారంతా రింగ్ అయ్యారు. టెండర్స్‌వేసిన ఒక వ్యక్తి కేవలం తెలుగుదేశం ఎన్నికలలో 1990 ఎన్నికలలో ఒక గ్రామములో తెలుగుదేశం ఏజంటుగా కూర్చున్నాడు. అతను రింగ్‌లో పాల్గొని కంట్రాక్టు తెచ్చుకున్నారు. మరి తెలుగుదేశం పార్టీ తరఫున ఒక బూత్‌లో ఏజంటుగా ఉన్నాడు, నా దగ్గర సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఏజంటుగా కూర్చొని రింగ్ అయి తెచ్చుకుంటే ప్రతిపక్షం వీరికి కంట్రాక్టర్స్‌కి సంబంధము ఉంది

అంటున్నారు. ఇదే వ్యక్తి ఒక ప్రతిపక్ష నాయకుడు పేపర్స్‌కి ఎక్కి అభూత కల్పనలు చెపుతారు. వాస్తవ దూరమైనవి వ్రాయగా వీరికేచెల్లు. వారికి అభూతకల్పనలు చెప్పడం వెన్నతో పెట్టిన విద్య. మరి దానికి ఏమి సమాధానం చెపుతారో చెప్పమనండి. ఇటువంటి అభూతకల్పనలు చెప్పడం వారికి మొట్టమొదటి నుంచి వెన్నతో పెట్టిన విద్య. గురివింద గింజకుదాని క్రింద ఉన్న నలుపు ఎట్లా తెలియదో, తన నలుపు తీసుకుంటే గుమ్మడి కాయదొంగ అంటే భూజాలు పట్టుకున్నట్లు మాట్లాడుతున్నారు. మరి ఈ పేకేజెస్ సెటిల్‌చేస్తూ ఉంటే ప్రభుత్వాన్ని విమర్శించడం ఎందుకు? ఒకవేళ రేట్స్ ఎక్కువ ఉంటే రేట్స్ ఎక్కువ ఉన్నాయి, పేకేజేస్ ప్రకారం పెర్సంటేజ్ ఎక్కువ వచ్చింది అంటున్నారు. మరి అధికారులను అడిగితే పేకేజెస్ ఎక్కువ వచ్చాయి అంటే డీసిల్ రేట్లు పెరిగాయి, వర్కింగ్ రేట్స్ పెరిగాయి కాబట్టి ఎక్కువ వేశారు టెండర్స్ కమిషనరేట్ వర్కవుట్ చేసినారు. పాత పేకేజెస్‌కి, కొత్త పేకేజెస్‌కి, కొత్త ప్యాకేజెస్ వర్కవుట్‌చేస్తే డిఫరెన్స్ ఆఫ్ రేట్ 10 టు 15% వచ్చిందని అధికారులు అంటున్నారు. అది మంత్రిగారు వివరిస్తారు. ఆ పేకేజెస్‌కి ఈ పేకేజెస్‌కి ఉన్న డిఫరెన్స్ ఆఫ్ రేట్స్ ఎంత వచ్చింది, ఎందుకు వచ్చింది, ఎందువల్ల వచ్చింది, రీజనబులా, అన్‌రీజనబులా అవి అన్నీ మంత్రిగారు ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు. నా సమస్యకాదు. కాని వరల్డ్ బ్యాంక్ రేట్స్ ఎక్కువ ఉన్నాయి, వరల్డ్ బ్యాంకు ఒప్పుకోవాలి మేము చేయగలిగింది ఏమీలేదని ప్రభుత్వం చెప్పడం కాకపోతే ఈ రేట్స్ ఎక్కువ వస్తున్నాయి కాబట్టి చిన్నచిన్న పీసెస్‌లో వర్కవుట్‌చేసి ఇతర కంట్రాక్టర్స్‌కి ఇచ్చి స్పీడ్‌గా ఎగ్జిక్యూషన్ కావాలని చెప్పి అడగాలని – లేనిది ప్రభుత్వం నెత్తిమీద రుద్ది ఆ పనులు చేయకుండా టెండర్స్ కేన్సిల్ చేయండని, టెండర్స్ కేన్సిల్ చేయండని అడుగుతారు ఏమిటి అధ్యక్షా, నీళ్లు లేక కుయ్యో రామా అని మేము చస్తూ ఉంటే ఈ దినము అరు సంవత్సరాల్నాకాని ఒక్క పార, పికాస్ పెట్టకుండా ఫౌండేషన్ సోల్డన్ మాత్రంవేసి మా పథకాలు అమలుజరగలేదు, మా పథకాలు అమలుజరగలేదు అంటారు. ఏ

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

పథకానికి అయినా రూపాయి ఖర్చుపెట్టినారా *** చెప్పమనండి అధ్యక్షా, మీకు ధైర్యముగా సవాలుచేసి విసురుతున్నాను ఎదురుగా మాట్లాడమనండి- పత్రికలను అడ్డంపెట్టుకుని మాట్లాడడం కాదు.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ *** అన్న మాట రికార్డులోంచి తీసేస్తున్నాను.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- మా పథకాలు మా పథకాలు అని చెపుతారు. ఏ పథకానికి అర్ధరూపాయి ఖర్చుపెట్టారో చెప్పమనండి. ఊరికే బురద చల్లడానికి. ఏ పథకానికి అర్ధరూపాయి ఖర్చుపెట్టారో చెప్పమనండి ఏ పథకము అమలుజరగలేదో నేను ఒప్పుకుంటాను. ఓట్లకోసం నానా గడ్డితిని అధికారానికి రావాలనే తపన తప్పించి వేరేది ఏమీలేదని చెపుతున్నాను. ఇతర విషయాలు మంత్రిగారు చెపుతారు. నేను ఒకటే ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. పేకేజెస్ ఎక్కువ ఉంటే కనక చిన్నచిన్న పేకేజెస్‌చేసి చిన్నచిన్న కంట్రాక్టర్స్‌కి ఇచ్చి స్పీడ్‌గా వర్క్ ఎగ్జిక్యూట్‌చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- సి.ఎమ్.గారు వస్తారు అన్నారు, ఇంతవరకు రాలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- సభనడవడం ఇంపార్టెంట్ కాదా మీకు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సి.ఎమ్.గారిని రమ్మనండి.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా .....

*** Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తెసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను సిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి."

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మొదట ఇద్దరు మాట్లాడారు. మళ్లా శివరామరాజుగారు మాట్లాడాలంటారు. ఆయన మాట్లాడాక సి.ఎమ్.గారు వస్తేనే కాని మాట్లాడకుడదంటారు. ఏమిటండీ అడుగడిక్కీ అవాంతరాలు. అసలు ఇప్పుడు ఫంక్షన్‌చేయవద్దా? ఉన్న బిజినెస్ రన్‌కాకుండా హరికథలతో కాలక్షేపంచేస్తే సరిపోతుందా? బి.ఎ.సి.లో ఒప్పుకున్న సబ్జక్ట్స్ ఏమీ నడవకుండా.....

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- హరికథ చెపితే రూ. 90 కోట్లు వస్తుందా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా....

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారు మాట్లాడేది ఏదీ రికార్డులోకి పోదు.

డాక్టర్. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- సి.ఎమ్.గారు టీ.వి.లో చూస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- These challenges and counter challenges will not go into record. I want Mr. Sivaramaraju to speak if he wants.

Sri D. Sripada Rao:- Sir, you have already clubbed that S.R.S.P. question with 304. మీకు సిన్న

614 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

చెప్పింది జ్ఞాపకంలేదు. మేము ఏమయితే క్వశ్చన్ ఇచ్చామో ఎస్.ఆర్.ఎస్.పి ఎస్.ఆర్.బి.సి. అది 304గా డిస్ట్రిక్‌కి సంబంధించి ఉంది. కాబట్టి మాట్లాడనిస్తానని చెప్పిన మాట ఉంది. నలుగురిలో ఎవరికి రాలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రాజక్ట్ డిస్కషన్ ఉంది. లేకపోతే అడ్మిట్ చేస్తాము.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):- క్వశ్చన్ యిచ్చిన వారు నలుగురు ఉన్నారు. మాకు.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- దీని మీద కాదు. ఆ క్వశ్చన్ వేరే అడ్మిట్ చేస్తాము. ఇప్పటికే చాలా ఆలస్యమయింది.

Sri D. Sripada Rao:- That question has been admitted and yesterday it came in the list. ఛాన్స్‌లేదా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు మాట్లాడేది రాజేశ్వరరావుగారు, మ్నెసూరారెడ్డిగారు మాట్లాడారు.

శ్రీ డి. శివరామరాజు:- ఈ 304కి మరి ప్రస్తుత ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కి, లోగడ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు యిచ్చిన ఈ బుక్‌లెట్‌కి పొంతనలేకుండా ఉంది. మరి దీని విషయములో క్లియర్‌గా ప్రస్తుత ప్రభుత్వం చెప్పవలసి ఉంది. ఇప్పుడు ఈ స్టేట్‌మెంట్‌లో 1991 సంవత్సరములో డ్రెయినేజ్ ఒక పార్ట్ గురించి మాట్లాడి నేను విరమిస్తాను. ఈ డ్రెయినేజ్ పనులకు 36 పనులకు టెండర్స్ పిలిచాము అన్నారు. 91లో 36 పనులకు పిలిచి అందులో 14 పనులకు టెండర్స్ కమిషనరేటుకి పంపించడం, అందులో 10 పనులు వారు ఆమోదించడం, తరువాత 3 పనులు తిరస్కరించడం, ఒక పని పరిశీలనలో ఉందని చెప్పారు ఈ 14లో. వారు చెప్పిన ఈ 36 డ్రెయినేజ్ పనులలో 22

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి."

పనుల ప్రీమియం భారీగా ఉందని అది ప్రజాప్రతినిధులతోటి చర్చించిన తరువాత దానిని కేన్సిల్ చేశామని అంటూ ఆ పనులకు ఈ స్వల్ప వ్యవధి కొటేషన్స్ గురించి మళ్లీ పిలవడం జరిగింది అన్నారు మరి ఈ స్టేట్ మెంట్‌లో చెప్పడం జరిగింది. అంటే 36 పనులకు వివరణ ఇస్తూ ఇప్పుడు ప్రస్తుతం 19 పనులు ప్రారంభించడం జరిగిందని ఈ నోట్‌లో ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయం. మరి పోతే లోగడ పెద్దలు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ వరల్డ్ బ్యాంకు మొత్తం పోర్గ్రాము స్కెకోన్ ఎఫెక్టెడ్ జిల్లాలు - తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చేపడతారని, ఇది ప్రత్యేకంగా డ్రెయిన్స్‌కి మా డిస్ట్రిక్ట్ లెజిస్లేటర్స్‌ను వారు సమావేశ పరిచారు. సమావేశములో వివరాలు అన్నీ తెలుసుకున్న మేము ఏమండీ ఫైనలైజ్‌చేసి మీరు బుక్స్ ప్రింట్ చేసిన తరువాత మమ్మలను పిలిచారు ఇది పోస్టుమార్టమా మాతో సంప్రదించకుండా మీరు అన్ని నిర్ణయాలు తీసుకుంటే మేము ఏమి చెప్పాలని అనడం జరిగింది. అంటే వారు ఏమన్నారు అంటే అలా కాదు వరల్డ్ బ్యాంకుతో సంప్రదించే దానికి మధ్యలో మిమ్మలను కంటాక్ట్‌చేసే దానికి టైములేదు అందుకోసం వారితో కూర్చొని ఫైనలైజ్ చేయడం జరిగింది. డిపార్ట్‌మెంటల్ అడ్వయిజ్ తీసుకుని వారు చెప్పడం జరిగింది. వారు చెప్పిన తరువాత వారు యిచ్చిన బ్రేకప్ ఏమిటంటే..... "The following works are programmed to be taken up in the next three years, i.e., 1991, 1992 and 1993 in each district. Major works like diversion of Kondaveeti Vagu, Second straight cut from Upputeru, Tiger Banks, Flood Banks and Major Banks like Peddalanka Drain require three working seasons and such works are shown in the year in which they are proposed to be started". అని ఇచ్చారు. మొదట 1991లో ఈస్ట్ గోదావరి జిల్లాలో టెండర్స్ పిలిచి మొదలుపెట్టవలసిన వర్క్స్ 9,

616 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

1991లో టెండర్స్ పిలిచి మొదలు పెట్టవలసిన వర్క్స్ 16, అట్లాగే కృష్ణా జిల్లాలో 14, గుంటూరు మరియు ప్రకాశం జిల్లాలలో కలిపి 20. మొత్తం టోటల్‌చేస్తే 1991లో టెండర్స్ పిలిచి పనులు మొదలుపెట్టవలసినవి 59 ఉండగా 36కు మాత్రమే టెండర్స్ పిలిచినట్టు ఈ ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. వాటిలో 19 మొదలుపెట్టామన్నారు, అది అట్లాపెట్టండి. మాజీ ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. ఈ ముఖ్యమంత్రిగారూ ఇచ్చిన స్టేట్‌మెంట్లుమాస్తే 23 వర్క్స్‌ను తీసివేయడం జరిగింది. వాటిని ఏమిచేశారో కూడా ఈ సభ దృష్టికి తేలేదు ఏ జిల్లాలలో ఎన్ని వర్క్స్ కేన్సిల్ చేశారు? ఇవి తీసివేయబడ్డాయా, ఇంతే సంగతులా? అది సభ తెలవలసిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కేన్సిల్‌చేసిన ఈ 23 వర్క్స్ ఏ ఏ జిల్లాలలోవి కేన్సిల్‌చేశారు. వీటి గురించి స్పెసిఫిక్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ఏ ఏ పనులు మానుకొన్నారో చెప్పాలి. ఏమైనా మార్పులు చేయదలచుకొంటే వరల్డ్ బ్యాంక్‌వారితో మాట్లాడాకే మార్పులు, చేర్పులు చేయవలసివుంటుందని ఆ ముఖ్యమంత్రిగారు చెప్పారు. 23 పనులలో పశ్చిమ గోదావరిలో ఏ పనులు మానారు? ఎందుకు చేపట్టలేదు? ఉప్పుటేరు సెకండ్ స్టేజ్‌కు కావలసిన డబ్బు 19 కోట్ల 20 లక్షలు. అలాంటి పరిస్థితులలో ఈ పనులలో మార్పులు జరగడానికి వీలులేదు. అది గనక మారిస్తే వరల్డ్ బ్యాంక్ ఎయిడ్‌తో రీకనస్ట్రక్షన్ ప్రోగ్రాం క్రింద మా జిల్లాలో ఒక్కరూపాయికూడా ఖర్చుపెట్టినట్టు కాదు. అది డొబ్‌లెట్, అక్కడ డబ్బు ఖర్చుపెట్టకుండా పెనవున్న ప్రాంతాలలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పనులు చేస్తామంటే, మేము ఇప్పుడేదో బ్రతుకుతున్నాం, అప్పుడిక మొత్తం మునిగిపోతాం. కాబట్టి కేన్సిల్‌చేసిన 23 పనులు ఏమిటో చెప్పాలి. అంతేకాక టెండర్స్ పిలిచిన పనులకు సంబంధించి వాటిని మానుకొంటున్నారా లేదా స్పెసిఫిక్ ఎస్యూరెన్స్ ఈ సభలో ఇస్తే ఈ సభలో నడుస్తుంది. ఇక మా జిల్లాలో వర్క్‌కు సంబంధించి సెకండ్ స్టేజ్ కథ తెలియజేయాలి. లేకపోతే మేము కూడా వెల్లోకి రావలసివుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ

రూలు-304 క్రింద ప్రాధాన్యత్వము దృష్టికి 26మార్చి, 1[illegible]
తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు
సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను,
శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని
గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం
క్రింద సాగునేటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు
సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి."

తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము సి.ఎం.గారిని రమ్మంటున్నాం, దయచేసి పిలిపించండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిదానికి సి.ఎం.గారు రావాలంటే ఎలా? ఈ సబ్జక్ట్‌ను ఈ మంత్రిగారికి డెలిగేట్ చేశారు. ప్రతిదానికీ సి.ఎం.గారు రావాలనడం ఒక అలవాటు అయిపోయింది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకిచెందిన గౌరవ సభ్యులంతా ఒక్కుమ్మడిగా నిలబడి ముఖ్యమంత్రిగారిని పిలిపించాలని డిమాండ్‌చేశారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- (తెలుగుదేశం పార్టీకిచెందిన గౌరవ సభ్యులను ఉద్దేశించి) ముఖ్యమంత్రిగారు ఈ మంత్రిగారికి పవర్స్ డెలిగేట్ చేశారు. ఈ మినిష్టర్‌గారిని రిప్లయి చెప్పనివ్వండి. మీరు గనక సాటిస్ఫై కాకపోతే మీ అభిప్రాయాన్ని ముఖ్యమంత్రిగారికి కన్వేచేస్తాను. ప్రథమంగా ఈ మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నేను ఒక సజెషన్ ఇస్తాను. మాకు ఇంతకు ముందు స్టేట్‌మెంట్ కాపీ ఇచ్చారు. అదే ట్రెన్స్‌లో ఉంటే ఇబ్బంది. ఒకవేళ ఛేంజ్‌చేయాలంటే పాలసీ డిసిషన్ కాబట్టి ముఖ్యమంత్రిగారు వస్తే మంచిదనే అభిప్రాయంతో రిక్వెస్ట్ చేస్తున్నాము. ఛేంజ్ చేయాలనుకొంటే తప్పకుండా వారు ఉండవలసిన అవసరం ఉంటుంది. లేకపోతే ఇచ్చిన స్టేట్‌మెంట్‌కే స్పీకాన్ అయిఉంటే వారు ఉండనవసరంలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) మినిష్టరుగారు సమాధానం చెపుతారు. అందులో ఏమైనా కాంప్లికేటెడ్ ఇష్యూ ఉంటే సి.ఎం.గారు క్లారిఫైచేస్తారు.

618 26 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:-ముందు రిప్లయి వినమనండి అధ్యక్షా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారిని చెప్పనివ్వండి అవసరం అవుతె సి.ఎం.గారిని పిలిపించవచ్చు.

డా డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, కాంపొజిట్ ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ 2 క్రింద ఎస్.ఆర్.ఎస్.పి., ఎస్.ఆర్.బి.సి. ప్రాజెక్టులను తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు ఒక్కసారిగా మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్సర్డ్ మినిష్టరుగారిని రిప్లయి చెప్పనివ్వండి.

డా డి.ఎల్. రవీంద్రారెడ్డి:- కాంపొజిట్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్ 2 క్రింద ఎస్.ఆర్.బి.సి., ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టులను వరల్డ్ బ్యాంక్ సహాయంతో తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మే 1986లో దానిని ఒప్పుకోవడం జరిగింది. మొట్టమొదటగా 1986లో 13 సెట్స్ ఆఫ్ ప్యాకేజెస్‌ను ఐ.సి.బి.కి పంపడం జరిగింది. 13 టెండర్స్‌లో 7 ఎస్.ఆర్.ఎస్.పి., 6 ఎస్.ఆర్.బి.సి కి పిలిచారు. అందులో 11 మాత్రం గ్రౌండ్ అయినాయి.

(ఇంటరప్షన్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఊరికే సభను అడ్డుకొనడానికి అలవాటు పడితే ఎట్లా? Please don't waste the valuable time of the House.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి.- అట్లాగే సెకండ్ స్టేజ్ ప్యాకేజ్ క్రింద ఐ.సి.బి. ద్వారా ఎస్.ఆర్.ఎస్.పి.కి 3, ఎస్ ఆర్.బి.సి.కి 5 - టోటల్ వాల్యూ 200 కోట్ల టెండర్స్ పిలవడం జరిగింది. ఈ 8 పేకేజెస్‌లో....

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు ఒక్కసారిగా మాట్లాడడానికి ప్రయత్నించారు)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను, శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని గూర్చి, టెండర్లను గూర్చి."

Mr. Deputy Speaker:- Except the statement of the Hon'ble Minister, nothing will go on record.

డా॰ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- నేను క్లారిఫికేషన్ ఇస్తాను. తరువాత వారికి ఏమైనా అనుమానాలు ఉంటే చెప్పవచ్చు. ఇందులో ఎవరినీ షీల్డ్ చేసే ప్రసక్తిలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- (తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులను ఉద్దేశించి) ఈ ఆన్సర్‌తో మీరు శాటిస్ఫై కాకపోతే సి.ఎం.గారు చెపుతారు.

డా॰ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- వరల్డ్ బ్యాంక్ ప్రీక్వాలిఫికేషన్ టెండర్స్‌పై వారు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు వరల్డ్ బ్యాంక్ ప్రీక్వాలిఫికేషన్ టెండర్స్ విషయంలో మా అధికారులు చేసిన దానిని హైకోర్టు అప్‌హెల్డ్ చేసింది. ఇందులో దాచుకొనేది ఏమీలేదు. At least four to six writ petitions were field in the High Court of A.P. in respect of pre-qualifications and second set of packages వాటన్నింటినీ డిస్మిస్‌చేస్తూ హైకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. ఈ ప్రీక్వాలిఫికేషన్ టెండర్స్‌వరకు - It was accepted by the World Bank.

(ముఖ్యమంత్రిగారు సభకురావాలని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు నినాదాలు చేశారు)

(ఈ సందర్భంలో గౌరవ డెప్యూటీ స్పీకర్ లేచినిలుచున్నారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ లిజన్ టు మి. దయచేసి కూర్చోండి. మీరు బజార్లలో స్లోగన్స్ చేసినట్టు శాసనసభలోచేస్తే ఎట్లా? దీనికి సమాధానం చెప్పేందుకు అయన కాంపిటెంట్ మినిష్టర్ He is empowered to

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి."

answer that.ఆయన చెప్పినదానితో మీరు సంతృప్తిపడకపోతే, కంప్లీట్ ఇన్‌ఫర్మేషన్ లేకపోతే సి.ఎం.గారిని పిలిపించమనడంలో అర్థం ఉంది. దానికి సంబంధించిన మినిష్టర్‌ను వదిలివేసి, ఆయనకు చెప్పడం వల్లకాదని ఇలా అడ్డుకోవడం న్యాయంకాదు. వారినుంచి సర్నెన సమాధానం రాకపోతే, మీరు తృప్తిపడకపోతే సి.ఎం.గారు సమాధానం ఇస్తారు.

Sri N. Chandrababu Naidu:- He is only incharge Minister.

Mr. Deputy Speaker:- That responsibility was delegated to him. He has been answering right from the beginning of this season.

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు:- దీనిలో ముఖ్యమంత్రిగారు డైరెక్టుగా ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- డాక్టర్‌గారూ, మీ ప్రకారం ప్రతిదానిలోనూ వందల కోట్ల కుంభకోణం ఉంటుంది. What you are saying is not the actual truth. You have to hear the other side also.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అతను కేవలం ఇన్‌ఛార్జ్ మినిస్టర్.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వారికి రెస్పాన్సిబిలిటీ డెలిగేట్ చేశారు.

Sri K. Vidyadhara Rao:- He is not competent to take any policy decision.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అతను చెప్పినదానితో మీరు శాటిస్ఫై కాకపోతే సి.ఎం.గారు క్లారిఫై చేస్తారు. Competent and concerned

Minister is here. If you are not satisfied, or if proper answer is not received, there is ample opportunity for you to get clarification. If you are sincere about the subject and the execution of the work and saving the money, please cooperate.

(ఇంటరప్షన్)

డా॰ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా....

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు లేచి న- న- అన్నారు)

డా॰ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, వరల్డ్ బ్యాంకు రిక్విజిషన్ మేరకు జరిగింది. ఎలాంటి అవకతవకలు లేవు. హైకోర్టు అప్పీలుడ్ చేసింది. సెకండ్ సెటప్ .... అక్కడ వారే చెప్పుతున్నారు అధ్యక్షా.... ఎస్.ఆర్.ఎస్.పి., ఎస్.ఆర్.బి.సి.లో పనులు జరగలేదు అంటున్నారు. ఒకస్నాడు యీ టెండర్స్‌ను రద్దుచేయమంటున్నారు.

(ఇంటరప్షన్)

వ్యవసాయశాఖ మంత్రి:- (శ్రీ జె.సి. దివాకరరెడ్డి) - ఆ రకంగా అరిచే బదులు సినిమాహాళ్ల దగ్గర అరిస్తే రెండు రూపాయలు అయినా దొరుకుతాయి కదా!....

(ఇంటరప్షన్)

డా॰ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ఒకస్నాడ్ పనులు జరగలేదు అంటున్నారు. జరగకుండా ఉండడానికి కారణం ఏమిటో ... గౌరవనీయులైన రాజేశ్వరరావుగారు చెపుతూ కారణాలు చెపుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు నిలబడ్డారు)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: "ప్రపంచ బ్యాంకు సహాయంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులను శ్రీశైలం కుడిశాఖ పనులను నిర్వహించడాన్ని గూర్చి, తుఫాను పునర్నిర్మాణ కార్యక్రమం క్రింద సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని గూర్చి టెండర్లను గూర్చి".

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- (విద్యాధరరావునుద్దేశించి) అందరిని కూర్చొబెట్టండి? All this is not going into the record except the Hon'ble Minister's reply.

(The Hon'ble Members from TDP, at this stage were raising the slogan 'CM wanted' 'CM wanted')

Sri K. Vidyadhara Rao:- Whatever J.C. Diwakara Reddy has said should be expunged from the record.

Dr. D.L. Ravindra Reddy:- Low and ....

(Interruptions)

Composite works, lining and unexpected problems - lack of adequate ---

(Interruptions)

ఇవన్ని కారణాలు. ఎప్పుడు అయితె వరల్డ్ బ్యాంకు కూడా 20-3-91లో 5 మందిని ప్రీక్వాలిఫికేషన్ చేయడం జరిగింది. 5 మంది టెండర్లు పార్టీ సిపేట్‌చేస్తే, సిక్స్ ప్యాకెజెస్ కోట్‌చేశారు. సిక్సు ప్యాకెజెస్‌లో వరల్డ్ బ్యాంకు 5 ప్యాకెజెస్‌ను ఎప్రూవ్‌చేసింది. 20-3-91న ఎప్రూవ్‌చేసింది. వారు చెప్పినట్లు 90 కోట్లు, 70 కోట్లు ఏమిలేదు - ఎస్టిమెట్ 120 కోట్లు అయితే ఇప్పుడు ఎప్రూవ్‌చేసింది, 170 కోట్లు. ఇందులో అది ఓవర్ అండ్ ఎబౌ 32.5 ఎక్సెస్ తప్పితే ఏమీలేదు. ఇందులో అనుమానంలేదు. ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్సుయొక్క కొమ్ముకాయదనీ చెపుతూ విరమిస్తున్నాను.

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 4.00 P.M. today.

(The House then adjourned at 1.53 P.M.)

(సభ తిరిగి సాయంత్రం 4.04 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభా కార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఉదయం 304 నిబంధన క్రింద మంత్రిగారు ఏమి సమాధానం చెప్పారో అంతా అయోమయంగా వుంది. వారికి కేవలం శాసనసభలో సమాధానాలు చెప్పడానికి మాత్రమే అధికారాలు వున్నాయి. మేము చాలా ముఖ్య విషయాలలో అబ్జెక్షన్స్ రెయిజ్ చేశాము. దానికి ముఖ్యమంత్రిగారు వచ్చి సమాధానం చెప్పాలి. ఆ పోర్ట్‌ఫోలియో వారిది. ఈనాడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే విధానం వుంది. ఈనాడు పేద వర్గాల్, బలహీన వర్గాల సంక్షేమ కార్యక్రమాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలోని పేద వారి మీద ఆదనంగా రూ. 190 కోట్ల భారము పడే విధంగా వున్నది. ఇందులో చాలా అవకతవకలు జరిగాయి. ఇందులో స్కామ్ ఫేసీ వుంది అనడానికి మేము చేసిన ఆరోపణ మీద యిద్దరు కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ అయిన వారిని ఎలిమినేట్ చేయడం జరిగింది. మేము టెండర్స్‌ను క్యాన్సిల్ చేయండి అని రిక్వెస్ట్ చేశాము. ముఖ్యమంత్రిగారిని వచ్చి సమాధానం చెప్పమనండి. We want the Chief Minister to come to the House and explain the doubts raised by us and also clear the minds of the people. That is our demand. The tender should be cancelled and recalled.

శ్రీ కె. రోశయ్య (చీరాల):– అధ్యక్షా, ఆయన ఈ టెండర్స్ యిస్యూలో ఓటింగ్ పెడదాము అంటారా? There is a possibility that a resolution can be put in the House for voice vote. తద్వారా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చు. అధ్యక్షా, ఉదయం జరిగిన చర్చలను నేను కూడా చాలా సావధానంగా విన్నాను. చాలా ప్రాధాన్యత గల విషయం గురించి ప్రస్తావన చేశారు. ఏది ఏమి అయినప్పటికీ 304 క్రింద డిస్కషన్ టేకప్‌చేసి తమరు చాలా దయతో 304 క్రింద ఇంతవరకు డిస్కస్ చేయవచ్చు అనేది కాకుండా 2 గంటల డిస్కషన్‌గా కన్‌వర్ట్ అయ్యే విధంగా ఉన్న విషయం ప్రాధాన్యతనుబట్టి సమయం యిచ్చారు. అందరూ మాట్లాడారు. మంత్రి జవాబు చెప్పడానికి ప్రయత్నం చేసినప్పుడు, వారు చెప్పిన సమాధానం విన్న తరువాత, ఆ సమాధానంతో తృప్తి పడకపోతే అపోజిషన్ రైట్‌గా అదనపు సమాధానం రాబట్టడానికి ప్రయత్నం చేయవచ్చు. ముఖ్యమంత్రి ద్వారా కానివ్వండి లేదా ఆయన ద్వారా కానివ్వండి సమాధానం రాబట్టవచ్చు. 304 లో రెయిజ్ చేయగానే శాసన సభా వేదిక మీదనే కూడికలు, తీసివేతలు, పెచ్చువేతలు చేయాలంటే సాధ్యం

కాదు. వారందరికీ తెలుసు. తమకు తెలియని విషయం కాదు. నేను మనవి చేసేది 304ను సస్పెన్స్ చేసి అదనపు సమాచారం రాబట్టడానికి ప్రయత్నం చేయడంలో, బడ్జెట్ డిస్కషన్‌కు సమాధానం చెప్పే సందర్భంలో అదనపు ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టుకోవడానికి వీలు వుంది. అలా కాకుండా మార్నింగ్ అడ్జర్న్ అయ్యేదాకా వర్క్ చాలక, మరలా రెయిజ్ చేస్తూ పోతే సభా గౌరవమునకు మంచిదేనా? ఒకర్నైనా మెచ్చుకుంటారా, లేదా అనేది తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– సభా గౌరవానికి ఏ విధంగా భంగం?

శ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు):– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. కేవలం ఈ పూట బిజినెస్‌కు సంబంధించిన విషయం మాత్రమే యిక్కడ ప్రస్తావించడానికి వీలు వుంది. 304 క్రింద వర్క్ ఉదయం అయిపోయింది. మంత్రిగారి సమాధానం అయిపోయింది. హౌస్‌ను కూడా అడ్జర్న్ చేశారు. ఇప్పుడు బడ్జెట్‌కు సంబంధించి మాట్లాడాలి కాని మరలా 304, 74 అనడం, అది పద్ధతి కాదు. హౌసును నడవనివ్వండి. కేవలం బడ్జెట్ ప్రసంగం తీసుకోండి. ఈ విషయాలు చర్చిస్తూ, పోతే బిజినెస్ నడవదు.

4.10 సా. డాక్టర్ డి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, రోశయ్యగారు చెప్పిన కూడికలూ, తీసి వేతలు లోకి పోకుండా దీనిలో ఏదో లబ్ధి పొందాలనో, ప్రచారం పొందాలనో మేము ఈ అంశాన్ని లేవనెత్తడం కాదు. దీనిలో ముఖ్యమంత్రిగారు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారనీ, దీనిలో రూ. 90 కోట్లు అదనంగా ఏదయితే ఉన్నదో అది ప్రపంచ బ్యాంకు నుంచీ అప్పు అడుక్కో వలసిన అవసరం లేదనీ దీనితోటే మనం చేసుకోవచ్చనీ – ఆ విధంగా అయినట్లయితే మనం వాళ్ళ నుంచీ తెచ్చుకోవలసిన అవసరం లేదనీ, దీనితోనే మన కార్యక్రమాలు చేసుకోవచ్చనీ మనవి చేస్తున్నాను. దీనిని సద్వినియోగ పరచాలని మా లక్ష్యం ఇక్కడ. అంటే ఈ డబ్బు వృధా పోకుండా ఏ విధంగా మళ్ళీ పరిమితి చేయవచ్చు అన్న రిజల్టు కోసం మేము ఇక్కడ అందోళన చేస్తున్నాము. ఇంకొక రకంగా లబ్ధి పొందాలని, ఎక్స్‌టెండ్ చేయాలనీ కాదు. సి.ఎం. గారికి దీనిలో చిత్తశుద్ధి ఉంటే సరయిన సమాధానం చెప్పాలి. ఈ టెండర్స్ కాన్సిల్ చేసి మళ్ళీ రీ టెండర్స్ పిలవడానికి ఎటూ అవకాశం లేదు కాబట్టి దీనిని కోరుతున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్య గారి లాగా కూడికలు, తీసివేతల జోలికి పోవడం లేదు. ఇంజనీర్లు కంప్లీట్‌గా కంపెల్ చేసారు. ఒంగిల్ చేసారు. మాన్యిప్యులేట్ చేసారు. అంగీకరించి ప్రియర్‌గా 7ని పీరి క్వాలిఫై చేస్తే అవకతవకలు జరిగాయని మేము చేసిన ఆరోపణల మీద, వ్రాసిన డి.ఓ. లెటర్ల మీద మీరు అంగీకరించి ఇద్దరిని పీరి క్వాలిఫై చేసిన కంట్రాక్టర్లను ఎలిమినేట్ చేసారు. ఎలిమినేట్ చేసి యాక్షన్ తీసుకోలేదు అధికారుల మీద. వాళ్ల మీద కూడా తీసుకోలేదు. అదే కాకుండా పీరి క్వాలిఫికేషన్ కండిషన్స్‌లో ఏవయితే ప్రపంచ బ్యాంకు పెట్టిన నిబంధనలను టెన్ టు టెన్ ఇష్టానుసారం రిలాక్స్ చేసుకుంటూ వచ్చారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రిపీట్ చేసి ప్రయోజనం లేదు. Same-thing you are telling.

Sri K. Vidyadhara Rao:- Chief Minister should clear the doubts, because he is in charge of the major irrigation portfolio.

శ్రీ కె. విద్యాధరరావు:- అయ్యా తమరి ఇష్టం.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అది సరే....

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్య గారి లాగా కూడికలు తీసివేతల్లోకి వెళ్లడం లేదు. ఆ లెక్కలు అడగడం లేదు. మ్నెనస్‌లూ, తినడం, జీర్ణించుకోవడం అన్నవి ఇవ్వాళ కావాలని కోరడం లేదు. కానీ ఇక్కడ ప్లెమా - ఫేసీ రుజువయింది. ప్రభుత్వం ఇన్వాల్వ్ అయింది. మేము రుజువు చేసాము. మీరు అంగీకరించకపోతే ఆ ఇద్దరు కంట్రాక్టర్లను ఎందుకు ఎలిమినేట్ చేసారు? పీరి క్వాలిఫై అయిన వాళ్లను - దానికి సమాధానం చెప్పేవాళ్లు ఒక్కళ్లు ఉన్నారా ఈ హౌసులో?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- సమాధానం వినడానికి మీకు ఓపిక ఉంటే కదా? వినడానికి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఇచ్చిన నోట్‌లో ఉంది. 5 ని పీరి క్వాలిఫై చేసామని మీరు ఇచ్చిన నోట్‌లో ఉంది. దయచేసి ముఖ్యమంత్రి గారిని పిలిపించండి. సమాధానం ఇప్పించండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వరరావు గారు చెప్పిన దానిలో సి.ఎం. గారు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారని అన్నారు. ఆయన వచ్చి

సమాధానం చెప్పాలని వారన్నారు. అది ఓరల్ ఎవిడెన్సా లేక ఏదయినా డాక్యుమెంటు కానీ లేక కాంక్రీట్ సర్‌కమ్‌స్టాన్సెస్ ఏదయినా ఉందా?

(Interruptions)

simply because he has answered orally....

(Interruptions)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏదయినా డాక్యుమెంట్ కానీ, సి.ఎం. గారి బంధువులు కానీ ఉన్నారా?...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఉంది సర్. మొత్తం ఇక్కడ రాష్ట్రంలో 200 మంది కంట్రాక్టర్లు ఉన్నారు. చిన్న చిన్న బిడ్స్ వేయాలి. ఆ విధంగా వేయకుండా అయిదుగురిని మాత్రం పిలిచి క్వాలిఫై చేసారు....

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, ...

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎన్ని సార్లు చెప్పినా అదే కదా. ఎంత చెప్పినా ఎన్ని సార్లు చేప్పినా రిపిటీషన్ కదా.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- కోర్టు డాక్యుమెంట్స్ అండీ - సర్ మీరు ఇటు వినండి. - ప్రభుత్వం ఎంతవరకూ కోర్టు అంటుందని మాకు కూడా తెలుసు. ఈ కోర్టు విషయంలో క్లియర్‌గా చెప్పారు. స్టేట్ గవర్నమెంటు అవసరం అయితే యాక్షన్ తీసుకోవచ్చు వేరేవాళ్లకు ఇవ్వవచ్చు అని చెప్పారు.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- స్పీకర్ సర్, స్పీకర్ సర్ వారికి అనుమతిస్తున్నారా?

(అంతరాయం)

Mr. Deputy Speaker:- They are speaking without my permission. రాజకుమారి గారు, చంద్రబాబు నాయుడు గారూ మాట్లాడేవి రికార్డులలోకి పోవు. I am not going to allow this. మీరు వదిలేయండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అసెంబ్లీ నడుపుదామా? ప్రొసీజర్ ఉందా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీరు డాక్యుమెంట్స్ ఉన్నాయా అని అడిగారు. ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- బిజినెస్ లిస్ట్ ప్రకారం అసెంబ్లీ నడపాలి. లేకపోతే డిఫర్ అయినట్లు రిజల్యూషన్ కావాలి....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎందుకండీ అనవసరంగా - సి.ఎం. గారు ఇన్‌వాల్వ్ అయినట్లు డాక్యుమెంట్స్ ఉన్నాయనడం బొత్తిగా నిరాధారంగా ఉంది. Let all the members resume their seats. I don't allow you to shout like this.

(Interruptions)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- దయచేసి బడ్జెట్ మీద ప్రసంగం మొదలు పెట్టండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ముఖ్యమంత్రి గారు ఏవిధంగా మాట్లాడిందీ, ఏ విధంగా మాట్లాడిందీ ఉంది.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- లేకపోతే సభ నుంచీ ముఖ్యమంత్రిగారు ఎందుకు పారిపోయారు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారూ సభలోకి రానిపాళ్లంతా పారిపోయినట్లా? మీ రామారావుగారు అపోజిషన్ లీడర్‌గారు రాలేదన్నారు. రానంత మాత్రాన పారిపోయినట్లా? Don't derogate the dignity of the House, please. 4.20 సా.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రీక్వాలిఫికేషన టెండర్స్ విషయంలో రిప్రెజ్ చేసినట్లు రికార్డులున్నాయి.

Mr. Deputy Speaker:- I am not going to allow this discussion.

(అంతరాయం)

ఇంతకూ సభ నడవనిస్తారా? లేక సభ బిజినెస్ నడవకుండా అడ్డుకోవడమే మీ ధ్యేయమా? చెప్పండి.

(అంతరాయం)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఈ రోజు అజెండాలో ఉన్న బిజినెస్ చేసుకోవాలి కానీ ఇంతవరకూ ఈ 304ని తీసుకుని ఈ విధంగా కేకలువేయడం వల్ల అయ్యేదికాదు.

(అంతరాయం)

గెస్చర్స్ - వారిని అపవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, ఇది మంచి పద్ధతికాదు. ఆయన అన్నంత మాత్రాన అది నిజంకాదు.

Mr. Deputy Speaker:- Shouting is not good. I don't allow you to shout like this.

(Interruptions)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నెక్ట్స్ స్పీకర్‌ని పిలిచి బడ్జెట్ మీద మాట్లాడించండి. Don't shout. Shouting will not help us.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- డాక్యుమెంట్స్ ఉన్నాయి.

Mr. Deputy Speaker:- Let all the Members resume their seats.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, బిడ్ వాల్యూ మార్చారు.

Sri P. Ramachandra Reddy:- I seriously object. Either this House should resolve suspending the business today or don't shout. Shouting will not help. Otherwise it should not go on record. Nobody be permitted to speak. There is a procedure. It is not a jungle.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.... ఇప్పుడు మీరు సభ నడుపుకోవాలి మనం అందరం కలిసి. రామచంద్రారెడ్డిగారు మంచి సజెషన్ ఇచ్చారు. ఈ హౌసుకు రాంచంద్రారెడ్డిగారు భీష్మాచార్యుల వంటివారు. హొగ్గుడ్డన జవాబు ఇచ్చినప్పుడు నేను నిజంగా ప్రభుత్వం నుంచి క్లాగిఫికేషన్ ఇన్ ది ఇంటరెస్ట్ ఆఫ్ ది గవర్నమెంట్ అడుగుతున్నాను. మన కంట్రాక్టర్లు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని ఏ విధంగా పొందుతారన్నటువంటి విషయంకాదు. అన్ని విషయాలూ...

(అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతి దానికీ సెన్సిటివ్‌గా ఉంటే ఎలా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇప్పుడు తిన్నారూ, తిన్నారూ అన్న దానిలో ప్రపంచబ్యాంకు నుంచి ఇప్పటికి పెన్షారాలేదు. తిన్నది ఏమంటే ఇటీడ్ యాన్ అడ్వాన్స్ పేమెంట్. రోశయ్యగారు వేసే లెక్కలూ తీసివేతలూ ఎంత గుణించినా, ఎంత భాగించినా మన బడ్జెటులో శేషం సున్నాయే. దీనిలో ఇక్కడ క్లారిఫై కావడం 40 శాతం, 100 శాతం ఎక్సెస్ అని ఉంది. గవర్నమెంట్ ఇచ్చిన నోట్‌లో ఉంది. క్లారిఫికేషన్ వస్తుందని నేను కూర్చున్నాను. నేను రామచంద్రారెడ్డిగారిని అమాత్యుల వారిని అడుగుతున్నాను మీరు విన్నారా మంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు. ఈ సభలో చెప్పినప్పుడు అల్లరి చేస్తున్నప్పుడు అది రికార్డులోకి పోయింది కానీ మేము వినలేకపోయాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– కరక్టే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కరక్టే అయినప్పుడు మాకు సమాధానం ఎట్లా ఇప్పిస్తారు? ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో తప్పు ఇచ్చారు. 40 శాతం 100 శాతం ఎక్సెస్ అవుతోంది. అంటే ఈ సభ్యులందరిదీ తప్పు అవుతుందా? రిటెన్‌గా ఉంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వినలేకపోయామంటే ఎవరి తప్పు? వినే ఓపిక ఉండాలి. విన్న తరువాత సమాధానం కరక్టు లేకపోతే క్లారిఫికేషన్ అడగాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వినే ఓపిక లేకపోతే అయ్యా తక్షణమే మీరు సభను అడ్జర్న్ చేయించి మళ్ళీ మాకు సమాధానం ఇప్పించవచ్చు వినే అవకాశంలేదు కాబట్టి నేను వాళ్లను గుళ్లను మింగనిస్తానంటే ఎలా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను ఒక సజెషన్ చేస్తాను. సరే ఇక్కడ ఉదయం మీనిస్టరుగారు చెప్పిన రిప్లయిలో వినడానికి వీలులేక సందర్భం హౌసులో ఆ సమయంలో ఉంది. I do agree. We all agree that to clarify.... వీటిని క్లారిఫై చేయడం కోసం ఇంకొక సమయం ఎవ్వెల్ చేసుకోవడానికి నేను ఒకటి సజెస్ట్‌చేస్తాను నేను రేపు 3.04 నోటీసుల సమయంలో ఈ విషయాన్ని ముందు కొంచెం క్లారిఫై చెయమని సి.ఎం.గారి బడ్జెటు రిప్లయిలో ఉంటుంది దానిలో నుంచి మీరు క్లారిఫికేషన్ ఎక్స్‌ట్రాక్ట్ చేయవచ్చు. లేదా అప్పుడే అంటారా రేపు 3.04

తీసుకునే ముందు దీని మీద సి.ఎం.గారి నుంచి క్లారిఫికేషన్ తీసుకుందాము. ఇప్పుడు ఫర్దర్‌గా పోస్టీడ్ అవుదాము. బిజినెస్ కాల్‌చేద్దాం. సమయం ఈ విధంగా వేస్ట్ చేసుకునే కంటే We must find out the way to satisfy the members and conduct the House.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– కేవలం రెండు రోజులు మాత్రమే ఉంది. ఈ 304 అడ్జర్న్ అవతూ వచ్చింది. ముఖ్యమంత్రిగారిని పిలిపించండి. క్లారిఫికేషన్ అయిదు నిముషాలలో అయిపోతుంది. యాక్షన్ క్లియరవుతుంది. మేము అడ్వాన్స్ కావాలని, ముఖ్యమంత్రిగారిని ఆపాదించడానికి సిద్ధంగాలేము. యాజ్ పర్ యువర్ నోట్ 100 శాతం ఎక్సెస్ అవుతోంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– షెడ్యూల్డ్ బిజినెస్ ఉంది. బిజినెస్ పోస్టీడ్ అవుదాము. రేపు 304లో దీనిని ముందుగా పెట్టుకుని రిప్లయి వచ్చిన తరువాత తతిమ్మా ఐటెంకి పోదాము. వాటీజ్ థిపీకల్టీ?

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– మళ్లీ రేపటికి అంటే రేపటి బిజినెస్ చెడగొట్టుకోవడం ఎందుకండీ? ముఖ్యమంత్రిగారిని పిలిపిస్తే 5 నిముషాలలో అయిపోతుంది.

మిష్టర డెప్యూటీ స్పీకర్:– 5 నిముషాలలో అయ్యేటట్లుగా ఉన్నారా? అవనిచ్చేటట్లుగా ఉన్నారా?

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అప్పుడు చుద్దాం సర్. మీరు ఎలా చేసి చేయండి. ఇవ్వాళ టేకప్‌చేయండి. ఈ ప్రశ్న శేషప్రశ్నగా ఉంచకండి. ఇవ్వాళే ముగించండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఈ సమస్య ఉదయం నుంచి సభను ఇంచుమించు స్తంభింపచేసింది. ఏ కార్యక్రమం కూడా సాగడంలేదు. సభ్యులు అందోళనచెంది ముఖ్యమంత్రిగారు క్లారిఫైచేయాలని పట్టుబట్టారు. మీరు ఆదేశం ఇచ్చి ముఖ్యమంత్రిగారిని రమ్మని చెప్పి – బహుశా ఇది సరయిన సంప్రదాయం కాదు అంత దూరం వెళ్లవలసినది కూడా కాదు. కానీ ఇక్కడున్నటువంటి పాలకపక్షంవారు చీఫ్ విప్‌గారూ గానీ, గవర్నమెంట్ విప్ కానీ ఉన్నారు. ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి కనీసం వీళ్లు ఇక్కడ ఎందుకు ఉన్నారు. చీఫ్ విప్‌గారు గవర్నమెంటు విప్‌గారు ఏంచేస్తున్నారు. ఎందుకు వీళ్లంతా? కనీసం ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి అయ్యా సభలో ఈ

విధమయిన వాతావరణం నెలకొనివుంది. దానిని సద్దుమణిగేట్లుగా చేయాలంటే తప్పకుండా మీరు సభకు వస్తారా అన్న – ఈ విధమయిన కర్తవ్యాన్ని విధినీ సక్రమంగా నిర్వహించినట్లు కనపడడంలేదు. వాళ్లు నిర్వహించడం లేదు. సాధారణంగా గతంలో కానీ ఎప్పుడయినా కానీ ఇలాంటి పరిస్థితులు సభలో నెలకొన్నప్పుడు విప్‌గానీ ఛీఫ్ విప్‌గానీ వెళ్లి వారికి నచ్చచెప్పి పరిస్థితులు చెప్పి తీసుకు రావాలసిన బాధ్యత వారికి ఉంది. అది మీకు కూడా కొంచెం ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది. మా ప్రాబ్లమ్ కూడా సాల్వ్ అవుతుంది. అది చేయడంలేదని చెప్పి విచారం వ్యక్తం చేస్తున్నాను. ప్రాద్యున చేయలేకపోతే పోనీ ఇప్పుడయినా పోయి సి.ఎం.గారికి చెప్పి ఈ విషయం అంతా అర్థంఅయ్యేలా చేసి వారిని తీసుకు వచ్చి ఈ సభను తృప్తి పరచగలుగుతారా అని ఛీఫ్ విప్‌గారిని, విప్‌గారిని అడుగుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మార్నింగ్ ఇక్కడ జరిగిన చర్చ సి.ఎం. గారికి ఆయన ఇన్‌హేల్డ్ అయ్యారని కానీ ఫ్యాక్ట్స్ ఏమి జరిగాయని కానీ డిస్‌ప్యూట్స్ ఏమిటీ అని, మినిస్టర్‌గారు చెప్పిన సమాధానం ఏమిటీ, డౌట్స్ ఏమిటి అన్నది వారు అర్థంచేసుకోవడానికి వారికి కొంచెం టైంకావాలి కదా? దాని కోసం రేపటి వరకూ టైం ఎందుకు ఇవ్వకూడదూ? మార్నింగ్ జరిగిన ప్రొసీడింగ్స్ చూసి వారు రిప్లయి ఇవ్వాలి కదా? స్యూటబుల్ రిప్లయి ఇవ్వడానికి ఆయనకు వ్యవధి కావాలి కదా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఒక నిముషం నాకు అవకాశం ఇవ్వండి. ఆ డాక్యుమెంట్స్ అన్ని నా దగ్గర ఉన్నాయి. హౌసుకి తెలియ జేస్తాను.

శ్రీమతి. ఎన్. రాజకుమారి:– నా పేరు ప్రస్తావించారు. కాబట్టి నేను చెప్పుకోవాలి.

(అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ డాక్యుమెంట్స్ నాకు పంపించండి. నేను చూస్తాను ఆ డాక్యుమెంట్సు పట్టుకుని మళ్లీ ఎందుకు సమస్యలను క్రియేట్ చేయడానికా?

శ్రీమతి ఎన్. రాజకుమారి:– మా బాధ్యత మర్చిపోయామని అంటున్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అది కాదమ్మా - బాధ్యత విస్మరిస్తున్నారన్న దృష్టితో తప్ప వారు వ్యక్తిగతంగా అనలేదు.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- నన్ను చెప్పనివ్వండి. గోల చేసినప్పుడల్లా అరచినప్పుడల్లా, అర్థంలేకుండా కావాలని చేస్తున్నప్పుడల్లా మేము ముఖ్యమంత్రిగారిని వెంటబెట్టుకుని రావాలా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రజా సమస్యలు ఉన్నాయి.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. తృప్తిలేదా? ఫ్లోర్ లీడర్స్‌కు ఎన్నోసార్లు మీటింగులో చెప్పారు. టెండర్లు కాన్సిల్ చేయమన్నారు. పేపర్లో వచ్చింది. మళ్లీ టెండర్లు పిలవమని సలహాలు ఇచ్చారు. ఇది అంతా అయిపోయిన తరువాత ముఖ్యమంత్రిగారు ఇన్‌వాల్వ్ అయ్యారని ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగారిని పిలిపిస్తూ కూర్చుంటారా? లోగడ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నిసార్లు ఉన్నారు. ఎన్నిటికి సమాధానాలు ఇచ్చారు. అప్పుడు నేను కూడా ఉన్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఛీప్ విప్ మాట్లాడుతూ అరచినప్పుడల్లా, గోలచేసినప్పుడల్లా ముఖ్యమంత్రిని తీసుకురావాలా అన్న మాట ఆమె సంస్కారానికే, సంస్కృతికే చివ్వాం. అరచడం, గోలచేయడం అన్న విషయం పద్ధతికాదు. ఈ సంస్కృతి మంచిది కాదు. దయచేసి ఆ మాటను రికార్డు నుంచి తొలగించాలని నేను మీకు మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- *** అర్థంలేకుండా అని, అరచినప్పుడూ అని అన్నాను తప్ప....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- *** మాట్లాడుతున్నావు. అర్థంలేకుండా పిచ్చిపిచ్చిగా మాట్లాడకు.

Mr. Deputy Speaker:- Please resume. It is not going into record.

(Interruptions)

*** Expunged as ordered by the Chair.

శ్రీమతి ఎన్· రాజకుమారి:- ప్రధానమయిన సమస్యలు వచ్చినప్పుడు ఎన్·టి· రామారావుగారు సభలో ఉన్నారా?

Mr. Deputy Speaker:- I am adjourning the House for 15 minutes. The House is now adjourned for 15 minutes.

(The House then adjourned at 4.26 P.M.)

(సభ తిరిగి సాయంత్రం 5-30 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభా కార్యక్రమము

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంతకు ముందు సభ వాయిదా పడక ముందు సభ్యులమధ్య జరిగిన ఆవేశపూరితమైన చర్చలలో శ్రీమతి ఎన్· రాజ కుమారి టి·డి·పి· మెంబర్ను ఉద్దేశించి *** అని మాట్లాడిన మాటను గమనించాము· అలాగే శ్రీ రఘుమారెడ్డి శాసనసభ్యులను ఉద్దేశించి *** అన్నది విన్నారు· ఆ రెండు పదాలను రికార్డుల నుంచి తొలగిస్తున్నాను· ఇప్పుడు టి·డి·పి· సభ్యులు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరిన మీదట ప్రభుత్వం తరఫునుంచి రేపు ఉదయము క్వశ్చన్ ఆవర్ అయిన తరువాత ముఖ్యమంత్రిగారు డౌట్స్ క్లారిఫై చేస్తారని, ఆ తరువాత వేరే బిజినెస్ చేపడదామనే విషయం ఒప్పుకున్నారు కాబట్టి ఈ విషయం ఇంతటితో వదలిపెడతాము·

సభా సమక్షములో ఉంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All Papers to be laid on the Table of the House are deemed to have been laid on the Table.

28th ANNUAL REPORT OF THE ANDHRA PRADESH MINERAL DEVELOPMENT CORPORATION LIMITED FOR THE YEAR ENDED 31-3-1989.

*****

*** Expunged as ordered by the Chair.

1. A copy of the 28th Annual Report of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31-3-1989 in compliance with Section 619 (3) of the Companies Act, 1956.

ANDHRA PRADESH DISTELLERY RULES, 1970 AND ANDHRA PRADESH BREWERY RULES, 1970.

***

2. A copy of the amendments issued to the Andhra Pradesh Distellery Rules, 1970 and Andhra Pradesh Brewery Rules, 1970 Vide G.O.Ms.No. 1079, Revenue (Ex-III) Department, dt. 27-10-1989 as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

ANDHRA PRADESH BREWERY RULES, 1970, ANDHRA PRADESH FOREIGN LIQUOR AND INDIAN LIQUOR RULES, 1970.

***

3. Copies of the Amendments issued to the Andhra Pradesh Brewery Rules, 1970 and Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 vide G.O.Ms.No. 87, Revenue (Ex-III) Department, dt. 6-2-1990 and G.O.Ms.No. 80, Revenue (Ex-III) Department, dt. 11-1-1991 respectively, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

G.O.MS.NO. 435, INDUSTRIES & COMMERCE DEPARTMENT DT. 27-10-1990.

G.O.MS.NO. 436, INDUSTRIES & COMMERCE DEPARTMENT DT. 27-10-1990 AND

G.O.MS.NO. 467, INDUSTRIES AND COMMERCE DEPARTMENT DT 29-11-1990

4. Copies of the notifications issued in G.O.Ms.No. 435, Industries and Commerce Department, dt. 27-10-1990, G.O.Ms.No. 436, Industries and Commerce Department, dt. 27-10-1990 and G.O.Ms. No. 467, Industries and Commerce Department, dt. 19-10-1990 as required under section 6 of the Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Act, 1971.

1991-92 సం॥నకు బడ్జెటు (ఓట్ ఆన్ అకౌంట్)పై చర్చ.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు సి. నర్శిరెడ్డిగారు బడ్జెటుమీద ప్రసంగం మొదలు పెడతారు.

శ్రీ సి. నర్శిరెడ్డి:- అధ్యక్షా, ఈ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశం ముందు ఆమోదముద్ర వేయడానికి ప్రవేశపెట్టబడిన విషయం తమరికి తెలసినదే. అయితే ఈ సందర్భంలో నేను మనవిచేసేది ఏమిటంటే ఈ ఓట్ ఆన్ అకౌంట్ తాత్కాలికంగా కొంత కాలం కొరకు ప్రవేశపెట్టిన బడ్జెట్. ఈ రాష్ట్రి అభివృద్ధిని కాని, ప్రజల శ్రేయస్సును కానీ, ఒక ప్రణాళిక తయారుచేసి రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ఉద్దేశించి ప్రవేశపెట్టినది కాదని మనవిచేస్తున్నాను. కేవలం ఇప్పుడు ఏ ప్రభుత్వం అయితే అధికారంలో ఉన్నదో వారి అధికారాన్ని కొనసాగించడానికి, వారు అధికారంలో ఉండడానికి మాత్రమే ప్రవేశపెట్టారు. ప్రజల శ్రేయస్సును, వారి అభివృద్ధిని కాంక్షించకపోయినా వారు అధికారంలో కొనసాగాలనే ఉద్దేశ్యంతోనే ఈ తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజల ప్రభుత్వాలను ఎన్నుకునేది, అధికారాన్ని అప్పజెప్పేది, దానికి కారణం ఏమిటంటే ఏ పని చేసినా ఒక్కక్షణం కూడా వృధా పోనియ్యకుండా ఎల్లప్పుడు రాష్ట్రాన్ని, ప్రజలను దృష్టిలో ఉంచుకొని డబ్బు ఖర్చుపెట్టే విషయానికి వచ్చినప్పుడు దానిని బాగా ఆలోచించి అందరికి ఉపయోగపడే విధంగా ఖర్చుపెట్టాలి. ఆ డబ్బు ఖర్చుపెట్టడానికి ఆమోదం కూడా ఈ సమావేశంలో పొందవలసిన అవసరం ఉన్నది. అలా గాకుండా వారి ప్రభుత్వమే కొనసాగాలి, వారే అధికారంలో ఉండాలి అనుకొంటున్నారు. రేపు ఎన్నికలు వస్తున్నాయి. ఎన్నికలకు ముందు వారు ఈ ప్రణాళికను తీర్చిదిద్ది, ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధిపరచాలనే విషయాలను ఆలోచించే అవకాశంలేదు. వారికి ఉంటే తెలివితేటలన్నీ కూడా ఈ ప్రజాసేవకొరకు కాదు. రేపు ఎన్నికలలో ప్రజలను మోసగించి ఏవిధంగా మళ్లీ అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంయొక్క కాలాన్ని వృధాగా గడుపుతున్నారని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కానీ, లేకపోతే ఈ రాష్ట్రంలో ఉండే వేదల పరిస్థితులను మెరుగుపరచి ఈ దారిద్రరేఖ కంటే క్రింద ఉన్న వాళ్లను పైకి తీసుకురావడానికి ఏమయినా ప్రయత్నం చేయడం గురించి ఈ బడ్జెట్‌లో పొందుపరిచారా, ఎక్కడయినా కనబడిందా అంటే ఎక్కడా

కనపడలేదు॥ ఇందిరాగాంధీగారు గరీబీ హఠావో అని చెప్పారు॥ ఆ రోజు హఠావో అనే పేరులో ఎన్నో కోట్ల ప్రజలను మోసంచేసి ఓట్లువేసుకొని, అధికారాన్ని అంటగట్టుకొని వూరేగారు॥ కానీ గరీబీ హఠావో అనే మాట ఏమయినా అమలులోకి వచ్చిందా అంటే ఎక్కడాలేదు॥ నిజంగా, వాస్తవంగా ఈ దేశంలోకానీ, ఈ రాష్ట్రంలో కానీ బీదతనాన్ని తొలగించారా? గరీబీ హఠావో కాదు, గరీబీ బాటో అనే నినాదం ఇవాళ తయారు అయింది॥ ఆ విషయాన్ని కాంగ్రెసు ప్రభుత్వం గమనించాలి॥ కాంగ్రెస్‌వారు దాదాపు 40 సంవత్సరాలు పరిపాలనలో ఉన్నారు॥ అది మామూలు గడువుకాదు॥ ఇంత కాలం అధికారంలో ఉండి కూడా ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఏమయినా పరిస్థితులను, మెరుగుపరిచినారా? ఏదయినా ఒక రంగంలో అభివృద్ధిని సాధించారా? మరి ఈ దేశానికి ఉండే సమస్యలను పరిష్కారం చేసినారా అనేది ఒక్కసారి పరిగణనలోకి తీసుకుని చూసినట్లయితే ఏ ఒక్క సమస్యను పూర్తిగా పరిష్కారం చేయలేదనేది కనపడుతున్నది॥ వాస్తవంగా ఈ రోజు అభివృద్ధి జరగాలంటే, డబ్బులు ఏమయినా ఖర్చుపెట్టాలంటే, ఏమయినా బాగుచేసే పనివుందా అంటే, అది గ్రామీణ ప్రాంతాలలో ఉన్నది॥ గ్రామీణ ప్రజలకు చేయవలసిన అవసరం ఉన్నది॥ దానిని దృష్టిలో ఉంచుకొని ఈ గ్రామీణ ప్రాంతాలకు ప్రాముఖ్యత ఇస్తున్నట్లుగా వాటిని అభివృద్ధి చేయడానికి డబ్బును కేటాయించడం ఈ బడ్జెట్‌లో ఎక్కడా కూడా పొందు పరచలేదు॥

రోడ్ల విషయానికివస్తే ఈ రోజు హైదరాబాద్ పట్టణం రోడ్లు అన్నీ చాలా బాగుచేస్తున్నారు॥ ఎందుకు చేస్తున్నారు? చెడ్డపని చేస్తున్నారని కాదు॥ చాలా సంతోషం॥ గ్రామీణ ప్రాంతాలలో ఈ రోజు ఎడ్ల బండ్లు నడవడానికి వీలులేని రోడ్లు ఉన్నాయి॥ ఎన్నో గుంటలుపడి బండ్లు బోల్తాపడే పరిస్థితులు నెలకొని ఉన్నాయి॥ వాటిని బాగుచేసే దిక్కులేదు॥ పంచాయతీరాజ్‌కు రోడ్లు అప్పజెబుతున్నారు॥ గ్రామ, గ్రామానికి ఎప్పుడో 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలు, 15 సంవత్సరాల క్రితమో రోడ్లు వేయడం జరిగింది॥ కానీ ఈ రోడ్లను తెరిగిచూసే నాథుడే ఈ రోజు లేక పోయారు॥ ఈ రోడ్ల మయిన్‌టెనెన్స్ గురించి డబ్బు కేటాయించడానికి ఏ ప్రభుత్వం ముందుకు రాలేకపోయింది॥ ఈ రోడ్లు దిన, దినానికి పాడయి మార్గంకూడా కనబడకుండాపోయే సూచనలు ఈ రోజు గ్రామాలలో కనబడు తున్నాయి॥ ప్రభుత్వం ఎందుకు ఈ రోజు గ్రామీణ ప్రాంతాలను

నిర్లక్ష్యంచేస్తూ ఉన్నది? 'స్వరాజ్యం ఏదయినా ఇండియాలో ఉందా అంటే అది గ్రామీణ ప్రాంతాలలో ఉన్నది, ఆ ప్రజలు బాగుపడిన రోజే, ఆ ప్రాంతాలు బాగుపడిన రోజే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు భావించాలి' అని మహాత్మాగాంధీగారు చెప్పారు. ఆ గాంధీగారి బోధనలు చెప్పుకుని బ్రతికే కాంగ్రెస్ వాళ్లు ఈ పనులను మరచిపోతే ఎలా ఉంటుంది.

అదే విధంగా అతి ముఖ్యమైన సమస్య డ్రింకింగ్ వాటర్ సమస్య. వారు 40 సంవత్సరాలకు పైన పరిపాలన చేసినా కూడా ఈ రోజు వరకు త్రాగునీరు గ్రామాలలోని ప్రజానీకానికి అవసరమున్న మేరకు అందించలేక పోతున్నారు. ఇంతకంటే కూడా విచారించదగ్గ విషయం ఇంక ఏమయినా వుందా? వాస్తవంగా చెప్పాలంటే ఇది ప్రథమ హక్కు. మామూలుగా మనిషిగా బ్రతకడానికి కావలసిన వాటిలో నీరు అతి ముఖ్యమయినది. ఈ నీటిని కూడా మనం అవసరంవున్న మేరకు అందించలేకపోతున్నామంటే ఒక డబ్బుకొరతే గాకుండా నీటివనరులు కూడా లేకపోవడంవల్ల, ఉన్న నీటివనరులు కూడా పనిచేయలేకపోవడంవల్ల గతంలో కేటాయించిన డబ్బుకూడా సక్రమంగా ఉపయోగించకపోవడం వలన గ్రామీణ ప్రాంతాలలో మొదలు పెట్టిన రక్షిత నీటి సరఫరా పథకాలు సగం అయి అక్కడక్కడ నిలిచిపోయి ఈ సమస్య దిన, దినానికి చాలా గడ్డు సమస్యగా తయారు అవుతున్నదనే విషయం ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

ఇలాంటి ముఖ్యమయిన సమస్యలకు ఈ ప్రభుత్వం పరిష్కారం చేయ 5.40
లేకపోతే, వారు అధికారం చేపట్టడం ఎందుకు, ప్రజలను మోసంచేయడం, సా"
ప్రజల డబ్బు ఇంకొక విధంగా వారు పాడుచేసి, వారి అవసరాలకు ఖర్చు పెట్టుకుంటూ, ప్రజల సమస్యలను తీర్చకపోతే అది ఎంతవరకు న్యాయం అని ప్రశ్నిస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో విద్యారంగం తీసుకుంటే, మన రాష్ట్రం విద్యా రంగంలో చాలా వెనుకబడి ఉంది. ఈనాడు భారతదేశంలో అక్షరాస్యుల సంఖ్య 36 శాతం ఉంటే ఆంధ్ర రాష్ట్రంలో 29 శాతం ఉంది. మన రాష్ట్రంలో 29 శాతం ఉంటే తెలంగాణా ప్రాంతంలో ఉన్న మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలో 18 శాతానికి పడిపోయింది. అంటే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన ఇన్ని రోజుల తరువాత కూడా, ఇతర జిల్లాలతో సమానత్వాన్ని

సాధించలేకపోయాము. వెనుకబడిన ప్రాంతాలకు మనం విద్యను అందించి వారికి అవకాశం కల్పించి, సౌకర్యాలు కల్పించి పైకితీసుకురావడానికి ఎంత వరకు ప్రయత్నం చేశాము అనేది అర్థం అవుతున్నది. ఇది విచారించవలసిన విషయం అని మనవి చేస్తున్నాను.

వైద్యసౌకర్యాల విషయానికివస్తే, గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడా కూడాను, మారుమూల ప్రాంతాలలో చిన్నచిన్న ఆసుపత్రులు కూడాలేవు. డాక్టర్లు లేరు. నర్సులు లేరు. స్టాఫ్ లేదు. మందులు లేవు. పేషెంట్స్‌ను పలకరించే దిక్కులేదు. ఇది అడిగేవారు లేరు. ఈ సమస్యల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఏదో ఏ ముఖ్యమంత్రిగారో, మంత్రిగారో వస్తే సమావేశాలు జరపడం, లేకపోతే ఇనాగ్యురేషన్ చేయడం, ఫంక్షన్స్ పెట్టుకోవడం, పెద్దపెద్ద సమావేశాలు జరపడం. ప్రభుత్వం తరఫున ఆ మాత్రంచేస్తే, ప్రభుత్వం చాలా బాగా పనిచేస్తుంది. చాలా బాగా పరిపాలన జరుపుతుంది, చాలా మంచిపేరు ప్రభుత్వానికి వస్తుంది అని అనుకోవడం సమంజసం కాదు. మనం ప్రజలలో చొచ్చుకుని పోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు వరకు మనం ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, వాటిని పరిష్కారం ఏవిధంగా చేస్తే బాగుంటుంది అని ఆలోచించక పోవడం విచారించవలసిన విషయం. గ్రామాలలో డాక్టర్లు లేరు. ఆసుపత్రులు సక్రమంగా పనిచేయడం లేదు. మందులు ఉండవు. వాళ్లు నానా కష్టాలు పడుతున్నారు. కానీ, ప్రభుత్వం వాటిని ఆలోచించి ఈ సమస్య పరిష్కారానికి పూనుకోలేదని చెప్పడానికి విచారంగా ఉంది.

వ్యవసాయ రంగానికివస్తే, పవర్ చాలా ముఖ్యమయిన విషయం. విద్యుద్దీకరణ గ్రామాలలో జరిగి అవసరం అయినంతవరకు వ్యవసాయానికి ఈ పవర్ సప్లై జరిగితే, ముఖ్యంగా మెట్టప్రాంతాలకు భూగర్భంలో నుండి నీళ్లుతోడి, బావుల ద్వారా పైకివచ్చే నీరు వ్యవసాయానికి అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈనాడు సర్పైన పవర్ సప్లై లేకపోతే త్రవ్వించిన బావులలో ఉన్న నీరు పూర్తిగా ఉపయోగం లేకుండా పోయి పంట, శ్రమ నష్టమే కాకుండా ఉత్పత్తి చాలా దెబ్బతింటుంది. ఉత్పత్తి దెబ్బతింటే దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. ఎందుకు అవసరం ఉన్నంత పవర్ జనరేట్ చేయడానికి ఈ ప్రభుత్వం

పూనుకోవడం లేదు? మన అవసరాల స్థాయిని పరిగణనలోకి తీసుకొని ఈ విషయం గురించి విపులంగా చర్చించి, ఈ సమస్యను తీర్చడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదు?

ఇరిగేషన్ విషయానికివస్తే, ఈ రోజు మెట్టప్రాంతాలలో ఏ ప్రాజెక్టులు ఉన్నాయి? వెనుకబడిన ప్రాంతాలలో ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయి? వాటిని గురించి ఎన్నిసార్లు ఈ సమావేశంలో చెప్పినా సక్రమంగా డబ్బు కేటాయించడం జరగలేదు. కేటాయించిన డబ్బు సక్రమంగా ఖర్చుకావడంలేదు. ఎక్కడకు అక్కడే ఖర్చయిపోతుంది. ఈ విధంగా చేస్తే ఈ దేశం ముందుకు పోదు, బాగుపడే ప్రశ్నే ఉత్పన్నంకాదని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు కొన్ని మాటలు చెబుతాను. రాజారావుగారి రిపోర్టులో: "The Irrigation Commission of India in its Report of 1972 has identified seven districts in Andhra Pradesh, namely, Anantapur, Chittoor, Kurnool and Cuddapah in Rayalaseema; Hyderabad, Rangareddy, Nalgonda and Mahaboobnagar districts in Telangana area - as drought prone affected areas. చేయడమే కాకుండా ఈ ప్రాంతంలో ఉండే వసతులను గురించి కూడా ఈ సందర్భంలో allocation of water by Tribunal to Jurala Irrigation Scheme Stage-I - ట్రిబ్యునల్ చెప్పిన మాటలనే ఎక్స్‌ట్రాక్ట్ చేయడం జరిగింది.

The State of Andhra Pradesh, no doubt, has been allocated enough water for historical reasons but still, Telangana part of the State of Andhra Pradesh stands in need of irrigation. The areas which we are considering for irrigation, form part of Hyderabad State, and had there been no division of the State there were better chances for the residents of these areas to get the Irrigation facilities in Mahaboobnagar district. We are of the opinion that this area should not be deprived of the benefit of irrigation on account of the reorganisation of the Stage. If properly managed, Jurala Project Stage-I can operate by utilising 18 T.M.C. of water. We therefore think it proper

that 17.84 T.M.C., of water at 75% dependability should be allocated for Stage-I of Jurala Project. ఈ మాటలు చెప్పి జూరాల ప్రాజెక్టుకు 17.84 టి॰ఎం॰సి॰ అవసరం ఉందనివారు గ్రహించి ఎలొకేట్ చేసిన తరువాత దానిని ఉపయోగించడానికి ఇంత జాప్యం జరిగింది॰ ఇది ప్రారంభించింది 1981లో, ఈరోజు మనం 1991లో ఉన్నా ఈ ప్రాజెక్టు ఏమాత్రం ముందుకు రాలేదు॰ ఒక రూపం దానికి కల్పించలేదు॰ అక్కడ ఉన్నటువంటి రైతాంగానికి ఎటువంటి లాభం చేకూర్చ లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను॰ ఈ ప్రాజెక్టుకు గత సంవత్సరం 24 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది॰ ఆ 24 కోట్ల రూపాయలలో కేవలం 12, 13 కోట్లను మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది॰ మొత్తం డబ్బు బడ్జెట్‌లో కేటాయించిన దానిని కూడా ఖర్చుపెట్టకపోతే, ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారు ఈ ప్రాంతాన్ని॰ ఈ ప్రాంతం గురించి రిపోర్ట్‌లు ఉన్నాయే॰ ఈ రిపోర్ట్‌లను కూడా నిర్లక్ష్యంచేస్తూ చాలా అన్యాయం చేస్తున్నారు॰ వెనుకబడిన ప్రాంతంగా ఎక్కడ గుర్తిస్తున్నారు? గుర్తించకపోతే అక్కడి ప్రజానీకానికి ఈ ప్రభుత్వంపైన నమ్మకం ఎలా కుదురుతుంది అనే విషయాలను ఒక్కసారి ఈ ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది॰ ఈ వెనుకబడిన ప్రాంతాలలో ఉండే ప్రజానీకం కానీ, ప్రజా ప్రతినిధులు కానీ వెనుకబడి ఉన్నారు॰ తగినంత ప్రెషర్, తగినంత వత్తిడి ఈ ప్రభుత్వంపై వారు తేసుకురాలేక పోతున్నారు అనే విషయం వాస్తవం॰ అంతమాత్రాన, ఆ ప్రజానీకానికి మేము అన్యాయం చేస్తామనే నిర్ణయం ప్రభుత్వం తీసుకొని ఆ పంథాలో ప్రయాణం చేయడం ఎంతవరకు న్యాయం॰ ఒకసారి ఈ ప్రజానీకం అంతా తిరగబడితే మీ ప్రభుత్వం స్థానం ఎక్కడ ఉంటుంది? మీరు ఎక్కడ ఉంటారు అనే విషయం ఆలోచించాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను॰

ఆర్థిక పరిస్థితిబట్టి చూస్తే ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలతో పోల్చిచూస్తే అసలు, పర్ క్యాపిటా నెట్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ ఢిల్లీలో 6075 రూపాయలు పర్ క్యాపిటా ఉత్పత్తి ఉంది॰ గోవాలో 5280 ఉంది॰ పంజాబ్‌లో 4954, మహారాష్ట్రలో 3770 ఉంది॰ గుజరాత్‌లో 3315 ఉంది॰ హిమాచల్‌ప్రదేశ్‌లో 2908 ఉంటే ఇక అంధ్ర రాష్ట్రానికివస్తే మనకు ఎంత యిరిగేషన్ ఫెసిలిటీ ఉంది॰ అన్ని రంగాలలో

్ధ సాధించామని చెబుతున్నారు॥ కానీ ఆంధ్రరాష్ట్రం కేవలం 2333 మాత్రమే పర్ క్యాపిటా అనే విషయం మన రికార్డ్సబట్టి తెలుస్తుంది॥

ఈ పర్ క్యాపిటా ఇన్కంబట్టి చూస్తే ఆంధ్రరాష్ట్రం భారతదేశంలో 8వ స్థాం ఆక్రమిస్తుంది॥ చాలా వెనుకబడి ఉంది॥ ఈ రోజు భారతదేశంలో మన కంటే అన్ని రాష్ట్రాలు చాలా ముందు ఉన్నాయి॥ పేదప్రజలను దారిద్రరేఖ నుండిపైకి తీసుకురావడానికి మన ప్రభుత్వం ఏమీ ప్రయత్నం చేస్తుంది॥ అలాంటి గట్టి ప్రయత్నం మన ప్రభుత్వం ఏమీ చేసినట్లు కనిపించడం లేదు॥ రోజురోజుకు ఇది పడిపోతుంది॥ ఇంకా క్రిందికి దిగజారిపోతుంది॥

ప్రజానీకం కాంగ్రెస్ పేరుతో ఓటుచేస్తారు అనే భ్రమలో ఉన్న ఆ కాలం దాటిపోయింది॥ వారు తొందరగానే అధికారాన్ని కోల్పోవలసి వస్తుంది॥ కాబట్టి వారు తమ ధోరణిని మార్చుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా మనవిచేస్తున్నాను॥

శాంతిభద్రతల విషయానికివస్తే శాంతిభద్రతల బాధ్యత అంతా మనం 5.50
మన రాష్ట్రంలో పోలీసువారి మీద వదలిపెడుతున్నాము॥ ఇది ఎంతవరకు సా॥ న్యాయం అని అడుగుతున్నాను॥ శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత పోలీసువారి మీద ఉంది, లేదని నేను అనడంలేదు॥ కాని వారికి తగినటువంటి వసతులు, వారికి అవసరమైనటువంటి అన్ని సౌకర్యాలు ఎంతవరకైతే ప్రభుత్వం చేకూర్చదో అంతవరకు ఈ పోలీసువారు శాంతిభద్రతలు ఏవిధంగా కాపాడగలుగుతారని నేను ప్రశ్నిస్తున్నాను॥ ఈ రోజున నేరస్థులు చాలా ఆధునికమైన పద్ధతుల ద్వారా నేరాలు చేస్తున్నారు, పట్టుకోజాలని నేరాలు చేస్తున్నారు॥ ఈనాడు వారిని పట్టుకోవాలంటే అధికారులకు ఆధునిక మైన ఎన్నో యంత్రాలు అనండి, కారులు అనండి, జీపులు అనండి తుపాకులు అనండి – ర్రకరకాల వస్తువులు అవసరం॥ అవన్నీ లేకుండా మీరు శాంతిభద్రతలు కాపాడమని చెబితే వారు ఎలాగ కాపాడగలుగుతారు? ఈ రోజున పోలీసు ఆఫీసర్సు సంఖ్య రోజురోజుకు పెగిపోతున్నది, వందల కొలది పెరిగిపోతున్నది॥ కాని ఫీల్డ్ స్టాఫ్ – కానిస్టేబుల్సు కాని హెడ్ కానిస్టేబుల్సు కాని ఎవర్నైతే ఉన్నారో వారి సంఖ్య పెరగడం లేదు, అది చాలా తగ్గిపోతున్నది॥ వారికి అవసరమైన శిక్షణ ప్రభుత్వం కల్పించడం లేదు॥ ఆ శిక్షణకు ఏర్పాట్లు చేయడం లేదు॥ ఆ శిక్షణ లేకపోవడంవల్ల వారి

విధినిర్వహణలో వారు చాలా వెనుకబడిపోతున్నారు, విధిని సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు అనేటటువంటి విషయాన్ని గమనించాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఈనాడు పూర్తిస్థాయి బడ్జెటు కాకుండా ఓట్–ఆన్–అకౌంటు బడ్జెటు ఎందుకు ప్రవేశపెట్టవలసిన అవసరం వచ్చిందనే మాటకు ఆలోచనచేస్తే నేను ఒక విషయం అనుకుంటాను. ఇది తాత్కాలిక బడ్జెటు; కొంతకాలానికి మాత్రమే ప్రవేశపెట్టారు. ఎందుకు? మొట్టమొదట ఇదే క్యాబినెట్‌లో – పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి – పూర్తిస్థాయి బడ్జెటును ప్రవేశపెట్టబోతున్నారని చెప్పారు. ఆ పూర్తిస్థాయి బడ్జెటులో ఈ రాష్ట్రంయొక్క రూపురేఖలను తీర్చిదిద్దుతామని చెప్పారు. అదికాకుండా సడన్‌గా ఈ బడ్జెటును తాత్కాలిక బడ్జెటుగా మార్చడం జరిగింది. ఎందుకు? ప్రభుత్వం ఏమైనా తాత్కాలికంగానే ఉంటుందా? రేపు ఏమైనా సంక్షోభం రాబోతుందా? లేకపోతే రేపు ఈ ప్రభుత్వం కొనసాగే అవకాశం లేదా? ఇంకొక కొత్త ప్రభుత్వంవచ్చి ఈ బడ్జెటును పూర్తిస్థాయి బడ్జెటుగా రూపొందిస్తుందా? ఆ ప్రభుత్వానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో, ఇప్పుడున్నటువంటి ప్రభుత్వానికి తగ్గించాలనే ఉద్దేశంతో శ్రీరాజీవ్‌గాంధీగారి ఆదేశాలమేరకు ఈ తాత్కాలిక బడ్జెటును ప్రవేశపెట్టారా అని నేను అడుగుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు చమత్కారంగా చెప్పారనుకుంటాను. నేను శకుని అని, శకుని సలహాలు ఇస్తున్నానని చెప్పారు. ఇప్పుడు నాకు అనుమానం వస్తున్నది. ఈ ముఖ్యమంత్రిగారు దుర్యోధనుడుగా, శ్రీ రాజీవ్‌గాంధీగారు శకునిగా ఏమైనా తయారైనారా? ఆ విధమైనటువంటి ఆలోచన వీరు వింటే రేపు దుర్యోధనునికి పట్టిన గతి వీరికి కూడా పడుతుందా అనేటటువంటి అనుమానం నాకు వస్తున్నది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– సభలో ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు, మీరు ఏమైనా అనుకుంటే ఫరవాలేదు కాని సభలోలేని శ్రీ రాజీవ్‌గాంధీగారి గురించి ఎందుకు?

శ్రీ వి. నారాయణరెడ్డి:– శ్రీ రాజీవ్‌గాంధీగారిని నేను ఏమీ అనడం లేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ విత్ డ్రా దట్ వర్డ్.

శ్రీ సి॥ నర్సిరెడ్డి:- ఒక్కమాట కూడా అనడంలేదు॥ వారు సలహాలు ఇస్తున్నారని చెప్పాను॥ వారి సలహాలమేరకు ఈ బడ్జెటు ప్రవేశపెడుతున్నట్లుగా నేను మీకు మనవిచేస్తున్నాను॥ వారిని మాత్రం నేను దుర్భాషలాడటం లేదు, చెడ్డమనిషి అనడంలేదు, నేను ఏమీ అనడంలేదు॥ సన్ను శకుని అని అన్నారు, నేను శకునుని కాదు, నేను విదురుడులాంటి వాడిని, విదురుని నీతి చెప్పేటటువంటి మనిషిని, ఎప్పుడూ మంచి మాటలు చెబుతాను కాని చెడ్డ మాటలుచెప్పే అలవాటు నాకులేదు, ఎప్పుడూ కూడా చెప్పను అనే విషయాన్ని ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను॥ ఈ ప్రభుత్వం ప్రజలయొక్క శ్రేయస్సును, రాష్ట్రంయొక్క అభివృద్ధిని ప్రక్కనపెట్టి ఎంతసేపు అధికారంలో కొనసాగేటటువంటి విధానాలను అవలంభిస్తూ ఈ బడ్జెటును రూపొందించడం చాలా విచారకరమైన విషయం॥ దీనికి తోడుగా ఈ రోజున కోఆపరేటివ్ సంఘాలను మనం తీసుకుంటే, వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే ఈ కోఆపరేటివ్ సంఘాలు పనిచేయడం లేదు॥ ఈ కోఆపరేటివ్ సంఘాలలో ఉన్నటువంటి అధ్యక్షులనుకాని కార్యవర్గాన్ని కాని – అన్నింటినీ ఒకేసారి ఊడపీకివేసారు॥ ఆ కార్యవర్గ సభ్యులను, పెత్తిడెంట్లను ఊడపీకివేయడంతో ఆ సంఘాలు ఏమాత్రం పనిచేయకుండా ఈ రోజున స్తంభించిపోయాయి॥ కోఆపరేటివ్ సంఘాలు ఎక్కడ ఉన్నవి అక్కడ అగిపోయాయి॥ ఈరోజున ఆ కోఆపరేటివ్ సంఘాలద్వారా రైతుకు ఏ పరపతి అయితే కల్పించాలో, రైతుకు సమయానికి ఏ ఆర్థిక సహాయం అయితే అందించాలో ఆ ఆర్థిక సహాయం ఒక్కసారిగా నిలిచిపోయింది॥ అందువల్ల రైతులు ఈ రోజున పశువులు కొనడం అయితేనేమీ, ట్రాక్టర్లను కొనడం అయితేనేనీ, ఇంప్లిమెంట్స్ కొనడం అయితేనేమీ, క్రిమిసంహారక మందులు కొనడం అయితేనేమీ, కెమికల్ ఫెర్టిలైజర్స్ కొనడం అయితేనేమీ – వీటన్నింటికీ చాలా ఇబ్బంది పడుతున్నారు॥ ఇవన్నీ అందుబాటులో లేకపోవడంవల్ల పంటలు చాలా దెబ్బతినడమే కాకుండా రైతులయొక్క ఆర్థిక పరిస్థితి దినదినానికి దిగజారి పోతున్నదనే విషయాన్ని ఈ ప్రభుత్వం గమనించాలని మనవిచేస్తున్నాను॥ రైతు ఎంతో ప్రయత్నంచేసి ఎక్కడో అప్పు తీసుకొని వచ్చి ఆ డబ్బుద్వారా బజారులో ఫెర్టిలైజర్స్ కొందామంటే వాటి రేట్లు దినదినానికి పెరిగిపోతున్నాయి, ఆకాశాన్ని అంటుకొంటున్నాయి॥ రైతుకు అందుబాటులో లేకుండా పోతున్నాయి॥ క్రిమిసంహారక మందులకు పోతే బజారులో కల్తీమందులు దొరుకుతున్నాయి॥ ఈ విషయం గురించి ఈ

సభలో ఎన్నిసార్లు ప్రభుత్వానికి చెప్పినా ప్రయోజనం లేకుండా ఉంది. ఈ కల్తీమందులు తయారుచేసేవారిని, కల్తీమందులు అమ్మేవారిని పట్టుకొని శిక్షించి మంచి మందులు దొరికేవిధంగా, సరసమైన ధరలకు దొరికే విధంగా మీరు ఏర్పాటుచేయాలని ఈ సభలో ఎన్నోసార్లు కోరడం జరిగింది. అయినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు; రైతుకు సౌకర్యాలు కల్పించడం లేదు, ఇబ్బంది పెడుతున్నారనే విషయాన్ని తమద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇంత కష్టపడి పంటలు పండిస్తూ ఆ పండిన పంటలు రైతు మార్కెట్‌కు తీసుకొని వెళితే అక్కడ సక్రమమైన ధరలు లభించడంలేదు. మార్కెట్‌కు తీసుకొని వెళ్లిన తరువాత అక్కడున్నటు వంటి వ్యాపారస్థులు, దళారీలు అడిగిన రేటుకు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అంతేకాదు ఆ తూనికలలో కూడా ఎన్నో అవకతవకలు చేస్తున్నారు. ఆ తూనికలలో ఎంత తీసుకోవాలో దానికన్నా ఎక్కువ తీసు కొంటున్నారు, రైతును మోసం చేస్తున్నారు. మోసం చేసేటటువంటి అవకాశాలు మార్కెట్ కమిటీలో దినదినానికి పెరిగిపోతున్నాయి. వాటిని అరికట్టడానికి మీరు ఏమైనా కమిటీలు వేస్తున్నారా, లేకపోతే అక్కడ ఈ అనధికారులకు అవకాశం కలుగజేస్తున్నారా? అని తమద్వారా నేను ప్రశ్నిస్తున్నాను. అమ్ముకున్న తరువాత ఏ డబ్బు అయతే రైతుకు అందాలో అది సమయానికి అందకుండా పోతున్నది. రైతు నానా ఇబ్బందులు పడుతున్నాడు. మీరు వాటినన్నింటినీ ప్రక్కనపెట్టి, వాటి గురించి ఆలోచించకుండా, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా తాత్కాలిక బడ్జెటు ప్రవేశపెడితే మీరు తాత్కాలికంగా ఉంటారు కాని ఎల్లకాలం ఉండరనే విషయం గుర్తించాలని ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మిమ్ములను ఎన్నుకున్నందుకు మంచి పనిచేస్తారని ప్రజానీకం ఏదైతే ఆశ పెట్టుకున్నారో ఆ మేరకు మీరు ఎదిగి పనిచేసి వారికి సహాయపడాలని కోరుతూ తమరు నాకు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, సుష్క ప్రియాలు శూన్య హస్తాలతో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును నేను వ్యతిరేకిస్తున్నాను. ఇప్పుడే గౌరవనీయులైన శ్రీ నర్సిరెడ్డిగారు చెప్పారు. తాత్కాలిక గవర్నమెంటు తాత్కాలిక బడ్జెటు ప్రవేశపెట్టిందనే అనుమానం

నాకు కూడా కలుగుతుంది॥ ఏదిఏమైనా ఇది కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా, ప్రజల నాడి తెలుసుకోకుండా కావలసిన వాటిని, అవసరమైన వాటిని గుర్తించకుండా, ప్రయారిటీ సెక్టార్సును తెలుసుకోకుండా వారు కొన్ని వాగ్దానాలు చేసారు॥ ఈ వాగ్దానాలన్ని నీటి మూటలు అని ప్రజలు గుర్తిస్తారని; ఈ ఎన్నికల ముందు చేసిన నీటిమూటలు అని పట్టించుకోరని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను॥ ఏదిఏమైనా శ్రీ జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నో వాగ్దానాలు చేసారు॥

వారు ప్రతిజిల్లాకూ వెళ్లారు॥ జిల్లాలకు ముందుగా తమ కార్యదర్శిని 6.00 పంపించారు॥ ప్రజల సమస్యలను గురించి తెలుసుకొంటామని చెప్పారు॥ సా॥ అప్లికేషన్స్ స్వీకరించారు, ఉపన్యాసాలు, వాగ్దానాలు చేశారు॥ కాని క్రియ శూన్యం అని చెప్పక తప్పదు॥ నేను రెండు జిల్లాలో వీరి మాటలు విన్నాను॥ మా జిల్లాలో రెండు రోజులు స్వయంగా వారితో ఉండి చూశాను॥ మాటలకు, చేతలకు పొంతన కనబడడంలేదు॥ వారిది పనిచేసే ప్రభుత్వం అని అన్నారు॥ ఇంతకంటే ఎక్కువ ఏమి చెప్పాలో అర్థం కావడంలేదు॥ నేను బడ్జెట్ లోతుల్లోకి పోయే ముందు ఒక విషయం మనవిచేస్తాను॥ మాటలు చెప్పడంలో కూడా నిర్దుష్టంగా ఫలానా పని చేస్తాము, ఫలానా పని చేయలేదు, లేదా చేయడానికి ప్రయత్నం చేస్తాము అని మాటలు చెప్పవచ్చు॥ మాటలకు చేతలకు పొంతన కుదరకపోతే ఈ ప్రజలకు ఈ ప్రభుత్వంపైన ఎటువంటి అభిప్రాయం కలుగుతుందో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారికి వారి సోదరులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను॥ వీరు అధికారంలోకి వచ్చిన తరువాత చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో కానివ్వండి, జనార్ధనరెడ్డి ప్రభుత్వంలో కానివ్వండి అన్నీ అవకాశాలు సక్రమంగా ఉన్నాయి॥ కరువు కాటకాలు లేవు, వర్షపాతం ఏవరేజ్ కంటే ఎక్కువ ఉంది॥ ఏమి దురదృష్టమోగాని ఉత్పత్తి మాత్రం తగ్గింది॥ తగ్గింది అంటే గత సంవత్సరం ఎంత ఉత్పత్తి వచ్చిందో అంత కంటే కేవలం ఒక శాతం పెరిగింది॥ ఒక శాతం పెరుగుదల, పెరుగుదల క్రిందికి రాదు॥ ఈనాడు పాపులేషన్ 2.2 శాతం చొప్పున పెరుగుతోంది॥ దాన్ని దృష్టిలో ఉంచుకుంటే మీ ప్రొడక్షన్ ఏ రేంజ్‌లో పెరుగుతే పెరిగినట్లు భావించాలో ఒక్కసారి ఆలోచించండి॥ ముఖ్యమంత్రిగారి బడ్జెట్ స్పీచ్‌లో కానివ్వండి, గవర్నర్‌గారి అడ్రెస్‌లో కానివ్వండి ఆహారధాన్యాల

ఉత్పత్తి 1·29 లక్షల టన్నుల నుండి 1·30 లక్షల టన్నులకు పెరిగినట్లు చెప్పారు· అది ఎంత పర్సెంట్ అభ్యక్ష· ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను· మన రాష్ట్రంలో 55 లక్షల ఎకరాల ఏరియా సాగుబడి క్రింద వస్తే, ఈసారి అన్ని అవకాశాలు సక్రమంగా ఉండి, ప్రకృతి సహకరించినప్పటికి 51 లక్షల ఎకరాల భూమి మాత్రమే సేద్యం క్రిందకు వచ్చిందంటే ఏవిధంగా అభివృద్ధి చేశారో ఒక్కసారి ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను· ఆయిల్ సీడ్స్ విషయం మనవిచేస్తాను· ఆయిల్ సీడ్స్ 16·08 లక్షల టన్నుల నుండి 16·22 లక్షల టన్నులకు పెరిగినట్లు చెప్పారు· ఎంత పర్సెంటేజ్ అభివృద్ధి జరిగినట్లు? ఒక్కసారి ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను· 1987-88 సంవత్సరంలో 20 లక్షల టన్నులు టార్గెట్ పెడితే 18 లక్షల టన్నులు మనం పండించగలిగాము· ఇప్పుడు 16·22 లక్షల టన్నులు పండించాము అంటే ఇది అభివృద్ధి సాధించినట్లా? దీన్ని గర్వకారణంగా చెప్పడానికి అవకాశం ఉందా అనేది ఒకసారి ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను· పల్సెస్ పరిస్థితి ఏమిటి? దినదినానికి డిక్లేజ్ కనపడుతున్నది·

ఇండస్ట్రియలైజేషన్ విషయంలో 30 శాతం యింప్రూవ్‌మెంట్ సాధించామని అన్నారు· దానికి కారణాలు చెబుతూ పవర్ సప్లయి సక్రమంగా ఉంది కనుక చేయగలిగామని అన్నారు· నేను దీన్ని డిస్‌ప్యూట్ చేయదలచుకున్నాను· ఆల్ ఇండియా లెవెల్‌లో ఎంత పెరిగింది? మీ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఎంత పెరిగింది? కంజూమర్ ప్రైస్ యిండెక్స్ ఎంత పెరిగింది అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది· ఆల్ ఇండియా ఎకనమిక్ సర్వే రిపోర్టు, మీ రిపోర్టు సరిచూసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను· గ్యాస్ నేషనల్ యిన్‌కంను దృష్టిలో ఉంచుకున్నప్పుడు, ఆల్ ఇండియా లెవెల్‌లో గ్యాస్ నేషనల్ యిన్‌కంలో వ్యవసాయ రంగంద్వారా 33 శాతం సమకూరుతూ ఉంటే, మన రాష్ట్రంలో రాష్ట్ర ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 40·5 శాతం ఉంది· ఇది కూడా తగ్గుతూ వస్తోంది· దీనికి కారణం ఏమిటి? వెస్ట్ గోదావరి జిల్లాలో టుంగ్రో వైరస్‌వస్తే దాన్ని అరికట్టడానికి రీసెర్చ్ చేయడం గాని, అందుకు సరియగు చర్యలు కానీలేవు· ప్రభుత్వం పని చేయడం లేదా? పనిచేసే ప్రభుత్వంలో యిలా ఎందుకు జరుగుతోంది? వరుసగా రెండవ సంవత్సరం ఎందుకు ఎఫెక్ట్ అయింది? అన్ని వనరులు, అవకాశాలు ఉండి ఉత్పత్తి ఎందుకు తగ్గిందనేది పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరంలేదా? మన రాష్ట్రంలో ముఖ్యమైన రైస్ ప్రొడక్షన్

విషయంలో మనం ఏ స్టేజ్‌లో ఉన్నామో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను· ఖరీఫ్ సీజన్‌లో మన రాష్ట్రంలో 55 లక్షల టన్నుల వరిధాన్యం పండుతుందనేది కాకుండా ఆల్ ఇండియా లెవెల్‌లో ఏవరేజ్ ఎంత, మన ఏవరేజ్ ఎంత అనేది పోల్చి చూడవలసిన అవసరం ఉంది· ర్నెస్ గ్రోయింగ్ స్టేట్, అన్నపూర్ణ అని పేరు ఉన్న మన రాష్ట్రం పరిస్థితి ఆలోచించుకోవలసిందిగా మనవిచేస్తున్నాను· ఇతర దేశాలతో, లీస్ట్ డెవలప్డ్ కంట్రీ అయిన చైనాతో పోల్చిచూసినా మన ప్రొడక్షన్ ఎంత తక్కువగా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవలసిందిగా మనవిచేస్తున్నాను· పర్ క్యాపిటా యిన్‌కం పెరిగిందని మనవారు సంతృప్తిపడుతున్నారు· ఇదివరకు 3,211 ఉంటే యిప్పుడు రూ· 3,364కు యింక్రీజ్ అయింది అంటే 4·8 పర్సెంట్ పెరిగిందని సంతృప్తిపడుతున్నారు· కానీ యిన్‌ఫ్లేషన్ రేటు 12·8 శాతానికి పెరిగింది· ఏదో సాధించామంటూ ఈ అంకెల గారడీ ఎవరికి చెబుతున్నారు? ప్రజానీకాన్ని మీరు మోసంచేస్తున్నారు· వాస్తవ పరిస్థితులను ప్రజలకు ఎందుకు తెలియచెప్పరు అనేది మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను·,

ఎలక్ట్రిసిటీ విషయానికి వచ్చినప్పుడు 230 యూనిట్స్ చేశాము· డెవలప్డ్ కంట్రీస్‌తో కంపేర్ చేసుకుంటే మన స్థితి ఏవిధంగా ఉందో ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను· ఇలాంటి పరిస్థితుల్లో మనం ముందుకు పురోగమించాలంటే ప్లానింగ్ అవసరం· ప్లానింగ్‌లో విప్లవాత్మక మైన మార్పులు అవసరం· రాజకీయాలకు తావులేకుండా ప్రయారిటీస్‌ను పిక్స్‌చేసుకొని అట్టడుగున ఉండే గ్రామీణ ప్రజలకు న్యాయం జరగడానికి, గ్రామీణ వ్యవస్థకు ఎక్కువ వనరులు కల్పించే ప్లానింగ్ అవసరమని మనవిచేస్తున్నాను· ఆ విషయం ఆలోచించండి మీరు· కేవలం కొంత మందిని బుజ్జగించడానికి, కొన్ని సెక్టర్స్‌ను బుజ్జగించడానికి ఉన్న వనరులను పెంచినట్లు చూపడానికి ఏదో చేస్తున్నారు· 1991-92 సంవత్సరానికి ప్లాన్ అవుట్‌లే రూ· 1410 కోట్లు, అయితే ముఖ్యమంత్రిగారు రూ· 1716 కోట్లుగా పెంచుకున్నారు· ఆ గ్యాప్‌ను ఎలా ఫిలప్‌చేస్తారు? ఆయన పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్‌లో వారు అంకెలు సరిగా చూపకపోయినా, రూ· 233 కోట్లలోటు బడ్జెట్ అని చెప్పినా ఆ లోటు రూ· 450 కోట్లకు పెరిగిపోతుంది అధ్యక్షా· కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ప్రయారిటీస్‌ని ఫిక్స్‌చేయకుండా, ఏదో చేస్తామని చెబుతున్నారు అధ్యక్షా· ఈ సందర్భంగా రెండు విషయాలను మనవిచేస్తాను· వారు చెప్పిన దానిలో

రూ॰ 55 కోట్లు ఎక్సయిజ్ నుండి తీసుకొని గ్యాప్ ఫిలప్ చేస్తామని చెప్పారు॰ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలను యూనిట్‌గా తీసుకొని యిచ్చే పరిస్థితిలో ఎక్సయిజ్ నుండి ఆదాయం వచ్చేది. మీరు కొంతమందికి లబ్ధి చేయాలని, ఆ ఉద్దేశంతో, యిన్డైరెక్టుగా మీ పార్టీలోని గొప్ప గొప్ప నాయకుల లబ్ధికోసం, వారి సహాయం కోసం వాటిని క్లబ్‌చేసి మండల్స్, జిల్లాలుచేశారు॰ అటువంటి పరిస్థితుల్లో యిన్‌కం తగ్గిపోయింది॰ అధ్యక్షా, ఒక ఉదాహరణ చెబుతున్నాను॰ మా జిల్లాలో కోదాడ, విర్యాలగూడా ప్రాంతంలో అక్షన్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన బడా నాయకులు తీసుకున్నారు॰ ఫస్ట్ నెల రెంటల్ తప్ప 3 నెలల రెంటల్ కట్టలేదు॰ ఈ ప్రభుత్వానికి వసూలుచేసే దమ్ములేదు॰ కాకపోతే రీ ఆక్షన్‌కు వచ్చింది॰ వసూలుచేసే దమ్ము ఉంటే ఆరునెలలు ఎందుకు వసూలు చేయలేదని అడుగుతున్నాను॰ ఎందుకు వసూలు చేయలేదో చెప్పవలసిందిగా మనవిచేస్తున్నాను॰

(ఇంటరప్షన్)

ఒక యూనిట్‌లో రెండు కోట్ల రూపాయల బకాయిపడితే కట్టలేని పరిస్థితి ఉంటే రీ ఆక్షన్‌కు వచ్చింది అధ్యక్షా॰ నాలుగు కోట్ల రూపాయలు ఆ
6.10 ఏరియాలో ఆ తాలుకాకు తగ్గింది అంటే 715 కోట్ల రూపాయల వరకు
సా" ఎక్సైజు ఆదాయం ఏవిధముగా మాపించగలుగుతారు అని అడుగుతున్నాను॰ దీనిని ఏ విధముగా మేక్‌అప్ చేస్తారు? మీరు ఏ విధముగా అదనంగా మేక్ అప్ చేస్తారని అడుగుతున్నాను॰ వారి మాటలు నీటిమూటలే కదా? యిది మోసపు ప్రచారం కాదా? మెస్మరిజం చేయాలని ఆలోచన కాదా? రియాలిటీ ఎందుకు అర్థము చేసుకోవడంలేదు అని అడుగుతున్నాను॰ కాంగ్రెసు నాయకులు తీసుకున్న వాటి విషయంలో ఎంత వసూలు చేశారనేది తెలియ చేయాలని కోరుతున్నాను॰ ఏ జిల్లాలలో రీఆక్షను వగ్నైరా విషయాలు చెప్ప వలసిందిగా కోరుతున్నాను॰ ఎలక్ట్రిసిటీ టారిఫ్ రేట్సు పెంచి 250 కోట్ల రూపాయలు పెంచుతామన్నారు॰ బస్సు ఫేర్సు పెంచడం ద్వారా 145 కోట్ల రూపాయలు పెంచుతామని అన్నారు॰ ఏ విధంగా పెంచుతారో నాకు అర్థము కావడంలేదు॰ మీరు ఇండైరక్టుగా ప్రజల మీద భారము మోపుతున్నారు॰ పన్నులు వేయకుండా మీరు ఏ విధంగా పెంచగలుగుతారు అని అడుగు తున్నాను॰ మీరు చివరకు అట్టడుగున ఉన్న పేద ప్రజానీకము మీద

పన్నులు వేయదలచుకున్నారు॥ కాని మీరు ఏ విధముగా చేయబోతున్నారో చెప్పలేకపోతున్నారు॥ ప్రజల వలన మీరు ఎన్నుకోబడి ఆ ప్రజలనే మీరు మోసము చేస్తున్నట్లుకాదా? మీరు ఎట్లాగు మోబిల్నెజు చేస్తున్నారో చెప్పాలి॥ కాని ఏమీ చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు॥ మీరు ఎలొకేషను విషయం చూసినట్లయితే ఎగ్రికల్చరు అండ్ ఎల్లైడ్ సబ్జక్టుస్ గురించి 155 కోట్ల రూపాయలు చూపించారు॥ ఎగ్రికల్చరు మీద ఇన్‌కం ఎంత? ఎగ్రికల్చరుకు మీరు యిచ్చేది ఎంత? ఇరిగేషను మీద చాలా ప్రామిసెస్ చేశారు॥ ముఖ్యమంత్రిగారు యిక్కడే ఉన్నారు కాబట్టి ఇరిగేషను మీద ఎంత పెంచుతున్నారు అనే విషయం చెప్పాలి॥ ముఖ్యమంత్రిగారు నల్లగొండ జిల్లాకు వచ్చినప్పుడు శ్రీశైలం ఎడమకాలువకు గత సంవత్సరము 10 కోట్ల రూపాయలు యిచ్చారు॥ వచ్చే సంవత్సరము యింకా ఎక్కువ యిచ్చి టన్నల్ ద్వారా చేయించుతాను అని చెప్పారు॥ కాని బడ్జెట్‌లోచూస్తే దాని గురించి ఎంత కేటాయించారు? మీరు కేటాయించినది ఎంత? నల్గొండ జిల్లా ప్రజలను మోసము చేసినట్లు కాదా? మూడు లక్షల ఎకరాలకు నీరుయిచ్చే అవసరం ఉంది॥ గవర్నరుగారి స్పీచ్‌లో, బడ్జెట్ స్పీచ్‌లోగాని దీని గురించి ఒక వర్డుకూడా లేదే॥ మీరు నల్లగొండ జిల్లా ప్రజలను కించపరిచినట్లు కాదా? టన్నల్ ద్వారా.....

శ్రీ యం॥ నరసింహాలు:– మీ ప్రభుత్వము 100 కోట్ల రూపాయలు అని ప్రకటించారు॥ నల్లగొండ ప్రజల గురించి మీ ప్రభుత్వము ఏమ్మైనా చేసిందా?

శ్రీ యం॥ రఘుమారెడ్డి:– రాజకీయ విలువలు కాపాడుకునే శక్తి రాజకీయంగా, నైతికంగా నర్సింహాలుగారికి ఉందా అని అడుగుతున్నాను॥ తెలుగుదేశం ప్రభుత్వములో ఉండి మీరు ఏమి చేశారు? మీరు మంత్రిగా చేశారు కదా॥

శ్రీ యం॥ నర్సింహాలు:– అదే చెబుతున్నాను॥ ఆ సంగతి కూడా చెబితే బాగుంటుంది॥ జిల్లా ప్రజలకు తెలుస్తుంది॥ నల్లగొండ జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆ విషయాలన్నీ చెబితే బాగుంటుంది॥

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– నర్సింహాలుగారూ మీరు కూర్చోండి॥ ముఖ్యమంత్రిగారు వారి రిప్లయిలో చెబుతారు॥

శ్రీ యం॥ రఘుమారెడ్డి:- 100 కోట్ల రూపాయలు మాట వాస్తవమే.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు వారి రిప్లయిలో చెబుతారు.....

శ్రీ యం॥ నర్సింహులు:- నేను ఆ జిల్లావాడిగా మాట్లాడుతున్నాను. జిల్లా ప్రజలు గురించి చెబుతున్నాను.

శ్రీ యన్॥ రఘువీరారెడ్డి:- ప్రచారం కోసము పత్రికలలో వచ్చే దాని కోసము వారు చెబుతున్నారు.

Mr. Deputy Speaker:- They are entitled to criticise. The Hon. Chief Minister is there to reply properly and fittingly.

శ్రీ యం॥ రఘుమారెడ్డి:- ముఖ్యమంత్రిగారు గట్టి సమర్థులు నర్సింహులుగారి యొక్క సపోర్టు, రఘువీరారెడ్డిగారి యొక్క సపోర్టు అక్కరలేదు. నేను చెప్పినది వాస్తవం కాదా అవునా అనేది. వారు చేసిన ప్రామిసెస్ గురించి చెబుతారు. ముఖ్యమంత్రిగారు నల్లగొండ జిల్లాకు వచ్చినప్పుడు జరిగిన వాస్తవాలు గురించి చెబుతారు. నర్సింహులుగారు....

శ్రీ యం॥ నర్సింహులు:- మాజీ యం॥పి॥ గారు నల్లగొండ జిల్లా ప్రజలకు అప్పుడు యిప్పుడు ఎప్పుడు అన్యాయం జరిగింది. 100 కోట్ల రూపాయలు ఏమైనదో దాని గురించి అడుగుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను పర్మిట్ చేయడంలేదు, మీరు కూర్చోండి.

శ్రీ యన్॥ రఘువీరారెడ్డి:- వారు ఓట్ల కోసము చెబుతున్నారు.

శ్రీ యం॥ రఘుమారెడ్డి:- 100 కోట్ల గురించి చెప్పక తప్పదు వారు అడిగారు కాబట్టి. అప్పటికి కేంద్రములో కాంగ్రెసు ప్రభుత్వము పని చేసినది. యితర స్టేట్స్ నుండి ఫారన్ ఎక్స్‌చేంజ్ విషయంలో కావలసిన మెషిన్స్ తెప్పించుకునే విషయంలో ఆ ప్రభుత్వము పర్మిషను యివ్వకపోవడం

వలన ఖర్చుపెట్టలేని పరిస్థితి ఏర్పడింది· ఆ ప్రభుత్వానికి ఈ డబ్బును సక్రమంగా వినియోగించాలనే ఉద్దేశ్యం ఉంది·

(ఇంటర్వన్స్)

Mr. Deputy Speaker:- I request you to maintain order. You cannot intervene like this in the middle. The Hon'ble Chief Minister can give a fitting reply. You need not bother. You have no right to reply.

శ్రీ యం· రఘుమారెడ్డి:- I am not yielding. 1991-92 వరకు నల్లగొండ జిల్లాలో 50 వేల ఎకరాలకు నీరు అందిస్తామని – లిఫ్ట్ ఇరిగేషను ద్వారా నీళ్లు యిస్తామని చెప్పారు· నల్లగొండ జిల్లాకు నీళ్లు యిస్తామన్నారు· టన్నల్ ద్వారా యిస్తామన్నారు· టన్నల్ ద్వారా నీరు యిచ్చే దానికి నేను కూడా తాత్కాలికంగా వ్యతిరేకమైనా – నల్లగొండ జిల్లాకు నీరు ఎప్పుడు యిస్తారు? ఎన్ని సంవత్సరాలలో నల్లగొండ జిల్లా ప్రజలకు నీళ్లు యిస్తారో ముఖ్యమంత్రిగారు చెబుతారా? వేదికలమీద చెప్పడం కాదు· ఈ హౌస్‌ద్వారా నల్లగొండ ప్రజలకు నీళ్లు ఎప్పుడు యిస్తారనేది ముఖ్యమంత్రిగారు చెప్పవలసినదిగా కోరుతున్నాను· గాలేరు-నగరి విషయంలో కడపకు పోయినప్పుడు 50 కోట్ల రూపాయలు యిస్తామన్నారు· 10 కోట్ల రూపాయలు చేశారు· ఎందుకు ఈ ప్రకటన చేశారు? హంద్రి గురించి ఎంత ఖర్చు పెడుతారనేది చెప్పడం లేదు· పోచంపాడు ప్రాజెక్టు కెనాల్ విషయంలో – ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆమె జనగాం వచ్చినప్పుడు జనగాం, ఆలేరు, రామన్నపేటలకు నీళ్లు యిస్తామని చెప్పినారు· ఇరిగేషను విషయం వచ్చినప్పుడే అనేక చెరువులకు గండ్లు పడినవి· గత సెప్టెంబరు నుంచి సుమారు ఒకటిన్నర సంవత్సర కాలం దాటినా గండ్లు మూతపడలేదు· నల్లగొండ జిల్లాలో అన్ని చెరువులు, డ్రైనేజ్‌లు, కాలువలు పరిస్థితి అట్లాగే ఉంది· ఎందుకు వాటిని యిప్పటి వరకు బాగుచేయలేదు· స్కామ్‌ను వచ్చినప్పుడు అవకతవకలు జరిగినవి· పోలీసు ఫైరింగ్సు జరిగినవి· తాత్కాలికంగా బియ్యము యిచ్చినారు· మీ కాంగ్రెసు నాయకులకే కాంట్రాక్టు యిచ్చినారని వదంతి ఉంది· ఈ రోజున 304 క్రింద జరిగిన చర్చ – బెండర్సు విషయంలో 40 పర్సంటు నుంచి 100 పర్సంటు వరకు ఎక్సెస్ యిచ్చినట్లుగా ఉంది· 20 పర్సంటు

లోయస్ట్ ఉంటే 40 నుంచి 100 వర్సంటువరకు ఎందుకు యిచ్చినట్లు? యిటువంటివి చాలా విషయాలు ఉన్నాయి. వీటన్నింటికి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎవరు ఇన్‌వాల్వ్ అయినారనే విషయం వారు చెప్పాలి. అయిదు గురికే ఎందుకు యిచ్చారు. ఏడుగురిలో యిద్దరిని ఎందుకు వదిలివేశారు? దీని వెనుక ఎవరు ఉన్నారు? దీన్ని వెనుక ఎవరి హస్తము ఉంది. ప్రజా ధనము 90 కోట్ల రూపాయలు వరకు ఎందుకు చేశారు? దీని గురించి 6.20 వివరాలు చెప్పవలసినదిగా కోరుతున్నాను. అగ్రికల్చర్ గురించి చాలా తక్కువ సా" చేశారు. నేను ఇదివరకే చెప్పాను. అగ్రికల్చర్ కనెక్షన్స్ గురించి ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. 27 వేల కనెక్షన్స్ ఇచ్చారు. లక్ష కనెక్షన్స్ ఇస్తామని అన్నారు. 75 లేక 85 వేలయినా కనెక్షన్స్ ఇస్తారని అనుకొన్నాము. ఆ లక్ష కనెక్షన్స్ మార్చిలోపల ప్రకటిస్తామని ఈ సభలో ఇప్పుడే ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఇప్పటికి 5 రోజులు అయిపోయింది వారు చెప్పి. ఇంతవరకు ఎన్ని కనెక్షన్స్ ఇచ్చారు? 31-3-91 లోపల ఎన్ని కనెక్షన్స్ ఇస్తారూ ఇది చెప్పవలసి ఉంది.

వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రాము గురించి చాలా బ్రహ్మాండంగా చేశామని అన్నారు. మొత్తం చేస్తామని అన్నారు మూడు జీ.ఒ.లు ఇచ్చారు. ఆ మూడు, మూడు విధాలుగా ఉన్నాయి. ఒక ఇల్లు కట్టించలేదు. వేదల అభ్యున్నతికి అన్నీ చేస్తాముగానీ, ఉండడానికి ఇల్లు ఉందకుడదు, తినడానికి తిండి ఉందకుడదు అనే ఉద్దేశమే ఈ రెండు ప్రోగ్రాములు తప్ప మరొకటి లేదు. అన్నీ చేస్తామనే కార్యక్రమంలో ఏమి చేస్తారు?

ముఖ్యమంత్రిగారు 20 లక్షల రేషన్ కార్డులను ఇస్తామని అన్నారు. బడ్జెటులో 415 కోట్లు ఎలొకేట్ చేశారు. ఇదివరకు 90 లక్షల కార్డులున్నాయి. ఇపుడు 20 లక్షలుచేస్తే ఎంత అవుతుంది? ఈ రోజున్న ధరల ప్రకారం ఎంత ఖర్చు అవుతుంది? ఏది? ఎక్కడ? ఎందుకు వూరికె 20 లక్షల కార్డులిస్తామని ఇక్కడ ప్రతిపాదిస్తే, – అసలు మొత్తం కార్డులను ఇచ్చారా? కొత్త కార్డులు ఇచ్చారా? కార్డులను ఇచ్చిన వారికి బియ్యం సక్రమంగా ఇస్తున్నారా? మీ బడ్జెటు ఎలొకేషన్ ఏమిటి? 20 లక్షల కార్డులను ఎప్పుడు ఇస్తారు? 150 కోట్ల రూపాయలు అదనంగా అవుతూ ఉంది. తాత్కాలిక అంచనా ప్రకారం 558 కోట్లు అయితే ఇపుడు 415 కోట్లు

మాత్రమే ఉంది. అది సరిపోదే. కొత్త కార్డులకు ఎక్కడ నుండి తెస్తారు? ఎందుకు ప్రజలను మోసము చేశారు? ఎందుకు ఎలెక్షన్ ముందు యూజ్ చేశారు? 20 లక్షల కార్డులను కలిపితే మొత్తం కార్డులు ఎన్ని? ఎన్ని తగ్గించారు? అసలు 25 కె॥జి॥లుగాని, 20 కె॥జి॥లుగాని బియ్యం ఇస్తున్నారా? లేక అక్షింతలు పెడుతున్నారా? ఈ విషయం గురించి చెప్పాలి?

బ్యాన్ ఎత్తివేశామని అన్నారు. దేనిమీద ఎత్తివేశారు? రాష్ట్రములో ఉన్న కరప్షన్ మీద బ్యాన్ తీసివేసినట్లుగా ఉంది. ఒక్క హౌస్ స్నెట్‌మీద బ్యాన్ ఎత్తివేయలేదు. ఒక్క హౌస్ స్నెట్ ఇచ్చారా? 16 నెలల పరిపాలనలో ఒకరికయినా హౌస్ స్నెట్ ఇచ్చారా? బ్యాన్ ఎత్తివేశామని టి॥వి॥లో ఎడ్వర్‌టైజ్‌మెంట్‌కొరకు కోట్లాది రూపాయలు దుర్వినియోగము చేస్తున్నారు. ఎప్పుడో తెలుగు సంవత్సరం ఉంటే, రామారావుగారు ఏదో చేశారని – రోజూ పేపరు తోస్తేచాలు ఫోటోలు, ఎవరెవరివో అడ్వర్‌టైజ్‌మెంట్స్, అర్భాటాలైన వారిని, అనర్భాలను ఫోటోలు తీసివేస్తున్నారు. కొందరివి ఎంక్వయిరీచేస్తే, ఆ పర్సన్స్ లేరని తెలిసింది. అలాంటి పేర్లులేవని చెప్పారు. ఆ పేర్లను ఇపుడు చెప్పదలచుకోలేదు. అలాంటి పేరూ వాటిని, వేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగము చేస్తున్నారు.

వృద్ధాప్యపు పెన్షన్ గురించి చెబుతాను; ఇది ఏమ్మెంది? వితంతు పెన్షన్ ఏమ్మెంది? ....

(ఇంటరప్షన్స్)

మేము రిక్యూట్ చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగారిని డైరెక్ట్ క్వశ్చన్ అడుగుతున్నాను. మీరు ప్రభుత్వాన్ని చేపట్టినప్పటి నుండి అంటే డిసెంబరు 1989 నాటికి ప్రభుత్వ ఖాళీలు ఎన్ని? మీరు భర్తీచేసినవి ఎన్ని? వివిధ డిపార్టుమెంట్సులో ఈరోజుకున్న ఖాళీలు ఎన్ని? పోలీసు కానిస్టేబుల్స్ విషయంలో మేము అన్ని తయారుచేస్తే, జస్ట్ ఎలక్షన్ ముందు, ఇది అంతా మా ఘనత అని తీసుకుంటే సరిపోదు. మిగతా రిక్యూట్‌మెంట్ సంగతి చెప్పాలి? ఇందులో కొందరు ఎవరి ప్రాపకం పొందాలని ప్రయత్నము చేస్తున్నారో గానే – ఎం॥పి గా నిలబడ్డా, ఎం॥ఎల్॥ఏ॥గా నిలబడ్డా, టి॥డి॥పి॥ టికెట్ మీదనే నిలబడతాను. నేను ఎవరి ప్రాపకం పొందడంలేదు.

మా నాయకుడి ప్రాపకం ఉంటే చాలు. కోపరేటివ్‌లో ఎన్ని లోన్సు చేశారు? రాష్ట్రప్రభుత్వము ఎంత డబ్బు ఇచ్చింది? కేంద్రము యిచ్చినటువంటి డబ్బులను మీరు ఎందుకు ఇవ్వలేదు? గుంటూరు జిల్లాలో రైతులు ధర్నా చేశారు. తమరు ఆ జిల్లావారు. కమ్మర్షియల్ బ్యాంకులు ఇచ్చిన దాన్ని ఆయా మండలాలకు ఇవ్వకుండా, అక్కడ డ్రివుట్ లేదని, ఏదో కలెక్టరు వ్యాశారని ఆ మీమాంషపెట్టి, రైతులను ఇబ్బందులకు గురిచేయడం మంచి పద్ధతికాదు, 326 కోట్ల రూపాయలు మొత్తం కోపరేటివ్ లోన్సు క్రింద ఇస్తే, అందులో అసలు ఎంత ఎమౌంటు లోన్సు క్రింద డిస్ట్రిబ్యూట్ చేశారు? మీ షేర్ ఎంత? ఎంత ఖర్చు అయింది? ఇంకా ఎంత ఇవ్వాలి? దీనికి బాధ్యులెవరు? వివరాలు కావలెను.

ఎడ్యుకేషన్‌లో ఎన్ని కాలేజీలను ప్రభుత్వపరంగా ఇచ్చారు? ఎన్ని కొత్త స్కూల్సు కట్టించారు? కాలేజీలన్నింటిలో ఎన్ని డిగ్రీ కాలేజీలున్నాయి? మండలానికొక డిగ్రీ కాలేజీ అని చెప్పి, గత ప్రభుత్వము యొక్క నియమం ఉంది. దాన్ని చేపట్టుతున్నారా? ముఖ్యమంత్రిగారు వాటిని ప్రయివేటుపరం చేశారు. ఎవరి కొరకు? ఆర్థికంగా సోమత ఉండే వారికి. రాష్ట్రములో ప్రయివేటు స్కూళ్లకుపోయే స్థాయికి ఎదిగినవారు ఎందరున్నారు? తెలంగాణా, రాయలసీమలో అట్టడుగునున్నవారు 40 శాతం పావర్టీలైనుకు దిగువనే ఉన్నారు. వీళ్లందరూ ప్రయివేటు స్కూళ్లకు పోగలరా? అలాంటి వాళ్లు లా కాలేజీలకుగాని, మెడికల్ కాలేజీలకు గాని లేదా ఇంజనీరింగ్ కాలేజీలకుగాని పోగలిగే సోమత ఉండదు. అవి వారికందుబాటులో ఉండవు. కాబట్టి ఎవరిని దృష్టిలో పెట్టుకొని ఇస్తున్నారు? ఏ కన్సడేరేషన్ ప్రకారం ఎవరి ప్రాపకం కోసము ఇస్తున్నారు? హైదరాబాదులో గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీలుంటే, తెలంగాణా ప్రజలకు లాభదాయకంగా లేదు. ఇది కాస్మాపాలిటన్ సిటీ. ఎందుకు ఈ ప్రాంత ప్రజలను ఆదుకోలేదు? సిక్స్ పాయింటు ఫార్ములా ప్రకారం రాయలసీమకు అన్యాయం జరుగుచున్నది, అది సక్రమంగా అమలు జరగలేదని వారు అంటున్నారు. వారికి మీరు న్యాయం చేస్తున్నారా? దీన్ని గురించి మీరు ఎందుకు ఆలోచన చేయరు? హైదరాబాదులో ఉన్న కాలేజీలలో తెలంగాణా వారు ఎంత మంది ఉన్నారు? తెలంగాణా ప్రాంతములో జిల్లా హెడ్‌క్వార్టరుకు ఇస్తామన్న మాట ఏమైంది? నాగార్జునసాగరులో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు పెడతామని

అన్నారు. మహబూబ్‌నగరులో మెడికల్ కాలేజి అన్నారు. తెలంగాణాలో ఉండే కాలేజీలకు, విద్యాసంస్థలకు ఈ ప్రభుత్వము డబ్బు ఇచ్చి ఎందుకు బలపరచదు? ప్రభుత్వము హ్యాదరాబాదు చుట్టుపక్కల ఎంతో మందికి కాలేజీలకుగాని, స్కూళ్లకుగాని పర్మిషన్ ఇచ్చివుండవమ్మ. వాటిని దృష్టిలో పెట్టుకొని చాలా ఇచ్చామని అంటే ఎట్లా? దీనిలో మీకు ఏ కన్సిడరేషన్ ఉందో మాకు తెలియదు.

(బెల్)

ఇక బదిలీలు. ఇవి ఇష్టము వచ్చినట్లు 2-3 రోజులకొకసారి బదిలీలు చేస్తున్నారు. వెళ్లి జాయిన్ అయిన కొద్దిరోజులకే తిరిగి బదిలీ చేయడం జరుగుచున్నది. రామచంద్రారెడ్డిగారికి బాగా తెలుసు. నిజాం గవర్నరుగా ఉన్నప్పుడు, గుర్రాన్ని వెనక్కి ఎందుకు నడిపిస్తున్నారని అన్నాడట ఒకరు. ఇల్లు చేరే ముందు, తిరిగి బదిలీ ఆర్డరు వస్తుందేమోననే ఉద్దేశంగా వెనక్కి చూస్తూ వెళ్లడం జరుగుతుందని అన్నారట. అందువల్ల ఇక్కడ కూడా బదిలీ ఆర్డర్సు ఆ విధంగా వస్తున్నాయి. నిన్ననే వెంకటేశ్వరరావుగారు చెప్పారు. ఖమ్మం జిల్లాలో కలెక్టరో లేక ఎస్.పి.నో బదిలీచేసి వారం రోజులయింది. అంతలోగా మరల బదిలీ అయిందట. అందువల్ల ఎవరు ఎప్పుడు బదిలీ అవుతారో ఎవరు ఎక్కడుంటారో తిరిగి తెలియని పరిస్థితి ఏర్పడింది. కొన్ని కొన్ని పబ్లిక్ అండర్‌టేకింగ్స్ ఉన్నాయి. అక్కడుండే ఎం.డి.లను వాళ్లు ఆ సబ్జెక్టు క్షుణ్ణంగా తెలుసుకునేలోగానే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. సబ్జెక్టును సంపూర్తిగా తెలుసుకున్నప్పుడే ఎవరయినా, ఎక్కడయినా ఆ సంస్థకు పూర్తి న్యాయంచేసే వీలు ఏర్పడుతుంది. ఒకాయనని వేస్తున్నారు 6.30
మూడురోజులకి ట్రాన్సఫర్ చేస్తున్నారు. ఆ సబ్జెక్టు ఏమిటో సా"
అర్థము చేసుకునేటప్పటికి మూడవ రోజు పోతున్నాడు. ఏ విధంగా ఆ పబ్లిక్ సెక్టారుకి న్యాయం చేస్తాడు అధ్యక్షా. ఇది మినిమమ్‌గా అయినా ఆలోచన చేయాలి కదా. ఇంకొక ఆఫీసరుని ట్రయినింగు కొరకు ఇతర రాష్ట్రాలకు పంపుతున్నాము. ఆయన ట్రయినింగుకు పోయింది ఒక డిపార్టుమెంటు అయితే ఆ ట్రయినింగు నుంచి వచ్చిన తరువాత ఆ డిపార్టుమెంటుకి సంబంధం లేనటువంటి, ట్రయినింగుకి సంబంధం లేనటువంటి పోస్టింగు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. వీటన్నిటిని కాదని ఎన్నికల ముందు ట్రాన్సఫరు చేయవద్దని ఎన్నికల కమీషను ఎన్నో సూచనలు

చేస్తుంది॥ మరి ఎంతమంది ఐ॥పి॥ఎస్॥ ఆఫీసర్లను ఎంత మంది ఐ॥ఎ॥ఎస్॥ ఆఫీసర్లను ట్రాన్సఫరు చేశారు? మీకు వంత పాడేవారిని మీరు చెబితే వినే వాళ్లని వేసుకుంటూ ట్రాన్సఫరుచేస్తూ, రూల్సు ప్రకారంగా పోయే వారిని, చెబితే వినని వారిని మార్చివేస్తూ మీరు ఏదో లబ్ధిపొందాలని ఏదో లాభాలు పొందాలని వచ్చే ఎన్నికలలో ఏవో అక్రమాలు చేయాలనే తలంపుతో ముందే ఇది మీరు చేస్తున్నటువంటి పరిస్థితి కాదా? అలాంటి పరిస్థితిని మీరు సహిస్తారా? అధ్యక్షా, ఎన్నో స్కాండల్సు ఉన్నాయి ప్రభుత్వంలో ఒకటొకటే వస్తున్నటువంటి పరిస్థితి॥ సింగూరుకి సంబంధించి అధ్యక్షా, రెవెన్యూ కమీషనర్‌యొక్క రిపోర్టును ఈ సభముందు ఉంచడానికి కూడ ధైర్యము లేనటువంటి ఈ ప్రభుత్వాన్ని ఏమి అనాలి? వాస్తవాలను బయటపెడితే శాసనసభలో మీ పార్టీకి చెందినవారు కోట్లాది రూపాయలు లక్షలాది రూపాయలు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసిందీ వివరాలు బయటకి వస్తాయని జంకుతున్నారా? ఈ రోజు ఈ ముఖ్యమంత్రిగారు ఎం॥ఎల్॥ఏ॥లకు భయపడుతున్నారా, ఎందుకు వాస్తవాలు బయటపెట్టడంలేదు? తప్పు ఏమిటి? ఎందుకు మీరు భయపడుతున్నారు? ఈ వాస్తవాలను ఎందుకు బయటపెట్టడంలేదు? దీంట్లో రిపోర్టు వివరాలు చాలా ఉన్నాయి, టైములేదు కాబట్టి చెప్పదలచుకోలేదు॥ మరి నిజంగానే నిజాయితీ ఉండి చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలు బయటికి రావాలని ఈ ప్రభుత్వానికి ఉంటే మీరు రేపు ఆ రిపోర్టును టేబులుమీద ఉంచవలసిందిగా మనవిచేస్తున్నాను॥ అధ్యక్షా, చాల విషయాలు చెప్పాము॥ కాని నేను వ్రాసుకున్న స్టేటిస్టిక్సు చెప్పలేదు టైములేదు కాబట్టి॥

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు ఎప్రోప్రియేషన్ బిల్లుమీద కూడ మళ్లీ అవకాశం ఉంది॥

శ్రీ ఎం॥ రఘుమారెడ్డి:- అధ్యక్షా, అనేకమైనటువంటి అక్రమాలకు అవినీతికి ఆలవాలమైనటువంటి ఈ ప్రభుత్వ పరిపాలనను ఈ దుష్టపరిపాలనను అంతమొందించడానికి సిద్ధముగా ఉన్నారని మనవిచేస్తున్నాను॥ శాంతిలేదు, భద్రతలేనటువంటి ఈ పరిస్థితిలో ఈ రాష్ట్రములో శాంతి భద్రతలు లోపించాయి॥ హైదరాబాదు నగరములో జరిగిన కమ్యూనల్ వైలెన్సు గురించి మనం చర్చించాము॥ అధ్యక్షా, ఇక్కడ జరిగినటువంటి

కమ్యూనల్ వైలెన్సుకి మీ డిపిడెంట్లే కారణమని చెప్పి – ఎన్ని ప్రాణాలను బలిగొన్నారు? మీకు ఒక భయము ఉంది అధ్యక్షా॥ మళ్లీ కాంగ్రెస్‌లో డిసిడెన్సు వస్తుంది ఈ డిసిడెన్సు వస్తే ఎంత మంది ప్రాణాలు బలిగొంటారో అనే భయము మాకు ఉంది॥ ఈ ముఖ్యమంత్రిని దించడానికి ఎన్ని ప్రాణాలు బలి కావలసి వస్తుందో అలాంటి పరిస్థితిని మీరు ఏ విధంగా ఎదుర్కుంటారు?

(ఇంటరప్షన్సు)

గ్రామ గ్రామానికి బస్సు అన్నారు॥ రోడ్లు వేశాము అని చెప్పి వంద కోట్లు అదనంగా రోడ్లకు ఇస్తాము అన్నారు॥ ఎక్కడ ఉన్నాయి ఆ రోడ్లు అధ్యక్షా? మంచినీళ్లు లేనటువంటి పరిస్థితి ఉన్నది॥ We are already in March. ఇంతవరకు ఒక్క బోరు వేయలేదు, ఇంతవరకు ఒక డ్రింకింగు వాటరు కనెక్షన్ ఇవ్వలేదు॥ అందరికి మంచి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉంది॥

(ఇంటరప్షన్స్)

కాబట్టి ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం॥ రైతులను అనేక విధాల హింసిస్తున్న ప్రభుత్వం॥ హరిజనులను హింసిస్తున్నటువంటి ప్రభుత్వం॥ గ్రామ గ్రామాన రేపులు, రాజకీయ హత్యలు, మానభంగాలు అన్ని జరుగుతూ ఉంటే పట్టించుకోనటువంటి ప్రభుత్వం॥ అంత: కలహాలతో కుమ్మక్కుఅయి వారిని వారు కాపాడుకోలేక వారి రాజకీయాలను కాపాడుకోలేక కాబినెట్ ఎక్స్‌పాన్షన్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నటువంటి ఈ ప్రభుత్వం కార్పొరేషనులను నిలుపుకోలేనటువంటి ప్రభుత్వం అనేకమైన పోర్టుఫోలియోలను పంచుకోలేనటువంటి ప్రభుత్వం ఇది॥ అధ్యక్ష స్థానాన్ని కూడ భర్తీ చేయలేని స్థితిలో ఉంది॥ సమర్థులు లేక కాదు॥ చాల మంది సమర్థులు ఉన్నారు॥ కాని ఆ సమర్థులను గుర్తించే నాయకులు లేక స్పీకరు ఖాళీని కూడ భర్తీ చేయనటువంటి పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను॥ రాజకీయ విలువలను కాపాడుతూ పార్టీ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలకు సేవ చేయాలి అనే ఉద్దేశంగా ఐదు సంవత్సరాలు పరిపాలిస్తారు, ప్రజలకు న్యాయం చేస్తారు అని ప్రజలు నమ్మి మీకు ఓటు వేస్తే ఆ రోజు కులాన్ని రెచ్చకొట్టి, మతాన్ని రెచ్చగొట్టి ఇంకా ఏమో చేసి ధనాశ చూపి, డబ్బులు ఖర్చు పెట్టి రిగ్గింగు చేసి అధికారంలోనికి వచ్చిన మీరు ఇంత తొందరగా ఫెయిల్

ఫెయిల్ అవుతారని నేను అనుకోలేదు॥ ఈ రోజు గ్రామాలకు వెళ్ళ లేని పరిస్థితిలో ఉన్నటువంటి మీ ప్రభుత్వం ప్రజల ముందుకు వెళ్ళలేనటువంటి మీ ప్రభుత్వం నేతి నిజాయతిని కోల్పోయినటువంటి మీ ప్రభుత్వం కాంగ్రెస్‌లో అవినీతితో సిండిపోయిన ఈ ప్రభుత్వానికి ప్రజలు తొందరలో బుద్ధి చెబుతారు, ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమయినది॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బుద్ధి చెబుతారు అనే మాటకు బదులు పాఠము చెబుతారు అనండి॥

శ్రీ ఎం॥ రఘుమారెడ్డి:- ఈ బడ్జెట్‌ను ఈ వోట్ అన్ ఎక్కవుంటు అంటే టెంపరరీ బడ్జెట్‌ను ఈ టెంపరరీ ప్రభుత్వానికి దీనిని నేను వ్యతిరేకిస్తూ శలవు తీసుకుంటున్నాను॥

శ్రీ ఎన్॥ జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, తమరి అనుమతితో ఈ నెల 19వ తేదీనాడు ఈ గౌరవ సభలో ప్రవేశ పెట్టిన నా వోట్ అన్ ఎక్కవుంటు బడ్జెట్‌ను గురించి గౌరవ సభ్యులు ఈ సభలో మాట్లాడిన విషయాలు అన్ని నేను అర్థము చేసుకోగలిగాను, అంతేకాదు అధ్యక్షా, ఈ బడ్జెట్ మీద ప్రజాభిప్రాయం కూడ తమరు చూసే ఉంటారు పత్రికల ద్వారా॥ హిందూ పత్రిక A Bold Budge అని చెప్పి అభివర్ణిస్తూ ప్రశంసించింది॥ వివిధ పత్రికలు వివిధ మేధావులు ఉన్నంతలో ఈ బడ్జెట్ ఇంతకంటే మరోక విధంగా ఉండడానికి లేదని ప్రశంసించింది॥

(అధికార పక్షమువైపునుండి బల్లలు చరపులు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు .ఎప్రిషియేట్ చేసినా మెల్లుగా ఉండాలితప్ప ఊరికే సభని డిస్టర్బు చేసేటట్లుగా .ఉండకూడదు॥ రీసెంటు మెంటు తెలిపినా, ఎప్రిషియేట్ చేసినా in a mild way. అని కౌల్ అండ్ షెక్టర్‌లో అన్నారు॥ Kindly keep it in view.

శ్రీ ఎన్॥ జనార్ధనరెడ్డి:- మా నాయకురాలు ఇందిరాగాంధీ ఒక నాడు బడ్జెట్‌ను ప్రవేశ పెడుతూ తరువాత పత్రికల వారికి ఆమె చెప్పిన మాటలు

నేను గుర్తు చేస్తున్నాను. The Budget is aimed at the achievement, growth and social justice. We stick to it. అది మా సిద్ధాంతము. ఆ అమ్మ చెప్పిన మాట మా పార్టీ సిద్ధాంతము దాంట్లో కాంప్రమైజు కాలేదు. అయితే నా ఉపన్యాసములోనే చెప్పినాను. వెనుకటి ప్రభుత్వాల వల్ల కలిగిన బరువు బాధ్యతలు ఈ తరువాత ప్రభుత్వాలు భరించవలసి రావడం అనేది ప్రజాస్వామ్యంలో తప్పనిసరి. ఆ బాధ్యతలు ఆ బరువులు వలననే కొన్ని విషయాలలో మేము అనుకున్నంతగా చేయలేకపోయినా We have not compromised in doing social justice.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు మేము వెనుకకు పోవడానికి సిద్ధముగా లేము. దీనిని మీరు ఎన్నికల బడ్జెట్ అనండి మరి ఏమైనా అనండి మా బడ్జెట్ ఎప్పుడూ కూడ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఏ బడ్జెట్ అయినా ఇదే తీరులో ఉంది. గల సంవత్సరం బడ్జెట్ చూడండి.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారు మినిస్టరు చేశారు ఆ మినిమమ్ డీసెన్సీ తెలియకపోతే ఎట్లా? దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- 1990-91 బడ్జెట్‌లో 1991-1992 ఈ బడ్జెట్‌లో కూడ ఈ దృక్పథము ఉన్నది అని నేను చెబుతున్నాను; 90-91 లో It is a continuing process. ఏమైనా సంతర్పణలు చేయడము 6 40
సులభమే. కాని అభివృద్ధి సాధించడం కష్టము. While creating సా"
assets, we are also doing social justice. That is the aim. అంతెగాని ఇది ఆషామాషి పని కాదు. బరువుబాధ్యతలతో కూడుకున్నపని. అదే దృక్పథంతో చేసినది, ప్రజలకు న్యాయం జరగాలని మా కోరిక. ఈ సందర్భంలో న్యాయం అనేది ఇంకా జరగవలసిన ఏరియాలు ఉన్నాయి. దీనివల్ల సంతృప్తిపడి ఎన్నికలకు మీరు భయపడితే నేను మాత్రం భయపడ్డంలేదు.

శ్రీ ఎ॥ మాధవరెడ్డి:- అధ్యక్ష, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎప్పుడు నేర్చుకుంటారు మీరు డీసెన్సీని మీరు మాజీ మంత్రులు కూడా॥

శ్రీ ఎన్॥ జనార్ధనరెడ్డి:- మాకు కావలసింది ప్రజల యాక్సెప్టెన్స్॥ అదే దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాను॥ 1990-91లో ముద్దు కృష్ణమనాయుడుగారు మరి మాట్లాడుతూ మీరు ఖర్చు చేయలేరు యీ బడ్జెటును ఎలాటుమెంటు చేసినది అని అన్నారు॥ అది వాస్తవమే ఎందుకంటే వారికి అలవాటు ఉంది॥ పాపం గత ప్రభుత్వంలో ఉండి వారు ఖర్చు పెట్ట లేకపోయారు॥ కాని మా ప్రభుత్వంలో చూసినట్లయితే 1991 లో 1455 కోట్ల ప్రణాళికలో పెట్టగా 1550 కోట్ల రూపాయలు ఖర్చు చేయ బోతున్నాము॥ అదేవిధంగా 1984-85 లో శ్రీవారు సమర్పించిన బడ్జెటులో 998 కోట్ల కాగా 921 కోట్ల మాత్రమే ఖర్చు పెట్టారు॥ 1985-86 సంవత్సరంలో ....

(ఇంటరప్షన్స్)

నాయుడుగారు యిదివరకు మాట్లాడినప్పుడు నేను అడ్డుపడలేదు॥ ఆయన ఏవిధంగా మాట్లాడేది నాకు తెలుసు॥ నాకు కొత్తయేమీ కాదు॥ ఇప్పుడు కూడా అదేవిధంగా మాట్లాడితే ఎట్లాగు॥ ఇకపోతే 1985-86 సంవత్సరంలో 1044 కోట్ల బడ్జెటు ఎలొకేషన్ చేస్తే 931 కోట్ల ఖర్చు పెట్టారు॥ 1986-87 లో ...

(ఇంటరప్షన్స్)

అధ్యక్ష నేను వాస్తవమైన ఫిగర్స్ చెబుతున్నాను॥ 1986-87లో 1210 కోట్ల రూపాయలు ఎలొకేటు చేయగా 1227 కోట్ల ఖర్చు చేసారు॥ 1987-88 లో 1054 కోట్ల రూపాయలు ఎలకేషన్ చేయగా 1035 కోట్ల రూపాయలు ఖర్చు చేసారు॥ ఈ విధంగా ఖర్చు పెట్టడం అలవాటుపడిన వారికి సహజంగా అనుమానం రావడం సహజమే॥ ఇప్పుడు ముద్దు కృష్ణమనాయుడుగారికి యీ ఎలకేటు చేయబడిన మొత్తాలు ఖర్చు చేస్తారా అని అనుమానం పడడం సహజమే॥

నేను గాలి ముద్దు కృష్ణమనాయుడుగారికి చెప్పేది ఏమిటంటే నేను ఒక ఫారిన్ డెలిగేటును మూడడానికి వెడితే ఆయన అన్నది ఏమిటంటే "మీ నాయకుడు ఏడయా" అని అన్నాడు. కాబట్టి నేను యీ సభవారికి మనవి చేసేది ఏమిటంటే 1716 కోట్ల రూపాయలు ఎలొకేషన్ పెడితే ఇంకా అదనంగా మేము ఖర్చుపెడతాము కాని తగ్గిపోయె ప్రసక్తి లేదని మనవిచేస్తున్నాను. అందువల్ల వారికున్న అనవాయితీ ప్రకారం అనుమానాల నాయుడుగారికి అనుమానం రావడం సహజమే. ఇది ప్లాను గ్రోత్ అన్నారు. అధ్యక్షా 8వ పంచవర్ష ప్రణాళిక ఫైనల్ కాలేదు. మనం మన రాష్ట్రం నుంచి యీ ప్లానుకు 12,678 కోట్లు కావాలని ప్రపోజల్స్ పంపాము. అది ఫైనల్ కాలేదు. కాని నేను మనవిచేసేది ఏమిటంటే 10450 కోట్లు ఖర్చు పెట్టినాం లాస్ట్ యియర్ 1990-91. ఈ సంవత్సరం 1716 కోట్లు ఖర్చుపెట్టడానికి నిర్ణయించిన తరువాత At this rate we will achieve more than 1,200 .... ఈ విధంగా జరిగినప్పుడు నాయుడు గారికి ఎందుకు జ్ఞాపకం రాలేదో నాకు అర్థం కావడంలేదు. ఈ ప్లానులు పెర్సంటేజ్ ఇంక్రీజ్ 85 పెర్సంటు అని చెబుతారు. దానిని మేము కేపప్ చేస్తున్నాము. మేము లాస్ట్ యియర్ సబ్‌మిట్‌చేసిన 7వ ప్లాను 5200 కోట్ల రూపాయలు అయిత యిప్పుడు మనం వ్యవ్ చసినది 12,678 క్ష్ట్ల యావాయిలు. అంటే 80 శాతం నుంచి 144 పెర్సంటు ఇంక్రీజ్ ఉన్నది అన్న మాట. ఈ బడ్జటులో మేము ఎంత డబ్బు కేటాయించినా దానిని మేము ఖర్చు పెట్ట గలమా అనే అనుమానాలు ఉండటం సహజమే. ఎందుకంటే యిదివరకు వారి పరిస్థితి అది. I fully support their mental set up.

(Interruptions)

అధ్యక్షా, నాగేశ్వరరావుగారు యిప్పుడు భుజాలు తడుముకుంటారు ఎందుకు? ఆయన ఎప్పుడూ ప్రభుత్వంలో లేరు. ఎప్పుడూ రాలేరు కూడా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మమ్ములను ఎవరూ ముఖ్యమంత్రిగా ఎక్కించలేదు ...

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- మమ్ములను ప్రజలే ఎక్కించారు. అధ్యక్షా, పోతే యిప్పుడు నరసింహంగారు చెప్పారు. 1984-85 సంవత్సరంలో తెలుగుగంగమీద పెట్టిన బడ్జెటు ప్రొవిజన్ 69 కోట్లు అయితే ఖర్చు

47 కోట్లు॰ ఎస్॰ఎల్॰బి॰సి క్రింద మూడు కోట్లు ఎలాటు చేస్తే రెండు కోట్లు ఖర్చు చేసారు॰ అదేవిధంగా వంశధార ప్రాజెక్టు మీద ఖర్చు 60 లక్షలు॰ 1985-1986 లో బడ్జెటు ప్రొవిజన్ తెలుగు గంగమీద 83 కోట్లు రూపాయలు అయితే 53 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టారు॰ వంశధార స్టేజి 2కు పెట్టింది 50 లక్షలు అయితే ఖర్చు పెట్టింది 5 లక్షలు॰ విద్యాధరరావుగారు ఏదో బాధపడిపోతున్నారు॰ కాబట్టి యీ ఫిగర్స్ అన్ని చెబుతున్నాను॰ 1986-87 సంవత్సరంలో అయ్యే రన్నింగు ఖర్చులు ...

శ్రీ కె॰ విద్యాధరరావు:- ప్రజలను మోసము చేసి పాలించే దుస్థితి మాకు లేదు॰

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ్యులను మధ్యలో ఇంటరప్ట్ చేయ వద్దని కోరుతున్నాను॰

శ్రీ ఎన్॰ జనార్ధనరెడ్డి:- 1986-87 సంవత్సరంలో ఎస్॰ఎల్॰బి॰సి॰ మీద 15 కోట్లు రూపాయలు ఖర్చుపెడితే వంశధారమీద 2 కోట్లు॰ ఒకే ఒకటి కరక్టుగా బడ్జెటు ప్రొవిజన్ చేసి ఖర్చుపెట్టింది ఏమిటంటే వంశధార కోసము 5 లక్షలు కేటాయించి 5 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు॰ 1986-87 లో తెలుగు గంగకు 100 కోట్లు కేటాయించి 59 కోట్ల రూపాయలు ఖర్చు చేసారు॰ ఎస్॰ఎల్॰బి॰సి॰ లో 100 కోట్ల రూపాయలు పెట్టి 9 కోట్ల రూపాయలు మాత్రం ఖర్చు పెట్టారు॰ వంశధారమీద బడ్జెటు ప్రొవిజన్ విషయంలో పాపం విద్యాధరరావు నొక్కి చెప్పింది 55 కోట్లు పెట్టి 30 లక్షలు ఖర్చు చేసాము॰ ఈవిధంగా బడ్జెటు ఇంప్లిమెంటేషన్ చూసిన తరువాత మామీద నమ్మకం ఉంచుకుంటే మేము కరక్టుగా యీ బడ్జెటు ప్రొవిజన్స్ ఎలాకేటు చేసినవి ఖర్చుపెట్టే విషయంలో తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నారు॰

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రన్నింగు కామెంటరీస్ ఉండకూడదని చెబుతున్నాను॰ When the leader of the House is speaking you are expected to maintain minimum decency.

(Interruptions)

శ్రీ ఏ॥ మాధవరెడ్డి:- మీరు 35 సంవత్సరాలు పాలించి ఏమి సాధించారు?

శ్రీ ఎన్॥ జనార్ధనరెడ్డి:- ఇకపోతే విద్యుద్వ్యవస్థకి రంగంలో తెలుగు దేశం ప్రభుత్వం ఎంతో అభివృద్ధి సాధించింది అన్నారు॥ కాని వారు అట్లాగ అభివృధి సాధించి ఉంటే విద్యుత్ కొరకు మాకు యీ ఖర్మ ఎందుకు? 5 వ ప్రణాళికలో విద్యుత్ రంగానికి 628 మెగావాట్ల ఉత్పత్తికి ప్రొవిజన్ ఉంటే ఇప్పుడు 1105 మెగావాట్లకు పెరిగింది॥ ఇంకా, 1523 మెగావాట్లకు పెంచగానికి ప్లానులు ఉన్నాయి॥ అంటే 134 శాతం పెరిగిందన్నమాట॥ అంటే యీ విధంగా భారతదేశంలో యింక ఏ యితర స్టేటులలోనూ యీ విధంగా ఉత్పత్తి పెరగలేదు॥ ఇక్కడనే విద్యుత్ ఉత్పత్తి పెరిగింది॥

Never in the history of any State. We have to accept. 1980-85లో ఉత్పాదన 3,116 మెగావాట్స్‌కి పెరిగింది॥ 820 మెగావాట్స్ మాత్రమే॥ 1980-83 సంవత్సరములలోనే 11 అంటే గత సంవత్సరములో మీరు వాటి లెక్కలు తీసుకున్నా కూడా అంతే పెరిగింది॥ ఏడవ ప్రణాళికలో ఉత్పాదన 3,156 నుంచి 3,825 మెగావాట్స్‌కి పెరిగింది॥ అంటే 21 శాతం॥ ఏనాడూ 134 శాతంకి ఇంక్రీజు కాలేదు॥ కాని ఇప్పుడు నా బడ్జెట్‌లో, గత బడ్జెట్‌లో ఒక ప్రాధాన్యత ఇచ్చి మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్నాను॥ రఘుమారెడ్డిగారు కాని, అందరూ చెపుతున్నారు ఆయన ఎప్పుడు ఇస్తారు కనక్షన్స్ అన్నీ అని॥ గత ప్రభుత్వం అంటే పెద్దలు చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది॥ ఏమిటంటే ఈ ఇల్లీగల్ కనక్షన్స్ రెక్టిఫై చేయడానికి మండల్ యూక్ ఏ యూనిట్ తీసుకొని అక్కడ ఇంత పెర్సంటేజ్ చేస్తేనే ఇవ్వమన్నారు॥ నేను దానిని మార్చి, దాని వల్ల కొన్ని గ్రామాలు ఇబ్బంది పడతాయనే దృక్పథముతో విలేజ్ యూక్ ఏ యూనిట్ తీసుకున్న తరువాత ఇప్పుడు తొందరగా జరుగుతున్నాయి॥ నేను చెప్పాను - ఈ సంవత్సరం మంజూరు అయినటువంటి 87 వేల చిల్లర దానిని లక్షకు పెంచి దానిని - ఇట్ ఈజ్ ఎ కంటిన్యుయస్ ప్రాసెస్ - దానిని నేను ఈ సంవత్సరం కాకుండా మళ్లా ప్రతి సంవత్సరానికి 1,25,000 ఇస్తామని చెప్పడం జరిగింది॥ ఆ విధంగా ఇది కంటిన్యుయస్‌గా అవుతుంది॥ మార్చి లోపల పూర్తి చేస్తావా అంటే ఏనాడూ మార్చి 31వ తేదీ నాటికి ఒక గీత గీయరు॥ ఎక్స్‌పెండిచర్ బుక్ అవుతుంది॥

మార్చి 31వ తేదీ నాటికి ఒక గీత గీయరు. ఎక్స్‌పెండిచర్ బుక్ అవుతుంది. మెటీరియల్స్ ఖర్చు పెడతాము. అందువల్ల ...

(ఇంటరప్షన్స్)

నేను I have gone on record when Vidyadhara Rao has questioned. అందువల్ల – ఇకపోతే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పిమర్శించింది కాని వారు ఈ రోజు సంక్షేమ పథకాలు చేస్తున్నారు అన్నారు నాయుడుగారు. అయ్యా, సంక్షేమ పథకాలకు మా పార్టీ పెట్టింది పేరు – మహాతల్లి 20-సూత్రాల ...

(కొందరు, తెలుగుదేశం పార్టీ సభ్యులు 'అహహా' 'అహహా' అన్నారు.)

అహహా ఎందయ్యా ప్రజల దగ్గరకు పో తెలుస్తుంది.

(ఇంటరప్షన్స్)

పోతే ఈనాడు ప్రణాళికల ద్వారా ప్రాజక్టుల ద్వారా ఏనాడో రాబోయేటటు వంటి ఫలితాలకు ఈ బడుగు వర్గాలు ఎదురుచూసుకుంటూ ఉండలేరని చెప్పి శ్రీమతి ఇందిరాగాంధీ వేసినటువంటి 20-సూత్రాల ఆర్థిక ప్రణాళిక ప్రాతిపదికగా ఈ రోజు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఆ సత్యాన్ని ఎవరూ కాదనలేరు. దానిని ...

(అధికార పక్ష పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Order please. This sort of disturbance on the other side is not good.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- దానిని రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు 20-సూత్రాల ఆర్థిక పథకాన్ని కుదించి 15కు చేశారు. ఈ దేశములో 20-సూత్రాల ఆర్థిక ప్రణాళికను అమలుపరచడములో ఒకనాడు ద్వితీయ స్థానములో ఉన్నటువంటి ఈ రాష్ట్రాన్ని 18వ స్థానానికి తీసుకు వెళ్లిన ఘనత మహానుభావులు మీకు దక్కింది.

(అధికార పక్ష పార్టీ సభ్యులు 'షేమ్, షేమ్' అని అరిచారు)

అధ్యక్షా, మీకు తెలుసు॥ గ్రామోదయ అన్నారు॥ ఎక్కడిదీ గ్రామోదయ?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఏమిటయ్యా గొడవ, మేనర్స్ నేర్చుకోండి॥ ఏమిటండి ఇది మేనర్స్ నేర్చుకోవాలి అసెంబ్లీ మేనర్స్॥ అసెంబ్లీ మేనర్స్ తెలియకపోతే ఎట్లా? మినిమమ్ అసెంబ్లీ మేనర్స్ నేర్చుకోండి॥

(ఇంటరప్షన్స్)

మీరు కోరింది, మీకు ఇష్టమ్మెనది మాట్లాడారు॥ గవర్నమెంట్, వారి పాలసీ చెపుతారు॥ Please maintain silence. Please keep up_order.

(Interruptions)

శ్రీ ఎన్॥ జనార్ధనరెడ్డి:- అధ్యక్షా॥॥

(ఇనటరప్షన్స్)

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- అధ్యక్షా॥॥

Mr. Deputy Speaker:- I have not permitted you. Please resume your seat. అడుగడిక్కి ప్రశ్న ఏమిటండి? I cannot tolerate indiscipline in the House.

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- మేము గౌరవ ఎమ్॥ఎల్॥ఏ॥లము॥

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- గౌరవ ఎమ్ ఎల్॥ఏ॥స్‌గా బిహేవ్ చేయండి॥ Please resume your seat.

(ఇంటరప్షన్స్)

మీకు ఇష్టమ్మెనది, మీరు కోరుకున్నది చెపుతారా? వారు చెప్పినది వినండి, తరువాత క్లారిఫికేషన్ అడగండి॥

శ్రీ సివెచ్॥ విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్॥ అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యొక్క సమాధానం చాలా అవసరం॥ మేము చాలా ఓపికతో వినడానికి సిద్ధముగా ఉన్నాము॥ చాలా ఉత్సాహముగా ఉన్నాము॥ ముఖ్యమంత్రిగారికి ఇబ్బంది అవుతుంది. మీకు కూడా ఇబ్బంది

అవుతుంది. చప్పట్లు కొట్టడం అనేది ఒకవేళ ముఖ్యమంత్రిగారు చప్పట్లు కొట్టకపోతే ఉత్సాహం రాక చెప్పారా? చప్పట్లు కొట్టడం తప్పనిసరా? దాని వల్ల హ్యావోక్ అవుతుంది. మరి అవసరం లేదనంటే వారిని ఆదేశించమనండి. మీరు ఆదేశిస్తే వారు ఒప్పుకోవడం లేదు. మిమ్ములను ఒప్పుకోవడం లేదు వారు. కాబట్టి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారిని ఆదేశించమనండి. చప్పట్లు కొట్టకపోతే మేము హాయిగా పింటాము. We are eager to hear.ఈ ప్రక్క షౌట్లు చేస్తూ ఉంటే దానికి చప్పట్లు కొడుతే అబ్‌స్ట్రక్షన్ వాస్తవంగా ఉంది. అవి రెండూ కూడా ఆపాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను అందరిని.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- 20 సూత్రాల ఆర్థిక పథకంను కుదించి 15 సూత్రాలుగా చేసి రూరల్ ఏరియాస్‌లో ఎడ్యుకేషనల్‌గా అనెంప్లాయిడ్ యూత్‌కు ప్రవేశ పెట్టిన కేంద్ర పథకాన్నే గ్రామోదయగా ఈ రోజు తనదిగా పెట్టుకున్నారు.

(ఇంటరప్షన్స్)

తరువాత చీరలు, ధోవతులు ఇచ్చే పథకం అనాటి నుండి ఈనాటి వరకు కేంద్రానిదే. దానిని పెట్టుకున్నారు.

(ఇంటరప్షన్స్)

మరి ఈ మాదిరి రన్నింగ్ కామెంటరీ చేస్తే దాని వల్ల ఏమి ప్రయోజనం? విముక్తి అనే పథకం, తెలుగు మహిళా బహిర్ – నాకు సరిగా తిరగడం లేదు వారు ఒక్కరే చెప్పగలరు – తెలుగు మహిళా బహిర్ ప్రదేశము అని ఆయన చెప్పారు. ఇలాగ ప్రజలను వంచించి అసలు చేయవలసిన కార్యక్రమాలు చేయకుండా ఉండిన దాని వల్ల ఈరోజు ఆ బాధలు కలుగుతున్నాయి. మేము విస్మరించడం లేదు సంక్షేమ పథకాలను. వారు ప్రవేశ పెట్టిన వాటిని మేము ప్రవేశ పెట్టిన వాటిని – రు. 2-00 లకు కిలో బియ్యం రు. 1-90 కి ఉంటే దానిని రు. 2-00 కిలోగా చేసి 'అన్న వరం' క్రింద మార్చాలనే ప్రయత్నం చేసారు, 10 పైసలు పెంచారు.

అంతే కాదు, అధ్యక్షా, బోడేపూడి వారు చెప్పారు – భూసంస్కరణల గురించి చెప్పారు. పెద్దలు, వారికి ఈ రాష్ట్ర చరిత్ర బాగా తెలుసు. ఈ భూసంస్కరణల గురించి వీరు ఎంతో వారూ అంతే అన్నారు. వారికి తెలుసు. భూసంస్కరణలు తెచ్చినది మా కాంగ్రెస్ పార్టీ, అమలు జరిపింది మా పార్టీ

లోపాలు ఉంటే సవరిస్తామని ఈనాటికి చెప్పగలిగింది మా పార్టీ అని చెప్పి ధైర్యముగా మనవి చేస్తున్నాను.

(అధికార సభ్యుల నుంచి చప్పట్లు)

కాని ఆయన ఒప్పుకొన్నాడు, నేను మిత్రపక్షంలో ఉన్నా మిమ్మల్ని 7.00 విమర్శించక తప్పదని చెప్పారు. చట్టాన్ని తెచ్చింది మేమా? అమలుపరచింది మేమా? మీరు చెపితే మేము చేశాము అంటారా? రా.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఆ చట్టంలో లొసుగులు ఉన్నాయి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఇక హౌస్ స్కీట్స్ గురించి చెప్పారు. ఏడు సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వంలో - Highest allotment is Rs.11 crores and it has slowly gone down to Rs. 3 crores.

(ఇంటరప్షన్స్)

ఈ దఫా నాన్-ప్లాన్‌లో పెట్టాము. ఈ సంవత్సరం బడ్జెట్ లాప్స్ కాకుండా ఉండడానికి, ఇది కంటిన్యూయస్ ప్రాసెస్‌కాబట్టి 35కోట్ల రూపాయలు నాన్-ప్లాన్‌లో పెట్టడం జరిగింది. నాన్-ప్లాన్‌లో ఎందుకు పెట్టారని దగ్గుబాటి వెంకటేశ్వరరావుగారు అన్నారు. It is purposefully done to see that money should not lapse.

పోతే రోడ్స్‌కోసం గత సంవత్సరం 108 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రొవిజన్ ఉంటే ఈ సంవత్సరం 100 కోట్లు అదనంగా బడ్జెట్‌లో ఇవ్వడమేకాకుండా అప్పుడే జిల్లాలకు తెలిపి వారిని రెడీ కమ్మని చెప్పడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

అంతేకాదు, 1985-86 లో ఇళ్లకోసం ఖర్చుపెట్టింది 39 కోట్లు, 1987-88 లో 39 కోట్లు, 1990-91 లో మేము 53 కోట్లు పెట్టగా...

(ఒక్క ఇల్లు కూడా కట్టలేదు అని తెలుగుదేశం సభ్యులనుంచి కేకలు)

Mr. Deputy Speaker:- You are expected to behave with dignity in the House. Please resume your seats.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- మహానుభావులు 1989 నవంబర్ నెలలో ఎన్నికలకు వారం రోజుల ముందుగా ఏమీ బడ్జెట్ సపోర్ట్ లేకుండా ఇచ్చి

వేశారు, పునాదులు వేశారు. ఆనాడు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టలేదు. వారు ఆనాడు చెప్పిన మాటలనుబట్టి సామాన్య ప్రజలు ఎవర్నైనా ఇళ్లు కట్టుకొనేందుకు ప్రయత్నంచేస్తే వాటిని నిలపకుండా నిర్మాణం కొనసాగించాలని మేము చెప్పడం జరిగింది. ఎందుకంటే వారు చెప్పినా, మేము చెప్పినా, ఎవరు చెప్పినా సామాన్య ప్రజలకోసం చెప్పారు కాబట్టి పార్టీ ప్రతిష్ఠలకు పోకుండా ప్రజలను చూడాలి కాబట్టి ఆ విధంగా చేయడం జరిగింది. షౌండేషన్ చేసినవి ఎన్ని ఉన్నాయో కలక్టర్లనుంచి సమాచారం తీసుకొని వాటికి బడ్జెట్ ప్రొవిజన్‌పెట్టాం అది కంటిన్యూ అవుతుంది. ఇన్ ఎడిషన్ టు దట్ – ఈ పంవత్సరం మళ్లీ 50 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాం...

(అంతరాయం) (అంతరాయం)

Mr. Deputy Speaker:- Vidyadhara rao garu you are continuously obstructing.

(Interruptions)

విద్యాధర్‌రావుగారు, ఇన్‌కరక్ట్ స్టేట్‌మెంట్ ఏదైనా ఉంటే తరువాత క్లారిఫికేషన్ అడగవచ్చు. మధ్యలో ఇంటర్వీన్ కావలసినంత ప్రళయం ఏమిలేదు. మీరు ఇట్లాచేస్తే ప్రతి మెంబరూ ఇట్లానే చేస్తారు.

(శ్రీ ఎ. మాధవరెడ్డినుంచి అంతరాయం)

ఏమిటండి కేకలు మాధవరెడ్డిగారూ? మీరు మర్యాద నేర్చుకోరు, మీకు ఎన్నోసార్లు చెప్పాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- 39 కోట్ల బడ్జెట్ పెట్టి 'ఒక లక్ష ఇళ్లు అన్నారు, 50 కోట్లు బడ్జెట్ పెట్టి 'ఒక లక్ష ఇల్లు' అన్నారు. కాని బడ్జెట్‌కూ, లక్ష ఇళ్లు అనడానికి ఎక్కడా సంబంధంలేదు. మేము అలాకాదు, మేము ఏమి చెప్పినా – It is supported by clear budget provision.

అధ్యక్ష, ఇక ఆపర్యంతం 7 సంవత్సరాలు బ్యాన్స్, ఎబాలిషన్స్. దేని మీద బ్యాన్‌లేదు? నేను ఒకసారి జిల్లా పరిషత్‌లో మాట్లాడుతూ నేను బ్యాన్స్ లిస్ట్ చేశాను, ప్రతిదాని మీద బ్యాన్స్ ఉన్నాయి అంటే గౌరవ సభ్యుడు ఒకాయన బాధపడ్డారు. దేనిమీద బ్యాన్‌లేదు? తినే తిండి మీద కూడా బ్యాన్ పెట్టారు ..

శ్రీ ఎ॥ మాధవరెడ్డి:- మీరు కరప్షన్ కోసం పెట్టారు॥

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారూ, మీరు కరెక్ట్ చేసుకోక పోతే మీమ్ములను బయటకు పంపించవలసివస్తుంది॥

Sri K. Vidyadhara Rao:- I take strong objection.

Mr. Deputy Speaker:- I appealed to him a number of times.

Sri J. Janardhana Reddy:- Sir, I am on my legs.

Deputy Speaker:- Looking at the opposition benches Please take your seats.

శ్రీ ఎన్॥ జనార్ధనరెడ్డి:- ఏనాడైనా, ఎప్పుడైనా మనం వ్యవసాయంలో మంచి వంగడాలు కావాలంటాం, విత్తనాలు కావాలంటాం, ఎరువులు కావాలంటాం, మెళకువలు చెప్పాలంటాం, టెక్నాలజీ చెప్పాలంటాం, పెస్టిసైడ్స్ కావాలంటాం॥ కాని అసలు కాంపొనెంట్ అయిన ఎగ్రికల్చర్ లేబర్ గురించి ఏనాడైనా ఆలోచించామా? వాడి స్థితిగతులు బాగుంటే, రైతుకు, రైతు కూలీకి సత్సంబంధాలు ఉంటే ప్రొడక్షన్ పెరుగుతుందన్న సత్యాన్ని ఇంతవరకూ మనం గుర్తించలేదు॥ కాబట్టి ఈ ప్రభుత్వం పస్ట్ టైం ఎగ్రికల్చరల్ లేబర వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కిందఒక శాఖను తీసుకువచ్చి ఒక సీనియర్ ఆఫీసర్‌ను కూడా వేయడం జరిగింది॥ నేను ఉదాహరణకూడా చెప్పాను॥ కుటుంబంలో భార్య గర్భవతి అయితే కుటుంబంలో అనేక బాధలు పడుతున్నప్పుడు వారికి సహాయం చేయడానికి ప్రభుత్వమే ముందుకు వస్తుందని అంటున్నాను, విద్యార్థులు చదువుకొనడానికి వెడితే ఆ కుటుంబానికి వచ్చే నష్టంలో కొంతభాగం ప్రభుత్వమే భరించాలనే మాట చెప్పాను॥ ఈ విధమైన కార్యక్రమాల ద్వారా ఎగ్రికల్చరల్ లేబర్‌కు సహాయ పడాలన్నది ప్రభుత్వ ఆలోచన॥

ఇక పోలీస్ బడ్జెట్ గురించి రఘుమారెడ్డిగారు ఏదో చెప్పారు॥ మాట్లాడకుండా ఉంటేనే బాగుండేది మహానుభావులారా॥ ఆయన చెప్పారు, వారు అన్నీ తయారుచేసి పోయారట, బాలేలన్నీ అలాగే పెట్టిపోయారట॥

అంతా బాగా చెప్పారాయన॰ నిజమే, వారు ఖాళీలన్నీ అలాగే పెట్టిపోతే మేము ఫిలఫ్‌చేసుకొంటున్నాం॰ వారు ఖాలీలను ఫిలప్‌చేయకపోవడంవల్లే పోలీసులకు ఈగతి పడితే మేము అదనంగాకూడా 11 కోట్ల రూపాయలు సేవింగ్స్‌లోంచి ఇచ్చి ఈ సంవత్సరం వెహికల్స్ కమ్యునికేషన్ సిస్టమ్ – ఇవన్నీ డెవలప్‌చేశాం॰ ఇంకా చేయాలి॰ 1989-90 బడ్జెట్ 206 కోట్ల రూపాయలు అవుతే, 1990-91 బడ్జెట్ 224 కోట్ల రూపాయలు అవుతే, 1991-92లో 242 కోట్ల రూపాయలకు తీసుకుపోయాం॰ మనం ఏ కార్యక్రమాలు చేసినా వారికి సరైన వాహనాలు, ఆయుధ సంపత్తి ఇచ్చి న్యాయం చేయమని అడగాలి॰ ఆ కార్యక్రమం చేయడానికి ప్రయత్నిస్తున్నాం॰

ఇకపోతే హైదరాబాదు నగరం ఏర్పడి 400 సంవత్సరాలు అయిన సమయం ఇది॰ ఇక్కడ హిందూ-ముస్లిమ్‌లు సమైక్యంగా జీవించేందుకు, మతకలహాలు లేకుండా చేసేందుకు అన్ని పక్షాలవారి సహకారం తీసుకోవాలన్న ఉద్దేశంతో ప్రయత్నం చేస్తున్నాం॰ నాకు తెలుసు, ముద్దు కృష్ణమనాయుడుగారు నోరు విప్పితే వ్యక్తిగతంగా మాట్లాడకుండా ఉండరు॰ అసమర్థ ముఖ్యమంత్రి అని అన్నారు॰ నా సమర్థత ఆయనకు కూడా బాగా తెలుసు॰ కాని బయట ఒకటి మాట్లాడతారు, లోపల ఒకటి మాట్లాడతారు, ఏంచేద్దాం? నేను వారిని వ్యక్తిగతంగా అనడంలేదు॰ నేను వెంగళరావుగారి ఇంటికిపోతే, శివశంకర్‌గారి ఇంటికిపోతే రామారావుగారి ఇంటికి కూడా పోయాను॰ నాకు పెద్దల ఎడల గౌరవం ఉంది॰ అందువల్ల ఒకరి ఇంటికిపోతె ముఖ్యమంత్రి పదవికి లొటువస్తుందనె ఆలోచన నెను ఎప్పుడూ చేయలేదు॰ పెద్దలను గౌరవించడం నాకు తెలుసు॰ పెద్దలు ఏవిధంగా అనేది వేరే విషయం॰

7·10 రా॰ గందరగోళంచేసి, వెనుక ముందు నాలుగు కార్లు, స్కెరన్‌లు కొట్టుకుంటూముఖ్యమంత్రి దర్పంతో తిరుగుతూ ప్రజలు అడ్డగిస్తే, అదే మేము అయితే ప్రజలు సరిగా బుద్ధిచెప్పుతారు నాకు॰ నాకు, యీ సిటీలో పోటుంది, నాకొరకు కొంత మంది సిలబడితే ముళ్ళు గుచ్చుకున్నట్లు ఉంటాయి॰

శ్రీ ఎస్ [illegible] నాయుడు:– అధ్యక్షా....

(ఇంటరప్షన్)

శ్రీ ఎస్॰ జనార్దనరెడ్డి:– నేవు ఎక్కువ, తక్కువ అని కాదు, బాధపడుతున్నాను॰ సామాన్యమైనవాడివి కాదు; నీవు మాజీముఖ్యమంత్రిగారి

అల్లుడివి అని చెప్పుతున్నాను. నేను చెప్పింది కూడా అదే. నేను చెప్పే మాటలు వినకుండా మాట్లాడితే ఎట్లా? నా కొరకు కొంతమంది నిలబడినప్పుడు నాకు బాధ కలిగింది. నీవు నిల్చుంటావు అంటే, నీవు నిలిచినా కూడా నాకు బాధే. అందుకు – ఇది మా సంస్కృతి.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. ఇట్ యీజ్ నాట్ ఫర్ యు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– బడ్జెటుకు జవాబు చెప్పుతున్నాను. కొంతమంది వినడానికి సిద్ధంగా ఉన్నారు. ఓపిక పట్టాలని కొరుతున్నాను. వారు చప్పట్లు కొట్టవద్దని అన్నారు. మానేశారు మనవారు – రన్నింగ్ కామెంటరీ ఎందుకండి?..... మా సంస్కృతి ఇది. అధికార దర్పంతో ప్రవర్తించడం మంచిది కాదు. ముఖ్యమంత్రి పదవులు శాశ్వతం కాదు. పాదాభివందనాలు చేయించుకునే ముఖ్యమంత్రి పదవులు మాకు అక్కరలేదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– మనం రాజీవ్‌గాంధీకి చేస్తున్నాం అక్కడ.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ముద్దుకృష్ణమనాయుడు ఆ మాట అని ఉండకపోతే నేను యీ జవాబు చెప్పేవాన్ని కాదు. కర్త, కర్మ, క్రియ, అన్నీ నేనే, నేనే దైవ స్వరూపం అనే మాటగా నేను ఎప్పుడూ ఆలోచించలేదు. అదే కొలబద్ద అయితే నన్ను అంటే నాకు అభ్యంతరంలేదు. ప్రజలు నిర్ణయించాలి – గాలి ముద్దుకృష్ణమనాయుడు కాదు పాపం. నేను మనవి చేస్తున్నాను – సబ్సిడీ గురించి – 600 కోట్లు 1989-90లో ఖర్చు చేశారన్నారు. ఏ లెక్కలు చూసి చెప్పారో నాకు తెలియదు. 'తెగులు దేశం' ప్రభుత్వంలో .. సరే, తెగులు దేశం అని వస్తున్నది – కాదు తెలుగుదేశం-సబ్సిడీ బియ్యంపై హైయెస్ట్ ఎమౌంటు..

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్..

శ్రీ ఎన్॰ జనార్ధన్‌రెడ్డి:– నో॰॰నో॰॰ పాయింట్ ఆఫ్ ఆర్డర్॰॰

శ్రీ ఎం॰ రఘుమారెడ్డి:– 'తెగులు' అన్నారు ఆ మాటను విత్‌డ్రా చేసుకోమనండి॰

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– కరెక్టు చేసుకున్నారండి॰

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా॰॰॰॰॰

శ్రీ ఎన్॰ జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, గాలి ముద్దుకృష్ణమనాయుడికి, నాకు చాలా దగ్గర స్నేహితం ఉన్నది॰ అందుకని, అయనను, గాలి వాయుడు అనే మాట అనడం నాకు అలవాటు; అందువల్ల ఆయన ఏమి అనుకోడు॰ గాలి ముద్దు కృష్ణమనాయుడు అంటే, అదే పిలుస్తాను, నాకు ఏమీ అభ్యంతరం లేదు॰॰॰॰॰

(ఇంటరప్షన్)

నా సీటు మీద కూడా ఆయన కామెంటు చేశారు॰ దాని కోసం, రాజులు, చక్రవర్తులు కాము, నేను సామాన్యమ్మైన కార్యకర్తను, సామాన్య కుటుంబంలో పుట్టాను॰ దీనిలో సిగ్గుపడడంలేదు॰ నేను సామాన్యమ్మైన కుర్చీలో కూర్చుంటాను గాని॰ రాజరికపు పోకడలుగాని అహంకారాలు గాని నాకు రమ్మన్నా రాకూడదని దేవుణ్ని కూడా ప్రార్థిస్తున్నాను॰ బోడేపూడి వెంకటేశ్వరరావుగారు అడిగిన దానికి – సెపరేట్ డివాల్వ్‌మెంట్‌ను సృష్టించి, సీనియర్ అధికారిని దానికి నియమించి ఖాయిలా పడ్డ పరిశ్రమలను ఏవిధంగా చేస్తామా అని చెప్పి తీవ్రమ్మైన కృషి చేస్తున్నాను॰ దానిలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించడం జరుగుతుందని వారికి చెప్పడం జరిగింది॰ సంబంధిత మంత్రిగారు ఇప్పటికే 19 సార్లు మీటింగ్సు యీ మూడు నెలలో జరిపారు; తరువాత ఒకసారి నన్ను కూడా ఆహ్వానించారు॰ దీని మీద ప్రత్యేక శ్రద్ధ ఎప్పుడూ తీసుకోని విధంగా చేస్తున్నాము॰ మీరు వాటిని ఖాయిలా పడవేశినా మేము బాగుచేయాలి॰ అందుకు నేను ప్రత్యేకంగా సవినయంగా మనవి చేస్తున్నాను॰ పారంపర్యంగా, పరిశ్రమలు వచ్చే పద్ధతిలో ప్రారంభించిన చరిత్ర పునాది పరిశ్రమల్లో వీలుపడదు, అందుకని, యీ విషయాలు చర్చించకుండా, ఏవిధంగా, బాగుచేయాలనే విధంగా చేస్తున్నాం॰ ప్రాంతీయ అసమానతలు రావడానికి నేను చోటు ఇవ్వను॰ దీనికి, ప్రత్యేకించి గిరిజన ప్రాంతాలలో, అక్కడ గిరిజనుల

అభ్యున్నతి కోసం యుద్ధప్రాతిపదిక మీద కార్యక్రమాలు చేపడుతున్నాము॥ 23 కోట్ల ఖర్చుచేయాలంటే, పరిధులు దాటి పోయే విధంగా ఉన్నది॥ వెనుకబడిన ప్రాంతంగా ఉన్నది - గిరిజన ఏజెన్సీగా కూడా సహాయపడుతాము॥ ఏది ఏమ్నా, కార్యక్రమాలు చేయడంలో అకుంఠిత దీక్షతో చేస్తాము॥ తక్కువ అయినా పర్వాలేదు కాని చెప్పకుండా చేస్తాము॥ ఎక్కువ చెప్పి తక్కువ చేయడం కాదు॥ తక్కువ చేసి వారిలో, ప్రజల్లో నిరాశ నిస్పృహలు రాకుండా మేము కృషి చేస్తున్నామని మనవి చేస్తున్నాను॥

శ్రీ నర్సిరెడ్డిగారు 'విదురుడు' అన్నారు॥ నేను ఒప్పుకుంటా కాని విదురుని సలహాలు ఎవరు తీసుకోలేదు॥ అటు వారు తీసుకోలేదు, ఇటు వీరు తీసుకోలేదు॥ విదురుడు, విదురుడుగానే ఉన్నారు అయినా వారికి వారే అపరవిదురుడు నర్సిరెడ్డిగారు అనడంలో నాకు ఏమీ ఆక్షేపణ లేదు॥ వారు ఏమి చెప్పినా ప్రజలు, ప్రజలు అంటారు॥ ఎక్కడ ఉన్నారయ్యా ప్రజలు?॥ ప్రజలు మా దగ్గర ఉన్నారు॥ కాబట్టి మేము ఇక్కడ ఉన్నాం॥ ప్రజలు మీ దగ్గర ఉన్నట్లు ప్రజలు, ప్రజలు అని మీరు అంటే ఎట్లా?॥ జూరాలకు 24 కోట్ల రూపాయలు ఇచ్చారు॥ I am reviewing it. ఖర్చు చేయగలిగితే 24 కోట్లు తీసుకోవడానికి ఆక్షేపణ లేదని చెప్పుతున్నాను॥ ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద కానటువంటి వాటికి డబ్బు ఇస్తే సాలరీస్‌కే సరిపోతున్నాయి॥ మిగిలింది ఏదో ఖర్చు చేస్తున్నారు॥ ఉదా:- కోటి రూపాయలు ఇస్తే 80 లక్షలు రూపాయలు జీతాలకుపోయి 20 లక్షలు మాత్రమే ఖర్చు చేసే సాంప్రదాయానికి స్వస్తి చెప్పాలని కోరుతున్నాను॥ ఏమీ అయినా సరే కొన్ని ప్రాజెక్టులను తగ్గించి ముఖ్యంగా కొన్ని కొన్ని పూర్తి చేయలి॥ అవసరమైతే విదేశీసహాయం అయినా తీసుకుని చేయాలనే తలంపుతో కృషి చేస్తున్నామని నవినయంగా మనవి చేస్తున్నాను॥ స్కెచ్‌లన్ గురించి మొన్న బడ్జెట్‌లో చెప్పాను॥ ఎన్ని అడ్డంకులను అధిగమించి అయినా సరే సహాయపడడానికి వెనుదీయనని చెప్పుతున్నాను॥ శ్రీ రఘుమారెడ్డిగారు ఎగ్రికల్చరు గ్రాడ్యుయేటు, ఎగ్రికల్చరు డిపార్టు మెంటులో పని చేసినటువంటి వ్యక్తి అయన॥ శ్రీ బాగారెడ్డిగారు కూడా వెరుకు గురించి మాట్లాడతారు॥ రఘుమారెడ్డిగారు ఎగ్రికల్చరు గురించి మాట్లాడకుండా ఉండలేరు - మంచిదే॥ ఆయన పార్లమెంటులో ఉన్నప్పుడు కూడా ఎగ్రికల్చరు గురించి బాగానే మాట్లాడేవారు॥ మాట్లాడినా, అక్కడ

అయినా, ఇక్కడ అయినా ఆయన కర్మ॰ అపోజిషన్‌లో కూర్చోవలసి వచ్చింది॰ ఒకసారి మంత్రి అయితే తెలుస్తుంది సంగతి॰ ఆయిల్ సీడ్స్ గురించి - ఎక్స్‌టెండ్ గురించి చెప్పారు॰ 1990-91లో 715 కోట్లు అయితే 1991-92లో 839 కోట్లు వస్తుందని ఆశిస్తున్నాను॰ ఆయిల్ సీడ్స్ గురించి చెప్పారు॰ వీటిలో కూడా 124 లక్షల టన్నులు రెసు మా టార్గెట్ ఉండగా, యూ టార్గెట్‌ను ఎన్ని స్కెంలు వచ్చినా, ఏన్ని కాలువలు మూసేసి ఉన్నా వి ఆర్ గోయింగ్ టు అచీవ్ దిస్ టార్గెట్॰ పతనం అయిందని అశించవచ్చు॰ దీసిని అభినంధించవలసింది వ్యవసాయ డిపార్టుమెంటును కాదు రెతులను॰ ఎగ్రికల్చరు మినిష్టరుగా నేను చెప్పాను కాబట్టి చెప్పుతున్నాను॰ మన డిపార్టుమెంటు యొక్క కృషి చాలా తక్కువ, ఎక్కువ చేయాలని చెప్పాను॰ దానిలో నాకు బేదాభిప్రాయం ఏమీ లేదు॰ ఇకపోతే, ఎడ్యుకేషన్ గురించి చెప్పారు ఆయన॰ అధ్యక్షా, 7 సంవత్సరాల పరిపాలనలో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో చేసింది ఏమిటంటే, స్పెషల్ టీచర్స్ 230 రూపాయల జీతం, ప్యూన్‌కు యిచ్చే జీతం కూడా కాదు, పార్టు టైమ్ లెక్చరర్స్‌కు రు. 430 జీతం ఇచ్చారు, పార్టుటైమ్ డాక్టర్సుకు కోపరేటివ్ జూనియర్ కాలేజీలు, యూనివర్సిటీస్‌లలో స్టేట్ గవర్నమెంట్ ఇంటర్‌ఫియర్ అయి గవర్నమెంటు క్రింద చేశారు॰ యూనివర్సిటీస్‌యొక్క స్వయం ప్రతిపత్తిని నాశనం చేశారు॰ ఒక కాలేజీ పెట్టాలంటే, సెక్షన్ పెట్టాలంటే, గవర్నమెంటు ఎందుకు ఇంటర్‌ఫియర్ కావాలి— Why should this Government interfere? ఒక వ్యక్తి కాలేజీలు నిర్వహించగల శక్తి ఉంటే, ఒక సంస్థను నిర్వహించగల శక్తి ఉంటే, యూనివర్సిటీ నుంచి యాజమాన్యం నడిపేటట్లు చేయాలి॰ ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయి రాజకీయాలు చేసి, అభ్యంతరం పెట్టకూడదు॰ గత 7 సంవత్సరాల చరిత్రలో ఏమి చేశారని నేను అడుగుతున్నాను॰ అన్ని ఇవే ఉన్నాయి॰ ఇది కూడా మాకు అందించినటువంటి భారం॰ అయినా వీటిని నేను చెప్పాను, మళ్లీ చెప్పుతున్నాను॰ నేను కూడా ఒక ఉపాధ్యాయున్ని కాబట్టి, ఒక సంవత్సరం పని చేశాను కాబట్టి, ఉపాధ్యాయులందరికి కడుపుకొట్టి పని చేయించకూడదు॰ పనిచేసే వారికి సహాయం చేయాలి॰ లిబరల్‌టైడ్ పెన్షన్ స్కీమ్స్ ఎన్నో సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి॰ Liberalised Pension Scheme - It is going to be implemented next year. I have committed. We have reduced the teacher to the level of Chaprasy. It is an unhappy thing. with painful heart, I am telling you

యూనివర్సిటిలో ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైర్ అయితే ఆయనకు వచ్చేది వెయ్యి రూపాయలు పెన్షన్॥ ఆయన దగ్గర పనిచేసిన సూపరింటెండెంటు, క్లార్కుకు రెండు వేల రూపాయలదాకా వస్తున్నది॥ ఎందుకుంటే, టీచర్స్‌కు లిబరల్‌లైజ్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వలేదు॥ దాని గురించి మేము నిర్ణయం తీసుకున్నామని మనవి చేస్తున్నాను॥ దీనిలో కోటి రూపాయలు ఖర్చు అయినా సరే - ఉపాధ్యాయుడు కూడా సమాజంలో ఒక పెద్ద ఎత్తు అయినటువంటి స్థానంలో అలకరించిన వాడు॥ తన విధులు నిర్వహించి॥

Sri G. Muddu Krishnam Naidu:-Sir, you have said.

Mr. Deputy Speaker:- Please resume your seat.

శ్రీ జి॥ ముద్దుకృష్ణమనాయుడు:- టీచర్స్‌ను చప్పారే అన్నారు.... దాన్ని తొలగించాలని కోరుతున్నారు....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- టీచర్స్‌ను అనడంకాదు....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్॥ జనార్ధనరెడ్డి:- ప్రత్యేకంగా, యూ రోజు, మైనారిటీస్, క్రైసవులుగాని, ముస్లింలుగాని ఉర్దూభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని, మైనారిటీస్ కార్పొరేషన్‌ను స్ట్రెంతెన్ చేయాలని, మైనారిటీ సంస్థల కార్య క్రమాలను మెరుగుపరచడానికి చర్యలుతీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది॥ అందుకని, తొందరలోనే, ఇటీవల కొంతమంది మైనారిటీ నాయకులను సంప్రదించడం జరిగింది॥ త్వరలో ఒక సమావేశం ఏర్పాటుచేసి వారితో మాట్లాడి, క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్టు ఇచ్చింది॥ దాన్ని పరిశీలనచేసి ఇంకేమైనా చేయాలంటే, వాటిని త్వరలో పరిశీలించి చర్యతీసుకుని, ఉర్దూ పరిరక్షణ కోసం, మైనారిటీ పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను॥ ఇటీవల నేను జిల్లాలలో తిరిగాను॥ ప్రభుత్వంమీద, బడ్జెటుమీద ప్రజలలో ఒక విధమైన సంతృప్తి ఉన్నది॥ కారణం - This Government is trying to create credibility. ప్రభుత్వానికి మాట చెప్పితే, ఇది నెరవేరుతుందా అనే మాటగా జరిగింది॥ క్రెడిబిలిటి పోయింది॥ పోయిన క్రెడిబిలిటిని తిరిగి పొందడానికి ప్రజలకు యీ ప్రభుత్వం పనిచేస్తున్నది అని చెప్పుతున్నాను॥ యీ మాట నేను ఎందుకు చెప్పాను....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-వన్ క్లారిఫికేషన్ సార్..ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ క్రెడిబిలిటీ పోయిందిఅన్నారు సార్. క్రెడిబిలిటీ ఎప్పుడు పోయింది? నాకు అర్థంకావడంలేదు. ప్రభుత్వం యొక్క క్రెడిబిలిటి ఎప్పుడు పోయింది?....

శ్రీ ఎన్. జానార్ధనరెడ్డి:- ఎప్పుడు పోయిందో ఆయనకు తెలుసు. నా నోట చెప్పించి గలాటా చేయించాలని ఆయన కోరిక. ఈ ఎస్.ఎల్.బి.సి.కి బడ్జెట్‌లో ఎక్కువ పెట్టి, 9 కోట్లు ఖర్చుచేసినప్పుడే పోయింది. బడ్జెట్‌లో చెప్పే మాటలకు, చేసే పనులకు ఉన్న వ్యత్యాసము వల్లనే క్రెడిబిలిటి పోతుంది. చెప్పకుండా తక్కువ చేసినా క్రెడిబిలిటి వస్తుంది. ఆ క్రెడిబిలిటి వస్తుంది. ఆ క్రెడిబిలిటి కోసం ప్రభుత్వంరాగానే మొట్టమొదట సిటీలో రోడ్లువేసే పనులుచేసి ప్రజలకు చూపించాలని 12 కోట్లు ఇచ్చి యుద్ధ ప్రాతిపదిక మీద రోడ్లు వేయడం జరిగింది. This has established our credibility in the people. మనందరికి బాధ్యత ఉన్నది. ప్రతిపక్షాలు భాగస్వాములు కావాలి. ఎక్కడకు జిల్లాలలో పోయినా, ఎక్కడకు పోయినా మా పార్టీ వారిని పెట్టుకుని గతం మాదిరగా చేయడం లేదు. నేను ప్రతిపక్షాలను కూడా గుర్తించి వారి నాయకులను కూడా పిలవడం కాకుండా సంప్రదించడం కాకుండా ప్రధానంగా కలిసికట్టుగా చేస్తున్నామని మనవిచేస్తున్నాను. కారణం ఏమిటి అంటే - యీ కార్యక్రమం, యీ ప్రభుత్వం పనితీరులో మనమందరం భాగస్వాములు కావాలి. ఏదో విమర్శ చేయడంకాదు; విమర్శ సహేతుకంగా ఉండాలి. ఖర్చును గురించి, డిస్కస్సును గురించి, కారును గురించి విమర్శించడం ఈ రోజు నుంచి స్వస్తి చెప్పుతున్నాను. పేపర్లో రోజూ చదువుతున్నాము - ఈ కార్యక్రమానికి స్వస్తిచెప్పి మనలను ఎన్నుకున్నటువంటి ప్రజలకు మనం న్యాయం చేయడం మన విద్యుక్త ధర్మం. ప్రతిపక్షాల ముందు బృహత్తర కార్యక్రమం ఉన్నది. అధికారపక్షానికి కూడా చేయవలసిన ధర్మం ఉన్నది. షిడ్యూల్డ్‌కి చేయవలసిన పనులు ఉన్నాయి. విమర్శగతమైన విమర్శతో ప్రజలు నమ్మే రోజులు పోయాయి. ఇప్పటికైనా యీ సభ్యులు, వాటికి కాకుండా వ్యాయానికి ధర్మానికి సరైన సలహా ఇవ్వడానికి వినియోగించుకోవాలని మనవిచేస్తున్నాను. మీరు చెప్పిన మంచి నిర్ణయాలను గ్రహించి కొన్ని విషయాలు విబేధించినా, భవిష్యత్తులో తీసుకుంటామని కాని వేరే

విధంగా భావించడం లేదని మనవిచేస్తున్నాను॥ ఈ ఓటీ ఆన్ ఎకౌంటును ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను॥

శ్రీ కె॥ విద్యాధరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎంతో అనుభవంతో ఉపన్యాసంచేశారు॥ వ్హాలే ఎడ్యుకేటివ్‌గా ఉన్నది.... Sir, it is highly educative and technical, we have to learn from him. After hearing the Chief Minister I thought there is something to learn from his highly educative speech. But here, the Chief Minister.... 7.30 రా॥

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీచ్‌మీద మీ అభిప్రాయం కాదు చెప్పవలసింది॥ గొప్పగా ఉందా, తక్కువగా ఉందా అని కాదు॥ క్లారిఫికేషన్ ఏం కావాలో అడగండి॥ మీ దృష్టిలో స్పీచ్ గొప్పగా ఎట్లా ఉంటుంది? ఉండదు కదా?

శ్రీ కె॥ విద్యాధరరావు:- బడ్జెట్ స్పీచ్, గవర్నరు స్పీచ్ ఎట్లా సగం అబద్ధాలతో ఉందో, ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం కూడా హాఫ్ ట్రూత్ అని చెప్పక తప్పదు॥ క్రెడిబిలిటీ అన్నారు॥ క్రెడిబిలిటీ రెస్టోర్ చేయడానికి ప్రయత్నిస్తామన్నారు॥

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ కామెంట్స్ కాదు॥ వారికి మీ రిప్లయ్ ఇవ్వడం కోసం కాదు॥ ఇది పొలిటికల్ డిబేట్ కదా? మీకు ఏమయినా డవుట్స్ ఉంటే అడగండి॥ యూంబిగ్విటీ ఉంటే అడగండి॥

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- Sir, this Chief Minister said that his Government has restored the credibility.... అన్నారు॥ సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి మారుతూ, పాలసీలు మార్చుకుంటూ, గవర్నమెంట్ క్రెడిబిలిటీ ఏ విధంగా పొవ్వెడ్ చేయాలనుకున్నారు?

శ్రీ పి॥ రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఒక విషయం॥ ప్రతిపక్షనాయకుడినీ, హౌస్ లీడర్‌ని గౌరవ అనో అనరబుల్ అనో అనడం సభా

సాంప్రదాయం. ముఖ్యమంత్రిగారు కూడా వారి ఉపన్యాసంలో ఎవరినయినా ఏ విధంగా మెన్షన్ చేశారో మీరు గమనించే ఉంటారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- గాలి ముద్దు .... అని అన్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- గాలి ముద్దుకృష్ణమనాయుడు అంటే తప్పుగా ఎందుకు అర్థం చేసుకోవాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నన్ను చెప్పనివ్వండి అధ్యక్షా. 'దిస్ చీఫ్ మినిష్టర్' అనడం భావ్యంకాదు. విద్యాధరరావుగారికి అది తగినది కాదు. ఒకరినొకరం గౌరవించుకుందాము. 'దిస్ చీఫ్ మినిష్టర్' అనడం సాంప్రదాయం కాదు.

Sri K. Vidyadhara Rao:- Sir, I correct myself. I request the Hon'ble Chief Minister to clarify as to how many days will it take to restore the credibility of the Government. ముఖ్యమంత్రిగారు ఎన్నో చెప్పారు. ఎన్నో బడ్జెట్ ప్రసంగాల గురించి చెప్పుకుంటూ వచ్చారు. ఒకటే అడుగుతున్నాను. బడ్జెట్ ప్రసంగం గురించి దేవుడెరుగు. బడ్జెట్టులో ఏం రూపొందించారో దేవుడెరుగు నిన్న కాక మొన్న కడప వెళ్లి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానం ఏమిటి? గాలేరు-నగరికి ఎంత ప్రతిపాదించారు? ఈనాడు ప్రతిపాదించింది ఎంత? మరొక విషయం. 8వ పంచవర్ష ప్రణాళిక గురించి చెబుతూ వచ్చారు. 12,750 కోట్ల రూపాయలని చెప్పారు. 15 జనవరి, 1991న రాష్ట్ర ప్రభుత్వం తరఫున వర్కింగ్ గ్రూపుతో ఒక ఒప్పందానికి వచ్చి కేవలం రూ. 9.750 కోట్లకు తెచ్చిన మాట వాస్తవం కాదా? దానిని బట్టి డెవలప్ మెంట్‌లోని పెరుగుదల శాతం కేవలం 60 శాతం మాత్రమే. ఇది అవునా? కాదా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:-మరీ ఎక్కువ అడిగితే కన్‌ఫ్యూజన్ వస్తుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎక్కువ అడగను. ఒక్క ప్రశ్న మాత్రమే. పేదల సంక్షేమానికి కార్యక్రమాలు చేపడతామని 'పేదల సంక్షేమమే మా ధ్యేయం' అని అన్నారు. చాలా సంతోషం. ప్రతి దానికి అడగవలసి వస్తే

కనీసం అరగంట పడుతుంది· అంత సమయం తీసుకోను· వీవర్స్ సంక్షేమానికి గత ప్రభుత్వం రూ· 18 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ· 4 కోట్లు ఈ ప్రభుత్వం కేటాయించింది·

(ఇంటరప్షన్స్)

కేంద్ర ప్రభుత్వం చేరెకి రూ· 4·98, ధోవతికి రూ· 3·60 ఇస్తే కేవలం ఈ ప్రభుత్వం చీరెకు రూ· 1·20, ధోవతికి రూ· 1·02 పెంచిన మాట వాస్తవం కాదా?

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

'ఒక రోజు మీరు కూడా ముఖ్యమంత్రి అవుతారు· అప్పుడు మీరు సమాధానం చెబుదురుగాని· ఇప్పుడు సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి· అప్పుడు ఆరునెలలకు ఒక ముఖ్యమంత్రి'·

(ఇంటరప్షన్స్)

లోటు బడ్జెటు రూ· 233 కోట్లన్నారు· ఇది ఏ విధంగా సాధ్యం? ఈ లోటును ఎట్లా భర్తీచేస్తారు? ఈ లోటు ఇంకా పెరుగుతుంది· పాలడుగు వెంకటరావుగారు చాలా ప్రాక్టికల్ పర్సన్· వారు దయతో 11 వేల కార్డులను 20 వేలకు పెంచుతామన్నారు· దీనివల్ల అదనంగా ఎంత భారంపడుతుంది? రైతులకు ఇంట్రెస్ట్ రిబేటు గురించి సభలో నెత్తీనోరూ కొట్టుకున్నాము· రైతుల సంక్షేమం గురించి చెప్పారు· దివాకరరెడ్డిగారు రూ· 10 కోట్లకే జీ·వో· ఇచ్చామన్నారు· రెండు సంవత్సరాల బకాయిలు అడ్జస్ట్ చేయవలసిన అవసరం ఉంది· అంటే రూ· 40 కోట్లు· ఎక్సెస్ టెండర్స్ కుంభకోణాల గురించి ఉదయం నుంచి చర్చించలేక, తలనొప్పి వచ్చింది· ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి రాలేదు· దయతో మీరు రేపు చెప్పిస్తామన్నారు· ఈ ఎక్సెస్ టెండర్స్వల్ల వచ్చే అదనపు భారమెంత? దీనివల్ల లోటు ఎంత పెరుగుతుంది అనేది క్లారిఫైచేయాలి·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- ఇది క్వశ్చన్ అండ్ ఆన్సర్ కాదు కనుక అందరినీ ఒకేసారి చెప్పమనండి·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నాగేశ్వరరావుగారూ, మీరు చెప్పండి॥ నోట్ చేసుకుంటున్నారు॥

శ్రీ పి॥ నాగేశ్వరరావు:- అధ్యక్ష, ముఖ్యమంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను॥ అయిదు పాయింట్స్‌పై క్లారిఫికేషన్ కావాలి॥ ఎక్కువ సమయం తీసుకోను॥ సమాధానం సూటిగా కావాలి॥ ఇది అంబేద్కర్ సెంటినరి ఇయర్॥ జి॥వో॥ఎం॥ఎస్॥నెం॥9, తేదీ 1॥2॥90 ఉంది॥ లెఫ్ట్ కన్విక్ట్స్ గురించినది॥ 65 సంవత్సరాలు వయసు దాటిన కన్విక్ట్స్ ఎవరయినా ఉంటే ఈ సందర్భంగా విడుదల చేస్తారా? 10 సంవత్సరాల ఇంప్రిజన్‌మెంట్ ఉంటే విడుదల చేయాలని జి॥వోలో ఉంది॥ Are you committed to this G.O. or not? I am sending this G.O. to the Chief Minister through you Sir.

(జి॥ఓ॥ ప్రతిని అందజేశారు)

హవుసింగ్ గురించి ముఖ్యమంత్రిగారు చాలా మాటలు చెప్పారు॥ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నెల 16 నెలల కాలంలో కనీసం ఒక్క ఇల్లయినా సరే కట్టారా? గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎక్కువ వాగ్దానాలు చేసి, డబ్బుబ కేటాయించలేదన్నారు॥ వాస్తవమే॥ మరి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం జి॥వో॥ఎం॥ ఎస్॥నెం॥ 561, సెప్టెంబర్, 7, 1990 ద్వారా అదేశాస్తూ Houses are of basement level, do not involve any financial commitment...." బేస్‌మెంట్ లెవెల్ వచ్చిన తరువాతకూడా ఫైనాన్షియల్ కమిట్‌మెంట లేదనే అభిప్రాయంతో జి॥వో॥ ద్వారా 7,850 ఇళ్లు రద్దు చేశారు రాష్ట్రవ్యాప్తంగా॥ తరువాత రెస్టోర్ చేశారు॥ ఇది కరెక్టేనా? ఆన్సర్ డైరెక్ట్‌గా చెబితే సంతోషిస్తాను॥ రెస్టోర్ చేసినందుకు సంతోషమే॥ రెండూ ప్రభుత్వం చేసిందే॥ ముఖ్యమంత్రిగారు చాలా వాదప్రతివాదాలు చేశారు॥ ల్యాండ్ రిఫార్మ్స్ తాము చేశామన్నారు॥ నిజమే 1973లో చేశారు॥ వారు చట్టం చేశారు॥ చట్టం తెమ్మని దెబ్బలాడిన సామాజిక బ్యాక్‌గ్రవుండ్ ఉంది॥ 'దున్నే వాడిదే భూమి' అని దెబ్బలాడింది వారు కాదు॥ దీనిపై వారు మౌనంగా ఉన్నారు, 19 సంవత్సరాలు॥ In the light of the Supreme Court judgement, we are asking again and

again॰ తెల్లకాగితంమీద వ్రాసుకున్న బినామీ ట్రాన్స్‌యాక్షన్స్ చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది॰ దీనికి సవరణ తెచ్చారా? చట్టం తెచ్చామంటున్నారు॰ నిజమే తెచ్చారు॰ దానిలోగల లూప్‌హోల్స్‌ను పదేపదే నోరు నెప్పెట్టేలా చెప్పినా, లిజిస్లేషన్ తెస్తాము, సుప్రీంకోర్టు జడ్జిమెంటు ప్రకారంగా అని ఒక్క మాట చెప్పడానికి ధైర్యం రావడంలేదే? ఇప్పుడయినా ప్రయత్నం చేస్తే, నేను సంతోషిస్తాను॰ విద్యాధరరావుగారు చెప్పారు॰ నేను కూడా రాయలసీమకు వెళ్లాను॰ గాలేరు-నగరికి రు॰ 50 కోట్లు ఇస్తామని చెప్పినట్లు పత్రికలలో ఉంది॰ వారు దీనిని ఖండిస్తే సరే॰ కానీ ఖండించలేదు॰ ఇప్పుడు బడ్జెటులో రు॰ 10 కోట్లు పెడుతున్నారు॰ ఏది కరెక్టు? క్లారిఫై చేసినా సరే॰ రు॰ 50 కోట్లు కాదు, రు॰ 10 కోట్లు అని అనండి కానీ వారు చెప్పింది రికార్డులో ఉంది॰ విత్‌డ్రా చేసుకుంటే నాకు అభ్యంతరం లేదు॰ అధ్యక్షా, మరొక విషయం॰ లోటు రు॰ 233 కోట్లు అన్నారు॰ దీనిని ఏరకంగా పూడ్చుకుంటారు? ఆర్డినెన్సు తోటోతారు॰ సక్సెసివ్ కాంగ్రెస్ గవర్నమెంట్స్‌ని చూశాము॰ 7 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వాన్ని చూశాము॰ మళ్లీ 16 నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూశాము॰ అక్కడ రాజీవ్‌గాంధీగారు అర్థరాత్రి రు॰ 1000 కోట్లకు ఆర్డినెన్సు జారీ చేశారు॰ ఏవిధంగా ఈలోటును భర్తీచేసుకుంటారని అడుగుతున్నాను॰ ఈలోటు తీర్చడానికి అదనంగా ప్రజలమీద పన్నులభారం వేయకుండా ఉండాలి॰ అదే నా అభిప్రాయం॰ కానీ ఈ లోటు ఇంకా పెరుగుతుంది॰ ముఖ్యమంత్రిగారు కూడా సప్లిమెంటరీ బడ్జెటును పెట్టేటప్పుడు ఇదే చెబుతారు॰ ఎట్లా తీరుస్తారు, టాక్సేషన్ ద్వారానా లేక మరొక విధంగానా అనేది చెప్పాలి॰

శ్రీ బి॰ వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాల విమర్శను తిప్పికొట్టడం కోసం హ్యూమరస్‌గా చెప్పినా, పదున్నెన మాటలతో చెప్పారు॰ ఎక్కువ సమయం తీసుకోకుండా చెబుతాను॰ భూసంస్కరణల గురించి మిత్రులు నాగేశ్వరరావుగారు చెప్పారు॰ దానిలోకి పోను॰ వాటిలో పిల్లలు, నక్కలు, కుక్కల పేర్లతో సహా వ్రాసుకున్న పొలాలు - బినామీ ట్రాన్స్‌యాక్షన్స్ ఉన్నాయి॰ వాటిని నిషేధించలేదు॰ రద్దు చెయ్యలేదు॰ కనీసం సుప్రీంకోర్టు తీర్పువచ్చిన మేరకు సవరణ తేలేదు॰ మేము చెప్పినదానికి కట్టుబడి ఉన్నాము॰ 1991-92 సంవత్సరం బడ్జెటులో

5 కోట్ల 31 లక్షల రూపాయలు కేటాయించారు. 4 కోట్ల 7 లక్షల రూపాయలు రికార్డ్ ఆఫ్ రైట్స్‌క్రింద పెట్టారు. కొత్త ప్రాంతాలను సర్వే చేయడానికి రు. 1 కోటి పెట్టారు. గిరిజన మాగాణి సమారాధన పథకం క్రింద పెట్టింది రు. 25 లక్షలు మాత్రమే. కాదని అంటారా? దీనిగురించి ఆలోచించమనండి. ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారా?

బలహీనవర్గాల ఇళ్లపథకంక్రింద చాలా ఇచ్చామన్నారు. కేటాయించింది పాత బాకీలు తీర్చడానికే. అవికూడా తీర్చలేదు. లక్ష్యం లక్షమందికి పట్టాలు ఇవ్వడం కాగా కేవలం 38 వేలమందికి మాత్రమే ఇచ్చారు. ఇది వాస్తవం కాదా? ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అంతే కాదు.

కొత్తగా కరెంటు కనెక్షన్స్ ఇవ్వవలసిన లక్ష్యం ఎనభైఏడున్నర వేలు కాగా ఇచ్చింది ముప్పైవేలు మాత్రమే. కనీసం దీనిని స్పీడ్‌గా పునరుద్ధరించడానికి పూనుకుంటారా?

సంక్షేమ పథకాలు: 20 సూత్రాల పథకం ఉంది. సరే, తెలుగుదేశం పార్టీ అమలుచెయ్యలేదు. ఈ ప్రభుత్వం గతంలోకూడా ఉంది. ఇప్పుడు వచ్చి సంవత్సరం పైగా అయింది. దీనిలో రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేయవలసింది 20 శాతం మాత్రమే. కేంద్రప్రభుత్వం 80 శాతం ఇస్తుంది. 1990-91లో 920 లక్షల పనిదినాలు కాగా, సాధించింది కేవలం 460 లక్షల పనిదినాలు మాత్రమే. దీనిపట్ల వీరికున్న శ్రద్ధ ఏమిటి? మా విమర్శలను స్వీకరించాలి. దీనిని కరెక్ట్ చేయడానికి ఇప్పటికయినా పూనుకుంటారా? శ్రద్ధ తీసుకుంటారా?

లా అండ్ ఆర్డర్ గురించి: ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా రాజకీయ హత్యలు జరుగుతున్నాయి. సంఘవిద్రోహ శక్తులు విజృంభిస్తున్నాయి. ఉగ్రవాదం కొనసాగుతోంది. మా కార్యకర్తలను మహబూబ్‌నగర్ జిల్లాలో హత్యచేశారు. సంఘ వ్యతిరేకశక్తుల పట్ల ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదార వైఖరి వలనే, లా అండ్ ఆర్డర్‌ను కాపాడే ఎస్.ఐ.ని ఆశ్వారావుపేటలో సంఘవిద్రోహ శక్తులు చెప్పులతో కొట్టారు. డి.ఎస్.పి. సి.ఐ.ల ఎదుట కొట్టారు. ఆ డి.ఎస్.పి., సి.ఐ.ల మీద, ఆ సంఘ వ్యతిరేక శక్తులమీద ఏమి చర్య తీసుకున్నారు? వీటికి సమాధానం చెప్పాలి.

భూసంస్కరణల విషయంలో వారికిష్టమున్న శ్రద్ధ ఏదో చెప్పారు. దానికి సర్మైన సమాధానం చెప్పి ఇప్పటికి అయినా దానిని అమలుచేయడానికి మీరు రా॥ కోవాలి. ఇండ్ల స్థలాల కేటాయింపులో లక్ష లక్ష్యం నిర్ణయం చేసి 30 వేలు మాత్రం ఇచ్చారు. ఇవాళ చాలామందికి ఆ రకమైన ఇండ్లు లేవు. నిషేధం తొలగించారు తప్ప పైసా ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 7.40

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మొన్న బడ్జెట్‌లో కనీసం ఒక్క విషయం కూడా వారి రిప్లయీలో మెన్షన్ చేయక పోవడం చాలా విచారకరంగా వున్నవి. దానికి నేను కేవలం 12 క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను.

Mr. Deputy Speaker:- Do you want to dilute the whole reply? As minimum as possible please - I do not want to put any restriction.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- కృతజ్ఞతలు సార్. నాలుగు క్లారిఫికేషన్స్ మాత్రమే అడుగుతాను. ఒకటేమో వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిగారి మీద డౌట్‌వున్నది. దానికి క్లారిఫికేషన్స్ తరువాత అడుగుతాను అగ్రికల్చరల్ లేబరర్స్ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. రాష్ట్రంలో 90 లక్షలమంది రైతు కూలీలువున్నారు . వీరికి ఏదో బెనిఫిట్ చేస్తామని బడ్జెట్ ప్రొవిజన్ పెడతామన్నారు. వారు ఒకవట్టం తీసుకు వస్తేనే తప్ప దీనికి బెనిఫిట్ చేయలేరు. మహారాష్ట్రలో రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమువున్నది. దానిద్వారా ఈ అగ్రికల్చరల్ లేబరర్స్ మండల్‌వారీగా వారిపేర్లు నమోదు చేసుకొంటున్నారు. వారికి ఉపాధి కల్పిస్తున్నారు. కాబట్టి అలాంటి చట్టాన్ని వారు తీసుకువస్తారా? లేకపోతే మాపార్టీ ప్రతిపాదించిన ప్రయివేట్ బిల్లువున్నది. ఆ బిల్లును యాక్సప్ట్ చేసినాకూడా ఈ బడ్జెట్ ప్రొవిజన్ సరిపోతుంది. తెస్తే వారిని తీసుకురమ్మనండి. లేకపోతే మాపార్టీ పెట్టిన ప్రయివేట్ బిల్లును ఆమోదించమనండి.

భూసంస్కరణల గురించి నాగేశ్వరరావుగారు, ఇంకా చాలామంది మాట్లాడారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ అన్నారు. మాపార్టీ తప్ప భూ సంస్కరణలు ఎవరు అమలు చేయలేదని ముఖ్యమంత్రిగారు అన్నారు. చాలా

సగర్వంగా చెబుతున్నారు. చెప్పుకోవలసిందే. మరి భూసంస్కరణలు అమలు చేస్తూవుంటే భూమి అవుతుందా అనే అనుమానం నాకు వస్తుంది. మిగులు భూమి అనేది దొరకడం లేదు. కాబట్టి 9వ షెడ్యూల్‌లో ఈ భూ సంస్కరణల చట్టం చేర్చినారు. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ వచ్చిన తరువాత అమెండ్ మెంట్‌చేసి it has been included in the 9th Schedule 9వ షెడ్యూల్ వచ్చిన తరువాత సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లేదు, హైకోర్టు జడ్జిమెంట్ లేదు. వారు ఏది అనుకుంటే అది చట్టం చేయవచ్చు. కాబట్టి వారికి ఫ్రీహ్యాండ్‌వున్నది. వారు ఏదయినా చట్టం తీసుకువస్తే మరల పార్లమెంట్‌లో అమెండ్ అవుతుంది.

వికలాంగుల గురించి వారు బడ్జెట్‌లో ఏదో వేగ్‌గా చెప్పారు. ఇది రాష్ట్రంలో అతిప్రధానమైన సమస్య. దాదాపు 50 లక్షలమంది వికలాంగులు వున్నారు. ప్రభుత్వపరంగా సర్వే లేదు. అందుచేత వెంటనే సర్వే చేసి వికలాంగులకు ఉపాధి కల్పిస్తారా?

అంబేద్కర్ సెంటినరీ సెలబ్రేషన్ వస్తున్నది కాబట్టి పువ్వాడ నాగేశ్వర రావుగారు సజస్ట్‌చేసినట్లు ఈ లెప్రసీ ప్రిజనర్స్‌ను విడిపించమని నేనుకూడా ముఖ్యమంత్రిగారికి సజస్ట్ చేస్తున్నాను. 5 సంవత్సరాలు శిక్షాకాలం పూర్తి అయిన తరువాత వాళ్లను విడుదల చేయడంకోసం కమిటీలు కూర్చే వచ్చని రూల్‌లో వున్నది. కాబట్టి ఇవాళ ఆంధ్రదేశంలో ఎంతోమందిని విడుదల చేసినారు. నక్సల్స్‌ను విడుదల చేశారు. మరి వీరు ఏమి పాపం చేసినారు. లెప్రసీ ఇంప్రిజన్‌మెంట్‌లో వున్నవాళ్లు 5 సంవత్సరాలు పూర్తి చేస్తే వెంటనే కమిటీ పెట్టి అర్హులయిన అందరిని విడుదల చేస్తే వారికి క్రెడిట్ అయినా దక్కుతుంది.

ఇక నాకు ముఖ్యమంత్రిగారి మీదవున్న డౌట్ గత 5 సంవత్సరాలు ఎన్.టి.రామారావుగారు వున్నప్పుడు ఈ విధంగా బడ్జెట్ రిప్లయిస్ మూసినాము. అసమ్మతి లేకుండా ఏదీ లేదు. వారు చెప్పేప్పుడు సహజంగా వారు నటులు కాబట్టి అప్పుడప్పుడు అభినయం చేసేవారు. కానీ ఇప్పటి ముఖ్యమంత్రిగారు మొత్తం అభినయమే. బ్రహ్మాండంగా వున్నది. ఆ ముఖ్యమంత్రిగారు (ఎన్.టి. రామారావుగారు) 60 సంవత్సరాల నటనా జీవితం తరువాత రాజకీయాలకు వచ్చినారు. ఈ ముఖ్యమంత్రిగారు 60 సంవత్సరాలు పూర్తికాకముందే నటనా జీవితానికి పోతున్నారనే డౌట్‌వున్నది. దానిని క్లారిఫై చేయాలి.

శ్రీ సి॥ నర్సిరెడ్డి:– సాధారణంగా ముఖ్యమంత్రులు అయినవారంతా బ్రహ్మానందరెడ్డిగారు, వెంగళరావుగారు, విజయభాస్కరరెడ్డిగారు, అంజయ్యగారు, పి॥వి॥ నరసింహారావుగారు, భవనం వెంకట్రామ్‌గారు, ఎన్॥టి॥ రామారావుగారు అందరు ఇలాగే మాట్లాడినారు॥ అక్కడకూడున్న తరువాత సర్వం చేస్తాము॥ చెప్పింది చేస్తాము అంటారు॥ కానీ చేసిన వాళ్ళు ఎవరు కనిపించలేదు॥ ఇప్పుడు వీరు చెబుతున్నారు॥ చేస్తారని ఆశిస్తాము॥ చేస్తే సంతోషిస్తాము॥ అదే నేను కోరుకునేది కూడా భగవంతుడు ఆ శక్తి కూడా వారికి కలుగజేయాలని కోరుతున్నాను॥ ఎందుకంటే కనీసం చెప్పింది చేస్తామని గట్టిగా చెబుతున్నారు॥ నేను నమ్ముతున్నాను॥ ఒక ముఖ్యమైన విషయం బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో ఉన్న ఇన్‌బాలెన్‌సెస్‌ను గుర్తించి ఇక్కడ స్పెషల్ ప్యాకేజ్ ఇవ్వడానికి ఆ ఏరియాలను బాగుచేస్తామని అందరు చెబుతూ వచ్చారు॥ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు॥ చాలా సంతోషం॥ అది ఏ విధంగా గుర్తిస్తారు? ఎప్పటికి గుర్తిస్తారు॥ ఏదన్నా స్పెషల్ ప్యాకేజ్‌ను టేకప్‌చేస్తారా? 20 సూత్రాల పథకం క్రింద ఇందిరాగాంధీ ప్రతిపాదించిన కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చాలా బాగా చేస్తుందని చెప్పారు॥ సరే వారు తృప్తిపడితే చాలా సంతోషం॥ మాకు కనబడితే మేము కూడా తృప్తి పడతాము॥ వీరు సరిగ్గా చేయడంలేదని ఆ పనిని రివ్యూచేయడానికి ఒక చైర్మనును వేసారు॥ దానికి గల కారణాలు ఏమిటి? వారు ఏమయినా ప్రభుత్వం మీద అజమాయిషినా? ఏమి విషయమో మాకు అర్థం కావడం లేదు॥

నా వెంట ప్రజలులేరని ముఖ్యమంత్రిగారు అన్నారు॥ ప్రజలు లేకపోతే నేను ఇక్కడకు ఎలా వస్తాను? ప్రజలు ఉన్నారు కాబట్టే ఇక్కడకు వచ్చాను॥ దయచేసి ఆ విధంగా అనవద్దని కోరుతున్నాను॥

శ్రీ జె॥కె॥ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెట్ రిప్లయ్‌లో ఎన్నో వర్గాలను ముఖ్యంగా అన్ని వర్గాలకు సంబంధించి ఆశాజనకంగా ఎన్నో చెప్పారు॥ మరీ ముఖ్యంగా ఎందుకో చాలా కాలంగా నలుగుతున్న, జరుగుతున్న సమస్య ఫిష్‌కల్చర్ మరియు పాండ్ కల్చర్॥ పేద ప్రాంతాలలో రైతులు వారి పొలాలు ఇంకా ఏ రైరుకు పనికిరాక ఫిష్‌కల్చర్, పాండ్ కల్చర్ చేసుకొంటున్న రైతులు చాలా మంది ఉన్నారు॥ అదే విధంగా ప్రభుత్వం కూడా కొంత భూమిని పేదవర్గాల వారికి ఇచ్చి

పాండ్ కల్చర్ దానిలో డెవలప్‌చేయాలని తీసుకున్నారు. కానీ ఈ బడ్జెట్‌లో దానిని అగ్రికల్చర్‌గా ట్రీట్‌చేస్తామని చెప్పారు. మరి ఫిష్‌కల్చర్, పాండ్ కల్చర్ ప్రస్తావనే రాలేదు. దీనికి క్లారిఫికేషన్ ఇచ్చి ఆ రైతులకు సహాయ
7.50 పడాలని కోరుతున్నాను. రెండవ విషయం చాలా కాలంగా మూడు ప్రాంతాలలో మెడికల్ కాలేజీలు కావాలని అడుగుతున్నాము. మన వారంతా కూడా
రా. కర్నాటకకు వెళ్లి చదువుతున్నారు. 6,7 సంవత్సరాలుగా ఎన్నో కోట్ల రూపాయలను కోల్పోయాము. మరి ఆ మెడికల్ కాలేజ్ ప్రస్తావన కూడా ముఖ్యమంత్రిగారు ఇవాళ తీసుకురాలేదు. దాని విషయం కూడా ఇవాళ ఒక మాట చెబితే బాగుంటుందని వారికి మనవిచేస్తున్నాను. మారుమూల ప్రాంతాల అభివృద్ధి అనేది ఏ తెలంగాణాకో, రాయలసీమకో పరిమితం అయ్యేదికాదు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిలేని ప్రాంతాలన్నిటిని సర్వేచేసి ఆ అభివృద్ధి పథంలో చేసుకోవాలి. ఇంకొక విషయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నెల్లూరు జిల్లాకు చాలా తక్కువ – సోమశిల ప్రాజెక్టు మీద, ఇతర ప్రాజెక్టుల మీద చాలా తక్కువ కేటాయింపులు ఈ బడ్జెట్‌లో ఉన్నాయి. మరి వారు ఇది గమనించి న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను. మా జిల్లాలో ముఖ్యంగా జూనియర్ కాలేజీలులేని నియోజకవర్గాలు చాలా ఉన్నాయి. మరి మేము ఎంత వెనుకబడి ఉన్నామో పెద్దలు నర్శిరెడ్డిగారు చెప్పాలి. ఆ జూనియర్ కాలేజీలులేని ప్రాంతాలలో కాలేజీలు ఇచ్చే వసతి కలుగజేయాలని వారికి మనవిచేసుకొంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి (చెలకుర్తి):– అధ్యక్షా, ఒక ప్రాంతంలోని సమస్య మీద ఈ బడ్జెట్ సందర్భంగా జవాబు రావలసివున్నది. శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం ప్రభుత్వం చేపట్టడానికి నిర్ణయించింది. సంతోషం. కానీ సొరంగం ద్వారా ఈ కెనాలును ఎప్పటివరకు పూర్తిచేస్తారు? దీనికి నీరు ఎస్టాబ్లిష్ చేశారా? ఇంతకు ముందే సర్‌ప్లస్ వాటర్ ఎస్టాబ్లిష్‌చేసి సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపినది రిజక్ట్ అయి వచ్చింది. మరల ఇంతవరకు సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్‌కు పంపలేదు. అందుచేత రాను, రాను ఈ శ్రీశైలం ప్రాజెక్టు పూర్తికాదనే అనుమానం ప్రజలలో ఏర్పడి, ఆ ప్రాంతం లోని ప్రజలు ఇప్పటికి అనేక మంది పోరాట సమితిగా ఏర్పడి ఆందోళన సాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వం కెనాల్‌ను ఏ విధంగా చేపట్టనున్నది. ఎంత కాలంలో పూర్తి అవుతుంది?. సొరంగం వేసేప్పుడు 30 టి.ఎం.సి.ల సర్‌ప్లస్ వాటర్ అని ఎలకేట్ చేశారు. కానీ సి.డబ్ల్యు.సి.

నుంచి క్లియరెన్స్ రాదు. ఎప్పుడయితే సి.డబ్ల్యు.సి క్లియరెన్స్ రాదో అప్పుడు అది చేపట్టడం చాలా దుర్లభం. 46 కిలో మీటర్ల నొరంగం త్రివ్వడానికి ఫారిన్ కరెన్సీ, గ్లోబల్ టెండర్స్ ఇచ్చే అవసరం ఉన్నది. ఈ పరిస్థితులలో ఈ శ్రీశైలం కాలువ నడుస్తుందనేది కలలో మాట అనే విషయం ప్రభుత్వం గుర్తించాలి. సర్ప్లస్ వాటర్, అన్యూర్డ్ వాటర్ అని అనేక వాదనలు ఉన్నాయి. ఏ వాదన ఉన్నప్పటికీ సర్ప్లస్ వాటర్‌ను వినియోగించుకోడానికి ఉన్న మన హక్కును ఎస్టాబ్లిష్‌చేస్తే సెంట్రల్ గవర్నమెంట్‌తో ఒప్పించి క్లియరెన్స్ అన్నా తేవాలి. అదీ లేకపోతే మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలసి రెండు వేల సంవత్సరాల తరువాత పంచుకోవలసిన వాటర్ గురించి అయినా ఒక అగ్రిమెంట్‌కు వచ్చి 30 టి.ఎం.సి.ల వాటర్‌ను అలాట్ చేయాలి. అదీ లేకుంటే ఇంటర్‌నల్ సేవింగ్స్ అయినా చూపించి ప్రభుత్వం ఒప్పించి తీసుకురావలసి ఉన్నది. ఈ విషయంలో వాద, ప్రతివాదనలు, సమావేశాలు, సమీక్షలతో అయ్యేపనికాదు. సెంట్రల్ గవర్నమెంట్‌తో ప్రతినెల పర్‌ష్యూచేస్తే తప్ప వీలుకాదు. ఇక ముఖ్యంగా ఇలాంటి పరిస్థితులలో ప్రతి సంవత్సరం రూ. 10 కోట్లు, 5 కోట్లు ఈ కెనాల్‌కు ఖర్చుపెడుతున్నారు. కానీ ఈ సంవత్సరం రూ. 5 కోట్లు కేటాయించారు. ఆ విధంగా కూడా ఇది వెనక్కు పోతుందో ఏమో అనే అనుమానం ప్రజలలో ఉన్నది. రెండు సర్కిల్స్ తగ్గించారు. ప్రభుత్వం వెంటనే ప్రతినిధులతో ఒక సమావేశం జరిపి, దీని పైన ఏమి చేయబోతున్నారో అటు ప్రజలకు చెప్పడంతో పాటు ప్రతినిధులకు కాన్ఫిడెన్స్ కలుగజేసి ఈ ఆందోళనను తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా నల్గొండ జిల్లాలో ఉన్న పోచంపాడు ప్రాజెక్టు, ఎత్తిపోతల పథకం గురించి కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ మరమ్మత్తుల కొరకు రూ. 4 కోట్లు, 5 కోట్లు, 10 కోట్లో కావాలని అనేక విజ్ఞప్తులు చేసినారు. అయినప్పటికి ఇంతవరకు వాటికి ప్రకటనలు లేవు. మేము 304 నోటీసు యిచ్చినాము. సిన్ననో, మొన్ననో రైట్ కెనాల్‌కు రూ. 4 కోట్లు మంజూరు చేసినారు. అదే విధంగా లెఫ్ట్ కెనాల్‌కు మంజూరు చేయకపోతే ఈ ప్రాంత ప్రజలకు బేధాభిప్రాయాలు వచ్చే ప్రమాదం ఉన్నది. దీనిని కనిపెట్టి ముఖ్యమంత్రిగారు వెంటనే ప్రకటన ఇచ్చి దానితోపాటు దీనిని కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

8.00 p.m.

శ్రీ మహ్మద్ అలీ షబీర్:- జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్. మైం చీఫ్ మినిస్టర్ సాహబ్ కా షుక్రియా అదా కర్తా హూఁ కియోంకి 7 సాల్ సే జో ముసల్మానోం కే పెండింగ్ మసాయిల్ థే జైసే ఉర్దూ టీచర్స్ కే తఖర్రుర్ వగైరా. చీఫ్ మినిస్టర్ సాహబ్ నే ఉన్ మసాయిల్ కో హల్ కరనే కే తఅల్లుఖ్ సే జో ఎజ్హార్ కియా హై. ఉర్దూ మీడియం స్కూల్స్ మేం 155 టీచర్స్ కే తఖర్రుర్ కే తఅల్లుఖ్ సే ఔర్ ముసల్మానోం కే మసాయిల్ కో సంజీదగీ సే హల్ కరనే కా జో వాదా ఫర్మాయా హై ఉస్ సే తమామ్ ప్రదేశ్ కే ముసల్మాన్ బహుత్ హీ ఖుష్ హోకర్ చీఫ్ మినిస్టర్ సాహబ్ కా షుక్రియా అదా కర్తే హైం.

శ్రీ జి॥ ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఎంతసేపూ, గాలి, నాయుడు అని జపంచేశారు॥ గాలి నాయుడు, ముద్దుకృష్ణమనాయుడు అని, మీరు రికార్డ్స్ తెప్పించి చూడండి ఎన్ని సార్లు అన్నారో॥ గాలే లేకపోతే బ్రతకలేరు॥ ముద్దు లేకపోతే, నాయుడులో నాయకత్వం లేకపోతే బ్రతకలేరు॥ అందువలన అన్నీ కావాలి॥ గాలి కావాలి, ముద్దు కావాలి, నాయకత్వం కావాలి॥ నాయకత్వంలోకి వచ్చారు॥

గవర్నరు స్పీచ్ రిప్లయిలో ముఖ్యమంత్రిగారు పోలీసులయొక్క వెహికిల్స్ కొనుగోలు చేయడానికి, పోలీసు సేవ్షన్స్ బాగుచేయడానికి 8 కోట్ల రూపాయలు అన్నారు॥ ఇప్పుడు 11 కోట్ల రూపాయలు అన్నారు॥ ఏది వాస్తవం॥ టీచర్స్‌కు ఎలవెన్స్ యివ్వడానికి అప్ టు డిగ్రీ కాలేజ్ వరకు యిచ్చేదానికి రూల్స్ లిబరల్మైజ్ చేసినామని చెప్పినారు॥ యూనివర్సిటీలలో 60 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ ఉంది॥ అది 50 సంవత్సరాల రిటైర్‌మెంట్ అయింది॥ ఈ లిబరల్మైజ్ పెన్షన్ అందరికి వర్తించలేదు॥ వారు కోర్టుకు పోయినమాట వాస్తవమేనా? కోర్టువారు మీకు ఏదికావాలంటే అదీకావాలన్నారు ఇదీ కావాలన్నారు, (60 సంవత్సరాలు, 58 సంవత్సరాలు) 2 బెనిఫిట్స్ కావాలన్నారు॥ 58 సంవత్సరాలు మీకు వీలుంటుంది॥ విద్యాశాఖ మంత్రిగా నేను పనిచేశాను॥ నేనే ఏమిచేశానో, ఏమి చేయలేదో, వారు ఏమి చేశారో యిక్కడ డిబేట్ పెట్టమనండి॥ వాదించుకుందాము॥ ఉపన్యాసం మేము కూడా చెప్పగలము॥

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూడా ఒక గంట, ముప్పావు గంట చెప్పారు కదా ఈ హౌస్‌లో .....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మేము క్లారిఫికేషన్ అడుగుతున్నాము. ఇనీషియేట్‌కు మీరు అవకాశం యివ్వండి. ఇకపోతే, తెలుగు గంగ ప్రాజెక్టుకు ఈ ఏడు తమిళనాడు ప్రభుత్వం యిచ్చే డబ్బు కలసి 50 కోట్ల రూపాయలు. గత సంవత్సరం కూడా 50 కోట్ల రూపాయలు చూపించిన ఖర్చులో 30 కోట్ల రూపాయలు తమిళనాడు నుండి వచ్చినది.

నిరుద్యోగులుగా ఎంత మందిని గుర్తించారు? ఎంతమందికి ఉద్యోగాలు యివ్వబోతున్నారు? 100 కోట్ల రూపాయలు స్వయం ఉపాధి పథకం క్రింద కేటాయించారు. ఎంత ఖర్చుపెట్టారు. ఒక్కపైసా కూడా ఖర్చుపెట్టలేదు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. డి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గత ప్రభుత్వానికి సంబంధించిన బడ్జెట్‌లో ప్రోవిజన్ ఎక్స్‌పెండిచర్ చక్కగా చెప్పారు. అప్పుడు అంచనా యిచ్చిన అధికారులే ఇప్పటి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన పద్ధతి ఇక్కడ కనిపిస్తుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేపటి రోజు ఘోరమైన విమర్శలను ఎదుర్కోవలసిన పరిస్థితి ఉంది. తిరిగి ఈ సబ్సిడీ బియ్యం విషయంలో వారు ఈ శాసనసభలోని బడ్జెట్‌లో ప్రామిస్ చేసిన విధంగా అదనంగా 20 లక్షల కార్డులకు ఆర్థిక పరిమితి పెంచుతామన్నారు. గతంలో ఏడున్నర లక్షల టన్నులు కేంద్ర-ప్రభుత్వం నుండి, 10 లక్షల టన్నులు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నుండి పదిహేడున్నర లక్షలు ప్రొక్యూర్ చేసుకున్నాము. కానీ ఇప్పుడు సమాధానంలో మన మంత్రిగారు 20 లక్షలు కేంద్రం ప్రొక్యూర్ చేస్తుంది, 20 లక్షలు మనం తీసుకుంటాము సివిల్ సప్లయి నుంచి ఏమాత్రము తీసుకోవడం లేదన్నారు. 20 లక్షలు మీరు పెంచుతున్నారు. పదివేలు ఆర్థిక పరిమితి దాదాపు పెంచితే 30, 40 లక్షల కార్డులు అవుతాయి. 9 కోట్ల రూపాయలు మాత్రం 1.90 పైసల చొప్పున బియ్యం చేసిన దానికి ప్రోవిజన్ చూపించారు. దాదాపు ఎనభై ఏడున్నర లక్షలకు 20 లక్షలు ప్రొక్యూర్ చేశారు. ఏ విధంగా యిది ప్రూవ్ చేయబోతున్నారు. కోపరేటివ్ లోన్స్‌కు సంబంధించి ప్రామిస్ చేశారు. బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదు. దాదాపు 10 వేల రూపాయల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సగం భరిస్తుందని ఎక్కడ కూడా దానిని చూపించలేదు. సకాలంలో రుణాలు తిరిగి చెల్లించేవారికి జూన్ 30 నుండి

లోన్స్ ఐదున్నర శాతం రాయితీతో పునరుద్ధరిస్తామని అన్నారు. దానికి కూడా బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదు.

అదే విధంగా హౌసింగ్‌కు సంబంధించి 100 కోట్ల రూపాయ్తలకు ప్రొవిజన్ చూపిస్తున్నారు. గతంలో 30 కోట్ల రూపాయలు కేటాయించాము 40 కోట్లు కేటాయించాము అన్నారు. పదకొండున్నర లక్షల యిండ్లు మా ప్రభుత్వం కట్టించింది. 30 కోట్లు పెట్టినా, 50 కోట్లు పెట్టినా, గత సంవత్సరం మీరు ఇండ్లు కట్టలేదు. దీనికి సంబంధించి మీరు ఎటువంటి ప్రమాదాన్ని ఎదుర్కొబోతున్నారో మీకు గుర్తుచేస్తున్నాను.

ఎక్సయిజ్ టెండర్స్ 90 కోట్ల రూపాయలు అని చెప్పి, ఒకచోట 100 కోట్ల రూపాయలు అని ప్రకటిస్తున్నారు. ఈ విధంగా దాదాపు కోట్ల రూపాయలు ఎక్సెస్ టెండర్స్ పిలిచినారు. ఈ నిధులు ఎక్కడ నుండి తెస్తారు బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదు. టీచర్స్ గురించి చెప్పారు. సిన్న ప్రకాశంజిల్లా వెళితే, అది ఏ డిపార్ట్‌మెంట్‌లో తెలియదుకానీ, 3నెలల నుండి వారికి జీతాలు రావడంలేదని కంప్లయింట్ చేశారు. ఇక, గ్రామానికి సంబంధించిన గ్రాంట్ 5 రూపాయలు. గ్రామంలో ఉండే జీతభత్యాలకు సంబంధించి గ్రాంట్స్ 100కు 5 రూపాయలు యిచ్చే పద్ధతి ఈ రోజు మనం చూస్తున్నాము.

అగ్రికల్చర్ లేబర్‌కు సంబంధించిన విషయంలో, గతంలో అగ్రికల్చర్ లేబర్‌కు పెన్షన్ యిచ్చే విషయం ఏమి చేయబడిందో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ బడ్జెట్‌లో ఆ ప్రొవిజన్ లేదు. 200 కోట్ల రూపాయల లోటు ఉంది. ఒట్టి మాటలు చెబితే కాదు. ఇది ఎన్నికల బడ్జెట్ మాత్రమే అని చెబుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ముఖ్యమంత్రిగారు వారి సమాధానంలో కొన్ని విషయాలు చెప్పారు. వారికి అవసరం అయినవి చెప్పారు, మాకు అవసరం అయినవి చెప్పలేదు. 83 నుండి 90 వరకు వేకర్ సెక్షన్స్‌కు కాలనీస్ కట్టించి రిలీజ్‌చేసిన డబ్బు గురించి చెప్పలేదు. 83 నుండి 90 వరకు
8.10 కట్టించిన ఇండ్ల గురించి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా
రా. 83 నుండి 91 వరకు వేకర్ సెక్షన్స్ హౌసింగు కాలనీస్ స్థలాల గురించి ఎంత డబ్బు కేటాయించబడింది, ఎంత ఖర్చుపెట్టబడిందనేది చెప్పాలి. ఈ

ప్రభుత్వంవచ్చిన 15 నెలల్లో ఒక్క యింటికొరకు అయినా పట్టా సర్టిఫికెటు యిచ్చారా? అసలు ఎన్ని పట్టా సర్టిఫికేట్సు యిచ్చారనేది తెలియజేయాలని కోరుతున్నాను॥ ఎందుకంటే వారు డబ్బు గురించి చెప్పారు, వారికి అవసరం ఉన్న విషయాలు చెప్పారు, అందుకని కబ్జానటువంటి వాటి గురించి ఎలాటి చేసిన దాని గురించి స్పెసిఫిక్‌గా చెప్పాలి॥

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ బడ్జెటు అమలుపరచడములో యాంబిగ్యుటి గాని డిఫకల్టీగాని ఏమైనా ఉంటే అది చెప్పండి॥ పాత ప్రభుత్వం...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ॥ మాధవరెడ్డి:- వారు చెప్పారు గాబట్టి మేము అడుగుతున్నాము॥

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు చెప్పిన దానికి రీజాయిండర్ యిచ్చే హక్కు మీకు లేదు॥ మీరు చెప్పిన దాని మీద వారు రిప్లై యిచ్చారు॥ అయిపోయింది॥ అంతే॥

శ్రీ ఎ॥ మాధవరెడ్డి:- బ్యాన్ లిఫ్ట్ చేశామన్నారు॥ ఏ ఏ డిపార్టుమెంటులో ఎన్ని భర్తీచేశారు ఖాళీలు? చూడడానికి ఎక్కడ భర్తీ చేసినట్లుగా నాకు కనపడడం లేదు॥ కేవలం కరప్షన్ మీద బ్యాన్ లిఫ్ట్ చేసినట్లు అందరు భావించడం జరుగుతోంది॥ అది వాస్తవం కాదా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను....

శ్రీ డి॥ చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, నేను మాట్లాడాలి; నాకు అవకాశం ఎందుకు ఇవ్వరు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు అవకాశం యిస్తాను, కాస్త ఆగండి॥ తగాదాపడడం నేర్చుకున్నారు యిసారి॥ క్రిందటిసారి 5 సంవత్సరాలు కామ్‌గా కూర్చున్నారు॥ మీకు అవకాశం యిస్తాను, యిచ్చేవరకు ఆగక పోతే ఎట్లా?

శ్రీ డి॥ చినమల్లయ్య:- మీరు పక్షపాతం చూపుతున్నారు॥

Mr. Deputy Speaker:- Please resume your seat. You are making a malicious allegation. You cannot cow down the Chair. Please resume your seat. I have given to Mr. Narasimhulu.

శ్రీ యం॥నర్సింహులు:- అధ్యక్షా, అంబేద్కర్ సెంటేనరీ సెలబ్రేషన్స్ సందర్భములో పది సంవత్సరాలుగా యింప్రిజన్‌మెంటులో ఉండి గుడ్ కాండక్ట్ కలిగిన వారిని – వారి జయంతి సందర్భంగా 14 ఏప్రిల్ నాడు – రిలీజ్‌చేస్తే బాగుంటుందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారు॥ దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి॥ పోతే యీ రాష్ట్రములో హరిజనుల భూములు సుమారు పది లక్షల ఎకరాలు ఉన్నవి॥ వాటిని సాగు చేసుకోడానికి వీలుగా ఎప్పుడో ఒక బావిని యిస్తున్నాము॥ అట్లా హరిజనులకు ఇస్తున్నటువంటి మొదటి నుండి వస్తున్న విధానం గాకుండా, యిన్ని సంవత్సరాలలో హరిజనుల భూములు అన్ని సాగుచేస్తాం అనే ఒక ప్రణాళికను తయారుచేసి ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తే యీ రాష్ట్రములో ఉన్న హరిజనులు ఎంతో సంతోషపడుతారని, దయచేసి ముఖ్యమంత్రిగారు ఆ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను॥ ముఖ్యంగా రెండు విషయాలు॥ మా నల్లగొండ జిల్లాలోని భువనగిరి డివిజన్‌లో ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు యిస్తామని గతములో ఒకసారి ఇందిరాగాంధీగారు చెప్పారు॥ మొన్న ఓట్ అన్ ఎకౌంటు బడ్జెటులో కూడ చెప్పారు॥ అవసరమైన చోట ఎత్తిపోతల పథకం పెడుతామని॥ ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు వస్తాయని భువనగిరి డివిజన్ ప్రజలు ఎంతో ఎదురు చూస్తున్నారు॥ దయచేసి ఆ విషయాన్ని కూడ ముఖ్యమంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను॥ మరొక విషయం॥ రిజినల్ యింబాలెన్సెస్ విషయము॥ ఈ మూడు రిజియన్స్‌లో ఏ లెవల్‌లో యింబాలెన్సెస్ ఉన్నాయనే విషయం ఎక్నామిక్ ఎక్స్‌పర్ట్స్ ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉంది॥ బ్యాక్‌వర్డ్ నెస్‌ను గమనించి తదనుగుణంగా బడ్జెటులో ప్రొవిజన్ పెడితే బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కు మేలు కలుగుతుందని తెలియజేస్తున్నాను॥ లెవల్ ఆఫ్ బ్యాక్‌వర్డ్‌నెస్‌ను, యింబాలెన్సెస్‌ను ఎక్నామిక్ ఎక్స్‌పెర్ట్స్ ద్వారా తెలుసుకొని దాని ప్రకారముగా కావలసిన మొత్తాన్ని బడ్జెటులో కేటాయించవలసిందిగా యీ సందర్భంగా కోరుతున్నాను॥

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ :- జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్. హమారే చీఫ్ మినిస్టర్ సాహబ్ బడీ హీ ఖుషీ సే యహాఁ పర్ ఐలాన్ కియా కి ఉర్దూ కో ఐసా కరూంగా వైసా కరూంగా. ఇక్లియత్ కే సాథ్ ఐసా కరూంగా వైసా కరూంగా. ఇస్ సే పహలే భీ చీఫ్ మినిస్టర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సాహబ్ భీ ఇస్ ఐవాన్ మేఁ కయీ మర్తబా వఅదా కియే థే కి ఉర్దూ కా జాయజ్ మఖామ్ దూంగా లేకిన్ వహ్ కుఛ్ భీ నహీఁ కర్ సకే ఔర్ చలే గయే హైఁ. అబ్ హమారే చీఫ్ మినిస్టర్ ఇన్ జనాబ్ ధన్ రెడ్డీ సాహబ్ భీ యహీ కహ్ రహే హైఁ కి ఉర్దూ కే తఅల్లుఖ్ సే ఇన్ లోగోఁ కో బులావూంగా ఇన్ సే బాత్ కరూంగా. బాత్ కరనే సే హీ మస్అలా హల్ నహీఁ హోగా. ఇక్లియత్ ఫినాన్స్ కార్పొరేషన్ ఔర్ వక్ఫ్ బోర్డ్ కే తఅల్లుఖ్ సే ఆప్ నే కుఛ్ నహీఁ కహా హై. వక్ఫ్ బోర్డ్ బర్బాద్ హో రహా హై. వక్ఫ్ బోర్డ్ కా చేయర్మన్ తంగ్ దిల్ కియా హై వహ్ ఇస్తఅఫీ దే చుకా హై లేకిన్ ఆజ్ తక్ ఉస్ కా ఇస్తఅఫీ ఖబూల్ నహీఁ కియా జా రహా హై. ఇస్ కీ వజహ్ క్యా హై. ఆప్ చాహ్తే హైఁ కి వక్ఫ్ కీ పూరీ జాయదాద్ తబాహ్ హో జాయే. షహర్ హైదరాబాద్ కో కృష్ణా సే పానీ లానే కా మసౌదా థా. ఇస్ తఅల్లుఖ్ సే ఆప్ నే అపనే బజట్ కే జవాబ్ మేఁ కుఛ్ నహీఁ కహా. ఇండస్ట్రీస్ కో దేఖియే. ఇండస్ట్రీస్ పూరీ బర్బాద్ హో గయీ హై. వహాఁ పర్ కోయీ స్కూల్ పఢ్ రహా నహీఁ హై. ఆప్ హమారే లియే కామ్ కరనా చాహ్తే హైఁ. వఅదా కర్ రహే హైఁ. లేకిన్ యే ఝూఠీ తస్లీ దేనే సే చలనే వాలా నహీఁ హై. ఆప్ కహీఁ సే హమారే లియే ఆగే ఆనా చాహియే ఔర్ యే బతానా చాహియే కి ఉర్దూ కే లియే క్యా కరనా చాహ్తే హైఁ. ముస్లిమోఁ కే లియే యే కరనా చాహ్తే హైఁ. ఆప్ షహర్ హైదరాబాద్ కీ బల్దియా కే తఅల్లుఖ్ సే కుఛ్ నహీఁ కహా కియోంకి బల్దియా కీ మీఆద్ కీ ఆఖిరీ తారీఖ్ 30 మార్చ్ హై. క్యా ఆప్ ఇస్ కీ మీఆద్ కో బఢ్ఆనా చాహ్తే హైఁ యా ఇస్ బల్దియా కో తహ్లీల్ కరనా చాహ్తే హైఁ. ఇస్ తఅల్లుఖ్ సే ఆప్ నే బిల్కుల్ ఖామోశీ ఇఖ్తియార్ కీ హై. ఆప్ కో ఇస్ కీ కోయీ ఫిక్ర్ నహీఁ హై. ఆప్ హమారే లియే క్యా కరనా చాహ్తే హైఁ ఇస్ కీ వజాహత్ హోనా చాహియే తాకి హమేఁ భీ తస్లీ హో. ఆజ్ తక్ జిత్నే భీ వఅదే కియే గయే వహ్ వఅదే కభీ పూరే నహీఁ హుయే.

మిషన్ర్ డెప్యూటీ స్పీకర్:- కృష్ణయ్యగారు....

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, కట్‌మెషన్ను అవసరంలేదా? నన్ను మాట్లాడనివ్వరా, నాకు అవకాశం యివ్వరా?

మిషన్ర్ డెప్యూటీ స్పీకర్:- ఇస్తాను.

శ్రీ డి. చినమల్లయ్య:- మీకు నలుగురికి అవకాశం యిచ్చి నాకు ఇవ్వడంలేదు.

మిషన్ర్ డెప్యూటీ స్పీకర్:- మీ పార్టీ లీడరుకు యిచ్చాను.

శ్రీ డి. చినమల్లయ్య:- ***

*** Expunged as ordered by the Chair.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ జబర్దస్తీ చాలా అన్‌చారిటబుల్‌గా మోస్ట్ రిప్రిహెన్సిబుల్‌గా ఉంది॰

శ్రీ డి॰ చినమల్లయ్య:- నేను చేయి ఎత్తాను చాలా సేపటి నుండి....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- చేతులు చాలా మంది ఎత్తారు, మీరే కాదు॰ మీ లీడరు ఎవేల్ చేసుకున్నారు॰ It comes last for you.

శ్రీ డి॰ చినమల్లయ్య:- ***

MR. DEPUTY SPEAKER:- Your remark is most unfortunate, uncharitable and unwarranted. I remove it from records. I warn you to behave properly. Unless you stop your voilence and remarks, you will have to be sent out. జబర్దస్తీచేసి చెప్పరును లొంగదీయలేరు చిన్నమల్లయ్య గారు, నేను అవకాశం యిచ్చే దాకా ఆగాలి॰

శ్రీ ఎన్॰వి॰ కృష్ణయ్య:- అధ్యక్షా, భారత దేశాములోని పార్లమెంటరీ ప్రిజాస్వామ్యంలో మనము యిక్కడ 41 బడ్జెట్ చూశాము, 42వ బడ్జెట్‌లో వున్నాము॰ ఈ 42వ బడ్జెట్‌లో కూడా ఏమీ లేకపోయినా, పోని, ముఖ్యమంత్రిగారు ఏదైనా ఆశాజనకంగా చెబుతారామోననుకుంటే అది కూడా లేదు॰ ఈ రోజు మనందరిని , మొత్తం సమాజాన్ని పట్టి పీడుస్తున్న సమస్య, నిరుద్యోగ సమస్య॰ ఆంధ్రిప్రదేశ్‌లో చదువుకున్న నిరుద్యోగులు 30 లక్షల మంది వుంటే వారి గురించి ఒక్క మాట కూడా బడ్జెట్‌లోగాని, ముఖ్యమంత్రిగారి సమాధానములో గాని లేదంటే...

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఉపన్యాసం కాదు, క్లారిఫికేషన్సు అడగండి॰

శ్రీ ఎన్॰వి॰ కృష్ణయ్య:- అందుకనే యిది బాధ్యత కలిగినటువంటి బడ్జెటు కాదు॰ ధరలు రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్నటువంటి సందర్భములో వాటిని ఏ రకంగా అదుపాజ్ఞలో పెడుతారనే విషయం కూడా బడ్జెట్‌లో లేదు॰ ముఖ్యమంత్రిగారి సమాధానంలో లేదు॰ ఈనాడు సెక్రిటేరియట్ చుట్టూ వున్న పెండాల్స్ - నిరుద్యోగుల శిబిరాలు - గురించి ముఖ్యమంత్రిగారు చివరలో కూడా చెప్పకపోతే ఎక్కడి న్యాయం? అందుకని

*** Expunged as ordered by the Chair.

యినాడు యీ సమాజాన్ని పట్టిపీడుస్తున్న దాని గురించి సమాధానం చెప్పకుండా లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అవుతుందా అంటే కాదు. లా అండ్ ఆర్డరు చూచే మీ ప్రభుత్వంలోని పోలీసు యంత్రాంగము అన్ని డిపార్టుమెంట్సు కంటే అవినీతిమయం అయింది. చూడండి. ఈ మహానగరానికి దగ్గరలో ఉన్నటువంటి సరూర్‌నగర్‌లో ఉన్న ఎన్.టి.ఆర్. కాలనీలో రాత్రి నుండి అప్రకటితమైన కర్ఫ్యూను అమలుచేస్తూ జనాన్ని బయటకు రానివ్వకుండా కాళ్లు, చేతులు విరగగొడుతున్నారు. పోలీసు వారి అవినీతి గురించి ఎన్ని సార్లు చెప్పినా ఫలితం లేకుండా పోతున్నది....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఉపన్యాసం చెప్పకండి. బడ్జెటు మీద క్లారిఫికేషన్సు అడగండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అదేనండి, బడ్జెటు విషయమే అడుగుతున్నాను. బడ్జెటులో ఆ విషయం గురించి లేదు, ముఖ్యమంత్రిగారి సమాధానంలో లేదు. అందుకని, యివి అన్ని దృష్టిలోపెట్టుకుని చూచినప్పుడు యీ 42వ బడ్జెటు అత్యంత దివాళాకోరు బడ్జెటు అని యిది ప్రజలను ఉద్ధరించడానికి ఉపయోగపడేది కాదని, కేవలం ఎన్నికలకు ఉపయోగపడుతుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్సు)

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఈ ఓట్ అన్ ఎక్కౌంటు బడ్జెటులో 8.20
286 కట్‌మోషన్సు మీ ముందు ఉన్నాయి. ఈ 286 కట్‌మోషన్సుకు రా. ఆన్సర్సు రాకపోవచ్చు కాని సాంప్రదాయం ప్రకారంగా - అందులో మా పార్టీ కూడా 65 కట్ మోషన్సు పెట్టాము. ఈ 65 కట్‌మోషన్సుకు నేను ఆన్సరు ఇమ్మని కోరడం లేదు. ముఖ్యమంత్రిగారిని కాని మిమ్మలను కాని ఇబ్బంది పెట్టదలచుకోలేదు. ఈ 286 కట్‌మోషన్సుకు వెంటనే వ్రాతపూర్వకమైన సమాధానాలు పంపిస్తారా? పంపించి మా నియోజకవర్గములో మమ్మలను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం కలుగజేస్తారా? ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఏ ఉద్యోగి అయినా - రోజువారీ వేతనంపొందే ఉద్యోగి అయినా - ఎవరైనా 180 రోజుల దాటిన తరువాత వారిని పర్మనెంటు చేయడానికి ఈ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తుందా? లోయరు మానేరు డాంలో 10 సంవత్సరాలుగా ఎత్తిపోతల పథకాలు కావాలని, మెట్ట ప్రాంతాలవారు

బ్రిటకాలని మేము పోరాడుతున్నాము॰ వాటిని పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాము॰ నిన్న కూడా మెమోరాండం ద్వారా తీసుకొని వెళ్లాము॰ వాటిని చేబట్టడానికి ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఏమైనా హామీ ఇస్తారా? సిక్స్ పాయింట్స్ ఫార్ములా తెలంగాణా ఏరియాలో సక్రమంగా అమలుచేయడం లేదు॰ వాటిని సక్రమంగా అమలుచేయడానికి ఈ ప్రభుత్వం సర్మైన చర్యలు తీసుకొంటుందా?

శ్రీ ఎన్॰ చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పదేపదే క్రెడిబిలిటీ గురించి మాట్లాడారు॰ అయితే ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను॰ పోయిన బడ్జెటులో సెల్ఫ్ ఎంప్లాయిమెంటు కోసం 100 కోట్లు పెడతామని చెప్పారు॰ అది ఏమి అయిందో ముఖ్యమంత్రిగారు చెబితే మేము కూడా సంతోషిస్తాము॰ ఇప్పుడు కాంగ్రెస్ వారు అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు అయింది॰ రెండు సంవత్సరాలు ఓట్-అన్-అక్కౌంటు పాస్‌చేసుకున్నారు కాని రెగ్యులర్ బడ్జెటు పెట్టలేక పోయారు॰ ఇదేనా క్రెడిబిలిటీ అని నేను అడుగుతున్నాను॰ అదేవిధంగా నగరి, గాలేరు కోసం 50 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు, బడ్జెటులో 10 కోట్లు పెట్టారు॰ అదేవిధంగా ఎయిత్ ప్లాన్‌లో 5 కోట్లు పెట్టారు॰ ఇదికాకుండా నగరి, గాలేరును ఎస్॰ఆర్॰బి॰సి॰సి - రెండిటిని కలుపుతామని, 3 మాసాల లోపల ఇన్వెస్టిగేషన్ పూర్తి చేస్తామని కూడా అయనే స్టేట్‌మెంటు ఇచ్చారు॰ అందులో ఏది వాస్తవం? ఈ 10 కోట్లు అయినా ఖర్చు చేసే పరిస్థితి ఉందా? 50 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఏడ్మైతే హామీ ఇచ్చారో దానికి మీ మెంబర్స్ మీకు అభినందనలు తెలియజేశారు, కంగ్రాట్యులేషన్స్ చెప్పారు॰ ఆ 50 కోట్లు ఈ బడ్జెటులో పెడతారా? తెలుగుగంగ కోసం ఇంతకుముందు 50 కోట్లు పెడతామని బడ్జెటులో పెట్టి ముఖ్యమంత్రిగారు ఈ హౌసులోనే ఇంతముందు ఇంకా 30, 40 కోట్లు ఇస్తామని ఈ రోజున హామీ ఇచ్చారు॰ పెట్టింది 30, 40 కోట్లు లాస్ట్ బడ్జెట్‌లో ఖర్చు కాలేదు॰ ఎంత ఖర్చు అయింది? ఈ సంవత్సరం ఎంత ఖర్చు చేయబోతున్నారు అనేది నిర్దిష్టంగా చెప్పాలని కోరుతున్నాను అదేవిధంగా వాండ్రి-నీవా గురించి ఆయన బడ్జెటులో ఎక్కడా మాట్లాడ లేదు॰ దానికోసం మీరు డబ్బులు పెడుతున్నారా లేదా? వాండ్రి-నీవాను మీరు ఇంప్లిమెంటు చేస్తున్నారా లేదా అని అడుగుతున్నాను॰ ఇంతకుముందుఉన్న ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు

సర్‌ప్లస్ వాటరు పంచుకుంటామని తిరుపతిలో సమావేశం పెట్టారు, మైసూరులో ఒక సమావేశం పెట్టారు. ఇంకొక సమావేశంలో షెనల్మెజ్ చేస్తామని చెప్పి ఆయన వెళ్లిపోయారు. దానిపైన వీరి స్టాండు ఏమైంది? ఒక ముఖ్యమంత్రి వస్తే ఒక స్టాండు మారుస్తున్నారు. మీ స్టాండు సర్‌ప్లస్ వాటరును పెంచుకొంటున్నారా లేకపోతే ఆ రెవిన్యూను వదులుకొని ఏమైనా ప్రాజక్టులు పూర్తి చేయబోతున్నారా? దానిపైన క్లియర్‌కట్‌గా చెప్పాలి. నేను అడిగిన వాటికి సమాధానం చెబితే సంతోషిస్తాను. ఇదివరకు చెన్నారెడ్డిగారు చాలా హామీలు ఇచ్చారు, అవి ఏవీ నెరవేరలేదు. ఆయన రెండవసారి అసెంబ్లీ కూడా చూడలేదు. అదే విధంగా వీరు కూడా హామీలు అన్నీ ఇచ్చి రెండవసారి ఈ హౌసు చూడము అని అంటే నాకు అభ్యంతరం లేదు. మేము అడిగినవి క్లియర్ కట్‌గా చెప్పమనండి లేకపోతే చేసి చూపించ మని చెప్పండి, మేము సంతోషిస్తాము.

